


తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com

WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-1-2018 మంగళవారం సంపుటి :23 సంచిక : 352 పేజీలు :16 వెల : 5.00





ఒక్క శాతం సంపన్నుల చేతిలో 82% సంపద

కార్మికులు... సిఇఒల జీతాల మధ్య భారీ అంతరం

సిఇఒల జీతం 483 రెట్లు ఎక్కువ.. ఆక్స్‌ఫాం సంస్థ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి 22, ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా వేలాది కార్మిక చట్టాలు ఉన్నా కార్మికుల సమస్యలు సమస్యలుగానే ఉన్నాయి. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగుల మధ్య వేతన అసమానతలు వంటివి సమసిపోవటంలేదు. ఇటీవల ఆక్స్‌ఫాం అనే రేటింగ్ సంస్థ రివార్డ్ వర్క్ నాట్ వెల్త్ పేరిట ఒక రిపోర్టును విడుదల చేసింది. ఇందులోని అంశాలను పరిశీలిస్తే ఆశ్చర్యం కలగకమానదు. ప్రపంచంలో ఒక్క శాతమే ఉన్న సంపన్నులు మొత్తం ప్రపంచ సంపదలో 82శాతం కలిగి ఉన్నారట. వివిధ బహుళజాతి సంస్థలు, భారీ పరిశ్రమలు ఉన్న పది దేశాలలో ఆక్స్‌ఫాం సంస్థ సర్వే చేసింది. ఆదేశాలలో జిడిపి పారిశ్రామిక వృద్ధి మొత్తం ప్రపంచ వృద్ధికి దాదాపు నాలుగొంతులు ఉంది. ఈ రిపోర్టులో ముఖ్యమైన విషయం... ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలలో సిఇఒల నెలవారీ జీతానికి సాధారణ కార్మికుడి జీతానికి అసలు పొంతనే లేదు. సగటున ప్రపంచవ్యాప్తంగా సిఇఒల నెలసరి వేతనం సాధారణ వర్కర్ కన్నా 63రెట్లు ఎక్కువ అని తేలింది. అదే భారత్‌లో 483 రెట్లు ఉంది. 2006-2015 మధ్య కాలంలో సాధారణ ఉద్యోగికి 2శాతం జీతం పెరిగితే అదే సిఇఒలకు 13శాతం పెరిగింది. రాబోయే 20 యేళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 మంది సంపన్నులు 2.4 మిలియన్ల డాలర్లను వారి వార సులకు అందిస్తారట. అదేభారత్‌లో 1.3బిలియన్ల డాలర్లను వారి వరసులకు ≫2

బడ్జెట్ 2 లక్షల కోట్లు!



మార్చి 12న అసెంబ్లీకి సమర్పించనున్న పద్దులు

ఏడు లక్షల కోట్ల జిఎస్‌డిపి

లక్షా 65 వేల కోట్లకు పెరగనున్న రుణం

90 వేల కోట్లకు పెరగనున్న గ్యారంటీలు

రాష్ట్ర రెవెన్యూ ప్రతి సంవత్సరం 13 శాతం నుంచి 18 శాతం వరకుపెరుగుతున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆదాయం పెరుగుదల మరింత అధికంగా ఉన్నట్లుగా అధికార యంత్రాంగం చెబుతోంది.

కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025 ఆర్థిక సంవత్సరానికి అయిదు లక్షల కోట్లకు పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈనేపథ్యంలో 2018-19 వార్షిక బడ్జెట్‌ను దాదాపు రెండు లక్షల కోట్లకు పెంచేలా ఆర్థిక మంత్రిత్వ శాఖ కసరత్తుచేస్తున్నది. మార్చి 12 న సోమవారం నాడు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అసెంబ్లీలో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించనున్నారు. దాదాపు 13 శాతం వృద్ధి రేటు అంచనా వేస్తూ రాష్ట్ర స్థూల ఆదాయం కూడా సుమారు ఏడు లక్షల కోట్లకు పెరుగుతుందని భావిస్తున్నారు. కాగా ఈ ఆదాయంలో మూడో వంతుతోపాటు అదనంగా కేంద్రం నుంచి అనుమతి లభిస్తున్నందని ఆశిస్తూ రాష్ట్రం రుణ సేకరణకు కూడా అంచనాలను పెంచుకోవడానికి వీలు కలుగుతున్నది. దీంతో ఇప్పటివరకున్నరుణాలను కలుపుకొని మొత్తం రుణభారం లక్షా 65 వేల కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. దీనికితోడు ప్రభుత్వం ఆయా కార్పొరేషన్లు తీసుకున్న అప్పులకు ఇచ్చే గ్యారంటీలు కూడా 90 వేల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విద్యుత్ శాఖతో పాటు కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టు కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కోసం ఇప్పటికే రుణాలు స్వీకరిస్తున్నారు. ఇక మిషన్ భగీరథకు పెద్దయెత్తున రుణాలు లభిస్తున్నాయి. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు బడ్జెట్‌కు అదనంగా అప్పులు సేకరిస్తున్నందున వాటికి ఆర్థిక సంస్థల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా తప్పనిసరిగా ఈ రుణాల సేకరణకు ప్రభుత్వ గ్యారంటీ ఇస్తున్నది. తెలంగాణ ధనిక రాష్ట్రంగా భావిస్తున్నందున అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలు తీసుకోవడం అవసరమని చెబుతూ తెలంగాణ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా అప్పులు తీసుకుంటున్నవిషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ పరంగా ఈ విషయాలు వెల్లడిస్తున్న నీతి ఆయోగ్‌కు చెబుతున్న వివరాల ప్రకారం తెలంగాణలోని మూడు జిల్లాల ఆదాయం మాత్రమే అధికంగా ఉంటున్నది. హైదరాబాద్ జిల్లాతోపాటు పాత రంగారెడ్డి,సంగారెడ్డి జిల్లాలను మినహాయిస్తే తెలంగాణ సగటు రెవెన్యూ చాలా తక్కువగా ఉన్న విషయాన్ని అధికారులు కేంద్ర ప్రభుత్వానికి వివరిస్తూ, ఇతర రాష్ట్రాలతో సమానంగా తెలంగాణకు న్యాయం చేయాలని కోరుతుండటం గమనార్హం.

రెవెన్యూ మిగులు రాష్ట్రం ధనిక రాష్ట్రం అని తెలంగాణ పాలనా యంత్రాంగం ఎంతగా ప్రచారం చేసుకుంటున్నా, ప్రధాన రంగాల్లో బడ్జెట్ కేటాయింపుల మేరకు నిధులు వ్యయం చేయని దుస్థితిని అర్థం చేసుకోవాల్సి ఉంది. ఉదాహరణకు భారీ నీటిపారుదల రంగానికి తెలంగాణ వార్షిక బడ్జెట్‌లలో వరుసగా 25 వేల కోట్లకు పైగా కేటాయింపులున్నప్పటికీ, వాస్తవ వ్యయం ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఈ పూర్తి మొత్తానికి చేరలేదు. కేటాయిపులన్నీ అంటే 25వేలకోట్లను మొత్తంగా ఖర్చు చేయలేకపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉన్నప్పటకీ తెలంగాణ రాష్ట్రంలోనూ ఈ అతి కీలకమైన నీటి పారుదల రంగానికి చేసిన కేటాయింపులు వరుసగా వ్యయం చేయలేకపోవడం చర్చనీయాంశమవుతున్నది. దీనికితోడు సంక్షేమ రంగానికి చేసిన కేటాయింపు కూడా మూడో వంతు వరకు ఖర్చ చేయడం లేదు. తాజాగా 2017-18 ఆర్థిక సంవత్సరంలోనూ ఇప్పటివరకు అంటే 9 నెలల కాలానికి కేవలం ఏడు వేల రూపాయలు వ్యయం జరిగినట్లుగా ≫2



వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో పాల్గొనడానికి సోమవారం జ్యూరిచ్ చేరుకున్న ప్రధాని మోడీకి ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

పెట్టుబడులే ప్రధానం

నేడు ప్రారంభం అవుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షికసదస్సు

ప్రధాని ప్లీనరీ ప్రసంగంపైనే ప్రపంచదేశాల ఆసక్తి

న్యూఢిల్లీ, జనవరి 22: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగనున్న 48వ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సుకు భారత్‌నుంచే ప్రాతినిధ్యం అత్యధికంగా కనిపిస్తోంది. 130 మంది వివిధ భారతీయకంపెనీల సిఇఒలు, 2వేల మందికిపైగా బిజినెస్‌లీడర్లు, ప్రభుత్వ శాఖలకు చెందిన 70 మంది అధిపతులు దావోస్ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రపంచం యావత్తూ భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభ ప్లీనరీ సదస్సు ప్రసంగంపైనే దృష్టికేంద్రీకరించింది. భవిష్యత్‌భారత్‌ప్రణాళికలను దావోస్ వేదికగా ప్రధాని ప్రపంచం మొత్తానికి వివరించనున్నారు. అగ్రరాజ్యాల్లో డొనాల్డ్ ట్రంప్ వంటి అధినేతలుసైతం హాజరవుతున్న ఈ సదస్సులో అంతా భారత్ ప్రధాని ప్లీనరీ ప్రసంగంపైనే ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. ఇప్పటికే జ్యూరిచ్‌కు చేరుకున్న ప్రధాని మోడీ దావోస్‌కు బయలుదేరారు. సత్వరపారిశ్రామికీకరణ, పెట్టుబ డుల పరంగానే కాకుండా ఉగ్రవాదంనిర్మూలన, పర్యావరణ ≫2



సోమవారం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పవన్

జనసేన ప్రజాపక్షమే

ఇంకొకరి రాజకీయ లబ్ధికి నేను ఉపయోగపడను

సినిమాలలో కొనసాగాలని లేదు.. కెసిఆర్ స్మార్ట్ సిఎం: పవన్

కరీంనగర్, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి కెసిఆర్ హార్డ్‌వర్కింగ్.. స్మార్ట్ సిఎంగా పనిచేస్తున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి ఇంటికి వెళ్లాను... తప్పేంటి అంటూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్‌లోని ఒక హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ పలుఅంశాలు ≫2

గవర్నర్‌పై విమర్శల వెల్లువ



ఎట్‌హోమ్ బహిష్కరణ బాటలో కాంగ్రెస్, లెఫ్ట్

మీ ప్రవర్తన, ప్రకటనలు అనుచితం: నారాయణ

వై.నాగేశ్వరరావు / హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ వివాదస్పదంలో మునిగిపోయారు. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ అధికార పక్షానికి వెన్నుదన్నుగా విపక్షాలకు నచ్చని హిస్ హెక్స్‌లెన్సీగా మారిపోయారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ విపక్షంలోఉన్న కాంగ్రెస్, చివరికి కమ్యూనిస్టులు కూడా ఆయన తీరును వ్యతిరేకిస్తున్నారు.మూడు రోజుల క్రితం గవర్నర్ నరసింహన్ సతీసమేతంగా నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు వెంట కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శనకు వెళ్లి అక్కడ ప్రాజెక్టు పనులను చూసి ముగ్ధుడయ్యారు. వెంటనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరును మార్చేశారు.ఆయన ఏకంగా కాళేశ్వరం చంద్రశేఖరరావు పేరును పెట్టారు. మంత్రి హరీష్‌రావుకు కాళేశ్వరరావు నామకరణం చేశారు. గవర్నర్ నరసింహన్ ఇంతపెద్ద ఎత్తున కెసిఆర్ సర్కార్‌కు ఫిదా కావడం చూసి విపక్షాలు వాపోతున్నాయి. తటస్థంగా ఉండాల్సిన గవర్నర్ ప్రభుత్వానికి భజనపరుడయ్యారని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నేతలు గవర్నర్‌ను కలిసి తెలంగాణలో ఇసుక మాఫియాపై ఫిర్యాదు చేస్తున్న సమయంలో గవర్నర్, విపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వ తీరుపూ విమర్శలు చేస్తున్న సమయంలో గవర్నర్ విపక్షాలపై విసుక్కోగా, కాంగ్రెస్ నేతలు కూడా అంతకు మించి స్పందిస్తూ 'సోనియాగాంధీ ఇచ్చిన బిక్ష మీరు అనుభవిస్తున్న గవర్నర్ పదవి'అని నేరుగా ఆయన ముఖం మీదనే వ్యాఖ్యానాలు చేశారు. ఈ సందర్భంలో గవర్నర్ సంయమనం పాటించలేదన్న వివాదం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్‌తో ఘర్షణ తర్వాత ఢిల్లీకి వెళ్లిన గవర్నర్ కేంద్ర పెద్దలకు రాష్ట్ర పరిస్థితులను వివరించారు. కాంగ్రెస్ నేతలతో గొడవ కుటుంబ గొడవ లాంటిదని, దానిని బయట మాట్లాడుకోవద్దని,పిల్లలు,పెద్దలమంతా కలిసిపోతామని సర్దుపాటు వ్యాఖ్యానాలు చేసి ఊరుకున్నారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం పర్యటనకు వెళ్లిన గవర్నర్ నరసింహన్ సాధారణంగా స్పందించకుండా సిఎం కెసిఆర్‌ను,మంత్రి హరీష్‌రావును పొగడ్తలతో ముంచెత్తారు. దీంతో కాంగ్రెస్ నేతలకు కోపం వచ్చింది. గవర్నర్‌పై విమర్శలు వర్షం కురిపించారు. జనవరి 26న రిపబ్లిక్‌డే సందర్భంగా అదే రోజు సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ నిర్వహించే ఎట్‌హోమ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు బహిష్కరించ నున్నారు. అదే బాటలో ఇప్పుడు వామపక్షాలు కూడా నడుస్తున్నాయి. రాజ్ భవన్‌లో నిర్వహించే ఎట్‌హోమ్ కార్యక్రమానికి హాజరు కావడం లేదని సిపిఐ సీనియర్ నేత నారాయణ స్పష్టం చేశారు. 'గవర్నర్ నరసింహన్‌ను వ్యక్తిగతంగా అభిమానిస్తా. మీ ప్రవర్తన, ప్రకటనలు అనుచితంగా ఉన్నాయి. గణతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఎట్ హోమ్ కార్యక్రమానికి ఆహ్వానం పంపినందుకు ధన్యవాదాలు, మీ ఈ వ్యాఖ్యాల పట్ల మేము సంతోషంగా లేము. అందుకే ఎట్‌హోమ్‌కు హాజరు కావడం లేదు' అని స్పష్టం చేశారు. అలాగే ఇక ముందు గవర్నర్ నిర్వహించే ఏ కార్యక్రమానికి తాను హాజరు కాబోనని ఆయన స్పష్టం చేశారు. ఎట్‌హోమ్‌కు ఆహ్వానించినందుకు నారాయణ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా ఎట్‌హోమ్ పేరిట తేనేటి విందు ఇవ్వడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు, ≫2



సిఐని చెప్పులతో కొడుతున్న మహిళలు

వారు 'అక్రమ' పోలీసులు!

హైదరాబాద్‌లో బయటపడిన పోలీసు అధికారుల వివాహేతర సంబంధం

మద్యం అమ్మితే రూ.20వేలు..

తాగి గొడవ చేస్తే రూ2వేలు జరిమానా

భద్రాచలం గిరిజన పంచాయతీల్లో తీర్మానం

మన్యంలో మద్య నిషేధంపై పురివిప్పిన చైతన్యం



మద్యనిషేధం తీర్మానం చేస్తున్న పంచాయతీ గ్రామసభ

మొబగాపు ఆనంద్‌కుమార్ / భద్రాద్రికొత్తగూడెం

వారంతా అమాయక గిరిజనులు. నాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యపాన నిషేధం కోసం కొంగుబిగించిన దూబకుంట రోశమ్మకు వారసులు. నాగరికతలో మాత్రం మైదాన ప్రాంతాల వారి కంటే మేమే గొప్పవారమని నిరూపిస్తున్నారు. గిరిజన పల్లెల్లో మద్యం అమ్మకాలు, తాగి గొడవ చేయడాలు వంటి వాటికి చరమగీతం పలికేందుకు పూనుకున్నారు. వారిలో చైతన్యం పురివిప్పింది. అంతే ఒక దాని వెంట మరొకటి పంచాయతీలన్నీ గ్రామసభలు ఏర్పాటు చేసుకుని తమ తమ గ్రామాల్లో మద్యనిషేధం విధిస్తూ తీర్మానాలు చేస్తున్నారు. భద్రాచలం మన్యంలో జరుగుతున్న ఈ ఉద్యమం జిల్లా వ్యాప్తంగా పాకే అవకాశాలు ఉన్నట్లుగా కన్పిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌కు సరిహద్దున ఉన్న భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలంలోని గిరిజన గ్రామాలు నేడు తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన గ్రామాలను ఆలోచింప చేసే విధంగా మద్యం నిషేధం విధించి ≫2

Dwaraka

వారు 'అక్రమ' పోలీసులు!

హైదరాబాద్‌లో బయటపడిన పోలీసు అధికారుల వివాహేతర సంబంధం

హైదరాబాద్, జనవరి 22, ప్రభవార్త: ఇద్దరు పోలీసు అధికారుల మధ్య వివాహేతర సంబంధం బట్ట బయలై హైదరాబాద్ కెపిహెచ్‌బికాలనీలో కలకలం రేపింది. తన భార్యతో కల్వకుర్తి సిఐ మల్లికార్జున్‌రెడ్డి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఆరోపిస్తూ ఏసీబీ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్న అధికారిణి భర్త తన బంధువులతో కలిసొచ్చి ఆదివారం దాడికి దిగాడు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)లో ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారిణి కెపిహెచ్‌బికాలనీలో ఉంటున్నారు. కాగా ఈ అధికారిణి కల్వకుర్తి సిఐగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌రెడ్డితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. అయితే ఆదివారం కెపిహెచ్‌బికాలనీలోని అపార్ట్‌మెంట్‌లో సిఐ మల్లికార్జున్‌రెడ్డి, భార్యను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న భర్త నడిరోడ్డుపైనే సిఐని చితక్కొట్టాడు. ఎస్పీ తల్లి, అత్తలు మల్లికార్జున్‌రెడ్డిని చెప్పులతో కొట్టారు. ఈ మొత్తం వ్యవహారాంతా టీవీ చానెల్ కెమెరాలు చిక్కింది. ఇక ఈ విషయం గురించి తెలుసుకున్న ఉన్నతాధికారులు ఎస్పీ, సిఐల వ్యవహారాన్ని సీరియస్‌గా ఉన్నట్టు తెలిసింది. తన భార్యను సిఐ ట్రాప్ చేశాడని ఎస్పీ భర్త ఆరోపించాడు. తాను చనిపోవాలని అనుకున్నానని తన భార్య భాగోతం బయట పెట్టాలనే ఉద్దేశంతోనే వారిని పట్టుకున్నానని తెలిపాడు. వీరిద్దరిపైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏసీబీ ఎస్పీ, సిఐ మల్లకార్జున్‌రెడ్డిలపై మాదాపూర్ డీసీపికి ఎస్పీ భర్త ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు 447, 497, 506 సెక్షన్ల కింద సిఐ మల్లికార్జున్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

జనసేన ప్రజాపక్షమే

≫ వివరించారు. సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ వచ్చింది. సమస్యలపై అధ్యయనం చేసిన తర్వాత బాధ్యతాయుతంగా మాట్లాడతా... ప్రజా సాధించుకున్న తర్వాత ప్రజల తీర్పును గౌరవిస్తాను. ఏ పార్టీతోను గొడవలు పెట్టుకోవడం నా ఉద్దేశం కాదు. కార్యకర్తల ఆలోచనల మేరకు పనిచేస్తాను. ఇంకొకరి రాజకీయ లబ్ది కోసం నన్నెవరు వాడుకోవడం లేదు. జిల్లాల పర్యటన మొదలుపెడితే సమస్యలను కనబడితే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతా. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు చాలెంజింగ్ సిచ్యుయేషన్‌లో పనిచేస్తున్నాయి. పొలిటికల్ పార్టీలకు పారదర్శకత ముఖ్యం. జనసేన పార్టీ ప్రారంభించి వివిధ అంశాలను అధ్యయనం చేస్తున్నాం. ఆ సందర్భంగా వచ్చే విషయాలను సున్నితంగా పరిశీలిస్తున్నాం. రెండు రాష్ట్రాల్లో విస్తృత పర్యటనలు చేసి రెండు మూడు నెలల ముందు ప్రజలు ఎక్కడెక్కడ ఏమి కోరుకుంటున్నారు... పార్టీకి ఉన్న బలం ఎంత... గెలిచే సీట్లెన్ని ... బేరీజు వేసుకున్న తర్వాత 2019 ఎన్నికల బరి ముఖచిత్రం తెలుపుతాం. తెలంగాణ అంటే నాకు అపారమైన గౌరవం ఉంది. ప్రభుత్వాలతో ఇతరులతో గొడవలు పెట్టుకోవడానికి నేను రాలేదు. నెగెటివ్ ఓట్లు చీల్చి జనసేన ఇంకొకరి లాభం కోసం పనిచేయదు. ప్రజల పక్షంగా ఎదుగుతుంది. నేను ఎవరి మద్దతు అడగను. రాబోయే ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చే అంశాలపైనే నా దృష్టి ఉంది. సినిమాలలో కొనసాగాలని ఇక నాకు లేదు. చాలనుకున్నాను. ప్రాంతీయ పార్టీలతో ప్రజాసమస్యలు తీరవని జాతీయ పార్టీ అయిన బిజెపి లోకి రావాలని కోరితే నిరాకరించాను. ఇంకొకరి పార్టీ విలీనం చేసారని జనసేన అదేవిధంగా చేస్తుందని అనుకుంటే తప్పు. నా రాజకీయ ప్రయాణంలో కుటుంబసభ్యులు, చిరంజీవి మద్దతు కావాలని నాకునేను కోరను అని వివరించారు. ఈనెల 27 నుండి అనంతపూర్ జిల్లాలో కరువు యాత్ర ప్రారంభిస్తాను. అంతకుముందు ప్రకటించిన విధంగా తొలి ఆఫీసు కూడా ప్రారంభిస్తాను. తూర్పుగోదావరి ఏజెన్సీ వైజాగ్‌లో సమస్యలు అవగాహన చేసుకుంటున్నానని ప్రస్తుతానికి ఆంధ్రకు సంబంధించిన సమస్యలపై ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. 2009లో హైటెన్షన్ వైర్లు తగిలిన ఆంజనేయస్వామి దయవల్ల ప్రమాదం తప్పింది అందుకే కొండగట్టు నుండి ప్రస్థానం ప్రారంభించాలని అన్నారు. జనసేనకు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకుంటుంది. కేంద్రబిందువు పవన్‌కళ్యాణ్. ఆయన చుట్టే అన్ని తిరుగుతాయి. ఇతర పార్టీల నుండి చేరికల కోసం సంప్రదిస్తున్నారు. అయితే ఆయా ప్రాంతాలలో ప్రజలలో వారికున్న పలుకుబడి ఆధారంగా ఎంపికచేయడం జరుగుతుంది. ముందుగా నా అభిమానులు జనసేన పార్టీకి శక్తి నింపుతారని పార్టీ పునాదుల పైనే దృష్టి సారించాం. తెలంగాణ అంటే అపారమైన ప్రేమ ఇష్టం ఉంది. నావంతు సహాయం చేయగలను. ఎంతచేయగలనని ఏమి చేయగలను తెలిస్తే వెంటనే చెప్పలేను. సామాజిక తెలంగాణకు మద్దతు ఉంటుందని గతంలో స్నేహితులు కోరగా తాను సానుకూలంగా స్పందించినట్లు ఓటుకునోటు కేసు తర్వాత తాను కోరితే స్పందించమని కోరారు. రాజకీయ గొడవలతో ఆయా పార్టీలను ఇబ్బందిపెట్టే లక్ష్యం నాకు లేదని అందుకే ఆ అంశంలో స్పందించలేదన్నారు. ప్రభుత్వం నడిపేందుకు నిధులు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని పవన్ పలు అంశాలను వివరించారు. ఆయన రెండురోజుల పర్యటన నిమిత్తం కరీంనగర్ వచ్చి ఇక్కడే బస చేశారు.



సోమవారం హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం నుంచి కొండగట్టుకు బయలుదేరిన పార్టీ అధినేత పవన్‌కు బొట్టుపెట్టి హారతి ఇస్తున్న సతీమణి

మద్యం అమ్మితే జరిమానా

≫ తీర్మానాలు చేస్తుండటం విశేషం. భద్రాచలం మన్యంలో మద్య నిషేధాన్ని అమలు చేస్తూ గిరిజన పంచాయతీలు ఏకగ్రీవంగా తీర్మానాలు చేస్తున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని గౌరారంలో ఈ ఉద్యమం మొదలైంది. గ్రామంలోని యువకులు, వృద్ధులు, మహిళలు అంతా ముందుగా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. తమ గ్రామాల్లో అశాంతికి ప్రధాన కారణం మద్యం మహమ్మారి అని గుర్తించారు. చేయి చేయి కలిపారు. మహమ్మారిపై సమరశంఖం పూరించారు. అంతే గ్రామపంచాయతీ సర్పంచి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా తమ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మద్యం, గుడుంబా అమ్మకాలు జరప రాదని, బెల్టుషాపులు కూడా పెట్టరాదని తీర్మానించారు. ఒకవేళ తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరైనా మద్యం బెల్టు షాపు ఏర్పాటు చేసి అమ్మితే మాత్రం వారికి రూ.20వేలు, పక్కగ్రామంలో ఎక్కడైనా తాగి వచ్చి ఊళ్లో గొడవలు, ఘర్షణలకు పాల్పడితే రూ.2వేలు జరిమానా విధించాలని తీర్మానం చేశారు. గౌరారం ఇచ్చిన స్ఫూర్తిని అందుకుని నడికుడి, పెద్ద ఆర్లగూడెం గ్రామపంచాయతీలు సైతం మద్యపాన నిషేధానికి నడుంబిగించాయి. గౌరారం బాటలోనే వారు కూడా సమావేశం ఏర్పాటు చేసుకుని మద్యనిషేధం విధించి తీర్మానాలు చేశారు. ఇలా ఈ మూడు గ్రామాల చైతన్యంతో పక్క పంచాయతీలైన మారాయిగూడెం, కొత్తపల్లి, పైడిగూడెంలలో కూడా గిరిజన యువకులు, మహిళలు మద్యపాన నిషేధానికి ముందుకొచ్చారు. గ్రామాల్లో సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తూ గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రెండు మూడు రోజుల్లో ఈ మూడు గ్రామపంచాయతీల్లో సైతం మద్యనిషేధం విధిస్తూ తీర్మానాలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. గిరిజన గ్రామాల్లో వచ్చిన ఈ చైతన్యం చూసి మిగిలిన పంచాయతీ వాసులు కూడా అడుగులు ముందుకేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల మండలమైన దుమ్ముగూడెంలో గిరిజన గ్రామాల్లో రాజుకున్న ఈ మద్యపాన నిషేధ ఉద్యమం దావానంలా వ్యాపిస్తోంది. గౌరారం గ్రామపంచాయతీ సర్పంచి కణితి రాముడు ఈ ఉద్యమానికి నాంది పలికారు. ఈయన గ్రామంలో బీఏ బిఎడ్ పూర్తి చేసిన యువకుడు. గ్రామంలో నిత్యం ఘర్షణలు, కొట్లాటలు, కుటుంబాల్లో అశాంతి, పోలీస్‌స్టేషన్ల ఎక్కటం, ఆర్థికంగా చితికిపోవడం వంటి సంఘటనలు ఈ యువ ప్రజాప్రతినిధి కణితి రాముడిని కలచి వేశాయి. గ్రామంలో తనతో పాటు చదువుకున్న మరికొందరు యువకులను చేరదీసి గ్రామంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించి మద్యం మహమ్మారీ కాపురాలను ఏ విధంగా కూల్చివేస్తుందో కూలంకషంగా చర్చించారు.

గవర్నర్‌పై విమర్శల వెల్లువ

≫ కేబినెట్ మంత్రులు, ప్రతిపక్ష నేతలతో పాటు ఇతర పక్షాల నేతలను, పుర ప్రముఖులను గవర్నర్ ఆహ్వానిస్తుంటారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా గవర్నర్ సిఎంకెసిఆర్‌తో పాటు భారీ నీటిపారుదల మంత్రి హరీష్‌రావును పొగడ్తలతో ముంచెత్తడం పట్ల గవర్నర్ తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. గత 15 రోజులుగా ఎపికి కొత్త గవర్నర్ కావాలని బిజెపి బహిరంగంగా డిమాండ్ చేస్తోంది. కేంద్రానికి బిజెపి ఎంపీ హరిబాబు లేఖ కూడా రాశారు. గవర్నర్ మార్పు డిమాండ్ విషయంలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దగా స్పందించడం లేదు. అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో గవర్నర్ నరసింహన్‌ను టిఆర్ఎస్‌తో పాటు తెలంగాణ ప్రాంతంలోని అన్ని పక్షాల నేతలు వ్యతిరేకించిన సందర్భాలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టిడిపి, బిజెపి నేతలు నరసింహన్‌కు అండగా ఉన్నారు. ఇప్పుడు ఏపి నుంచి ఇదే గవర్నర్‌పై బిజెపి నేతల నుంచి వ్యతిరేకత ప్రారంభం కాగా, తెలంగాణలో కాంగ్రెస్ నేతలు అందుకున్నారు. ఇప్పుడు మొత్తంగా తెలుగురాష్ట్రాల ఉమ్మడి గవర్నర్‌ను బిజెపి, కాంగ్రెస్ నేతలు, తాజాగా లెఫ్ట్ నేతలు వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను సమర్థిస్తున్న గవర్నర్‌పై వ్యంగ్యాస్త్రాలు ఎందుకు? గవర్నర్, రాష్ట్రంతో సంబంధాలు ఉండొద్దా? గవర్నర్, సిఎం మధ్య హోరాహోరీ ఉంటేనే విపక్షాలకు సంతృప్తిగా ఉంటుందా? ఫ్రెండ్లీగా ఉంటే కుదరదా? అనే ప్రశ్నలు టిఆర్ఎస్ వర్గాలు నుంచి వస్తున్నాయి. కేంద్రం పంపే ప్రతినిధిగా గవర్నర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా పనిచేయాలి కదా. ఆయనను ఎవరు అపాయింట్ చేశారనేది కాదు ముఖ్యం ప్రస్తుతం కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నది అన్నదే ప్రధానం కదా? కాంగ్రెస్ హయాంలో కేంద్ర, రాష్ట్రాల్లో ఒకేపార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు గవర్నర్ల వ్యవహారం ఎలా ఉండేది? ప్రశ్నలు వస్తున్నాయి. గవర్నర్ ప్రభుత్వానికి రాజ్యాంగ అధినేత ఆయన తరఫునే ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రిమండలి పనిచేయడం పూర్తి రాజ్యాంగ బద్ధమే. తన ప్రభుత్వాన్ని తాను సమర్థించడం కానిస్టిట్యూషనల్ హెడ్‌గా ప్రతి గవర్నర్ విధి కాదా? అని అంటున్నారు.

ఏపిలో తాత్కాలిక రాజ్‌భవన్ గురించి ఊసే లేదు

నిజానికి కొంత కాలం వరకు ఉమ్మడి రాష్ట్ర విభజన సమస్యలు తీరనందున రెండు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్ ఇంకా అవసరమనే అభిప్రాయం ఉంది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పదేళ్లపాటు ఉంటుందని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో పెండింగ్‌లో విభజన సమస్యలను పరిష్కరించుకునేందుకు ఉమ్మడి గవర్నర్ అవసరమనే వాదన ఉంది. గవర్నర్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి కావడంతో రెండు రాష్ట్రాలకు సంబంధించి విభజన సమస్యలను పరిష్కరించేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఒకేచోట కూర్చొబెట్టే అవకాశం ఉంటుంది. ఈ పనిని కేంద్రం నేరుగా చేయాలంటే కష్టం కూడా. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే గవర్నర్ నరసింహన్‌ను ఇంకా కొనసాగిస్తున్నారు. 8 ఏళ్లుగా ఇక్కడే ఉన్న ఆయన ఏపికి పూర్తి స్థాయి గవర్నర్ కాగా, తెలంగాణకు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కానీ ఆయన ఇప్పుడు తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌గా, ఏపికి ఇన్‌చార్జ్ గవర్నర్‌గా ఉన్నారని భావిస్తున్నారు. అందుకనే ఏపి నుంచి కొత్త గవర్నర్ కావాలంటూ డిమాండ్ వస్తుంది. హైదరాబాద్‌లో ఉంటున్న నరసింహన్ ఏపి వ్యవహారాలను సరిగ్గా చూసుకోలేక పోతున్నారని వ్యాఖ్యానాలు వచ్చాయి. అవసరమైనప్పుడల్లా ఏపి పర్యటనకు వెడుతున్న గవర్నర్ నరసింహన్ అక్కడే రాత్రిపూట బస చేసేందుకు క్యాంప్ కార్యాలయం కూడా లేదు. ఏపిలో కొత్త హైకోర్టు భవనాల గురించి ఆలోచిస్తున్న అక్కడి సర్కార్, తాత్కాలిక రాజ్‌భవన్ గురించి చర్చించడం లేదు. గవర్నర్ వస్తే ఎక్కడ బస చేస్తారనే చర్చలేదు.

వారం - వర్జ్యం

23-1-2018 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, పుష్యమాసం శుక్లపక్షం
షష్ఠి సా. 4.40
ఉత్తరాభాద్ర ఉ. 8.08
రా. ఉ. 3.00-4.30
యమ. ఉ. 9.00-10.30
వ. రా. 8.21-9.59

వార్తాఫలం

మేషం: ఉద్యోగాభివృద్ధిని పొందుతారు. సౌఖ్యాన్ని పొందుతారు. ప్రయత్నకార్య సిద్ధి. కొత్త సామాగ్రిని కొనుగోలు చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

వృషభం: స్త్రీలచే కొన్ని బాధలకు అవకాశం. ధనవ్యయం చేస్తారు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

మిథునం: వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు. మనోవ్యథలకు అవకాశం. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

కర్కాటకం: వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. ప్రమోషన్స్‌కు అవకాశం. మనోవ్యథలకు అవకాశం. అయినా ధైర్యంగా ఉంటారు.

సింహం: యత్నకార్యసిద్ధి. మనోవేదనలకు అవకాశం. వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

కన్య: యత్నకార్యసిద్ధి, వాహనయోగం, ధనలాభాలను పొందుతారు. కొన్ని అనారోగ్యసమస్యలకు వకాశం. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

తుల: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. దారిద్ర్య సమస్యలకు అవకాశం. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం: కొన్ని తొందరపాటు చర్యలకు పూనుకుంటారు. ధననష్టాలకు అవకాశం. వృత్తిలో లాభాలను పొందుతారు. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. రుణాలు తీరుస్తారు.

ధనుస్సు: ఉద్యోగభంగానికి అవకాశం. వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. సంతాన విషయ చర్చలకు అవకాశం. రుణాలు చేస్తారు.

మకరం: కొన్ని కుటుంబ సమస్యలకు అవకాశం. వ్యాపారం తగ్గుదలకు అవకాశం. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: ధనవ్యయాలకు అవకాశం. కొన్ని ఆపదలకు అవాశం. మానసిక ఆందోళనలకు అవకాశం. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు. ప్రముఖులవల్ల సమాచారం తెలుసుకుంటారు.

మీనం: కొన్ని ఆపదలకు అవకాశం. గృహంలో రుణాలు చేస్తారు. వాహన యోగం, మృష్టాన్న భోజనం చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఒక్క శాతం సంపన్నుల చేతిలో 82 % సంపద

≫ అందిచబోతున్నారట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూడిట రెండొంతుల సంపద మోనోపొలీ ద్వారానే సంపాదించిందని రేటింగ్ సంస్థ పేర్కొంది. సామాన్యుల సంపద మాత్రం సంపన్నుల స్థాయిలో పెరగటంలేదని రేటింగ్ సంస్థ పేర్కొంది. భారత్, ఫిలిపీన్స్ దేశాలలో సిఈఓలకు సాధారణ వర్కర్ల వేతనాల మధ్య భారీ అంతరం ఉందని తెలిపింది. ఇతర దేశాలలో ఇది 73శాంతంగా ఉంటే భారత్ లో 74శాంతంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక మందగమనం వల్ల ఈ అంతరాన్న తగ్గించాలంటే సిఈఓలు 40నుండి 60శాంతం తమ వేతనాలను తగ్గించుకోవాలని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

పెట్టుబడులే ప్రధానం

≫ అంశాలు కీలకంగా దావోస్ సదస్సులో ప్రస్తావిస్తారని ఇప్పటికే అజెండాఖరారయింది. మొత్తం బిజినెస్ లీడర్లలో టాప్‌బ్యాంకర్ ఉదయ్ కోటక్ వంటి వారుసైతం స్విస్‌స్కీ రిసార్టునుంచి దావోస్‌కు హాజరవుతున్నారు. దౌత్యపరంగా భారత వైఖరిపై ఆయన ఒక స్పష్టమైన వివరణ ఇవ్వబోతున్నారు. స్పైస్‌జెట్ సిఇఒ అజయ్‌సింగ్ ఏవియేషన్ రంగంలో ఒక్క సారిగా మలుపులు తిప్పిన వ్యక్తి. దావోస్‌లో భారత్ విజయగాథను ప్రధాని వివరిస్తారని వెల్లడించారు. ఐసిఐసిఐ బ్యాంకు సిఇఒ ఎండి చందాకొచ్చర్ మాట్లాడుతూ అనేకరంగాల్లో భారత్ దశదిశలా అభివృద్ధిచెందిందని భవిష్యత్తులో సత్వర అభివృద్ధితో ప్రపంచదేశాల ఇన్వెస్టర్లను చూరగొంటుందని అన్నారు. భారత్‌కు చెందిన వివిధకంపెనీల సిఇఒలు మాట్లాడుతూ ఈసారి ప్రధాని ప్రసంగం ఆసక్తిదాయకంగా ఉంటుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సదస్సు చివరిరోజుకు హాజరవుతుండటంతో ఆయన అమెరికాఫస్ట్‌నినాదం ముందు భారత్ భవిష్యత్‌ప్రణాళికలు ఏవిధంగా ఉంటాయన్నదే సర్వత్రా చర్చనీయాంశం అయింది.



సోమవారం జ్యూరిచ్‌లో తెలంగాణ ఎన్నారైలతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

ఎన్నారైలే తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లు

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: బంగారు తెలంగాణ కల సకారంలో ప్రవాస తెలంగాణ వాసులు కలిసి రావాలని పురపాలక శాఖమంత్రి కె.తారకరామారావు పిలుపునిచ్చారు. సోమవారం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ నగరంలో ఆయన తెలంగాణ ఎన్నారైలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ పాలసీలు, రాష్ట్రంలో వాటి అమలు వంటి అంశాలపై మంత్రి సుదీర్ఘంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయాలపై సైతం మంత్రి ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు నాటి ఆయోమయ పరిస్థితి నుంచి ప్రభుత్వ అద్భుతమైన ప్రగతి దిశగా రాష్ట్రాన్ని తీసుకుపోతుందన్నారు. దశాబ్దంన్నర క్రితం ఏర్పాటైన రాష్ట్రాలు కూడా ఇంకా పూర్తిగా కుదురుకోని పరిస్థితుల్లో ఉంటే తెలంగాణ రాష్ట్రం మాత్రం మూడున్నర సంవత్సరాలలోనే అనేక రంగాల్లో దేశానికి ఆదర్శవంతమైన విధానాలతో ముందుకుపోతుందన్నారు.

బడ్జెట్ 2 లక్షల కోట్లు!

≫ రికార్డులు చెబుతున్నాయి. అంటే మరో ఎనిమిది వేల కోట్లను మూడు నెలల్లో పూర్తి స్థాయిలో వ్యయం చేయడం సాధ్యం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. నీటిపారుదలరంగంలో కూడా మొత్తం వ్యయం 15 వేల నుంచి 18 వేల రూపాయల వరకు చేరడం కూడా కష్టమని భావిస్తున్నారు. అంటే ఈ 2ప్రధాన రంగాల్లోనే వ్యయం 12 వేల నుంచి 15 వేలకు తక్కువ జరిగే అవకాశాలున్నాయి. దీంతో కీలక రంగాలకు బడ్జెట్ కేటాయింపులకు వాస్తవ వ్యయానికి పొంతన లేని దుస్థితికి కారణాలు ఏమిటనేది ప్రశ్నగా ముందుకు వస్తున్నది. ఈ మేరకు రెవెన్యూ తగ్గుదలే ప్రధాన కారణమని సమాధానం వస్తుండగా, మరో కారణంగా ఈ భారీ మొత్తాలను వ్యయం చేసే స్థాయిలో ఆయా రంగాల అధికారులు సమాయత్తం కాలేకపోతున్నారనే మరో జవాబును ప్రస్తావిస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతి నాటి నుంచి కూడా వరుసగా ప్రతి బడ్జెట్‌లోనూ ఇరిగేషన్ వ్యయం తక్కువగా జరుగుతున్నది.

దామాషాగా పెరగని పెట్టుబడి వ్యయం

రాష్ట్ర రెవెన్యూ ప్రతి సంవత్సరం 13 శాతం నుంచి 18 శాతం వరకుపెరుగుతున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆదాయం పెరుగుదల మరింత అధికంగా ఉన్నట్లుగా అధికార యంత్రాంగం వివరిస్తున్నది. ఈ మేరకు 2015-16 ఆర్థిక సంవత్సరంలో39,974 కోట్ల 63 లక్షల రెవెన్యూ ప్రభుత్వ ఖజానాలో జమకాగా 2016-17 లో సవరించిన అంచనా రాబడి 50,126 కోట్ల 39 లక్షలు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 62,619 కోట్ల రెవెన్యూ వస్తుందని అంచనా వేశారు. ఇందులో రాష్ట్ర స్వంత రాబడులకుతోడు కేంద్రం అందించే పన్నుల వాటా మొత్తాలు, గ్రాంట్లు, నాన్ టాక్స్ ఆదాయం కూడా కలిసి ఉంది. అసలు ఆదాయం ఈ మేరకుండగా రెవెన్యూ వ్యయం ప్రతి ఏటా ఇంతకు మించి ఉండటం గమనార్హం. ఈ మేరకు రెవెన్యూ వ్యయం 2015-16లో వాస్తవంగా 75,895 కోట్ల 74 లక్షలు అయింది. కాగా 2016-17లో అది 86,870 కోట్ల38 లక్షలుగా ఉంటుందని సవరించిన అంచనాల్లో బయటపడింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,08,511 కోట్ల 73 లక్షల రూపాయలకు పెరుగుతుందని అంచనా వేశారు. దీంతో రుణాలు ఇతరత్రా సర్దుబాట్లతో భారీ బడ్జెట్‌లు రూపొందించడం తప్పనిసరి అవుతున్నది. పెట్టుబడి వ్యయం కూడా పెరుగుతున్న వ్యయంలో అదే దామాషాలో జరగకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రగతి పద్దు పేరుతో వార్షిక ప్రణాళికలను ప్రకటిస్తున్నా, బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఈ మొత్తాలను పూర్తి స్థాయిలో ఏ సంవత్సరంలోనూ ఖర్చు చేయలేకపోతున్నారు. రెవెన్యూ వ్యయం తప్పని ఖర్చు కావడంతో ఈ మేరకు పెట్టుబడి వ్యయంలో కోత పడుతున్నది. అంచనాలు అధికంగా ఉన్నప్పటికీ 2015-16 ఆర్థిక సంవత్సరంలో కేవలం 13,590 కోట్ల 39 లక్షల రూపాయలు మాత్రమే పెట్టుబడి వ్యయం జరిగింది. ఒక 2016-17 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం పెట్టుబడి వ్యయం 21,524 కోట్ల30 లక్షలుంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పెట్టుబడి వ్యయంగా 30,929 కోట్ల 94 లక్షలు ఖర్చు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. కానీ ప్రణాళికా వ్యయంగా అంటే ప్రగతి పద్దుగా బడ్జెట్‌లో భారీ మొత్తాన్ని చూపారు. ఈ మేరకు ప్రగతి పద్దు 88,038 కోట్ల 80 లక్షలుగా అంచనా వేశారు. గతంలోనూ వార్షిక ప్రణాళికలు భారీగానే ఉన్నాయి. 2016-17లో బడ్జెట్‌లో 67,630 కోట్ల 73 లక్షల మొత్తాన్ని ప్రణాళికా వ్యయంగా చూపగా ఆర్థిక సంవత్సరాంతానికి సవరించిన అంచనా అది 51,290 కోట్ల92 లక్షలకు తగ్గిపోయింది. వాస్తవ అభివృద్ధికి దర్పణం పట్టే ప్రగతి పద్దులు వాస్తవ వ్యయాలు పరిశీలిస్తే ఏ సంవత్సరంలోనూ ఈ మొత్తాలను తక్కువగా ఖర్చు చేయడం వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అంటే ఆస్తుల కల్పన జరగడం లేదని ఆర్థిక రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంచనా మేరకు ఆదాయం పెరగకపోవడం వల్లనే పెట్టుబడిరంగంలో వ్యయాలు తగ్గిపోతున్నాయని వారు వివరిస్తున్నారు. అయితే ప్రభుత్వం సంక్షేమ రంగాల్లో అధిక వ్యయంచేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది, బడ్జెటేతర వ్యయం పెరగడం కూడా ఇందుకు కారణమనే విశ్లేషణలు వస్తున్నాయి.

అప్పులు-గ్యారంటీలు కూడా పెరుగుతున్నాయి

తెలంగాణలో అప్పులు అధికమవుతున్నాయనే విమర్శలున్నాయి. ఎఫ్ఆర్‌బిఎం చట్ట పరిధిలోనే రుణాలు స్వీకరిస్తున్నామని పాలనా యంత్రాంగం పదేపదే చెబుతున్నా, కార్పొరేషన్ల పేరుతో మరింత రుణం తీసుకుంటున్నారు. రాష్ట్ర స్థూల ఆదాయం (జిఎస్‌డిపి)లో మూడు శాతం వరకు రుణాలు తీసుకోవడానికి కేంద్రం ఈ చట్టం కింద అనుమతినిస్తున్నది. తెలంగాణకున్న ప్రత్యేక పరిస్థితులను వివరించడం ద్వారా మరో అర శాతం అంటే .5 శాతం అదనంగా అప్పు తీసుకునే వెసులుబాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి లభించింది. రాష్ట్ర జిఎస్‌డిపి మరో 90 లక్షలకు కొత్త ఆర్థిక సంవత్సరంలో పెరుగుతుందనే అంచనాకు వస్తున్నందున మొత్తం జిఎస్‌డిపి సుమారు ఏడు లక్షల కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. అధికారికంగా బడ్జెట్ నిబంధనల మేరకు ప్రభుత్వమే అప్పు తీసుకునే సౌలభ్యంతోపాటు విద్యుత్ రంగానికి ఇచ్చే గ్యారంటీలతో పాటు ఇతర కార్పొరేషన్లకు గ్యారంటీలిచ్చి అప్పులు తీసుకుంటున్నారు. మిషన్ భగీరథ బృహత్తర పథకానికి దాదాపు 42 వేల కోట్ల రుణాలను బడ్జెట్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ద్వారా సేకరిస్తున్నది. ఈ రుణాలపై తర్వాతి కాలంలో అసలు, వడ్డీని ప్రభుత్వమే చెల్లించక తప్పదు. ప్రజలకు రక్షిత తాగు నీరు అందించే ఈ కార్యక్రమం వల్ల ఎంతో మేలు జరుగుతున్నప్పటికీ తీసుకున్న అప్పుతో అవి అమలు జరుగుతున్నందున వారి నుంచి తర్వాత ఏ స్థాయిలోనూ వసూళ్లు ఉండవు. కాబట్టి రుణం ఎంత పెరిగినా, వడ్డీ అసలు ఎంతగా ఉన్నా తర్వాతి దశల్లో ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లింపులు జరగాల్సిందే. ఇక భారీ నీటిపారుదల ప్రాజెక్టు అయిన కాళేశ్వరం కోసం కూడా రుణాలు కార్పొరేషన్ ద్వారానే సాధిస్తున్నారు. ఇది అంతే. ప్రాజెక్టుల కింద ఆయకట్టుల్లో ఎక్కడా కూడా రైతుల నుంచి ప్రాజెక్టు వ్యయాన్ని శిస్తు రూపేణ వసూలు చేసే సంప్రదాయం లేదు. గతంలో ప్రాజెక్టుల నిర్వహణ కోసం శిస్తు వసూలు చేసే విధానం ఉన్నప్పటికీ దేశ వ్యాప్తం ఈ పద్ధతికి పుల్‌స్టాప్ పెట్టారు. కార్పొరేషన్ల ద్వారా రుణాలు సేకరిస్తున్న వాటిలో కాళేశ్వరం వంటి పథకాలు ఆస్తుల కల్పన కింది వస్తుండగా ఇతరత్రా ఖర్చులు రెవెన్యూ వ్యయంగానే మిగిలిపోతున్నది.

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:137 DrawDate on:22/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 285644
2nd Prize Rs.7000/- 45365
3rd Prize Rs.3500/-
01377 24126 28471 30509 49105
67135 70523 73584 75870 95235
4th Prize Rs.200/-
0023 1687 2204 2315 3031 5184 5186
5298 7907 8838
5th Prize Rs.100/-
0634 3972 4052 4451 6637 7524 8317
8613 9582 9843
6th Prize Rs.50/-
0224 1229 2944 4717 6938 7826 9314
0308 1266 3032 4925 7088 7860 9347
0346 1331 3109 4931 7275 7863 9364
0355 1725 3206 5219 7299 7996 9399
0512 1819 3325 5237 7316 8154 9494
0589 2045 3350 5255 7386 8248 9511
0630 2424 3761 5309 7401 8306 9674
0669 2466 3835 5404 7421 8407 9726
0755 2541 4011 5480 7466 8824 9745
0822 2656 4054 5788 7499 8854 9875
0853 2658 4121 5974 7543 8946
0885 2733 4282 6328 7671 9022
0897 2756 4350 6657 7724 9090
0901 2893 4492 6763 7750 9094
1167 2923 4620 6854 7764 9267

KUIL SERIES
1st Prize Rs.50000/- 595962
2nd Prize Rs.7000/- 72208
3rd Prize Rs.3500/-
07566 10889 24397 48911 51566
53678 58983 76762 85025 91478
4th Prize Rs.200/-
0861 1164 1611 2201 2908 3880 4286
4362 7133 7227
5th Prize Rs.100/-
0137 0407 0661 1163 3746 5300 6275
6386 7418 9821
6th Prize Rs.50/-
0020 1625 2603 4293 5811 7315 8910
0043 1801 2707 4478 5816 7446 9061
0084 1818 2736 4521 5829 7583 9337
0140 1901 2956 4529 5905 7687 9435
0157 1908 2958 4589 6041 7690 9586
0210 1910 3074 4903 6132 7888 9629
0263 1929 3342 4970 6267 8068 9668
0343 1953 3394 5075 6278 8213 9768
0505 2017 3499 5086 6714 8244 9958
0757 2065 3756 5183 6834 8290 9998
0768 2176 3781 5321 7039 8321
0795 2211 3905 5355 7080 8337
0827 2373 3930 5462 7147 8592
1136 2513 4214 5481 7252 8780
1179 2551 4250 5637 7276 8897

ROSA DEER ROYAL MONDAY
Draw No:137 DrawDate on:22/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 976382
2nd Prize Rs.7000/- 79104
3rd Prize Rs.3500/-
14185 36317 53384 70005 72983
80848 86280 92847 94104 95812
4th Prize Rs.200/-
0417 1888 2110 3576 4454 5062 5934
7913 8847 8937
5th Prize Rs.100/-
0021 0682 1200 1316 2067 5754 6237
6783 8115 8841
6th Prize Rs.50/-
0070 1657 2754 4348 5999 7167 8662
0105 1699 2883 4391 6017 7365 8691
0364 1754 3140 4396 6073 7380 8940
0524 1883 3337 4572 6153 7588 9076
0576 1934 3496 4735 6272 7703 9133
0857 2013 3530 4837 6308 7736 9166
0921 2137 3563 4920 6408 7770 9225
1008 2159 3619 4954 6419 7877 9483
1188 2183 3621 5019 6498 7994 9730
1218 2193 3662 5259 6794 8013 9776
1241 2473 3902 5327 6810 8063
1323 2481 3950 5533 6819 8118
1360 2549 4023 5619 7038 8359
1463 2593 4199 5825 7115 8548
1618 2606 4296 5996 7129 8584

DEER SERIES
1st Prize Rs.50000/- 556406
2nd Prize Rs.7000/- 22249
3rd Prize Rs.3500/-
04851 06661 17313 26179 30703
33525 39342 49400 70687 94568
4th Prize Rs.200/-
0115 0165 1527 1865 3780 4275 6955
7450 8098 9507
5th Prize Rs.100/-
1196 2094 2851 3731 3894 5597 6956
7196 7205 7879
6th Prize Rs.50/-
0038 1559 2949 4329 6171 7059 8701
0108 1776 2990 4386 6243 7081 8813
0174 1854 3119 4712 6292 7221 8869
0192 2019 3148 4943 6325 7469 8883
0616 2027 3362 5201 6417 7535 9222
0622 2289 3376 5216 6537 7697 9353
0808 2307 3429 5226 6588 7705 9414
0844 2360 3477 5322 6646 7767 9677
0862 2426 3489 5445 6665 7848 9759
0988 2444 3511 5488 6667 7989 9975
1131 2628 3693 5838 6738 8087
1140 2737 3762 5864 6741 8142
1192 2750 3887 5873 6746 8156
1197 2832 3995 5939 6782 8264
1240 2914 4243 6068 6947 8324

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:137 DrawDate on:22/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 239469
2nd Prize Rs.7000/- 91005
3rd Prize Rs.3500/-
00562 11375 35285 41389 47438
61616 77024 78473 97426 98349
4th Prize Rs.200/-
0404 1480 2366 4306 6580 7097 7356
8881 9907 9977
5th Prize Rs.100/-
4003 4685 5529 5543 5984 6968 7122
7756 8880 9684
6th Prize Rs.50/-
0035 1717 2741 4398 5935 7328 9264
0121 1771 2844 4533 6003 7393 9281
0227 1822 2846 4670 6042 7685 9370
0350 1960 2880 4761 6429 8124 9386
0375 1983 2894 4957 6532 8172 9389
0457 2059 3055 4974 6571 8253 9514
0489 2070 3485 5180 6701 8282 9648
0745 2248 3589 5218 6924 8451 9736
0760 2358 3712 5330 6961 8478 9778
0832 2362 3831 5419 7079 8524 9786
0931 2371 3834 5443 7141 8622
0966 2395 4044 5484 7200 8939
1114 2489 4162 5666 7206 9085
1574 2503 4267 5695 7228 9150
1649 2539 4287 5698 7270 9156

NALLANERAM SERIES
1st prize Rs.50.000/- 876839
2nd Prize Rs.7000/- 15046
3rd Prize Rs.3500/-
10242 26291 27411 30315 35635
72535 81986 82046 91821 96956
4th Prize Rs.200/-
1522 2938 3827 4174 6361 6554 6643
7164 7762 9696
5th Prize Rs.100/-
0877 4107 4369 5430 6020 6256 6703
6920 8820 9463
6th Prize Rs.50/-
0025 1749 3176 4463 5707 7271 9152
0068 1782 3249 4482 5755 7318 9194
0117 1799 3257 4536 5837 7455 9219
0216 1812 3271 4664 5975 7541 9470
0384 1875 3340 4721 5987 7574 9498
0420 1941 3426 4865 6054 8088 9542
0656 2390 3454 4945 6059 8135 9551
0666 2446 3805 5085 6149 8263 9834
0737 2584 3891 5155 6287 8297 9913
0791 2687 3944 5190 6310 8406 9964
1060 2692 4115 5371 6413 8826
1253 2785 4157 5394 6599 8827
1267 2849 4254 5409 6896 8858
1304 2885 4337 5454 7083 8919
1670 2920 4443 5512 7100 9147

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:137 DrawDate on:22/01/18

KUMARAN SERIES
1st prize Rs.50.000/- 333243
2nd Prize Rs.7000/- 51921
3rd Prize Rs.3500/-
03166 31027 32384 36642 50459
57170 59018 68149 76613 77660
4th Prize Rs.200/-
1664 2133 2151 2240 4007 4782 6048
6707 7423 8589
5th Prize Rs.100/-
1127 1371 4360 4660 4982 6277 7663
8230 9247 9611
6th Prize Rs.50/-
0007 1117 2575 3599 5998 7712 9052
0089 1310 2598 3670 6156 7741 9059
0091 1448 2625 4197 6428 7808 9111
0286 1606 2762 4256 6501 7818 9291
0318 1701 2780 4404 6586 7828 9619
0360 1842 2817 4732 6601 7842 9711
0590 1849 2905 4760 6623 7949 9859
0644 1867 2918 4808 6674 8023 9872
0652 2062 3024 4933 6780 8152 9892
0732 2178 3335 5074 6815 8170 9969
0764 2182 3391 5375 6849 8234
0816 2253 3481 5398 6942 8631
0964 2267 3508 5425 6992 8667
0977 2432 3544 5492 7367 8778
1101 2552 3547 5840 7472 8995

VISHNU SERIES
1st prize Rs.50.000/- 879153
2nd Prize Rs.7000/- 96211
3rd Prize Rs.3500/-
11345 13719 17225 21318 34317
66926 73706 75349 88443 97553
4th Prize Rs.200/-
0714 2047 2107 3168 5143 5257 5797
6330 7918 9645
5th Prize Rs.100/-
1510 3303 4956 5938 6137 6381 6898
9350 9367 9604
6th Prize Rs.50/-
0149 1119 3030 4163 5831 7453 9131
0155 1449 3172 4505 5882 7484 9136
0202 1810 3262 4582 6065 7516 9145
0223 1993 3322 4637 6114 7536 9258
0411 2009 3323 4695 6369 7569 9468
0441 2014 3368 4719 6414 7695 9499
0504 2052 3378 4772 6461 8018 9709
0551 2074 3386 5014 6594 8520 9779
0569 2083 3433 5076 6687 8523 9820
0681 2105 3465 5097 6764 8762 9857
0683 2171 3727 5324 6812 8832
0729 2428 3755 5329 6833 8898
0807 2547 3919 5494 6910 9003
0835 2574 4077 5598 7093 9007
0882 2950 4108 5606 7257 9071

పూర్తి కావస్తున్న సకల నేరగాళ్ల సమగ్ర సర్వే

పరారీలో ఉన్న నేరగాళ్ల కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు

జియో ట్యాగింగ్‌తో నేరాలకు దూరంగా ఉంటామని పలువురు నేరస్తుల ప్రమాణం

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా నేరగాళ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ఉద్దేశించిన సకల నేరగాళ్ల సమగ్ర సర్వే పూర్తి కావస్తోంది. ఈ నెల 18వ తేదీన మొదలైన నేరగాళ్ల సర్వే వాస్తవానికి రెండు మూడు రోజుల్లోనే పూర్తవుతుందని ఉన్నతాధికారులు మొదట భావించారు. అయి తే అనేక మంది నేరగాళ్లు ఇదివరకు ఇచ్చిన చిరునామాల వద్ద వుండక పోవడం, మరికొందరు నేరస్తులు పరారీలో వుండడం, మరికొందరు ఇతర రాష్ట్రాలకు వెళ్లడం లే దా జైళ్లలో నిర్బంధించ బడడం వంటి కారణాల వల్ల పోలీసు శాఖ అనుకున్న సమయంలో సమాచారం సేకరించలేక పోయిందని చెప్పాలి. ఇక కరుడుగట్టిన నేరగాళ్ల ఆగడాలకు పుల్‌స్టాఫ్ పెట్టేందుకుగానూ దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్న జియో ట్యాగింగ్ అనేక మంది నేరస్తుల్లో మార్పు తెస్తుందని పోలీసులు చెబుతున్నారు. జి యో ట్యాగింగ్‌కు భయపడి చాలా మంది నేరగాళ్లు తాము భవిష్యత్తులో నేరాలు చేయబోమని, సర్కారు ఇచ్చే పునరావాసంతో జీవిస్తామని ప్రమాణం చేస్తున్నారని పో లీసులు అంటున్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని నేర రహితంగా మార్చేందుకు పోలీసు శాఖ వినూత్నంగా చేబట్టిన సకల నేరగాళ్ల సమ గ్ర సర్వే మొత్తం మీద మంచి ఫలితాలనే ఇవ్వసాగింది. రా ష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో 2.49 లక్షల మంది నేరగాళ్లు వున్నట్లు నిర్ధారించిన పోలీసు అధికారులు వీరంతా ఇప్పుడు ఏం చేస్తున్నారు...? ఎలా జీవిస్తున్నారు...? గ డచిన పదేళ్ల కాలంలో వీరి నేర చరిత్ర ఏమిటీ...? వీరి కుటుంబాలు ఎలా వున్నాయి...? ఇందులో ఎవరైనా నేరమయ జీవితంలో వున్నారా...? వుంటే వారి నేర చ రిత్ర ఏమిటీ...? అనే వివరాల సేకరణ కోసం పోలీసులు ఈ నెల 18వ తేదీ నుంచి పట్టణాలు, పల్లెలలో తిరుగుతూ శ్రమిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి రోజునే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పోలీసు ఉన్నతాధికారులు భావించినా తొలిరోజు కేవలం 30 శాతం నేరగాళ్ల వివరాలు మాత్రమే సేకరించగలిగారు. నేరగాళ్ల వివరాల సేకరణకు సంబంధించిన సమాచారం నేరస్తులకు ముందుగా లేక పోవడంతో చాలా మంది అందుబాటులో లేకుండా పోయారు. వాస్త వానికి నేరగాళ్లు, రౌడీలకు సంబం ధించిన వివరా ల సేకరణ ఇప్పటి వరకు మొదట పోలీసు స్టేషన్ల వారిగా ఆ తరువాత సబ్ డివిజన్ల వారిగా వుండే ది. అంటే ఒక పోలీసు స్టేషన్ పరిధిలో వుండే నేరగాళ్లు లేదా రౌడీలను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారి ముందస్తు సమాచారం ఇచ్చి స్టేష న్‌కు పిలిపిస్తారు. ఈ విషయంలో స్టేషన్‌లోని సెక్టార్ ఎస్ఐలతో పాటు ఆ ప్రా ంతంలోని ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుంటారు. ఈ సమావేశానికి కచ్చితంగా నేరగాళ్లు, రౌడీలు రావా ల్సిందే. ఈ సమావేశంలో పాల్గొన్న రౌడీలు, నేరగాళ్ల వివ రాలను పోలీసులు తీసుకోవడంతో పాటు ఇందులో చురుకుగా వుండే వారిని మందలించడంతో పాటు కుటుంబసభ్యులు, ప్రజా ప్రతినిధుల హామీలతో బైండోవర్ చేయి ంచి విడిచి పెడతారు. వీరిపై పోలీసు స్టేషన్‌లలో హిస్టరీ షీట్లు తెరుస్తారు. ఇలా వుండే వారు ప్రతీ వారం లేదా నెలకు ఓసారి పోలీసు స్టేషన్‌కు వచ్చి సంతకాలు చేసి తాము ఏం చేస్తున్నామనేది వెల్లడించాల్సి వుంటుంది. వీరు చెప్పేది నిజమని చెబుతూ ఎవరైనా సాక్ష్యం చెప్పాల్సి వుంటుంది. వయస్సు మళ్లిన వారు నేరాలకు దూరంగా వున్న వారిపై వున్న హిస్టరీ షీట్లు తొలగిస్తారు. వారిపై వున్న కేసులు కోర్టుల్లో ముగిస్తే సాధారణ జీవితం గడపమని చెబుతారు. అవసరమైతే పోలీసులే వారికి ఏ దైనా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తారు. ఈ వ్యవహారం ప్రతీ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా జరిగేదే. రౌడీలపై వుండే రౌడీషీట్ల తొలగింపు విషయంలో ప్రతీ ఏడాది పోలీసు స్టేషన్ల వారిగా, సబ్ డివిజన్ల వారిగా, చివరగా జిల్లాలు, జోన్ల వారిగా జరుగుతుంటుంది. ఈ సమావేశంలో అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా వుంటున్న వారిపై రౌడీషీట్లను తొలగి స్తుండగా కొత్తగా రగడ చేసే వారిపై రౌడీషీట్లు తెరుస్తుంటారు. అయితే దీనికి భిన్నంగా ఒకేసారి నేరగాళ్ల వివరాలు సేకరించాలని ఉన్నతాధి కారులు ఆదేశించడంతో పోలీసులు రోజువారి పనులను పక్కన పెట్టి మరీ నేరగాళ్ల సర్వేలో పాల్గొంటున్నారు. నేరగాళ్ల సమాచారం సేకరణ ఉద్దేశం మంచిదే అయినా ఇప్పటి వరకు కేవలం 75 శాతం నేరగాళ్ల వివరాలను మాత్రమే అధికారు లు సేకరించగలిగారు. మిగతా నేరగాళ్ల వివరాలను వచ్చే మూడు నాలుగు రోజుల్లో సేకరించే వీలుంది.

పరారీలో వున్న నేరగాళ్ల కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఇదిలావుండగా నేరగాళ్ల వివరాల సేకరణ సమయంలో అందుబాటులో లేకుండా పారిపోయిన నేరగాళ్ల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొత్తం మీద పది నుంచి 15 శాతం మంది నేరగాళ్ల ఆచూకీ లభించే అవకాశాలు లేవని తెలుస్తోంది. వీరిలో అనేక మంది కరుడుగట్టిన నేరగాళ్లు వుండి వుంటారని అంచనా. వీరం తా ఇతర రాష్ట్రాలకు పారిపోయి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. వీరిని పట్టుకునేందుకు కుటుంబ సభ్యులు, పాత నేరగాళ్ల సహాయం తీసుకోవాలని పోలీసులు ని ర్ణయించారు. ఇదే సమయంలో కొందరు నేరగాళ్లు జైళ్లలో వున్నారని సమాచారం అందడంతో వారుంటున్న జైళ్లకు వెళ్లి సమాచారం సేకరిస్తున్నారు. పరారీలో వున్న నే రగాళ్ల వివరాలు దొరకకుంటే వారి ఫోటోలను మీడియాకు విడుదల చేసి పట్టుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు జియో ట్యాగింగ్ వల్ల తమ పరువు బజా రు పాలవుతుండడంతో చాలా మంది నేరగాళ్లు నేరాలకు దూరంగా వుంటామని పోలీసులకు ప్రమాణం చేస్తున్నట్లు తెలుస్తోంది. తమను క్షమిస్తే భవిష్యత్తులో నేరమయ జీవితాలకు దూరంగా వుంటామని చెబుతున్నట్లుగా సమాచారం. ఈ విషయాలను పోలీసులు కూడా చెబుతుండడం గమనార్హం.



సోమవారం టిజెఏసి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కోదండరామ్

హైదరాబాద్‌ని దేశ రెండవ రాజధానిగా మార్చేందుకు కుట్ర

జెఏసి చైర్మన్ కోదండరామ్

హైదరాబాద్, జనవరి22ప్రభాతవార్త: హైదరాబా ద్‌ని దేశ రెండవ రాజధానికిగా మార్చేందుకు కుట్ర లు జరుగుతున్నాయని తెలంగాణ జెఏసి చైర్మన్ కో దండరాం అన్నారు. కూకట్‌పల్లి జెఏసి సమావేశం సర్దార్ పటేల్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో జరి గింది. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ నేటి ప్రభుత్వానికి స్వార్థం, సంపాదన, కాంట్రా క్టులు తప్ప అభివృద్ధిపై సమిష్టి ఏజెండా లేకుండా పోయిందని పేర్కొన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రైవేట్‌పరం చేయడంతో పెనుభారంగా మారిం దన్నారు. హైదరాబాద్‌ని పెట్టుడులకు అకర్షణగా మాత్రమే చూస్తున్నారని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనను మరిచారన్నారు. చెరువులు, పార్కులు, ఉమ్మడి స్థలాలు కబ్జాలకు గురవు తున్నాయన్నారు. కార్యక్రమంలో జెఏసి అధికార ప్రతినిధి వెంకట్‌రెడ్డి, జెఏసి హైదరాబాద్ కన్వీనర్ మాడ సత్యంగౌడ్, కోకన్వీనర్లు విద్యా వెంకట్, అనురాధలతోపాటు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు అందోల్ క్రిష్ణ, అర్.కె దయాసాగర్, నర్సయ్య, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు నుంచి పవన్ ప్రజాయాత్ర ప్రారంభం

అభిమానులతో సమావేశం కాని పవన్

పార్టీ అజెండా, ప్రజాయాత్ర ప్రస్తావించకుండానే ప్రయాణం

(ప్రభాతవార్త ప్రతినిధి, జగిత్యాల) : జనసేవ అధినేత పవన్‌కళ్యాణ్ తన ఇంటి ఇలవేల్పు అయిన జగిత్యాల జిల్లా శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని దరి ్శంచుకోవడానికి గంటన్నర ముందు వచ్చి వెళ్లడంతో అభిమానులు మార్గ మధ్య నుంచే పవన్ కళ్యాన్ కల్వకుండా వెళ్ళి తీవ్ర నిరాశకు గురి అయ్యారు. అంతే కాకుండా ముందుగా కొండగట్టు దైవదర్శనానంతరం కొండట్టులో అభిమానులతో, పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి జనసేన పార్టీ ఎజెండా, ప్రణాళిక, రాజకీయ ప్రస్తానం, ప్రజాయాత్ర గురించి ప్రకటిస్తానని తెలిపి దర్శనానంతరం అభిమానులకు అభివాధం చేసి వెళ్లారు. పవన్ కళ్యాణ్‌ను పార్టీ ప్రస్థానం గురించి కొండగట్టునుండే ప్రకటిస్తాడని ఎంతో ఆశపెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మూడురోజుల క్రితం తన ట్విట్టర్‌లో 2009లోఎన్నికల ప్రచారం లో సమయం విద్యుత్ ప్రమాదం సంబవించగా కొండగట్టు అంజన్న కాపాడాడని ఈనెల 22న కొండట్టుకు దైవదర్శనానికివచ్చి పార్టీ ఎజెండా అక్కడి నుండే ప్రకటిస్తానని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దీనితో గత 3 రోజుల నుండి పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేవ పార్టీ కార్యకర్తలు జగిత్యాల జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుండి పాద యాత్రలు చేస్తూ కొండగట్టుకు చేరుకొని పూజలు నిర్వహించారు. అంతే కాకుండా అనేక ఫ్లెక్సీలు ఏరా ్పటు చేసి తన అభిమానాన్ని చాటుకొని పాదయాత్రలతో అంజన్నను దర్శించుకున్నారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కలిసికట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని నిర్ణయానికి వచ్చారు. రెండు రాష్ట్రలకు చెందిన జనసేన పార్టీ ఎజెండాను, ప్రణాళికను, రాజకీయ ప్రస్థానం, ప్రజాయాత్ర గురించి కొండగట్టులో ప్రకటించబోతున్నారని కార్యకర్తలు ఎంతో ఆనందంతో ఉండగా పవన్ కళ్యాణ్ మాత్రం మధ్యాహ్నాం 3 గంటలకు కొండ గట్టుకు రావాల్సి ఉండగా మధ్యాహ్నాం 1.30కి వచ్చి అంజనే యస్వామిని దర్శించుకొని, పూజలు చేయించు కొని, గుడి బయటకు వచ్చి అభిమా నులకు కార్యకర్తలకు అభివాదం తెలిపి కరీంనగర్‌కు వెళ్లడంతో అభిమానులు, పార్టీ కార్యకర్తలు సమా వేశం పెట్టలేదని, పార్టీ ఎజెండాను ప్రకటించలేదని కొంత వరకు అసహనానికి గురి అయ్యారు. అలాగే ప్రింట్ , ఎలక్ట్రానిక్ విలేకరులు ఇతర ప్రాంతాలనుండి జనసేన పార్టి గురించి ఎజేండా, ప్రణిళిక, పార్టిప్రస్థనం, ప్రజాయాత్ర ప్రకటిస్తాడని ఎంతో అశాక్తి వెల్లిన వారికి మొదటగా పవన్ కళ్యాణ్ ప్రకటించిన విదంగా కార్యక్రమం నిర్వహించలేదని గుసగుసలాడారు.


సోమవారం కొండగట్టులో పార్టీ అభిమానులకు అభివాదం తెలుపుతున్న దృశ్యం

గుజరాత్ అల్లర్ల మాస్టర్‌మైండ్ అరెస్ట్

న్యూఢిల్లీ, జనవరి 22: గుజరాత్ అలర్ల మాస్టర్‌మైండ్ అబ్దుల్ సుభాన్ ఖురేషిని తూర్పుఢిల్లీపరిధిలోని ఘాజీపూర్‌లో అరెస్టు చేసారు. ఖురేషి ఈ ప్రాంతానికి వస్తున్నట్లు సమాచారంతెలుసుకున్న పోలీసులు వెనువెంటనే అప్రమత్తం అయి ఆతన్ని అరెస్టుచేసారు. 46 ఏళ్ల ఖురేషి ఇ ండియన్ ముజాహిదీన్ సహవ్య వస్థాపకునిగా పనిచేస్తున ఆనరు. శనివారం రాత్రే ఢిల్లీ పోలీస్ ప్రత్యేకవిభాగం ఆతన్ని అదుపులోనికి తీసుకుంది. అంతేకాకుండా నిందితుడు నిషేధిత సిమి సంస్థలో క్రియాశీలకంగా పనిచేసేవాడని తెలిసింది. ఖురేషి అలియాస్ తఖ్వీర్ అలియాస్ ఉస్మాన్ ఖురేషిఅలియాస్ వాసిమ్ వాస్తవానికి మహారాష్ట్ర ప్రాంత వాసి. ఘాజీపూర్‌లో తన సహచుణ్ణి కలుసుకునేందుకు వస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, ఆతన్ని ఘాజీపూర్‌లో గుర్తించి వెంటనే అదుపులోనికి తీసుకున్నట్లు స్పెషల్ సెల్ డిప్యూటి కమిషనర్ ప్రమోద్‌సింగ్ కుష్వాహ వెల్లడించారు. 2008లో గుజరాత్‌లో జరిగిన పేలుళ్లకు ఖురేషియే సూత్రధారి అని వెల్లడించారు. అలాగే 2006 ముంబై రైలు పేలుళ్లలో కూడా ఖురేషి ముఖ్య పాత్ర ఉందని పోలీసులు వెల్లడించారు. కురేషి అనేకదర్యాప్తు సంస్థలకు వాంటెడ్ క్రిమినల్‌గా నిలిచాడు. ఆతని ఆచూకి చెప్పినవారికి దర్యాప్తుసంస్థలు రూ.4 లక్షల రివార్డునుసైతంప్రకటించాయి.

ఇక అన్ని రైళ్లలో సిసి టివి నిఘా!

రాబోయే బడ్జెట్‌లో కేటాయింపులు

న్యూఢిల్లీ, జనవరి 22: రైల్వే ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం అన్ని రైళ్లు, రైల్వే స్టేషన్లలో సిసిటివి కెమోరాలను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు 2018-19 బడ్జెట్‌లో సుమారు రూ.3వేల కోట్ల మేర కేటాయింపులు జరపనుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 395 రైల్లేసేషన్లు, 50 రైళ్లలో మాత్రమే సిసిటిఇ కెమెరాల వ్యవస్థ ఉంది. ఇకపై ప్రీమియర్, సబర్బన్ సహా 11వేల రైళ్ల సహా దేశవ్యాపత ంగా ఉన్న 8,500రైల్వేస్టేషన్లలో సిసిటివి కెమెరాలు ఏర్పాటుచేయనున్నారు. బోగీ ద్వారం మొదలు కొని, లోపల అన్ని చోట్లా నిఘా ఉండే విధంగా ఒక్కో కోచ్‌లో మొత్తం 8 సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. రానున్న రెండేళ్లలో రాజధాని, శతాబ్ది, దురంతో సహా అన్ని మెయిల్, ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లలో ఈ నూతన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ శాఖ సీని యర్ అధికారి ఒకరు తెలిపారు. సిసిటివి కెమెరాల ఏర్పాటుకు సంబంధించి నిధుల కోసం రైల్వేశాఖ వివిధ మార్గలను అన్వేషిస్తోంది. అవసరమైతే మార్కెట్ నుంచి నిధులు సమకూర్చుకోవాలని భావిస్తోంది. మరోవైపు గతేడాది పట్టాలు తప్పిన ఘటనలు ఎకుకవగా చోటుచేసుకున్న నేపథ్యంలో ఈ బడ్జెట్‌లో ఎక్కువగా రైల్వేలో భద్రతకు పెద్దపీట వేయనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌లో ప్రస్తావించనున్నారు. 4,943 మానవ రహిత లెవెల్ క్రాసింగులను తొలగించడంతో పాటు, పాత పట్టాలను మార్చడం, పట్టాలను మరింత బలోపేతం చేసే దిశగా కేటాయింపులు ఉండనున్నాయి. 2020 నాటికి అన్ని మానవరహిత లెవెల్ క్రాసింగులను తొలగించేందుకు రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుందని అధికారి వర్గాలు పేర్కొన్నాయి.



ఆర్టీసీ ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రతా వారోత్సవాలు'

రవాణా, పోలీసు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు

రేపు ప్రమాద రహిత డ్రైవర్లకు నగదు ప్రోత్సావాక బహుమతుల ప్రదానం

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 19 నుంచి లాంఛనంగా ప్రారంభమైన ఈవారోత్సవాలు 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగ పెద్దఎత్తున నిర్వహిం చనున్నారు. ఈనేపథ్యంలో ఈకార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేయనున్న అవగాహన, ప్రచార కార్యక్రమాలపై టిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణ వివరించారు. టిఎస్ఆర్టీసీ రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ఈక్రమంలో అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన సిబ్బందికి డిపో, రీజియన్, జోన్ల స్థాయిలో ముగ్గ ్గరిని, రాష్ట్ర స్థాయిలో ముగ్గురుని ఎంపిక చేసి ప్రతి ఏటా వారికి ప్రోత్సా హక నగదు బహుమతులు, ప్రశాంసాపత్రాలు అందజేస్తు న్నామని ఆయన వెల్లడించారు.

ఇందులో భాగంగానే ఈనెల 24న ఆర్టీసీ కళాభవన్‌లో సంస్థ రాష్ట్ర స్థాయి రోడ్డు భద్రతా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి డా. పట్నం మహేందర్‌రెడ్డి తోపాటు టిఆర్అండ్‌టి ప్రిన్సిపాల్ సె క్రెటరీ సునీల్‌శర్మ, తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించే దిశలో ప్రతి ఏడాది అన్ని ఆర్టీసీ డిపోల్లో బ్యానర్లు, పోస్టర్లతో పాటు కరపత్రాలను ముద్రించి పంచడమేకాక సమావేశాలు నిర్వహిస్తామని రమణ రావు పేర్కొన్నారు. ఆయా డిపోలలో రవాణా, పోలీస్ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్ర తినిధులను ఆహ్వానించి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ప్రమాద రహిత డ్రైవర్లన ప్రోత్స హించడం జరుగుతుందని చెబుతూ సంస్థలో ప్రమాదాల రేటును తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంస్థలోని డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు అకడామీ, జోనల్ స్టాప్ ట్రైనింగ్ కశాలలలో నిరంతరంగా ప్రత్యేక శిక్షణా తరగతులు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. సంస్థలో సుదీర్ఘ ప్రమాద రహిత సర్వీసు ఉన్న డ్రైవర్లకు ప్రత్యేక గురి ్తంపునివ్వాలనే ఉద్దేశంతో 3 విభాలుగా వర్గీకరించి ప్రోత్సా హక బహుమతులు అందజేయడం అనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన ప్రమాద రహిత డ్రైవర్‌కు ప్రథమ బహుమతి కింద రూ.12 వేలు, ది ్వతీయ బహుమతి రూ.10 వేలు, తృతీ టయ బహుమతి రూ.8 వేలు అందజేయడం జరుగుతుందని ఎండి. రమణరావు తెలిపార.

అంతేకాక జోన్ స్థాయిలో ఒక్కొక్క కేటగిరీ నుంచి ముగ్గురేసి చొప్పున ప్రథమ బహుమతి కింద ఎంపికైన ముగ్గురి డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.4500, ద్వితీయ బహుమతి కింద ఎంపికైన ముగ్గురి డ్రైవర్లక ఒక్కొక్కరికి రూ.4250, తృతీయ బహుమతి కింద ఎంపికైన మరో ముగ్గురి డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున ప్రోత్సా హక నగదుతోపాటు ప్రశంసాపత్రాలను ఈ రోడ్డు భద్రతా మహోత్సవాల్లో ఇవ్వనున్నట్లు టిఆఎస్ ఆర్టీసీ ఎం.డి. జి.వి. రమణారవు వివరించారు.


ఆర్టీసి ఎం.డి. జి.వి. రమణారవు

సినీనటి, ఎమ్మెల్యే రోజా ఇంట్లో చోరీ

గచ్చిబౌలి, జనవరి 22 ప్రభాతవార్త: ప్రముఖ సినీనటి, ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే రోజాసెల్వమణి ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పడకగదిలోని హాల్మారాలో ఉంచిన దాదాపు ఐదు లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి రాగా ఈఘటనపై రోజా భర్త సెల్వమని సోమవారం రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఈఘటన వివరాలు ఇలావున్నాయి. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మణికొండ పంచవటి కాలనీలో సినీనటి రోజాసెల్వమని దంపతులు నివాసముంటున్నారు. కాగా ఈనెల 11వ తేదీన రోజా తన కుటుంబంతో సహా చెన్నైకి వెళ్లారు. మరుసటిరోజు పనిమనిషి రామలక్ష్మి ఇంటికి తాళంవేసి తాళంచెవులను పక్కింట్లో ఇచ్చి వెళ్లిపోయింది. ఈనెల 18వ తేదీన తన కుటుంబంతో ఇంటికి తిరిగివచ్చిన రోజా 21వ తేదీన తమ పడకగదిలోని చెక్కతో చేసిన అల్మారాను తెరిచి చూడగా అందులో దాచివుంచిన బంగారు, వెండి ఆభరణాలు కనిపించలేదు. మొత్తం 14తులాల బరువైన బంగారు నెక్లెస్, వజ్రాలు పొదిగిన చెవిదుద్దులు, వజ్రాల బిల్ల, రెండు బంగారు గాజులతోపాటు రెండు కిలోల వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని తెలుసుకున్నారు. ఈమేరకు రోజా భర్త సెల్వమణి సోమవారం ఉదయం తన ఇంట్లో జరిగిన చోరీ విషయమై రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఎవరో తెలిసినవారే ఈచోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈమేరకు రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ రాంబాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువ టెలికామ్ అధికారుల సేవలు రైల్వేకు ఎంతో అవసరం

డైరెక్టర్ జనరల్ అఖిల్ అగర్వాల్


సోమవారం హైదరాబాద్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్, రైల్వే బోర్డు డైరెక్టర్ జనరల్ అఖిల్ అగర్వాల్

తార్నాక, జనవరి 22 ప్రభాతవార్త: యువ టెలికామ్ అధికారుల సేవలు భారత రైల్వేకు ఎంతో అవసరం అని అదిశగా సేవలు అందించి రైల్వేను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని రైల్వే బోర్డు సిగ్నల్ అండ్ టెలీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జనరల్ అఖిల్ అగర్వాల్ పేర్కొన్నారు. తార్నాకలోని ఇరిసెట్ (సిగ్నల్ అండ్ టెలీ కమ్యూనికేషన్స్) ఇంజనీరింగ్‌లో ఐ.అర్.ఎస్.ఇ.ఇ ప్రొబేషనరీ అధికారుల శిక్షణ పూర్తి అయిన సందర్భంగా సోమవారం సాయంత్రం పాసింగ్ అవుట్ అఫ్ పంక్షన్ అఫ్ ఇటిసెట్ ప్రొబిషనర్స్-2015 బ్యాచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే బోర్డు డైరెక్టర్ జనరల్ (సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్) అఖిల్ అగర్వాల్ ముఖ్య అతిధిగా హాజరై శిక్షణ పూర్తయిన అధికారులందరికి యోగ్యతా పత్రాలు, మరియూ జ్ఞపికలను భహుకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రైల్వేకు సిగ్నలింగ్ వ్యవస్థ ఎంతో కీలకమైందన్నారు. ఎప్పటికప్పుడు అందుబాటులోకి వచ్చే నూతన టెక్నాలజీని వినియోగించుకొని సిగ్నల్ వ్యవస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అధునిక పద్దతుల్లో శిక్షణనిచ్చేందుకు ఇరిసెట్ చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. యువ అధికారులు కష్టపడి పని చేస్తేనే తగిన గుర్తింపు వస్తుందన్నారు. ప్రయాణికుల బద్రత, పనిపై నిమద్దత,ఉన్నత లక్ష్యంతో విధులు నిర్వహించాలన్నారు. సీనియర్ల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. టెక్నాలజీలో కొత్త కొత్త మార్పులు వస్తున్నాయి వాటిని వినియోగించుకొని యువ అధికారులు ముందుకు నడువాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ మెంబర్(టెలీకాం) హెచ్.కె. అగర్వాల్, అడిషనల్ మెంబర్(సిగ్నల్) ఎం. కాశీనాధ్, ఇరిసెట్ డైరెక్టర్ ఎల్.పి. సిన్హా పాల్గొన్నారు. కాగా ఇరిసెట్‌లో 78 వారాల పాటు శిక్షణ పూర్తయిన 17 ప్రొబేషనరీ అధికారులు తమకు కేటాయించిన జోన్లకు వెళ్లి మొదటి భాధ్యతలు చేపడుతారు. ఈ శిక్షణలో నలుగురు మహిళలు ఉండటం ఇసారి ప్రాముఖ్యత సంతరించుకొంది.

జనసేనకు ప్రత్యేక మహిళా విభాగం

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తన ప్రజా యాత్రను పురస్కరించుకుని సోషల్ మీడియాకు సంబంధించిన ఆ పార్టీ ప్రత్యేక మహిళా విభాగాన్ని పార్టీ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. 'వీర మహిళ్ల పేరుతో సోషల్ మీడియా బృందాన్ని ఏర్పాటు చేసినట్లు పవన్‌కళ్యాణ్ తెలిపారు. క్రియాశీలక సభ్యులుగా పనిచేయడానికి ముందుకు వచ్చిన మహిళలకుఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తారనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న బాధలు, ఎదుర్కొంటున్న సమస్యలను స్పందించాలని సూచించారు. ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేద్దామని, దేశాభివృద్ధిలో ఇందుకు మనవంతు పాత్ర పోషిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

మంద కృష్ణను విడుదల చేయాలి: సిపిఎం

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: జైల్లో ఉన్న మంద కృష్ణమాదిగను విడుదల చేయాలని, ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింగరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జాన్ వెస్లీ, బి భిక్షమయ్యలు సోమవారం చంచల్‌గూడ జ జైల్లో ఉన్న మంద కృష్ణమాదిగను కలిసి పరామర్శించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులపై అక్రమ కేసులు బనాయిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్దతిలో ఆందోళన, దర్నా చేయడాన్ని కేసీఆర్ ప్రభుత్వం సహించడం లేదన్నారు. మిగిలిన నలుగురికి బెయిల్ మంజూరు చేసి మంద కృష్ణకు ఇవ్వకపోవడం ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా వారు వ్యాఖ్యానించారు.

పవన్ ప్రజాయాత్ర ప్రారంభం

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజాయాత్రకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ శ్రీకారం చుట్టారు. సోమవారం హైదరాబాద్‌లోని జనసేన పార్టీ పరిపాలనా కార్యాలయంలో విభిన్న మతాలకు చెందిన మహిళలు వారివారి సంప్రదాయాల ప్రకారం దైవ ప్రార్థనలు జరిపి పవన్ కల్యాణ్‌కు శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన సోషల్ మీడియాకు సంబంధించి వీర మహిళ పేరుతో ఏర్పాటు చేసిన విభాగాలను లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర మహిళ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన సోషల్ మీడియా బృందంలో క్రియాశీలకంగా పనిచేయడానికి ముందుకు వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు.

భక్తజన సంద్రమైన రాజన్న ఆలయం

వేములవాడ,జనవరి22,ప్రబాతవార్త: రాజన్న సిరిసిల్లా జిల్లాలో కొలువుదీరన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయానికి లక్షలాది మంది భక్తులు పోటెత్తా రు.సోమవారం సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి సుమారు రెండులక్షల మంది భక్తులు తరలి వచ్చారు.వరంగల్ జిల్లా మేడారంలో జరిగే సమక్క,సారక్క జాతరకు ముందు వేములవాడ రాజన్నను దర్శించుకోవడం తరతరాలకు వస్తున్న భక్తుల ఆచారం. దీంతో గత నెల రోజుల నుండి రాజన్నను దర్శించుకునేందుకు ప్రతినిత్యం వేలాది మంది తరలి వస్తున్నారు. ఈక్రమంలో సమక్క సారక్క జాతర సమీపిస్తుండడంతో ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా వుంది.ఆది,సోమ వారాల్లో సుమారు మూడు నుండి నాలుగు లక్షల మంది భక్తులు రాజన్నను దర్శించుకున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించడానికి ఆది, సోమ రెండు రోజులపాటు అరి జ్జత సేవలు నిలిపివేయడంతో ఆలయాన్ని 24 గంటలపాటు తెరిచి వుంచారు.

వార్త

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.

-ఆస్కార్‌వైల్డ్

తాలిబన్ల నరమేధం

ఉగ్రవాది దావానలంలో మరోసారి ఆఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్ చిక్కుకుపోయింది. క్రౌర్యానికి కర్కశత్వానికి మారుపేరు అయిన తాలిబన్ ఉగ్రవాదులు కాబూల్‌లో అమాయక ప్రజలపై విరుచుకుపడ్డారు. దాదాపు నలభైమూడు మందికిపైగా పొట్టన పెట్టుకోగా మరో రెండువందల మంది వరకు గాయపడినారు. అందులో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. శనివారం రాత్రి ఆరుగురు సాయుధులు కాబూల్‌లోని ఇంటర్‌కాంటినెంటల్ హోటల్‌లోకి ప్రవేశించి బీభత్సం సృష్టించారు. చిన్నగుట్టపై ఉన్న ఈ హోటల్‌లో సమావేశాలు, వివాహ వేడుకలు జరుగుతుంటాయి. ఆదివారం జరగాల్సిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సమావేశంలో పాల్గొనాల్సిన పలువురు ప్రముఖులు ఈ హోటల్‌లో బస చేసిన సమాచారాన్ని ఉగ్రవాదులు ముందుగానే సేకరించినట్లు చెప్తున్నారు. శనివారం రాత్రి తొమ్మిదిగంటల సమయంలో తెలిపకుండా రైఫిళ్లు, రాకెట్‌తో ప్రయోగించే గ్రెనేడ్లు పట్టుకొని సాధారణ దుస్తుల్లో తాలిబన్లు ఈ హోటల్‌లోకి ప్రవేశించారు. వారిలో ఇద్దరు తమ శరీరానికి మానవబాంబులు అమర్చుకున్నారు. తొలుత వంటగదిలోకి వెళ్లిన ఈ ఉగ్రవాదులు దాన్ని సెల్ఫ్ చేసి ఆ తర్వాత గదుల్లోకి వెళ్లి అక్కడ ఉన్నవారిని బయటకు తీసుకొచ్చి కాల్చివేసినట్లు కూడా సమాచారం. అయితే ఇలా గదుల్లో ఉన్నవారు పరిస్థితిని గమనించి బాల్కనీ నుంచి దుప్పట్ల సహాయంతో తప్పించుకునే ప్రయత్నంలో పట్టుతప్పి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గదుల్లో గాలింపులు చేస్తూ విదేశీయులు ఎక్కడ? మేము ఆఫ్ఘాన్'లన్‌ను కాల్చం. అంటూ పెద్దపెద్దగా కేకలు వేస్తూ అక్కడ చేసిన బీభత్సంతో అనేక మంది భయభ్రాంతులయ్యారు. హోటల్ సిబ్బంది పరిస్థితిని భద్రతా డ్యూటీలో ఉన్న వారు సైతం పలాయనం చిత్తగించారు. అయితే ఉగ్రవాదులు హోటల్ సిబ్బందిలో కొందరు సహకరించి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద ఈ దుర్ఘటనలో అధికార సమాచారం ప్రకారమే నలభై మూడుమంది ప్రాణాలుకోల్పోగా అందులో పద్నాల్గుమంది విదేశీయులున్నారు. మరో పదకొండు మంది ఆఫ్ఘాన్‌లోని ప్రైవేట్ విమానయాన సంస్థ కామ్‌ఎయిర్ చెందిన ఉద్యోగులు. జర్మనీ, ఖజకిస్థాన్, గ్రీక్, ఉక్రెయిన్ దేశాలకు చెందిన వారు కూడా మరణించినవారిలో ఉన్నారు. ఆఫ్ఘానిస్థాన్‌కు చెందిన ప్రత్యేక దళాలు హెలికాప్టర్లలో హోటల్‌పైభాగాన దిగి ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు తీవ్రప్రయత్నమే చేయాల్సి వచ్చింది. దాదాపు పదమూడు గంటల పాటు ఈ కాల్పులు కొనసాగినట్లు చివరకు ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు ఆఫ్ఘానిస్థాన్ వర్గాలు వెల్లడించాయి. భారత్‌తో సహా అనేక ప్రపంచదేశాలు ఈ ఉగ్రదాడిని తీవ్రంగా వ్యతిరేకించాయి. ఖండించాయి. భారత్,ఆఫ్ఘాన్ ఇరుదేశాలకు పొరుగుదేశంలోని ఉగ్రవాదకేంద్రాలు సమస్యగా మారాయని వీటిని అరికట్టాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ప్రపంచంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట ఈ ఉగ్రవాద దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఎందరో అమాయకులు బలైపోతూనే ఉన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు పోరాడాల్సిన అవసరం గూర్చి ప్రపంచ దేశాధినేతలు, మరోకపక్క పదేపదే వక్కాణిస్తున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అయితే ఏ సందర్భంలోనైనా ఏ దేశం వెళ్లినా ఉగ్రవాద ముప్పును గూర్చి హెచ్చరిస్తూనే ఉన్నారు. ఉగ్రవాదంపై పోరుకు కలిసికట్టుగా ప్రపంచదేశాలు ఐక్యంగా కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైందని చెప్తూనే ఉన్నారు. ఇటీవల పొరుగున్న పాకిస్థాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించడం సర్వత్రా హర్షణీయమే. ఎంతోకాలంగా చెవిలో ఇల్లు కట్టుకొని అమెరికా దేశాధినేతలకు ఉగ్రవాదులను పాక్ పెంచిపోషిస్తున్నదని పదేపదే చెప్పినా ఇంతకాలం పట్టించుకోలేదు. కానీ అమెరికా నిఘా విభాగ సంస్థలు కొన్ని స్పష్టమైన ఆధారాలతో ఉగ్రవాదుల సహాయసహకారాలు అందించడంలో పాక్ పాత్రను వివరించడంతో అమెరికా కన్ను తెరిచింది. వారికి అందుతున్న సహాయ సహకారాలను నిలిపివేసే దిశగా చర్యలు తీసుకుంటున్నది. ఉగ్రవాద దాడులను ఒక్క అమెరికా, భారత్‌తే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ఆధునిక ప్రపంచంలో ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) సృష్టిస్తున్న కల్లోలం అంతా ఇంతా కాదు. ఐసిస్ పేరు చెబితేనే ప్రపంచమే ఉలిక్కిపడే పరిస్థితులు నెలకొన్నాయి. సిరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకొని ఐసిస్ సొంత రాజ్యాన్ని స్థాపించుకున్నది. సరిహద్దులు విస్తరించే కన్నా వేగంగా భావజాలాన్ని ప్రపంచంలోని అన్ని దేశాలకు వ్యాపింప చేసేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నది. చాలా వరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. సిరియాలో మొదట్లో ఈ ముసలం టర్కీ, ఇరాక్, అమెరికా వంటి అగ్రరాజ్యాలతో సహా ఫ్రాన్స్, బెల్జియం లాంటి ఐరోపా దేశాలు కూడా గడగడలాడుతున్నాయి. అమెరికా ఆధ్వర్యంలోని సంకీర్ణ దళాలు 2014 నుంచి ఐసిస్‌పై వ్యూహం ప్రకారం దాడులు మొదలుపెట్టాయి. ఇప్పటి వరకు పది,పదిహేనువేల వైమానిక దాడులు జరిగినట్లు సమాచారం. ఎదురు దెబ్బలతో ఒక్కొక్కసారి ఈ విషయాలు తగ్గినట్లు కన్పించినా ఆ తర్వాత మళ్లీ బలం పుంజుకుంటున్నాయి. కొత్తకొత్త వ్యూహాలతో ప్రపంచాన్ని హడలెత్తిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సమాంతర పాలన కూడా చేస్తున్నాయి. ఈ ఉగ్రభూతాన్ని అంతమొందించడంలో త్రికరణశుద్ధిగా ప్రపంచ దేశాలన్నీ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా నిర్లక్ష్యం చేసినా ఈ దేశం, ఆదేశం అని కాదు అన్ని దేశాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది.

"అంటువ్యాధుల్లోకెల్లా అత్యధిక మందిని పొట్టనబెట్టుకుంటున్నది క్షయే. దేశానికి క్షయవల్ల రూ.20వేల కోట్ల వార్షిక నష్టం కలుగుతోంది.



నరేంద్ర మోడీ
ప్రధాన మంత్రి

"శత్రువులను ఎదుర్కొనే విషయమై సరిహద్దులను దాటేందుకు కూడా భారత్ వెనుకాడబోదు.



రాజ్‌నాథ్‌సింగ్
కేంద్ర హోంమంత్రి

ప్రజావాక్కు

న్యాయమూర్తులు మేల్కోనాలి

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పనితీరు సరిగా లేదని నలుగురు సీనియర్ న్యాయమూర్తులు మీడియా ముందుకు రావడం వల్ల న్యాయవ్యవస్థలోని లోపాలు బహిర్గతమయ్యాయి. ఇంతకు ముందెన్నడూ భారత అత్యున్నత న్యాయస్థానంలో విభేదాలు పొడసూపలేదు. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాపై ఇప్పటికే అవినీతి ఆరోపణలున్నాయి. ఒక సర్వే ప్రకారం మన దేశంలో అత్యంత అవినీతి గల విభాగంన్యాయశాఖే. దేశ భవిష్యత్ దృష్ట్యా ప్రజల ముందుకు వచ్చి మాట్లాడుతున్నామని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ పేర్కొన్నదాంట్లో ఎంతో ఆవేదన, న్యాయంఉంది. ఏదిఏమైనా సుప్రీంకోర్టులో తలెత్తిన ఈ సంక్షోభం న్యాయమూర్తులు తమలోతామే పరిష్కరించుకొని న్యాయ వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడాలి. సమస్యను మరింత ముదరకుండా చూసే బాధ్యత విజ్ఞులైన న్యాయమూర్తులదే. రాజకీయ ప్రమేయంరాకముందే న్యాయమూర్తులు మేల్కోనాలి.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

కార్పొరేట్ విద్యపై ఉక్కుపాదం

రెండు తెలుగు రాష్ట్రాలలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతూపోవడం బాధాకరం. ఒకప్పుడు ఆట,పాటలతో బాల్యం తర్వాత కాలేజీ చదువులు ఆహ్లాదంగా సాగిపోయేవి. మార్కులకంటే విజ్ఞాన సముపార్జనకే తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఎక్కువ విలువ నిచ్చేవారు. అయితే ప్రస్తుత కాలంలో విద్య కార్పొరేట్ సంస్థల ప్రభావంవలన వ్యాపారంగా మారి క్రమంగా వ్యవస్థీకృతం అయిపోయింది. విద్యను అందించేందుకు భారీ రుసుము దండుకోవడంతోపాటు ఆ డబ్బుకు సరిపడేలా ఉదయం నుండి రాత్రి వరకు విద్యార్థులను రుద్దుతున్నారు. తత్ఫలితంగా విద్యార్థులు ఆటపాటలకు దూరమైపోతున్నారు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

రోడ్ల నిర్మాణం చేపట్టాలి

చాలా గ్రామాలలో మట్టిరోడ్లు మాత్రమేఉన్నాయి. సంవత్సరాలు గడుస్తున్నా మట్టిరోడ్లు మట్టిరోడ్లుగానే ఉండిపోతున్నాయి. సంవత్సరాలుగా మట్టి రోడ్లలో పురోగతి లేదంటే అభివృద్ధి ఎలా జరుగుతుందో చెప్పవచ్చు. మట్టి రోడుగా ఉండటంతో ఆ గ్రామాలకు బస్సులు కూడా రావడం లేదు. అత్యవసర సమయాల్లో ఈ రోడ్లపై ప్రయాణం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకునిపోవడమే.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్, మహబూబ్‌నగర్‌జిల్లా

స్ఫూర్తి ప్రదాతలు

ఆత్మవిశ్వాసం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు భారత అంధుల క్రికెటర్లు. మాపై చిన్నచూపు చూడటం సరి కాదు, మేము గౌరవానికి అర్హులుఅని నిరూపించారు. ప్రపంచ కప్ ఫైనల్‌లో దాయాదులు పాకిస్థాన్‌పై చిరస్మరణీయమైన విజయం సాధించి రెండవసారి ప్రపంచకప్‌ను సాధించి భారత దేశానికి కీర్తిప్రతిష్టలు చేకూర్చిపెట్టారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు న్యూనతా భావానికి గురికాకుండా ఆయా రంగాల్లో అద్భుతాలు సాధించాలి. ప్రపంచకప్ సాధించిన ఈ భారత అంధ క్రికెటర్లకు ప్రభుత్వం కానుకగా మెరుగైన ఆర్థికసహాయం చేయాలి. వారికి మరింత ప్రోత్సాహాన్ని కల్పించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

టోల్ వసూళ్లతో ఇబ్బందులు

విశాఖనగర పరిధి నుండి జాతీయ రహదారి నెం.16ను విడిచిపెడుతూ ప్రభుత్వం ఆరునెలల క్రితం నోటిఫికేషన్ జారీ చేసింది. అయినా అగనంపూడి వద్ద టోల్‌గేట్‌ను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగచేస్తున్నారు. ప్రస్తుతం టోల్‌ప్లాజా నిర్వహిస్తున్న ప్రాంతం ఎన్‌హెచ్-16 పరిధిలోనికి రాదు. హోమీబాబా క్యాన్సర్ ఆస్పత్రి సామాజిక ఆరోగ్య కేంద్రంవద్దకు వేలాది రోగులు వస్తుంటారు. అలాగే విశాఖ- అనకాపల్లి మధ్య నిత్యం వేలసంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇతరులు ప్రయాణం చేస్తుంటారు. నిబంధనలకు విరుద్ధంగా టోల్ వసూలు చేస్తుండడం వలన అందరిపై ఆర్థిక భారం పడుతోంది.

-ఎన్.రాజేష్, విశాఖపట్నం

సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రజల నిత్యజీవితంతోపాటు అన్ని రంగాల్లో విస్తరించి పెనవేసుకుపోయిన అంతర్జాలం ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదుల క్రీడాస్థలంగా మారుతోందన్న ప్రపంచ సైబర్ స్పేస్ సంస్థ హెచ్చరికలపట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి. ప్రపంచవ్యాప్త సైబర్ దాడులలో దాదాపుగా మూడు లక్షల కంప్యూటర్లు స్తంభించిపోగా, బ్యాంకులు, బహుళజాతి సంస్థలు, నౌకాశ్రయాలు వంటి కీలక సంస్థలు కొద్ది రోజులు మూతపడ్డాయి. ఈదాడు లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణం స్పందించి పటిష్టమైన సైబర్ రక్షణ వ్యవస్థ రూపకల్పన కోసం కృషి చేయాలి. అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల చేయబోయే ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలి.

-వి.వివేక్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

జమిలి ఎన్నికలపై మోడీ మక్కువ

ఎన్.మోహన్‌రావు

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జమిలి పద్ధతిలో నిర్వహిస్తేనే ప్రభుత్వ ఖజానాకు భారం తగ్గుతుందని సిబ్బంది అవసరం కూడా పరిమితం అవుతుం దని ప్రధాని మోడీ మరోసారి శుక్రవారం తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. వివిధ ఎన్ని కలు వివిధ తేదీల్లో నిర్వహించడం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం అమితంగా పడడమే కాక పోటీలో పాల్గొనే రాజకీయనాయకులు, ప్రచారంలో పాలుపంచుకునే నేతలు కూడా తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారని అందువల్ల విధాన సభ, లోక్‌సభ ఎన్నికలు జమిలి పద్ధతిలో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

మోడీ ఆలోచన ఏదైనా దానికి కార్యాచరణ రూపం కల్పించి శాసనంగా మార్చ గలిగే మందీ మార్బలం, చట్ట సభల్లో సభ్యుల బలం పుష్కలంగా ఉన్నాయి. జమిలి ఎన్నికలపైనే మోడీ దృష్టి కేంద్రీకృతమై ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి ఏక కాలం లో ఎన్నికలు నిర్వహిస్తే కష్టనష్టాల కన్నా ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయని ప్రధాని మోడీ ప్రగాఢంగా నమ్ముతున్నారు. గతం లో నీతి ఆయోగ్ సమావేశంలోనూ ఇదే ప్రధానాంశంగా కొంతవరకు చర్చ జరిగింది. ఆనాటి సమావేశంలో కెసిఆర్, చంద్రబాబు తదితర ముఖ్యమంత్రులూ, ప్రముఖులూ జమిలి ఎన్నికలకు వత్తాసు పలకడం విశేషం. దాదాపు అందరూ దీనికి మద్దతు పలికినట్టే అయింది. ఒకేసారి ఎన్నికలవల్ల ఆసేతు శీతాచల పర్యంతం ఒకేపార్టీ ప్రభావం అధికశాతం ఉంటే పార్టీలపరంగా కొంత ఎదురీదవలసి వస్తుందన్న ఆందోళన వివిధ పార్టీ నేతల్లో కూడా అంతర్లీనంగా ఉంది. 'జమిలి ఎన్నికలు' కార్యాచరణలోకి వచ్చేసరికిఒకటి నుంచి నాలుగేళ్లపడుతుందన్న అభిప్రాయంతో ప్రస్తుతానికి ఎవరూ అంతగా దీని పర్యవసానపరిణామాలపై ఆలోచించడంలేదు. 2017నుంచి 2020వరకు జరిగే శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు అన్నిటినీ ఆర్నెలలు ముందుగానో లేక తరువాతనో సర్దుబాటు చేసి 2024 లోక్‌సభ ఎన్నికల సమయానికి అన్ని ఎన్నికలూ ఒకేసారి వచ్చేలా చూడాలని నీతి ఆయోగ్ ఆలోచిస్తోంది. 2024నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను ఒకేసారి రెండు దశల్లో పూర్తి చేయాలన్నది లక్ష్యం. ఈ మేరకు విధివిధానాలు తయారు చేయాలని ఎన్నికల కమిషన్‌కు సూచించింది. ఈ ఆలోచనలతో ముసాయిదా ప్రణాళిక తయారయింది. ఏప్రిల్ 23న ప్రధానికి, రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రతులను పంపిణీ చేయడమైంది. ఆరునెలల్లో తుది ముసా యిదా తయారవుతుంది. ఈ 'జమిలి' పద్ధతి వల్ల ఎన్నికల వ్యయ భారం చాలా వరకు తగ్గుతుందని అభివృద్ధి కార్యక్రమాల అమలుకు చీటికిమాటికి ఎన్నికల కోడ్ నిబంధనలు అడ్డు తగిలే అవస్థ తప్పు తుందని, శాంతి భద్రతల రక్షణకు కావలసిన బలగాలను ఒకేసారి సమకూర్చ డానికి వీలవుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇందులో ఎన్నికల నిర్వ హణ వ్యయాన్ని పరిశీలిస్తే 2009 లోక్‌సభ ఎన్నికలకు కేంద్రానికి 1115 కోట్ల రూపాయలు ఖర్చుకాగా, 2014 లో మూడు రెట్లకు పైగా అంటే3870 కోట్లవరకు ఖర్చుపెరిగింది.

2014లో అభ్యర్థులు, ఆయాపార్టీలు కలిపి రూ.30వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అనధికారిక అంచనా. చీటికి మాటికి ఎన్నికలు వస్తే అభ్యర్థులకు నిధుల వేట కోసం నిర్విరామ ఆరాటం తప్పదం లేదు. అవినీతి, అధర్మం ఇవన్నీ పక్కనపెట్టి ఎన్నికల్లో గెలవడానికి ఎన్ని కోట్లు ఖర్చుపెట్టాలా అన్నదే వారి తపన అవుతోంది. ఇక రెండవ ప్రధాన అంశం ఎన్నికల కోడ్ ఉన్నన్నాళ్లూ ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి వీల్లేదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక దేశవ్యాప్తంగా అమలు చేయాలనుకున్నప్పుడు ఏ రాష్ట్రం లోనయినా ఎన్నికలుజరుగుతుంటే అక్కడ ఎలాంటి అభివృద్ధి పను లు చేయడానికి వీలుండదు. మిగతా రాష్ట్రాలన్నీ ఆ సమయంలో ఆయా అభివృద్ధి పనుల్లో ముందుకు వెళ్తుండగా ఎన్నికల రాష్ట్రం మాత్రం స్తబ్దుగా ఉండిపోవలసి వస్తుంది. అంతేకాదు పరిపాలనపై కూడా ప్రభావం పడుతుంది. ఇక శాంతిభద్రతల పరిరక్షణ సరేసరి. ఇవన్నీదృష్టిలో పెట్టుకుని జమిలి ఎన్నికలవల్ల మేలు జరుగుతుందని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తోంది. ఇప్పుడు జమిలి ఎన్నికలవల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలవ్యయాన్ని ఉమ్మడిగా భరించడా నికి వీలవుతుంది. అసెంబ్లీ ఎన్నికల వ్యయం ఎంతయితే రాష్ట్రంభరిస్తుందో ఆ మేరకు ఆడిట్ నివేదిక సమర్పించాక ఆ మొత్తాన్ని కేంద్రం చెల్లిస్తుంది. 1952లో ఏకకాలంలోనే ఎన్ని కలు జరిగాయి. 1957, 62,67 వరకూ అదే విధంగా ఎన్నికలు సాగాయి. 1968,69లో అనేక రాష్ట్రాల్లో శాసనసభలు రద్దయ్యాయి. దాంతో ఏకకాలఎన్నికల పద్ధతికి కొంత విశ్రాంతి ఇచ్చినట్ల యింది. 1970 లో లోక్‌సభ రద్దయి 1971లో ఎన్నికలు జరిగాయి. 1971లో అయిదో లోక్‌సభ ఏర్పడి ఎమర్జెన్సీవల్ల 1977 వరకు లోక్‌సభను కొనసాగించవలసి వచ్చింది.1967 తరువాత ఇక ఏక కాలఎన్నికలు జరగడానికి అవకాశం లేకుండాపోయింది. ఇక2014,2015 కాలంలో ఎక్కువ రాష్ట్రాలు ఎన్నికల్లోనే ఉండడంతో మొత్తం ఏడు నెలల పాటు ఎన్నికల కోడ్ కొనసాగి అభివృద్ధి పనులకు అవాంతరమైంది. ప్రస్తుతం అసెంబ్లీ మనుగడ కూడా అలాగే ఉంది. 2021 వరకు ప్రతి ఆరు నెలలకోసారి రెండు నుంచి అయిదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఈ పరిస్థితిని మార్చాలనే జమిలి ఎన్నికల విధానాన్ని తెరపైకి తెస్తున్నారు.1999లో జస్టిస్ జీవన్‌రెడ్డి న్యాయ సంఘం,2015 డిసెంబర్‌లో పార్లమెంటరీ స్థాయి సంఘంసిఫార్సుల ఆధారంగానే జమిలి ఎన్నికల ప్రక్రియకు నివేదిక తయా రైంది. అయితే ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం అంత సులువు కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈ ఏడాది మొదట్లో ఉత్తర ప్రదేశ్, గోవా,మణిపూర్, పంజాబ్,ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఎన్నికలుజరిగాయి. 2018లోగుజరాత్, కర్ణాటక,నాగాలాండ్, మేఘాలయ, హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరం రాష్ట్రాలకు,2019లో ఎపి,తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్,రాజస్థాన్,ఛత్తీస్‌గఢ్,సిక్కిం,మధ్యప్రదేశ్,హర్యానా, మహారాష్ట్ర ఒడిశాలకు, 2021లో అసోం,తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాలకు ఎన్నికలు జరగవలసి ఉంది. ఇప్పుడు 'జమిలి' విధానంలో కొన్ని రాష్ట్రాలకు సమస్య ఎదురవుతుంది.2018లో ఎన్నికలు జరగాల్సినచోట ఆయా శాసనసభలను కొన్ని నెలలపాటు పొడిగిస్తే నవంబరులో జమిలికి వీలవుతుంది.2019లో జరగాల్సిన చోట2018లో అంటే ముందుగా ఎన్నికలు జరపాలి. ఏదిలాగున్నా 2018నవంబరులో ఎన్నికలు జరిగితే17రాష్ట్రాల్లో సమస్యలుండకపోవచ్చు.2021,2022లో ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాల్లో 'జమిలి' సాధ్యమేనా అన్నదిచర్చనీయాంశంఅవుతుంది.ఈరాష్ట్రాల్లో మూడు, నాలుగేళ్లకు ముందుగా ఎన్నికలకు సిద్ధంకావడం ఎలా సాధ్యం అన్నదేప్రశ్న. శాసనసభల పదవీకాలాన్ని పెంచాలన్నా,కుదించాలన్నా రాజ్యాం గసవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఆర్టికల్ 83,172లలో చట్టసభల గడువులు ఒక ఏడాదిపాటు పొడిగించడానికి వీలుంది.పొడిగింపుకన్నా,ముందుగారద్దు చేయాలనుకుంటే ప్రజాప్రాతినిధ్యచట్టంలో సవరణలు తీసుకురాక తప్ప దు. ఇలా పొడిగించడం, కుదించడంపై అభ్యంతరాలు ఎవరైనా లేవదీసి కోర్టులకెక్కితే ఏమ వుతుందో ఎవరూ తేల్చలేకపోతున్నారు.

స్వాతంత్ర్య సమరోజ్వల సాహసి నేతాజీ



జయసూర్య
సీనియర్ జర్నలిస్టు

మాతృదేశ స్వాతంత్ర్య సముపార్జన జీవిత లక్ష్యంగా బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి స్వదేశంలో మహాత్ముని నాయకత్వంలో 1919 నుంచి 1941 వరకు, తదనంతరం ద్వితీయ ప్రపంచసంగ్రామ రణరంగంలో 1945ఆగస్టు 18న కనుమరుగయ్యేవరకు, అజాద్ హింద్‌ఫౌజ్ సమర సైన్యాధ్యక్షునిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అమర చరిత్ర స్వతంత్ర భారతావనికి చిరస్మరణీయం. 1897 జనవరి 23న జన్మించిన సుభాష్‌చంద్రబోస్‌కు భౌతిక మృతి లేదు. భారత జన హృదయాలలో 48వ ఏట జీవన చరమాంకం నిక్షిప్తమైన, సుభాష్‌చంద్రబోస్ ఎన్నటికీ సజీవులే. మాతృభూమి స్వాతంత్ర్య భావోదయం సుభాష్, చూడలేకపోవటంనాటి ప్రపంచ సంగ్రామ పోరాట చరిత్రలో ఒక విషాద పరిణామం. బ్రిటిష్ సామ్రాజ్య నిరంకుశ ఆధిపత్యానికి ఆగర్భశత్రువుగా జర్మనీ, జపాన్,ఇటలీ రాజ్యాధినేతలతో, బ్రిటన్ పరాజయ లక్ష్యంగా చేతులు కలిపిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రాజనీతిజ్ఞత, భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక అపురూప అద్భుత సాహసిక ఘట్టం సృష్టించింది. 1941 జనవరి నుంచి 1945 ఆగస్టు వరకు మాతృభూమి స్వేచ్ఛా స్వాతంత్ర్య సాధనా పోరాటంలో ఎందరో సమర వీరులు మహోన్నత త్యాగార్పణలు, ప్రాణాలను పణంగా సాహసిక సమరోత్తేజంతో పురోగమించారు. ఇండియన్‌నేషనల్ ఆర్మీ, సుప్రీం కమాండర్‌గా నేతాజీ అడుగుజాడలలో మాతృదేశ భక్తి ప్రపూర్ణితులై ఎందరో యుద్ధరంగంలో అమరులయ్యారు. సమరోత్తేజంతో పురోగమించారు.

సుభాష్ చంద్రబోస్ జీవితం ఆద్యంతం సాహసభరితం. ఐ.సి.ఎస్‌ను తృణప్రాయంగా తృణీకరించిన సుభాష్, తొలితరం అగ్ర నేత చిత్తరంజన్‌దాస్ అడుగుజాడలలో, గాంధీజీ సారథ్యంలో నెహ్రూ, పటేల్, జె.పి వంటి జాతీయనాయకునిగా కాంగ్రెస్‌లో యువచైతన్యదీప్తి రగిలించారు. దేశాంతర భారతీయ జైళ్లల్లో బ్రిటిష్‌ప్రభుత్వం 11సంవత్సరాలునిర్బంధించింది. 1938,1939 హరిపుర, త్రిపుర కాంగ్రెస్ అధ్యక్షునిగా గాంధీజీ ధోరణుల ద్వారా స్వాతంత్ర్యం లభించదని ప్రాణాలు పణంగా అర్పించి సాగించే పోరాటమే మార్గమని దృఢంగా విశ్వసించారు. 1939 మేలో కాంగ్రెస్‌ను వదిలి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రారంభించారు. ఇంతలో ద్వితీయ ప్రపంచ సంగ్రామం అదనుగా బ్రిటిష్ ప్రభుత్వం కళ్లు కప్పి, దేశం నుండి అంతర్ధానమై జర్మనీ చేరారు. 1941లో బెర్లిన్‌లో నవంబరు 2న 'ఫ్రీ ఇండియా సెంటర్ ప్రారంభమైంది. ఎమ్.ఆర్. వ్యాస్, ఎన్.జి.స్వామి, ఎన్.జి.గన్పూలే, సి. నంబియార్, అబిద్‌హాసన్, గిరిజాముఖర్జీ వంటి భారతీయ యువ విద్యార్థులు సుభాష్‌చంద్రబోస్‌కు తొలి సహచరులుగా వున్నారు. వారిలో ఆ రోజులలో బెర్లిన్‌లో ఇంజినీరింగ్ విద్యార్థి ఒకరు అబిద్‌హాసన్ సఫ్రాని, హైదరాబాద్ నగరానికి చెందినవారు కావటం విశేషాంశం. సుభాష్‌చంద్రబోస్ సారథ్యంలోని ఇండియన్ లీజియన్ తొలి 15మందిలో ఒకరైన అబిద్, తదనంతరం 1945 వరకు సన్నిహితంగా సుభాష్‌చంద్రబోస్ ఆత్మీయ సైనిక అధికారిగా సమరంలో వెన్నంటి వుండటం వలన ఎన్నో అద్భుత విషయాలు వెలుగుచూసాయి. నాలుగు సంవత్సరాల ఏడు నెలలు, సుభాష్ చంద్రబోస్‌కు ఆ విధంగా సన్నిహితులై అజాద్ హింద్ ఫౌజ్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కల్నల్ డి.ఎస్.రాజు కూడా ఉన్నారు. సుభాష్ చంద్రబోస్‌కు ఆంతరంగిక వైద్యునిగా సేవలందించిన ధన్యాత్ములు డా.డి.ఎస్ రాజు.

జర్మనీ నుంచి జపాన్‌కు జలాంతర్గామిలో...

రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్‌కు మద్దతుగా పోరాడి జర్మనీ విజయం కారణంగా పట్టుబడిన సుమారు నాలుగువేల మంది భారతీయ యుద్ధ ఖైదీలను, మాతృదేశ స్వాతంత్ర్య సమర సైనికులుగా తీర్చిదిద్దడానికి ఇండియన్ లీజియన్ ఏర్పాటు ప్రపంచ చరిత్రలో నేతాజీ, రాజనీతిజ్ఞతకు నిదర్శమైంది. ప్రప్రథమంగా 'జైహింద్' నేతాజీ పిలుపులు అక్కడే నినదించాయి. జర్మనీ నుంచి సౌత్ ఈస్ట్ ఏసియా యుద్ధరంగానికి జపాన్ చేరే సన్నాహంలో విమానప్రయాణం, సుభాష్‌కు శత్రుదేశాల వల్ల విపత్కరమని హిట్లర్ భావించి జలాంతర్గామిలో ప్రయాణించమని ఆదేశించాడు. నేతాజీకి సహాయకునిగా ఆ జర్మన్ యు-బోట్‌లో మూడు నెలలు దుర్భర స్థితిగతులలో కలిసి వున్న అబిద్‌హాసన్ సఫ్రాని, స్వాతంత్ర్యానంతరం 1975 డిసెంబరులో హైదరాబాద్‌లో స్థిరపడి మదన్‌గోపాల్ అనే జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్నో ఆసక్తికరమైన విశేషాంశాలు వెలుగుచూశాయి. సముద్ర తుఫాన్‌ల సౌత్ ఐస్‌లాండ్ గుండా యు-180 యు-బోట్ అట్లాంటిక్ మహాసముద్రంలోకి ప్రయాణం బ్రిటిష్ సబ్ మెరైన్‌లు పసికట్టే ఇక జలసమాధి కావలసినదే. సముద్రగర్భంపై శత్రువుల డేగకళ్లు పహారా వుండేది.1943 ఫిబ్రవరిలో ప్రారంభమైన సదరన్ నార్వే-వెస్ట్ ఆఫ్రికా, సౌత్ మెడగాస్కర్ ఆ జలాంతర్గామిలో ప్రయాణం ప్రతిక్షణం ప్రాణాపాయమే. జిపిఎస్ లేదా రేడియో నేవిగేషన్ సాంకేతికత లేని ఆ రోజులలో అది ఒక అద్భుత సాహసం. సబ్ మెరైన్‌లో వున్న మొత్తం కాలం మూడు నెలల్లో సుభాష్ చంద్రబోస్ తన 'ఇండియన్ స్ట్రగుల్' రచనను, జపాన్ ప్రధానికి ఇవ్వవలసిన నివేదికలను డిక్టేట్ చేసేవారు. అబిద్‌హాసన్ సఫ్రాని టైప్ చేసేవారు. సౌత్ ఆఫ్రికా తీరంలో రెండు బ్రిటిష్ టాంకర్‌లను తాము ఎన్‌కౌంటర్ చేసినట్టు అబిద్ ఇంటర్వ్యూలో వివరించారు. జపాన్ సబ్‌మెరైన్‌లోకి మారటం, టోకియో మార్గంలోకి పయనించి ఆ పైన సుభాష్ అబిద్‌లు 1943 మే 16న టోకియో చేరటం, ప్రాణాలు పణంగా పెట్టిన సాహస ఘట్టం అది. 1943 మే 6న జపాన్ సబ్‌మెరైన్ సుమత్రా సమీపంలో సబన్ చేరి అక్కడ నుంచి మే 16 టోకియోకు విమానంలో చేరారు. జపాన్ ప్రధాని టోజోను నేతాజీ కలుసుకొన్నారు. 1943 జూలై 2న సింగపూర్ చేరారు.



నేడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

1943 ఆగస్టు 26న ఇండియన్ నేషనల్ ఆర్మీ, సుప్రీం కమాండర్‌గా, 38 కోట్ల భారత ప్రజాసేవకునిగా నేతాజీ ఛలోఢిల్లీ పిలుపు ఇచ్చారు. అక్టోబరు 21న స్వేచ్ఛాభారత తాత్కాలిక ప్రభుత్వాధినేతగా స్వాతంత్ర్యపోరాటం కొనసాగించడానికి, తన ఆఖరి రక్తపుబొట్టు వరకు ధారపోయడానికి ప్రతిజ్ఞ చేశారు. జపాన్, జర్మనీ, ఇటలీ, క్రొటియా, మంచూకు, నాన్కింగ్, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్, బర్మా దేశాలు నేతాజీ ప్రభుత్వాన్ని గుర్తించాయి. అదే సంవత్సరం అక్టోబర్ 22న బ్రిటన్ అమెరికాలపై యుద్ధం ప్రకటించారు. డిసెంబర్ 24న జపాన్ ప్రధాని తమ స్వాధీనంలోకి అండమాన్,నికోబార్ ఐలండ్‌లను అజాద్‌హింద్ ప్రభుత్వానికి స్వాధీనం చేసారు. వాటికి షహీద్, స్వరాజ్ ఐలండ్‌లుగా నామకరణం చేసారు. పోర్ట్‌బ్లెయిర్‌లోని సెల్యులర్ జైలు ప్రాంగణంలో డిసెంబర్ నెలాఖరులో బ్రిటిష్ సామ్రాజ్యధిక్కారానికి చిహ్నంగా నేతాజీ భారత జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. స్వతంత్ర భారత తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్ సభ్యుడైన కల్నల్ డి.ఎస్.రాజు నేతాజీ వెంటవున్నారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ కేబినెట్‌లో కల్నల్ రాజు మంత్రిగా బాధ్యతలు చేపట్టడం విశేషం.1944 జనవరి నాటికి స్వేచ్ఛా భారత ప్రభుత్వ కేంద్ర నిర్వహణ రంగూన్‌కి మారింది. మార్చి18 నాటికి భారత సేనావాహిని బర్మా సరిహద్దులు దాటి మణిపూర్‌లోకి ప్రవేశించింది. నార్త్ ఈస్ట్ ఇండియాలోని అరకాన్ ఇంఫాల్, కోహిమా రణరంగం ఐఎన్‌ఎకు భీకర సంగ్రామ జ్వాలల అశనిపాతమైంది.జపాన్ మిలటరీ అధికారుల ద్వంద్వ వైఖరి కారణంగా ఇంఫాన్ - కోహిమా మృత్యురంగంవైపు నడిపించింది. 1944 జూలై26నాటికి జపాన్ తిరోగమనం ప్రారంభమైంది. 1944 అక్టోబరులో జపాన్ ప్రధాని జనరల్ టోజో టోకియాలో సుభాష్‌కు స్వోర్డ్‌ఆఫ్ ఆనర్ అత్యున్నత గౌరవంతో సత్కరించాడు. 1945 అజాద్‌హింద్ ఫౌజ్ సేనావాహినికి దుర్దినసంవత్సరం.

1945ఆగస్టు 15న జపాన్ లొంగిపోవటంతో నేతాజీ హబీబ్ ఉర్ రహ్మాన్, హైద్రాబాద్ సన్నిహితుడు అబిద్‌హాసన్ వంటి వారితో టోకియోకు విమానప్రయాణం నిర్ధారించారు.కాని 1945 ఆగస్టు18న తాయ్‌హోకు (తైవాన్) విమాన ప్రమాదంలో నేతాజీ నిష్క్రమణ నేటికీ మిస్టరీ అయింది. స్వతంత్ర భారతంలో సానవాజ్ ఖాన్, ఖోస్లా, ముఖర్జీ, కమిషన్‌లు నేతాజీ జీవన చరమాంకాన్ని మరింత అనుమానాస్పదం చేసా యి. నేతాజీ జీవితానికి సంబంధించిన రహస్యదస్త్రాలు 100కు పైగా మోడీ ప్రభుత్వం బహిర్గతం చేసింది. తాజాగా 1995 నాటి పత్రంలో 1945 ఆగస్టు 18న తైహోకు విమానప్రమాదంలో మరణించినట్టు కేంద్రకేబినెట్ నిర్ధారించింది. టోక్యో రెంకోజీ దేవాలయంలో పదిలపరచబడిన చితాభస్మాన్ని డిఎన్ఎ పరీక్షచేయించి నిర్ధారించాలని ప్రస్తుతం జర్మనీ అగ్స్‌బర్గ్‌లో వున్న కుమార్తె అనితాఆబోస్‌ఫాఫ్ కోరుతున్నారు.సుభాష్ చంద్రబోస్ జన్మించి 121 సంవత్సరాలు. అదృశ్యమై 73 సంవత్సరాలైంది. అయినా ఆ దేశభక్తాగ్రణ్యునికి వర్ధంతి లేదు. నిరంతర ఆరాధ్యనీయులే.

అమలుకాని ఫసల్‌బీమా యోజన

బండుమల్లేశం

కేంద్రమంత్రివర్గం గ్రామీణ రైతాంగానికి చేయూతనిచ్చే దిశలో గత సంవత్సరం ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన అనేపథకాన్ని రూపొందించింది.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో రైతుకు బీమా ఇచ్చేలా రూపొందించిన ఈ పథకానికి మంత్రివర్గం ఆమోద ముద్రవేసి ఒక సంవత్సరం కావస్తున్నా నేటికీ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అమలులో పెట్టకపోవడంతో రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతిని పంటలకై పెట్టిన పెట్టుబడులు రాక రైతాంగం విలవిలలాడుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ మాసం నుండి ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలకు గాను నష్టం జరిగిన రైతులకు పరిహారం అందించాల్సిఉంది. అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే విధంగా రూపకల్పన చేయడం హర్షదాయకమైనా అమలులో మాత్రం ఆచరణయోగ్యం కావడం లేదని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. పంటనష్టం జరిగిందని నిర్ధారించడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వ బృందాలు అవసరం లేకుండానే రైతులు తమ పొలాల నష్టాన్ని స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఫొటోలు తీసి నేరుగా పంపడానికి పథకం రూపొందించారు. నష్టం జరిగిన వెంటనే బీమా మొత్తంలో 25 శాతం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో పడతాయని ప్రకృతి వైపరీత్యం వల్ల చనిపోయిన వ్యక్తికి నాలుగు లక్షల రూపాయలు చెల్లించాలని, పంట 50 శాతం నష్టం జరిగితేనే పరిహారం చెల్లించాల్సి ఉండగా అది కాస్తా తగ్గించి 33 శాతం నష్టం జరిగినా పరిహారం చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించింది. గతంలో కొనసాగుతున్న జాతీయ వ్యవసాయ బీమా పథకం సవరించి నూతనంగా రూపొందించిన ప్రధాన మంత్రి బీమాయోజన పథకాన్నిరైతు సంక్షేమంకోసం బహుళ ప్రయోజనాలను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన పథకం రైతాంగానికి అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనట్లు తెలుస్తోంది. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పథకంలో కొత్త పథకాన్ని అమలు చేస్తారు. అందుకే రైతులు ఖరీఫ్‌లో అయితే రెండు శాతం, రబీలో అయితే 15 శాతం ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ఇక వాణిజ్యపంటలకు ఐదు శాతం ప్రీమియం చెల్లించాలి. మిగులు మొత్తాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 50శాతం,50 శాతం భరిస్తాయి. ఈ పథకంలో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు ఎంతమొత్తానికి బీమా చేశారో అంత మొత్తానికి రైతుకు నేరుగా బ్యాంక్‌లో జమ అవుతాయి. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ గరిష్టపరిమితి అంటూలేదు. ప్రీమియం 90 శాతం కట్టవల్సి ఉన్నా ఆ నగదును కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తోంది. గతంలో ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం అతి తక్కువగా ఉండటంతో రైతులకు లాభాలు ఉండేవికావు. పరిమితులను తొలగించడంతో రైతులకు పూర్తిస్థాయిలో లబ్ధి జరుగుతోంది.

సదరు బీమా అమలు చేయడానికి సాంకేతిక విభాగానికి పెద్ద పీట వేస్తున్నారు. గతంలో పంట పొలాల్లో నష్టం జరిగితే సంబంధిత అధికారులు అంచనాలు వేసి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రైతు బ్యాంకు ఖాతాలో జమ చేసేవారు. అవసరమైన ప్రదేశాల్లో రిమోట్ సెన్సింగ్ ఉపయోగిస్తారు. వడగళ్లవాన, కొండచరియలు కూలడం, వరదల ఉధృతి, తుఫాను, అకాలవర్షాలకు పంట నష్టం జరిగితే బీమా సౌకర్యం అమలు చేస్తారు. రానున్న కొద్ది రోజులలో గ్రామ పంచాయతీలో అధికారులకు స్మార్ట్‌ఫోన్లు సరఫరా చేస్తారు. సాగుకు ముందు నారుమడులకు నష్టం జరిగినా, పంట మార్పిడి జరిగిన తర్వాత ధాన్యానికి నష్టం జరిగినా బీమా వర్తించే విధంగా పథకాన్ని రూపొందించారు.దీంతో బీమా కంపెనీల దయాదాక్షిణ్యాలతో సంబంధం లేకుండానే రైతులకు బీమా సౌకర్యాలు కల్పిస్తారు.

పంటల బీమాపై గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగానికి అవగాహన కల్పించడానికి వీలైనంత వరకు రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని ప్రధాని మోడీ, మంత్రివర్గానికి సూచించారని తెలిసింది. ఇందుకు ఆరు బీమా సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు. అందులో ఒకటి ఎంచుకొనే అవకాశం సైతం రైతులకు ఇవ్వను న్నారు. రెండు జీవిత బీమా,మూడు ఆరోగ్యబీమా, నాలుగు వాహన బీమా మొదలైనవి ప్రధానమైనవిగా ఉన్నాయి. పంటలబీమా తరహాలో తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ బీమాపొందేలా చర్యలు చేపట్టనున్నారు.గ్రామాల్లో చిత్తశుద్ధితో కార్యాచరణ గాచేస్తే రైతులనష్టాలను అధిగమించి లాభాలబాటలో కొనసాగించవచ్చు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే ధ్యేయం

రూ.1800 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
మరో రూ.600 కోట్ల మంజూరుకు ప్రయత్నాలు
రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖా మంత్రి శిద్దా రాఘవరావు

ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు: దర్శి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖా మంత్రి శిద్ధా రాఘవరావు స్పష్టం చేశారు. సోమవారం మంత్రి నివాసంలో దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండలానికి చెందిన 2వేల మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన అనంతరం మంత్రి శిద్ధా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రూ.18 వందల కోట్లు వెచ్చించి కార్యక్రమాలు నిర్వహించామని, కురిచేడులో రూ.30 కోట్ల వ్యయంతో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. గ్రామాల నుండి ప్రజలు ఉపాధికై వలసలు పోకుండా దొనకొండలో పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. రెండు దశాబ్దాలలో జరగని అభివృద్ధిని తాము చేసి చూపామని, 70 కిలో మీటర్ల మేర సిసి రోడ్ల నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఆర్అండ్బి సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చామని, పార్కుల అభివృద్ధి జరిగిందన్నారు. ముండ్లమూరు మండలంలో రూ.120 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాలు నిర్మించామని తద్వారా 15 వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. అమరావతి నుండి అనంతపురం వరకు రూ.40 వేల కోట్ల వ్యయంతో ఎక్స్‌ప్రెస్ హై వే నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదరికం లేని సమాజం ఉండాలని ముఖ్యమంత్రి భావించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిర్దేశించారని, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందరికి చేరేలా కృషి చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కలసి కట్టుగా మెలగి 2019 ఎన్నికలలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, అనంతవరం, సంఘాపురం, పెద్దన్నపాలెం, బ్రాహ్మణ పేట, దొనకొండ, గంగదేవులపల్లి, యర్రబాలెం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



సోమవారం మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేసిన చంద్రబాబు

సిఎం చంద్రబాబుకు కెవిపి లేఖ

అమరావతి, జనవరి22 ప్రభాతవార్త: వ్యక్తిగత ప్రయోజనా కోసం చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారని రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు మండిపడ్డారు. చంద్రబాబు తీరు రాష్ట్రానికి శాపంగా మారిందని దుయ్యబట్టారు. ఈ మేరకు సోమవారం సీఎం చంద్రబాబుకు కేవీపీ రామచంద్రరావు లేఖా స్త్రాన్ని సంధించారు. నాలుగేళ్లయినా విభజన చట్టంలోని హామీలను అమలు చేయించుకోలేకపోయారని అన్నారు. దోపడీ వాటాలు కుదరక ప్రాజెక్టులు ఆలస్యం చేస్తున్నారని, అమరావతిలో శాశ్వత భవనాలను ఇటుక పేర్చలేదని విమర్శించారు. విభజన చట్టం హామీలపై అఖిలపక్షం సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చివరి నిమిషయంలో బీజేపీపై నిందలేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. ఆస్పత్రి పేరిట దుబాయ్ కంపెనీకి భూములు కేటాయించడంలో ఉన్న ఆసక్తి, ఎయిమ్స్ నిర్మాణంపై చంద్రబాబుకు లేదని కేవీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల రేట్ల కోసం కేంద్రంతో తగాదాపడటం విడ్డూరంగా ఉందని కేవీపీ వ్యాఖ్యానించారు. చంద్రబాబు హెరిటేజ్, బిగ్ బజార్ ప్రయోజనాల కోసం రాజీపడుతున్నారని ఆరోపించారు.

ఎపి వ్యవసాయ శాఖకు ఎక్స్‌లెన్స్ అవార్డు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖకు జాతీయ స్థాయిలో సీఎస్ఐ-నిహిలెంట్ ఈ-గవర్నెన్స్ ఎక్స్‌లెన్స్ 2016-17 అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆధార్ ఆధారిత విత్తన పంపిణీ విధానాన్ని బెస్ట్ ఈ-గవర్నెన్స్ ప్రాజెక్టుగా గుర్తించిన కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) ఈ అవార్డును ప్రదానం చేసింది. కోల్‌కత్తా సైన్స్ సిటీలో జరిగిన సీఎస్ఐ 52వ వార్షికోత్సవంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ ఎం హరిజవహర్‌లాల్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వార్తతో మాట్లాడుతూ రైతుకు పైసా ఖర్చు లేకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా ఆన్‌లైన్‌లో సేవలు అందిస్తున్నామన్నారు.

నేడు నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టనున్న జగన్

చిత్తూరు జిల్లాలో ముగిసిన జగన్ పాదయాత్ర
దళితుల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబుపై ఫైర్

తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్ర సోమవారంతో చిత్తూరు జిల్లాలో ముగిసింది. మంగళవారం ఆయన ఉదయం 11.00 గంటలకు నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టనున్నారు. సోమవారం ఆయన జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని పల్లమాలలో దళితులతో ఆత్మీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేయడంలో పిహెచ్‌డి చేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు తానే పెద్ద మాదిగనని, దళిత కుటుంబాలకు చెందిన వాడినని చెప్పుకుంటారని, అధికారంలోకి వచ్చిన తరువాత దళితుల భూములను ఆక్రమిస్తారని అన్నారు. ఎన్నికల ముందు ప్రతి పేదవానికి స్థలాలు ఇస్తామని చెప్పారని, అదే విధంగా ఐదు కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. లంబాడీలతో ఫోటోలు దిగి వారినే మోసం చేసే ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరి మంత్రి పదవి సంపాదించుకున్న మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులు స్నానం చేయరని, వాళ్లు చదువుకోరని అంటూ దళితులను అవమాన పరుస్తున్నారని తెలిపారు. మరో మంత్రి అచ్చెన్నాయుడు ఎస్‌సికి చెందిన ఒక మహిళా అధికారిని కాలుతో తన్నినా, ఆయనపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎస్‌సిలుగా పుట్టాలని ఎవరూ అనుకోరని అంటూ అవమాన కరంగా మాట్లాడినట్లు చెప్పారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 32 లక్షల ఎకరాలను, 22 లక్షల మందికి ఇచ్చారని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల నుంచి భూములను ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు.



సోమవారం దళితుల ఆత్మీయసమావేశంలో పాల్గొన్న జగన్

అమ్మవారికి కానుక

చిత్తూరు జిల్లాలో జగన్ సంకల్ప యాత్ర విజయవంత మైనందున, తిరుచానూరులోని పద్మావతి అమ్మవారికి ఏడు లక్షల రూపాయలవిలువైన బంగారు నాగ పడగను కానుకగా అందజేశారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి ఈ మొక్కును సోమవారం ఉదయం తీర్చుకున్నారు. డిసెంబరు28వ తేదీ నుంచి జనవరి 22వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలో 26 రోజుల పాటు జగన్ పర్యటించారని, పాదయాత్రలో ఎలాంటి విఘ్నాలు కలుగలేదని, దీంతో అమ్మవారికి 160 గ్రాముల బంగారంతో తయారు చేయించిన నాగపడకను కానుకగా అందజేసినట్లు తెలిపారు.

పేదలకు పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు

గాలి ముద్దుకృష్ణమనాయుడు

ప్రభాతవార్త జిల్లాప్రతినిధి -విజయనగరం : పార్టీలకతీతంగా పేదలకు ప్రభుత్వ పథఖాలు అందించాలని ప్రభుత్వ హామీల కమిటీ అధ్యక్షులు గాలి ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ హామీల అమలుపై పరిశ్రమలు, విద్య,వైద్య, ఆరోగ్య శాఖ, గిరిజన సంక్షేమం, సాంఘీక సంక్షేమం, రహదారులు భవనాలు, ఎక్స్ యిజ్, పురపాలక సంఘాలు, మత న్యశాఖ, వక్ ఫబోర్డు, రెవెన్యూ విభాగాల్లో అమలు చేస్తున్న ప్రభుత్వం ఇచ్చిన 33 హామీల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పింఛన్ల పంపిణీ, గృహ నిర్మాణాలు, సి.సి రోడ్డు, రేషన్ కార్డులు, గిరిజన సంక్షేమానికి అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌లో ఇచ్చిన హామీలు పర్యవేక్షించడానికి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. అధికారులు బాగా పని చేసి మంచిపేరు తెచ్చుకోవడానికి అవకాశం ఉన్న విజయనగరం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. నీరు-చెట్టు, నీరు ప్రగతి, స్వచ్ఛాంధ్రప్రదేశ్, మరుగుదొడ్ల నిర్మాణాలు వంటి పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్, రూ.లక్ష కోట్ల అప్పుతో రాష్ట్ర విభజన జరిగిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవి పూర్తికాలేదు, ప్రభుత్వం ప్రస్తుతం అన్ని పూర్తి చేస్తోందన్నారు. గత ప్రభుత్వాలు కంటే పది రెట్లు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. అర్హులైన లబ్దిదారులందరికీ పింఛన్లు అందించాలని సూచించారు. రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్నారు. క్రిస్మస్ కానుకలు, సంక్రాంతి కానుకలు, దీపం పథకాలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. దీపం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీలకు రూ.1600లు చెల్లిస్తోందన్నారు. చెట్ల పెంపకం వలన పర్యావరణ పరిరక్షణ జరుగుతోందని చెప్పారు. హుదూద్ తుఫాన్‌లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బాగా నష్టం వాటిల్లిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో తక్కువ సమయంలో యధాస్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. విపత్తుల నిర్వహణలో చంద్రబాబుకు సాటిలేదన్నారు. ఒడిషాలో తుఫాన్ వస్తుందంటే ముందుగానే మన బృందాలను పంపించి పునరావస చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. జిల్లాలో జెట్టీల నిర్మాణానికి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. దేవాలయాలు, చర్చిలు, పాఠశాలలకు సమీపంలో వైన్‌షాపులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. బెల్ట్‌షాపులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. భోగాపురం మండల సర్వే నెంబర్ 387లో భూములకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగంగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సదుపాయాలు ఇంకా పెంచాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేస్తున్నారన్నారు. నూరుశాతం ఒడిఎఫ్ సాధించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు, సులభ కాంప్లెక్స నిర్మించాలని సూచించారు. ఆసుపత్రులలో వికలాంగ ధృవీకరణ పత్రాలు జారీలో ఆటంకాలు సృష్టించకూడదన్నారు. వైద్యాధికారులు సానుకూల దృక్పథంతో ఉండాలని చెప్పారు.

అధికార యంత్రాంగం పనితీరు బేష్ :

జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ సమర్థవంతంగా పని చేస్తున్నారని ప్రశంసించారు. అధికారులు అంకితభావంతో పని చేసి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్నారు. దోమతెరల నాణ్యతలపై ఆరాతీశారు. సకాలంలో దోమతెరలు పంపిణీ చేసి మలేరియా మరణాలను నివారించిన జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఐటిడిఎ పి.ఒ డాక్టర్ జి.లక్ష్మీషలను ప్రత్యేకంగా అభినందించారు. అధికారులు బాగా పని చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.

30 హామీల పరిష్కారం :

జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 33 హామీలలో 30 పరిష్కరించామన్నారు. తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 36 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, మరోక 26 వేల ఎకరాలకు నీరు అందించటానికి చర్యలు చేపట్టామన్నారు. జంజావతి ప్రాజెక్టుల ద్వారా ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గిరిజన విశ్వవిద్యాలయానికి భూమలిచ్చిన గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములు ఇస్తున్నామన్నారు.

మోడీ చెప్పినట్టు నడుస్తున్న కోవింద్

సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శ

విజయవాడ సిటీ, జనవరి 22, ప్రభాతవార్త

ప్రధాని మోడీ చెప్పినట్లుగా దేశ రాష్ట్రపతి రామ్‌నాద్ కోవింద్ నడుచుకుంటున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. సోమవారం విజయవాడ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లో ఒక రకంగానూ, విపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లో మరో రకంగాను కేంద్రం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రపతి పదవిలో వున్న వ్యక్తిపై విమర్శలు చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. ఆప్ ఎమ్మెల్యేల వ్యవహారం కోర్టులో వుండగానే రాష్ట్రపతి అనర్హత వేటు వేయడం న్యాయవ్యవస్థను తక్కువ చేయడమేనన్నారు. ఢిల్లీలో 67 మంది ఎమ్మెల్యేలతో అధికారంలోకి వచ్చిన ఆప్ పార్టీపై కత్తికట్టిన బిజెపి అనర్హత వేటు వేశారన్నారు. రెండు రోజుల్లో పదవీ విరమణ చేసే ఎన్నికల సంఘం ప్రధాన కమీషనర్ జోతి పాలనా పరమైన ప్రధాని నరేంద్ర మోడీ కి అనుకూలంగా నిర్ణయాన్ని తీసుకుంటే ఏవిధంగా అమలు చేస్తారని ఘాటుగా ప్రశ్నించారు. న్యాయవ్యవస్థపై ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలకు న్యాయం చేయాల్సిన న్యాయమూర్తులు, తమకు న్యాయం చేయండంటూ ప్రజలముందుకు రావడంతో న్యాయవ్యవస్థ సంక్షోభంలో వుందని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు మిశ్రాపై నలుగురు సీనియర్ న్యాయమూర్తులు ఆరోపణలు చేయడం దీనికి నిదర్శనమన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నుండి వచ్చిన వత్తిళ్ళను తట్టుకోలేక అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆత్మహత్యకు పాల్పడగా, సిబిఐ కోర్టు జస్టిస్ లోయా అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడన్నారు. బిజెపికి చెందిన ఆర్ఎస్ఎస్ నేత ప్రవీణ్‌బాయ్ తొగాడియానే సాక్షాత్తూ ప్రదాని మోడీ తనను ఎన్‌కౌంటర్ చేయిస్తాడేమోనని ఆందోళన వ్యక్తం చేశాడన్ని బట్టి దేశంలో నేరపూరిత పాలన కొనసాగుతోందని ఆరోపించారు. చేతులు కాలాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టుకు వెళతాననటం చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన వుందని ఆరోపించారు. .



సోమవారం విజయవాడ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతున్న నారయణ

బఫూన్ మాదిరి గవర్నర్ :

బఫూన్ మాదిరిగా గవర్నర్ నరసింహన్ వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను పొగడ్తలు చేసిన గవర్నర్‌పై ఆయన ఆరోపణలు గుప్పించారు.

ప్రైవేటుకు రాజధాని భూములు: రామకృష్ణ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి రైతులిచ్చిన భూముల్లో ఏడు మెడికల్ ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఓబులేషు, మాజీ ఎమ్మెల్సీ జల్లీ విల్సన్ పాల్గొన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాలని, కానీ చంద్రబాబు నాయుడు ఆ నిధులను సాధించకుండా ప్రపంచబ్యాంకు వద్ద రుణం తీసుకోవడం శోచనీయమన్నారు.

అప్పుల బాధతో యువ కౌలురైతు ఆత్మహత్య

పంటలు పండక రూ.5 లక్షల వరకు పేరుకుపోయిన అప్పులు
వామిదొడ్డిలో పొలానికి కొట్టే పురుగుల మందు తాగిన దైన్యం

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త: ఆరుగాలం శ్రమించినా పెట్టుబడులు కూడా తిరిగిరాకపోగా పంట పెట్టడం కోసం చేసిన అప్పులు పెరిగిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామానికి చెందిన బోయ టి.నరసింహులు (28) అనే యువ కౌలురైతు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. పాల్తూరు ఏఎస్ఐ మురహరి, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...

హావళిగి గ్రామానికి చెందిన తురాయల నరసింహులుకు సొంత భూమి ఎకరం వుండగా ఇతరులకు చెందిన మరో 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే గత నాలుగైదు సంవత్సరాలుగా ప్రకృతి వైపరిత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు దిగుబడి రాక అప్పులు పేరుకుపోయాయి. బ్యాంకుతోపాటు తెలిసినవారివద్ద పురుగుల మందుల కొనగోలు తదితరాలకు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాల్లో తీసుకున్న అప్పుడు దాదాపు 5 లక్షల రూపాయల వరకు పేరుకుపోవడంతో వాటిని ఎలా తీర్చాలని ప్రతినిత్యం మదనపడేవాడని తెలిసింది. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం ఇంట్లో భార్యతో పంటకు పురుగుల మందు కొట్టి వస్తానని వెళ్లిన నరసింహులు కదిరప్ప అనే రైతుకు

దీంతో అటువైపుగా వెళ్లిన కొందరు గమనించి విషయాన్ని భార్యకు తెలియజేయడంతో కుటుంబ సభ్యులు వెంటనే అక్కడకి చేరుకొని అపస్మారకస్థితిలో పడివున్న అతనిని హుటాహుటిన బళ్లారికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందడంతో వారు మృతుని ఇంటికి వెళ్లి మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య వనజాక్షితోపాటు ఇద్దరు కొడుకులు వంశీ, మూడు నెలల వయస్సుగల మరో కొడుకు వున్నారని సమాచారం.

ఆత్మకూరు కాలువకు అక్రమ మోటార్లు, లీకేజీలు

నెల్లూరు(ఆత్మకూరు,) జనవరి 22ప్రభాతవార్త: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సోమశిల జలాశయం ఉత్తరకాలువ నుండి ఆత్మకూరు చెరువుకు నీరందించే ఏటిఎస్ చానల్‌కు అగుడగునా అక్రమ మోటర్లు, ఆయిల్ ఇంజన్లు, లీకేజిలు ఉండడంతో చెరువుకు సక్రమంగా నీరందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆయకట్టు, అనధికార ఆయకట్టు పొలాల్లో రైతులు పంటలు సాగు చేసి అధికారికంగా కాలువ ద్వారా నీరు పొందుతుండగా అనధికార పొలాలకు అక్రమ మోటర్లు, ఇంజన్ల ద్వారా రైతులు నీరు పొందుతున్నారు. ఇరువురు రైతులు కావడంతో అధికారయంత్రాంగం ఇరుకున పడి కరవమంటే కప్పకు కోపం, విడమంటే పాముకు కోపం అన్నచందంగా మారడంతో వారానికి రెండు రోజులు (శని,ఆది వారాల్లో) మాత్రమే మోటర్లు, ఇంజన్ల ద్వారా నీరు పారించుకోవాలని, మిగతా రోజుల్లో అక్రమమోటర్లు నిలిపివేసుకోవాలని అధికారులు నిర్ణయించారు. కానీ అధికారులు కాలువలపైకి వెళ్ళినపుడు రైతులు అక్రమ మోటర్లను ఆపివేయడం, అనంతరం యధేచ్ఛగా నీరు పొందడం జరుగుతుంది. వారు కూడా రైతులే, వారూ పంటలు పండించుకోవాల్సిందే కానీ, అసలు ఆయకట్టు దారులకు సక్రమంగా నీరందడం లేదని ఆ రైతులు వాపోతున్నారు. ఒటనైనా సక్రమంగా పండించుకోగలవ ఆత్మకూరు ప్రాంతంలో వర్షపాతం అసలు లేని విషయం తెల్సిందే. కాగా ప్రభుత్వం ఎలాగైనా ఈప్రాంతంలో ఉన్న సోమశిల జలాశయం ద్వారా ఒక పంటను పండించాలన్న సంకల్పంతో పైతట్టు ప్రాంతాల నుండి దాదాపు 50టిఎంసిల నీటిని ప్రాజెక్టుకు చేర్చారు. వాటిని సక్రమంగా వినియోగించుకునేలా గత నెలలో జిల్లా ఇరిగేషన్ అడ్వాయిజరీకమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, సాగునీటిసంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు చర్చించి ఆత్మకూరు నియోజకవర్గంలో ఉత్తర, దక్షిణ కాలువల ద్వారా 90వేల ఎకరాలకు నీరిచ్చేలా నిర్ణయించడం, దాదాపు 50రోజుల క్రితం విడుదల చేయడం తెల్సిందే. అందులో ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట తదితర మండలాలకు ఉత్తరకాలువ ద్వారా 5.8టిఎంసిల నీటిని విడుదల చేసేలా తీర్మానించారు. ఆమేరకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణం, పరిసర గ్రామాల్లో కేవలం సోమశిల ప్రాజెక్టులో జలాలపైనే అందరి ఆశలు నెలకొన్నాయి. నీరు తక్కువగా ఉన్నందున సరిపడా తమకు అందుతాయా లేదా, చివరి దశలో ఇబ్బందిపడాల్సి వస్తుందా అనే ఆందోళన పలువురిలో నెలకొంది. ఉత్తరకాలువనుండి అనేకమంది రైతులు మోటర్లద్వారా నీటిని తోడుకుంటున్నారు. వరిపంటతోపాటు మెట్టపైరు అయినా వర్జీనియా పొగాకుకు కూడా వినియోగించుకుంటున్నారు. వారు కూడా రైతులే, పంటలు పండించుకోవాల్సిందే, అందుబాటులో నీరు వెళుతుంటే వాటిని తమ పైరుకు వాడుకోవాలనే తాపత్రయం సహజమే కాగా ప్రభుత్వం వారంలో శని, ఆది వారాల్లో మాత్రమే వారు మోటర్ల ద్వారా వినియోగించాకోవాలన్న షరతు విధించారు. కానీ ఆవిధంగా నియంత్రించడం అధికారులకు సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. అదీగాక సోమశిల ప్రాజెక్టునుండి నీటి విడుదల ప్రారంభమైనప్పటినుండి ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళ వద్ద ఏటిఎస్ చానల్‌ను కొంతదూరం బొగ్గేరులో ఇసుకకట్టతో ఏర్పాటు చేసిన కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. ఇసుకలో నీరు పారడమంటే చాలా నీరు అందులోకి ఇంకి పోవడం సహజం.



ఆత్మకూరుకు నీరందించే కాలువ బొగ్గేరు మధ్యలో గండి కొట్టబడిన, లీకేజిగా నీరు వృధా అవుతున్న దృశ్యం

నత్తను మరిపిస్తున్న నేషనల్ హైవే నిర్మాణం

216 రహదారి 2020 కన్నా అయ్యేనా..?
తీరం రహదారిలో తీరని అవకతవకలు

ప్రభాతవార్త ప్రతినిధి - ఏలూరు: ఏదారెటు పోతుందో... ఎవరికి ఎరుక అన్న కవి మాటలు 216 జాతీయ రహదారికి అచ్చంగా సరిపోతాయి. 2018 నాటికి పూర్తి కావాలని తలపెట్టిన 216 రహదారి తీరం వాసుల పట్ల నరకంగా మారింది. ఉన్న రోడ్డును పూర్తిగా ఛిద్రంచేసి దాదాపు 200 కి.మీ. పొడవునా ప్రయాణాన్ని నరకప్రాయంగా మార్చారు. 216 తీరం జాతీయ రహదారి 30 ఏళ్ళ స్వప్నం. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో కేంద్రం ఇచ్చిన నిధులతో జాతీయ రహదారి పనులు కొలిక్కి వచ్చాయి. ఐదు జిల్లాలకు సంబందించిన తీరప్రాంత రహదారిలో పెట్రో కారిడార్‌తో పాటు మత్స్యసంపద ఉత్పత్తికి ఎంతో అనుకూలంగా ఉంటుందని ఓ ఉన్నత లక్ష్యంతో దీన్ని ప్రారంభించారు. 254 మైళ్ళ రహదారి తూర్పుగోదావరిజిల్లా, కత్తిపూడిలో మొదలై ఒంగోలు వరకు నిర్మించేలా పనులు చేపట్టారు. దాదాపు 650 హెక్టార్ల భూమిని సేకరించారు. తూర్పుగోదావరి నుండి ఒంగోలు వరకు ఈ రహదారి గుండా ప్రయాణం ఎన్‌హెచ్ 65 రహదారితో పోల్చినప్పుడు 120 కి.మీ. తగ్గుతుంది. ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అరకొరా రహదారులతో అణగారిపోయిన తీరప్రాంత గ్రామాలకు కూడా టులైన్స్ రహదారి ఏర్పడి నెల్లూరు, చెన్నై వరకు రవాణా వసతి లభిస్తుంది. ఇందుకు రూ.3500 కోట్లను అంచనావేసి కేంద్రం మంజూరు చేసింది. తొమ్మిది ప్యేకేజీలుగా ఈ రహదారిని నిర్మిస్తున్నారు. రాజోలు, నరసాపురం, సీతారామపురం, మొగల్తూరు, బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం నుండి ఒంగోలు వరకు ఉన్న పలు పట్టణాలు గ్రామాలకు ఈ రహదారి ద్వారా మరింత ప్రగతి కనబడుతుంది. ముఖ్యంగా హైవే ఏర్పడడంతో స్థిరాస్థి విలువలు పెరుగుతాయి. భూములు ఇళ్ళ స్తలాలకు గిరాకి ఏర్పడింది. రహదారి పూర్తయితే తీరం స్వరూపమే మారిపోగలదు. ఇంతటి అభివృద్ధి దాయకమైన ప్రాజెక్టు నిర్మాణ విషయంలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. 2017లో వర్షాలు లేకపోయినా జరిగిన పనులు మాత్రం అంతంతమాత్రమే. ఇటీవల అమరావతిలో జరిగిన అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రే స్వయంగా జాతీయ రహదారుల పనుల విషయంలో తీవ్ర అలసత్వం కనబడుతోందని నొచ్చుకున్నారు. పనులు చేయడంలో కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాణ్యత పూర్తిగా కొరవడిందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు స్థలాలు, భూసేకరణలో జరుగుతున్న మార్పులు రోడ్డు వేసే తీరులో తిరుగుతున్న అష్టవంకరలు అనేక అనుమానాలకు తావిస్తోంది. నరసాపురం టౌన్‌లో సైతం ఇంతవరకు స్పష్టతలేదు. తొలుత మొగల్తూరు రోడ్డులో ఒక ఎలైన్‌మెంట్ ఇచ్చి దర్మిలా దానిని పూర్తిగా మార్చివేసారు. ఫలితంగా అనేకమంది వ్యాపారస్తులు పూర్తిగా నష్టపోతున్నారు. ఇలాంటి సందర్భాల్లో మిగతా ప్రాంతాల్లో కూడా కనబడుతున్నాయి. ఏ పది కిలోమీటర్లు కూడా సంపూర్ణంగా పూర్తిచేయలేదు. 2 కి.మీ. వేయడం అక్కడ గోతులు పెట్టడం డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయడం రోడ్డుకు అడ్డంగా మెటీరియల్ వదిలివేయడం జరుగుతోంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురౌతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళ వాహనాలు నూతుల్లాంటి గోతుల్లోనూ బోదుల్లోనూ పడిపోతున్నాయి. అధికారులు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు తప్ప శ్రద్ధగా నిర్ణీత సమయానికి పూర్తిచేయించే దాఖలా ఏదీ కనబడడంలేదు. ఈ పరిస్థితిలో ప్రయాణికులు బస్సెక్కాలన్నా, ఆటో ఎక్కాలన్నా ప్రాణం తీసి ఇంటి వద్ద పెట్టి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. నరసాపురం నుండి వయా మొగల్తూరు పెడన మీదుగా గతంలో కేవలం రెండు గంటల్లో పూర్తయ్యే ప్రయాణం ఇప్పుడు నాలుగు గంటలు దాటుతోంది. అదికూడా గ్యారెంటీలేదు. ఆర్టీసీ బస్సులైతే అసలే చావుబతుకుల్లో వుండే పరిస్థితిల్లో ఉండడం వల్ల ఉన్న నట్లు కూడా ఊడిపోతాయని సర్వీసును రద్దుచేస్తున్నారు. ఫలితంగా ఆటోవాలాలు అక్రమార్జనకు తెరలేపారు. ఎప్పుడో సుఖపడడం ఎలావున్నా ప్రస్తుతానికి మాత్రం పూసలు జారిపోతున్నాయని జనం లబోదిబోమంటున్నారు. కత్తిపూడి నుండి ఒంగోలు వరకు మొత్తం దున్నేయకుండా కొన్ని ప్రాంతాల్లో పనులు పూర్తిచేసి ముందుకు వెళితే బావుండేదనే అభిప్రాయం కూడా లేకపోలేదు.

Dwaraka

ముందస్తు ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్

కొత్త డిసిసి అధ్యక్షులు ఇక లేనట్లే

119నియోజకవర్గాలకు కొత్తగా ఇన్‌చార్జీలు

ఇప్పటికే 65అసెంబ్లీ అభ్యర్థులను గుర్తించిన పిసిసి

త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రలు

తెలంగాణ ఆవిర్భావ దినం జూన్2న భారీ బహిరంగసభ

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముందస్థు ఎన్నికలను అంచనా వేస్తూ ఎన్నికలకు సిద్ధమవుతోంది. డిసెంబర్ నాటికి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రజలను చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఎన్నికల వాతావరణ కనిపిస్తోందన్న ఈ నేపథ్యంలో కార్యచరణ సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా ఫిబ్రవరి నెలలో కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో బస్సు యాత్ర చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం ఒక్కసారైనా ప్రజలను కలిసే విధంగా బస్సు యాత్ర రూపొందిస్తున్నట్లు పిసిసి వర్గాలు పేర్కొంటున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దానికి అనుగుణంగా వ్యవహరించే ప్రయత్నాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. బస్సు యాత్రకు రాహుల్ గాంధీని అహ్వానించాలని యోచిస్తున్నారు. అదే విధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న రాహుల్‌గాంధీతో పదిలక్షల మందితో పరేడ్‌గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ తలపెట్టాలని యోచిస్తున్నారు. ఇప్పటి వరకు పాత జిల్లాలకు మాత్రమే డిసిసి అధ్యక్షులు ఉండగా కొత్త జిల్లాలకు అధ్యక్షుల నియామక ప్రక్రియ చేపట్టేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సుముఖంగా కనిపించడం లేదు. పార్లమెంట్ స్థానానికి ఒక ఇంచార్జిని నియమించాలని యోచిస్తోంది. అంతే కాదు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఇంచార్జీలుగా నియమించి రాబోయే ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు కార్యాచరణ చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్రలోని 119 నియోజకవర్గాల్లో 65మంది నేతలు రాబోయే ఎన్నికలకు అభ్యర్థులుగా గుర్తించింది. వీరికి ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో పర్యటనలు చేసి పార్టీని గెలిపించుకునే కార్యక్రమాలు చేసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కాంగ్రెస్ పార్టీ శక్తియాప్ ద్వారా ప్రతి నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి ప్రతి ఓటరు లిస్టులో 48 పేర్లు ఉంటాయని, ప్రతి పేజీకి ఒక ఇంచార్జీగా పార్టీ కార్యకర్తలను నియమించుకోనుంది. ఇలా రాష్ట్రంలోని 36వేల బూత్‌లలో 11లక్షలమంది పార్టీ కార్యకర్తలతో సైన్యంగా రూపొదించుకునేందుకు సిద్ధమవుతోంది. ప్రతి ఇంటికి వెళ్లి ఓటరును కలిసి పార్టీ మేనిఫెస్టోను వివరించి పార్టీకు ఓటు వేసేందుకు అనుకూలమైన వాతావరణంను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వచ్చే వారికి తప్పక ప్రాధాన్యత కల్పిస్తుందన్న భరోసా కల్పించే ప్రయత్నం చేస్తోంది. టిఆర్ఎస్, బిజెపి నేతలు కాంగ్రెస్ పార్టీలోకి టచ్‌లో ఉన్నారని త్వరలో పార్టీలో చేరే అవకాశం ఉందని వారి భరోసా కల్పించనున్నట్లు పిసిసి వర్గాలు పేర్కొంటున్నాయి. త్వరలో వివిధ సామాజిక వర్గాల నేతలను సైతం పార్టీలో చేర్చుకునేందుకు కసరత్తు ప్రారంభించింది. ప్రధానంగా బిసి వర్గాల నుంచి ఆర్.కృష్ణయ్య, కాసాని జ్ఞానేశ్వర్ వంటి నేతలను పార్టీలో చేర్చుకునే ప్రయత్నం చేస్తోంది. అంతే కాకుండా మందకృష్ణ లాంటి నేతల మద్దతుతో పాటు ఇతర పార్టీల మద్దతు కూడగట్టేందుకు పార్టీ నాయకత్వం సిద్ధమవుతోంది. అధికార పార్టీని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని అన్నివర్గాలను సంఘటితం చేయడం ద్వారా పార్టీ గెలుపు సుసాధ్యం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కూడా తమన ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఏమరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాల్సిందే.





సోమవారం రాఘవలఅప్పన్నపేటలోఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని పరుగులు పెట్టిస్తున్న రైతులు

పెద్దపల్లి ఎమ్మెల్యేను పరుగెత్తించారు

దాసరి మనోహర్‌రెడ్డిపై కన్నెర్రజేసిన రైతులు

చెప్పులు వదిలి పోలీసుల సహాయంతో జారుకున్న వైనం

ప్రభాతవార్త ప్రతినిధి / పెద్దపల్లి

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో సహకార బ్యాంకు ప్రారాంభోత్సవానికి వచ్చిన ప్రజాప్రతినిధులు రావడంతో సోమవారం గ్రామ రైతులు అడ్డుకోని వారిని ఘెరావ్ చేశారు. రైతులు పంటలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోంత వరకు గ్రామంలో అందోళనకరంగా మారింది. దీంతో రైతులు తీవ్రంగా అందోళన చేయడంతో అక్కడినుండి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరుగులు పెట్టి పోలీస్ వాహనంలో పెద్దపల్లికి చేరుకున్నారు. దీంతో రైతులు రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో కోంతమేరకు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఏది ఏమైనా టిఆర్ఎస్ ప్రభుత్వంపై రైతులు తిరగబడుతున్నారానే దానికి ఇదోక నిదర్శనం. చివరి ఆయాకట్టుకు నీరందించాలని అనేక రోజుల నుండి పోరాటం చేస్తున్నరైతులు ఒకేసారి కన్నెర్ర చేశారు. డి 83, డి86 నుండి ఎస్ఆర్ఎస్పీ ద్వారా నీరందించాల్సి ఉండగా పెద్దపల్లి ఎమ్మెల్యే చాతకానితనం వలనే మాకు నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు కరీంనగర్ జిల్లా మంత్రి ఈటెల రాజేందర్ తన నియోజకవర్గానికి యదేచ్ఛగా సాగునీరు విడుదల చేయించుకోవడం జరిగిందని కానీ మేము ఏ పాపం చేశామని రైతులు పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ తెలంగాణ వ్యతిరేకి

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: జనసేన అధినేత, సినీనటుడు పవన్‌కళ్యాణ్ తెలంగాణ వ్యతిరేకి అని..బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణాసాగర్‌రావు ఆరోపించారు. జనసేన పార్టీకి లోగో..జెండా ఉన్నాయి కానీ..కార్యవర్గం లేదని ఆయన విమర్శించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కారా ్యయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేనాను సినిమాతో పోల్చిన ఆయన..అది విడుదల కాకముందే ఫెయిల్ అయిందని ఆయన ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌ను తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించారు. తెలంగాణలో అధికార పార్టీ వ్యతిరేక ఓటును చీల్చడానికి టిఆర్ఎస్ పవన్‌కళ్యాణ్‌ను ఓ అ స్త్రంలా ప్రయోగిస్తుందని కృష్ణాసాగర్‌రావు జోస్యం చెప్పారు. జనసేనలో కార్య కర్తలు లేరని..కేవలం తన ఫ్యాన్స్‌తో నే పవన్ కళ్యాణ్ హడావుడి చేస్తున్నారనీ ఆయన విమర్శించారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నా..ఆవిషయంపై పవన్‌కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని కృష్ణాసాగర్‌రావు ప్రశ్నించారు.

ప్రధాన ధృవీకరణ సంస్థగా తెలంగాణ సీడ్ కార్పొరేషన్

ఈజిప్ట్ ప్రభుత్వ ప్రతినిధులతో వ్యవసాయ కార్యదర్శి పార్థసారధి



సోమవారం హైదరాబాద్‌లో ఈజిప్ట్‌ప్రభుత్వ ప్రతినిధులతో వ్యవసాయ కార్యదర్శి పార్థసారధి

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: అంతర్జాతీయ విత్తన ధృవీకరణలో అతి తక్కువ సమయంలో తొమ్మిది రాష్ట్రాలకు లీడింగ్ నోడల్ ధృవీకరణ సంస్థగా తెలంగాణ సీడ్ ధృవీకరణ కార్పొరేషన్ అవతరించిందని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి.పార్థసారధి చెప్పారు. మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించేందుకు హైదరాబాద్ వచ్చిన ఈజిప్ట్ ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుండి గమల్ అలజట్, కేంద్ర విత్తన ధృవీకరణ పరిపాలనా అధిపతి, ఈజిప్ట్ ఎగుమతి, దిగుమతుల బాధ్యుల నేతృత్వంలోని అధికారుల బృందం సోమవారం పార్థసారధితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 400 లకు పైగా విత్తన కంపెనీలు ఉన్నాయన్నారు. దేశ అవసరాలకు నాణ్యమైన విత్తనం 60 శాతం తెలంగాణ నుండి ఉత్పత్తి చేయబడి సరఫరా అవుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ విత్తన భాండాగారం దిశగా పయనిస్తోంద న్నారు. దేశీయ విత్తన ధృవీకరణతోపాటు, దేశంలోనే ప్రప్రథమ ఆన్‌లైన్ విత్తన ధృవీకరణ క్రమం, అంతర్జాతీయ విత్తన ధృవీకరణ, సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణపై సంస్థ చేస్తున్న కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తెలంగాణలోని భూములు, వాతావరణ పరిస్థితులు, నాణ్యమైన విత్తనోత్పత్తికి నిలువకు అత్యంత అనుకూలమని చెబుతూ ఈజిప్ట్ అవసరాల మేరకు కావాల్సిన మొక్కజొన్న, జొన్న, కూరగాయలకు సంబంధించిన నాణ్యమైన విత్తన ఎగుమతులు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆసియా ఖండంలోనే మొట్ట మొదటిసారిగా హైదరాబాద్‌లో 2019 జూన్ నెలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ విత్తన సదస్సులో పాల్గొనాలని ఈజిప్ట్ బృందాన్ని ఆయన అహ్వానిం చారు. ఈజిప్ట్ బృందంలోని గమల్ ఆలజట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ విత్తన ధృవీకరణ క్రమం, అంతర్జాతీయ విత్తన ధృవీకరణ, సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణలపై సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు అభినందనీయ మన్నారు. ఈజిప్ట్ దేశం నాణ్యమైన విత్తనోత్పత్తిలో వెనుకబడి ఉందన్నారు. తమ దేశంలో నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని కోరారు. తమ దేశాన్ని సందర్శించాలని కోరారు. తమ దేశానికి గత ఏడాది 550 మెట్రిక్ టన్నుల అంతర్జాతీయ ధృవీకరణ విత్తనాలను ఎగుమతి చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మరింత పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోనున్నట్లు ఆయన చెప్పారు. ఈజిప్ట్ దేశంలోని కొన్ని కంపెనీలు డిమాండ్‌ఉన్న పేరొందిన కంపెనీల పేర్లపై ఎగుమతి చేస్తుండేవని, అంతర్జాతీయ ఒఇసిడి విత్తన ధృవీకరణతో ఈ సమస్యను అధిగమించినట్లు ఆయన వెల్లడించారు. కాగా ఈజిప్ట్ బృందంలో ఈజిప్ట్ అంతర్గత నాణ్యతా పరిపాలనా బాధ్యులు డాక్టర్ మార్వా హస్సన్, ఈజిప్ట్ హైటెక్ సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ మహ్మద్ అలీ మహ్మద్ ఇబ్రాహీం, పేరెంట్ సీడ్ మేనేజర్ ఇబ్రహీం మహ్మద్ ఇబ్రాహీం అబ్దెల్దయేమ్, మేనేజింగ్ డైరక్టర్ మొయినుద్దీన్ ఉన్నారు. రాష్ట్రం నుండి విత్తన ధృవీకరణ సంస్థ డైరక్టర్ కేశవులు, సీనియర్ అధికారులు జి సుదర్శన్, భాస్కర్‌సింగ్, నర్సింహదాస్ తదితరులు పాల్గొన్నారు

మాజీ డిజిపి ఆర్.కె.రాగాల కన్నుమూత



సోమవారం మాజీ డిజిపి రాగాల పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పిస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డి తదితరులు. ఇన్‌సెట్- రాగాల (ఫైల్)

హైదరాబాద్ (ఉప్పల్), జనవరి 22 ప్రభాతవార్త: మాజీ డిజిపి రామకొండల రాగాల (80) ఆదివారం సాయంత్రం హబ్సిగూడ కాకతీయనగర్‌లోని ఆయన నివాసంలో కన్నుమూశారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్త తెలుసుకున్న తెలంగాణ డిజిపి మహేందర్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, పోలీసు ఉన్నతాధికారులు హబ్సిగూడ లోని ఆయన నివాసంలోని ఆర్.కె.రాగాల పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తూర్పు గోదావరి జిల్లా పత్తిపాడు మండలం, చదలవాడ గ్రామానికి చెందిన ఆర్.కె.రాగాల 1994లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ డిజిపిగా ఏడు నెలలపాటు పనిచేశారు. కమ్యూనికేషన్ ఐజి. ఫైర్‌సరీ ్వసెస్ డిజి. రాష్ట్ర హోంశాఖ కార్యదర్శిగా ఆయన విధులు నిర్వహించారు. పోలీసుశాఖలో సుమారు 33 ఏళ్లపాటు సేవలు అందించి బలోపేతానికి పలు చర్యలు తీసుకున్నారు. ఆయనకు ముగ్గురు కుమా రులు ఉన్నారు. పెద్ద కుమారుడు అమెరికాలో ఉండ డంతో సోమవారం రాత్రి వరకు రావచ్చని ఆయన అంత్యక్రియలు మంగళవారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ డిజిపి ఆర్.కె.రాగాలతో ఉన్న అనుబంధం గురించి వివరించారు. పోలీసుశాఖ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. హబ్సిగూడలో నివాసం ఉంటున్న ఆర్.కె.రాగాలకు బీబీనగర్ మండలంలో ఒక రిసార్ట్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఆయన మరణవార్తతో పోలీసుశాఖకు చెందిన పలువురు మాజీ ఉద్యోగులు, ఇతర అధికారులు భారీగా తరలివస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అధికార లాంచనాలతో నిర్వహిస్తారని పోలీసు అధికారులు తెలిపారు.

సిఎం కెసిఆర్‌తో పవన్‌కు ఎటువంటి ఒప్పందం లేదు: కర్నె ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్.. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి మధ్య ఎటువంటి ఒప్పందం జరగలేదని..టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం పవన్‌కళ్యాణ్ జగిత్యాలజిల్లాలో పుణ్యక్షేత్రమైన కొండ గట్టు అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని తన రాజకీయ యాత్రను ప్రారం భించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్నె ప్రభాకర్‌ల హైదాబాబాద్‌లోని టిఆర్ఎస్ఎల్పీలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ విషయంపై స్పందించి పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేశారు. తాము ఆయనను ప్రస్తుతానికి సినిమా నటుడిగానే భావిస్తున్నామన్నారు. పవన్ రెండు రాష్ట్రాల రాజకీయాల్లో అప్పుడప్పుడు కనిపిస్తారని, ఒక్కోసారి కనుమరుగువుతున్నారని ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కొండగట్టునుంచి రాజకీయయాత్రను ప్రారం భిస్తానంటూ ప్రారంభించారనీ, రాజకీయాలుచేసే ఆసక్తి ఉంటే ఆయనకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నామన్నారు. కానీ..టిఆర్ఎస్ పార్టీ పవన్‌కళ్యాణ్‌తో అంతర్గగత ఒప్పందాలు చేసుకునేంత బలహీనంగాలేదని కర్నె పేర్కొన్నారు. ఇటీవల పవన్ కొత్తసినిమాను ఐదు షోలు ప్రదర్శించే అవకాశం ఇచ్చామన్నారు. అంత మాత్రాన పవన్‌కు అనుకూలంగా ఉన్నట్లు కాదని ప్రభాకర్ స్పష్టం చేశారు. పవన్‌తో ఏ రాజకీయ పరమైన ఏ అంశం కూడా ప్రస్తావనకు రాలేదన్నారు. పవన్‌ను సినీ నటుడిగానే ఇటీవల కేసిఆర్‌ను కలిశారన్నారు. ఆయన చేస్తున్న పర్యటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రభాకర్ స్పష్టం చేశారు.

మార్కెటింగ్‌లో పదవీ విరమణ చేయనున్న అధికారులు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మార్కెటింగ్ శాఖలో ఈ ఏడాది చివరి నాటికి ఆరుగురు అధికారులు పదవీ విరమణ చేయనున్నారు. వయో పరిమితి 58 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా వీరు ఆయా తేదీల నాటికి పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది. స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ హోదా కలిగి రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా మార్కెటింగ్ అధికారిగా పనిచేస్తున్న సుగుణకుమారి 2018 మార్చి 31వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. అలాగే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ గోవర్ధన్‌రెడ్డి మే 31వ తేదీన, హైదరాబాద్ జాయింట్ డైరక్టర్, మార్కెటింగ్ కార్యాలయంలో అసిస్టెంట్ డైరక్టరుగా పనిచేస్తున్న ఎన్ ఎన్ సిర్జర్, ఆదిలాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారిగా పనిచేస్తున్న అరవింద కుమార్‌పాథక్‌లు జూన్ 30వ తేదీన, మార్కెటింగ్ శాఖ డైరక్టర్ కార్యాలయంలో డిప్యూటీ డైరక్టరుగా పనిచేస్తున్న ఎం శామ్యూల్ రాజు, స్టేట్ అగ్‌మార్క్ లాబొరేటరీలో చీఫ్ కెమిస్ట్‌గా పనిచేస్తున్న జి మహానందిరెడ్డిలు అగస్టు 31వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు.

గుండెపోటుతో ఏఎస్ఐ మృతి



నర్సింహారెడ్డి (ఫైల్)

కాప్రా,జనవరి 22 ప్రభాతవార్త: గుండెపోటుతో కుషాయిగూడ ఏఎస్ఐ నర్సింహ్మరెడి మృతిపట్ల పోలీసులు,ప్రజలు తీవ్ర దిగ్భ్రాందిని వ్యక్తం చేశారు. కుషాయిగూడ పోలీసుస్టేషన్ క్రైం ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నర్సింహ్మారెడ్డి తన నివాసంలో సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. నాచారంలో స్థిరపడ్డా ఏఎస్ఐ నరి ్సంహ్మారెడ్డి 54, 2014లో కుషాయిగూడ పోలీసుస్టేషన్‌లో బాధ్యతలు నిర్వహిసు ్తన్నాడు. ఇద్దరి సంతానంలో కుమారుడు విదేశాల్లో విద్యను అభ్యసిస్తుండగా,కూతురు డాక్టర్‌గా శిక్షణ పొందుతుంది. నరి ్సంహ్మారెడ్డి మరణ వార్తతో పోలీసు అధికారులు,ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

రైతుకు కోల్డ్ స్టోరేజ్ సమస్య

ప్రైవేటు స్టోరేజ్‌ల దోపిడీ, రైతుకు అద్దె భారం,ఆసక్తి చూపని మార్కెటింగ్ శాఖ



హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతులను కోల్డ్ స్టోరేజ్ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ధరలు పడిపోయి నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రధానంగా టమోటా సూప్, జ్యూస్ తదితర వాటికి సైతం అవసరమైన కోల్డ్ స్టోరేజీలను ఆగ్రో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నా అందుకు ముందుకు రావడం లేదని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. టమోటా ధరలు పడిపోయినప్పుడు వాటిని నిల్వ ఉంచేందుకు కోల్డ్ స్టోరేజీ నిర్మాణాల పట్ల తగినంత శ్రద్ధ చూపడం లేదు. దీంతోపాటు కోల్డ్ స్టోరేజీలకు 24 గంటల పాటు విద్యుత్ కూడా అవసరం ప్రధానంగా ఉంటుంది. ఇందుకు త్రీ ఫేజ్ విద్యుత్‌ను నితరం తరాయంగా సరఫరా చేయడం ప్రభుత్వ బాధ్యతగా చెబుతున్నారు. మినహా కోల్డ్ స్టోరేజ్‌లు, వాటికి నిరంతరం విద్యుత్ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని పలువురు రైతులు చెబుతున్నారు. రాష్ట్రంలోని ఎర్రమట్టి నేల్లో ముఖ్యంగా టమోటా పంట మినహా మరే పంట వేసినా దిగుబడి పెద్దగా రాదు. గత ఏడాది టమోటా ధర వంద రూపాయలకు ఎగబాకడంతో ఈ సారి రైతులు ఎంతో ఆశతో పంట సాగు చేపట్టారు. తొలకరి వర్షాత తర్వాత పెద్దగా వర్షాలు కురవకపోయినా చెరువుల కింద సాగు చేపట్టారు. అయితే పంట చేతికొచ్చేన సమయంలో టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో రైతులకు దిక్కు తోచడం లేదు. ఏటా టమోటా పంట కోతల సీజన్‌లో ధరలు పడిపోవడం సర్వసాధారణమే అయినా ఈసారి రైతులు ఎన్నో అంచనాలతో సాగు చేశారు. కనీసం పంట చేతికొచ్చిన వారు పది రోజులైనా మంచి ధర ఉంటుందనుకుంటే ఇటీవల ఒక్కసారిగా కుప్పకూలడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఓవైపు ధర చూస్తే పడిపోయింది. దీన్ని అధికమించేందుకు పండించిన పంటను కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేసుకుందామనుకున్నా అటువంటి సదుపాయం లేకపోవడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రాష్ట్రంలో ప్రైవేటు కోల్డ్ స్టోరేజ్‌లు ఉన్నా వాటివల్ల రైతులపై మోయలేని ఆర్థిక భారం పడుతుంది. కోల్డ్ స్టోరేజ్‌లో పంట నిల్వ ఉంచి ధర ఉన్నప్పుడు అమ్ముకుందామనుకుంటే అద్దెలు అనూహ్యంగా పెరిగాయి. అప్పుగా తెచ్చి పెట్టుబడుల భారానికి తోడు కోల్డ్ స్టోరేజ్‌ల్లో నిల్వకు అయ్యే ఖర్చు పేద రైతులకు పెనుభారంగా మారింది.

ప్రవేటు స్టోరేజ్ యూనిట్లలో నిల్వ చేయడం ఖరీదుతో కూడుకున్న పనిగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కో బస్తాకు దాదాపు 100 రూపాయలకు పైగా చెల్లించాల్సి వస్తోందని, దీనికి అదనంగా మరో ఐదు రూపాయలు ఇన్యూరెన్స్ కింద చెల్లించాలని, ఆరు నెలలపాటు అందులో ఉంచేలా ఒప్పందం ఉంటుందని రైతులు వెల్లడిస్తున్నారు. ఒక్క టమోటా పంటేకాకుండా, ఆలుగడ్డ తదితర వాటికి కోల్డ్ స్టోరేజ్‌లు అవసరం ఉన్నా అందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని పలువురు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. మెదక్ తదితర జిల్లాల్లో కోల్డ్ స్టోరేజ్‌లను నిర్మించాలని రైతులు కోరుతున్నా వాటిపై శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్‌లను నిర్మించుకునేందుకు ముందుకు వచ్చే రైతులకు మాత్రం సబ్సిడీని అందిస్తామని అధికారులు చెబుతున్నారు. సుమారు 10 లక్షల రూపాయల మేర రైతు తన వాటా కింద పెట్టుబడి పెట్టే పరిస్థితి లేకపోవడంతో వారు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. కాగా ప్రభుత్వమే ముందుకు వచ్చి రాష్ట్రంలో కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు. ఎల్బీనగర్‌లో 2012లో రెండు కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మించుకునేందుకు రెండు సంస్థలకు 30 ఏళ్ల లీజుకు భూమిని కేటాయించారు. ఒక్కో సంస్థకు 0.75 ఎకరాల స్థలం కేటాయించి, వీఇకి నెలకు 1,45,200 అద్దె చెల్లించేలా ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే ఇందులో ఒక సంస్థ పునాది రాయి కూడా వేయలేదు. అద్దె కూడా చెల్లించ లేదు. మరో సంస్థ నిర్వాహణస్థాయికి వచ్చే సరికి ఒప్పందం చేసుకున్నంత అద్దె ఇవ్వలేమని చేతులెత్తేసింది. అంతేకాకుండా టమోటా ఎక్కువ కాలం నిల్వకు పనిరాదని చెబుతున్నారు. అయితే హైబ్రీడ్ రకం టమోటా అయితే ఎక్కువ కాలం నిల్వ చేసుకునే వీలుందని ఆదిశగా ప్రభుత్వం ప్రోత్సహించాల్సి ఉందని అంటున్నారు. కాగా మార్కెట్‌లో ధరలు లేనప్పుడు వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు అవసరమైన గోదాములను ఇప్పటికే నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్‌ల పట్ల మాత్రం ఆసక్తి చూపడం లేదు. తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ మొత్తం 330 కొత్తగా గోదాములను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడం కోసం స్టోరేజ్ సదుపాయాన్ని సమకూర్చడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మార్కెటింగ్ గోదాములను నిర్మించే పనిలో నిమగ్నమైంది. ఈ గోదాముల్లో నిల్వ ఉంచిన వ్యవసాయ ఉత్పత్తులకు ఎటువంటి వడ్డీ లేకుండా రెండు లక్షల రూపాయల వరకూ రైతులకు రుణ సౌకర్యాన్ని కల్పించనుంది. ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ మండలంలోనూ గోదాములును నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. మండలానికి కనీం ఒక్క గోదామునైనా విధిగా నిర్మిస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17.07 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 330 మార్కెటింగ్ గోదాముల నిర్మాణానికి సుమారు 1054.50 కోట్ల రూపాయల మేర నిధులు ఖర్చు చేస్తోంది. అయితే కోల్ట్ స్టోరేజ్‌ల విషయంలో మాత్రం తగినంత శ్రద్ధ చూపకపోవడంతో టమోటా, ఆలుగడ్డలు తదితర వాటి ధరలు పడిపోయిన సందర్భంలో వాటిని నిల్వ చేసుకునే అవకాశం లేకుండా ఉందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

గవర్నర్‌కు కాంగ్రెస్ నేతలు క్షమాపణలు చెప్పాలనడం హాస్యాస్పదం

క్షమాపణలు చెపాల్సింది మేం కాదు మీరే: పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి




హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: గవర్నర్‌పై కాగితాలు చించేసి ముఖంపై విసిరికొట్టిన హరీష్ రావుకు కాంగ్రెస్ పార్టీ నేతల నైతికను ప్రశ్నించే అర్హత లేదని ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గవర్న ర్‌పై తాముచేసిన వ్యాఖ్యలపై హరీష్‌రావు స్పందిం చడం విడ్డూరంగా ఉందన్నారు. గవర్నర్‌కు క్షమా పణలు చెప్పాల్సింది తాము కాదని హరీష్ రావేనని తేల్చి చెప్పారు. హరీష్‌లాగా తాము గవర్నర్ పట్ల అనుచితంగా ప్రవర్తించలేదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉండి గవర్నర్ చేయాల్సింది చేయనందుకు ప్రశ్నించామని, తాము గవర్నర్‌ను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మంత్రి హరీష్‌రావు క్షమాపణలు చెప్పాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజా ధనాన్ని దోచుకుతింటున్న ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు వాస్తవాలు తెలియకుండా మభ్యపెడుతున్నారని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తుందని అంటున్నారని, టిఆర్ఎస్ వాళ్లే రాష్ట్ర అభివృద్ధికి శాపంగా మారిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 38వేల కోట్లతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టును 80వేల కోట్లకు ఎలా పెరిగిందో చెప్పాల న్నారు. అంబేద్కర్ పేరుతో ఉన్న ప్రాజెక్టు పేరును ఎందుకు మార్చారో జవాబు చెప్పాలని గవర్నర్‌ను ప్రశ్నించామని అన్నా రు. ప్రాజెక్టు డిపిఆర్‌లు పెట్టి కమర్షియల్ బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చిందన్నారు. మొబలైజేషన్ తీసుకుని పని చేయని కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో మంత్రి హరీష్‌రావు చెప్పాలన్నారు. కాళేశ్వరం కొత్త ప్రాజెక్టా లేక పాత ప్రాజెక్టుకు కొనసాగింపా తెల పాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న ప్రాజెక్టులన్నీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినవి కాదని చెప్పే ధైర్యం టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుల అన్ని ప్యాకేజీలపై గవర్నర్ విచారణ జరిపించాలన్నారు. గవర్నర్ స్పందించక పోతే సెంట్రల్ విజిలెన్స్ విచారణ కోరుతామని, రాష్ట్రపతిని కలిసి గవర్నర్‌పై ఫిర్యాదు చేస్తామని చెప్పారు. గవర్నర్ నరసింహన్ ప్రవర్తన సరిగాలేదని, గవర్నర్‌లా ప్రవర్తిస్తే మంచిదని భట్టి అన్నారు. పవన్ కల్యాణ్ టూర్‌పై విలేకరుల అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో పవన్‌తో పాటు ఎవరైనా పర్యటనలు చేయవచ్చని భట్టి పేర్కొన్నారు.

ఆత్మవిశ్వాసమే అతివలకు శ్వాస

ఏ సమాజమైనా అభివృద్ధి చెందాలంటే ఆ సమాజంలో స్త్రీ జాతి అభ్యున్నతి సాధించాలి. కన్యాశుల్కం పేరుతో కన్యల బ్రతుకు కడ తేర్చారు. బాల్యవివాహాలంటూ బాలబాలికలను బలిపశువులు చేశారు. సతీసహగమనంతో స్త్రీజీవితానికే స్వస్తి పలికారు. వితంతువులంటూ స్త్రీలను హింసించారు. వరకట్నం పేర వధువులనే సమాధులు చేశారు. మగవాడు తండ్రిబాధ్యతల నుండి తప్పించుకుంటున్నారు కాని స్త్రీ తల్లి బాధ్యతల నుండి తప్పించుకోలేదు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు ఎన్ని చర్యలను, పథకాలను చేపడుతున్నా సమస్యలు మాత్రం సమసిపోవడం లేదు. 'సమాజంలో ఒక పురుషుడు మాత్రమే చైత న్యవంతుడైతే అతనొక్కడే ప్రయోజనం పొందుతాడు. కానీ ఒక స్త్రీ చైతన్యవంతురాలు అయితే ఆ కుటుంబం మొత్తం ప్రయోజనం పొందుతుంది' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు. స్త్రీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా చైతన్యవంతం కావలిసిన అవసరాన్ని తెలియజేస్తుంది. మన సామాజిక నేపథ్యం గ్రామీణవ్యవస్థ, సాంప్రదాయజీవన శైలిని స్త్రీలపై క్రమశిక్షణను ఆపాదించి కట్టుబాట్లు ఆచారవ్యవహారాలు వంటివి అనాదికాలం నుంచి మహిళ ఎదుగుదలకు ఆటంకంగా పరిణమించింది. దేశ ం అభివృద్ధి చెందాలన్నా కుటుంబం బాగుపడాలన్నా స్త్రీకి కూడా విద్య అవసరమే అన్న భావన పెరిగింది. మహిళల హక్కులు, సంక్షేమాల కోసం ఎన్నో చట్టాలు చేశారు. స్త్రీలకు అన్ని రంగాల్లోనూ రిజర్వేషన్ కల్పించబడింది. ఏమైనా వరకట్న సమస్య సమసి పోలేదు. స్త్రీలపై లైంగిక హింసలు అత్యాచారాలు, తగ్గుముఖ పట్టలేదు. స్త్రీని శృంగార వస్తువుగా చిత్రీకరించే అనాగరిక సంస్కృతి అభివృద్ధి చెందుతుంది. పేరుషుడుకి ఒక నీతి స్త్రీకి ఇంకొకనీతి అవలంభిస్తున్నారు. ఈ అసమానతలు నిర్మూలింపబడేవరకూ స్త్రీవాద ఉద్యమం అవసరం వుంది. కులాలు, మతాలు ప్రాంతాలు తేడా లేకుండా అన్ని చోట్లో, అన్నివేళలా మహిళల పట్ల చిన్న చూపు చూడడమే జరుగుతున్నది. వరకట్నం, బాల్యవివాహాలు, లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలకు అడ్డుకట్ట లేదు. విద్య, కుటుంబ నియంత్రణ, ఆరోగ్యం, సాంకేతిక ప్రగతి వినియోగం వంటి వాటికి స్త్రీలను దూరంగా వుంచితే ఆ సమాజం అభివృద్ధికి దూరంగా యున్నట్లే. అన్నపూర్ణలా అన్నం కొసరి కొసరి వడ్డిస్తూనే అధికారిలా చెడును కసిరి కసిరి తరిమి కొడుతుంది. ఇల్లాలిగా అయినా అంటే గృహహింస హద్దులు దాటితే గర్జనలతో గర్జిస్తుంది. అవసరమైతే తన దారి తాను ఏర్పరుచుకుని పెడదారిని ప్రశ్నశిస్తుంది. ఇంత చైతన్యమున్నా కొంత సంధిస్థితే ఆమెపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, ఘోరాలు, నేరాలు పెరిగిపోతున్నాయి. కొంతమంది స్త్రీలు అభివృద్ధికి ఆమడదూరంగా, పేదరికంగా, అజ్ఞానాంధకారాల్లో అలమటిస్తున్నారు. ఆడపిల్లలు ఇంటా, బయటా అడ్డంకులు అధిగమిస్తూ విజయాలను అందుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. ఆవకాయ పెట్టడం నుండి అంతరిక్ష ప్రయాణం వరకూ, పాడిపంటలు నుండి పరిపాలన వరకు అవకాశం దొరికితే తాము సాధించలేనిది ఏమీ లేదని నిరూపిస్తునే ఉన్నారు. ఈ మధ్య జరిపిన సర్వేల్లో స్త్రీలు ఇంటిని, వృత్తిని పురుషుల కన్నా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తేలింది. ప్రసార మాధ్యమాల ప్రభావం సమాజంపై చాలా ఉంటుంది. ఇంటర్ నెట్ ద్వారా అశ్లీల సాహిత్యం అందుబాటులోకి రావడం చాలా ప్రమాదకరంగా మారింది. స్త్రీలను గౌరవించే కార్యక్రమాలు, దృశ్యాలు, చిత్రాలు, చర్చాగోష్ఠులు ప్రదర్శించాలి. స్త్రీలలాగే కాదు మనుషుల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు ప్రసారం చేయాలి. స్త్రీలకు చైతన్యం కలిగే కార్యక్రమాలు ప్రసారం చేయాలి. స్త్రీలకు రాజకీయ అవకాశ ం సమానంగా ఇవ్వాలి. స్వతంత్రంగా వ్యవహరించే స్వేచ్ఛనివ్వాలి. ఓటు బ్యాంకుగా మాత్రమే కాక నాయకత్వ అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలి. రక్షణవ్యవస్థ న్యాయవ్యవస్థ సమర్థవంతంగా నిస్వార్థంగా వివక్షరహితంగా పనిచేయాలి. తమకు తప్పక న్యాయం జరుగుతుందని స్త్రీలలో నమ్మకం, ధైర్యం కలిగించాలి. ప్రభుత్వం చట్టాలలో మార్పు తేవాలి. చట్టాలలో ఉన్న లొసుగులు, న్యాయస్థానంలో జరిగే జాప్యం వల్ల ఎంతోమంది అన్యాయానికి గురవుతున్నారు. కొంతమంది స్త్రీలు అభివృద్ధికి ఆమడదూరంగా,పేదరికం, అజ్ఞానంధకారాల్లో అలమటిస్తున్నారు. స్త్రీ అభ్యున్నతిపై సమాజంలో వున్న ప్రతి వ్యక్తి నిజాయితీని, నిబద్దతను పునః సమీక్షించుకొనవలసిన వున్నది. మనదేశంలో ప్రతి 26 నిమిషాలకో మహిళపై అసభ్యప్రవర్తన, 34 నిమిషాలకో అత్యాచారం, 42 నిమిషాలకో మహిళపై లైంగిక వేధింపులు, 43 నిమిషాలకో మహిళ అపహరణ, ప్రతి 93 నిమిషాలకో కట్నం కోసం అగ్నికి ఆహుతి ప్రతి 10 అత్యాచారాల్లో ఆరు బాలికలపైనే జరుగుతున్నది. 2013లో దేశంలో జరిగిన అత్యాచారాలు 26,254 బాధితుల్లో 14 ఏళ్ళలోపువారు, 2,975,14-18 ఏళ్ళలోపు వారు 4,770 18-30 ఏళ్ళవారు 13,749,30-50 ఏళ్ళవారు 3,760 మంది వున్నట్లు తెలియ వచ్చింది. సామాజిక వర్గం నుండి సగటు మహిళలు చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించిన వడే మహిళలకు నిజమైన రిజర్వేషన్ ఫలాలు అందుతాయని గ్రహించవలసిన అవసరం ఉంది. మహిళలు విద్య, ఉద్యోగ, వాణిజ్య రంగాలలో సమాన ప్రతినిధ్యం జరగాలంటే దేశశాసన వ్యవస్థను శాసించే పార్లమెంట్‌లో దళిత, గిరజన, వెనుకబడిన తరగతులు, ముస్లింలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించినట్లయితే వారు అందించే నిజమైన సహకారం సాధికారత సాధ్యమవుతుంది. ఆరోగ్యం, వైద్యం, ఆహార భద్రత అవసరం ఇప్పుడు బాగా పెరిగింది. ఆహార భద్రత బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తున్నది. పితృస్వామ్యం పెట్టుబడిదారీ వ్యవస్థకి మరో పేరు. కాబట్టి పితృస్వామ్య వ్యవస్థ పోవాలి. విద్యా, ఉద్యోగాలలో సమాన ప్రతిపత్తితో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి వుండాలి. సెంటిమెంట్‌కు స్త్రీని బానిసను చేసి స్త్రీత్వం ఒక శాపంతో చిత్రికరించ ప్రవరి_ంచే కుటుంబ వ్యవస్థలో సమూలమైన మార్పు రావాలి. స్త్రీలకు విద్యతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి. స్త్రీలు సహితం ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలి. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న చట్టసభల్లో స్త్రీల రిజర్వేషన్‌ను చట్టం చేయాలి. స్త్రీ అభ్యున్నతిపై సమాజంలో వున్న ప్రతి వ్యక్తి నిజాయితీని, నిబద్ధతను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం వుంది. సమాజ ం స్త్రీ పురుషులను సమానంగా గుర్తించి గౌరవించాలి. ఆడవారి పట్ల వ్యవహరించవలసిన విధానం పట్ల అవగాహన కల్పించాలి. స్త్రీలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహాన్ని, భద్రతను అందించాల్సిన బాధ్యత సమాజానిదే. బెల్టుషాపులను అదుపుచేసి ఏరులై పారుతున్న మద్యాన్ని నియంత్రిస్తే మహిళ సంపాదన కుటుంబం, సమాజాభివృద్ధికి ఉపయోగపడుతుంది. మహిళలు అప్పు తెచ్చుకున్న డబ్బును కూడా దౌర జ్న్యంగా తీసుకుని మద్యం షాపుల పాలు చేస్తున్న మగవారిని కట్టడి చేయాలంటే మద్యం నియంత్రణ దశలవారీ నిషేధం అవసరం. మహిళల పట్ల సమాజ దృక్పథం మారనంత వరకు ఎన్ని చట్టాలున్నా ఆచరణలోకి సఫలీకృత కాలేక పోతున్నదది. కేవలం ఉద్యోగాలు చేసినంత మాత్రాన సమానత్వం సాధించమని భావించలేం. కుటుంబంలోను, సామాజికంగానూ, నిర్ణయాధికారంలో భాగం లేనంత వరకు స్త్రీలకు గృహహింస నిరోధచట్టం,వరకట్న నిషేధచట్టం, బాల్యవివాహాల నిరోధచట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం అత్యాచార బాధితులకు నిర్భయచట్టం ఎన్ని చట్టాలున్నాయి. కానీ ఆచరణలో చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు న్యాయవ్యవస్థలలో స్త్రీపురుషుల సమానమనే దృక్పథం లోపించడం వల్ల చట్టాలు అధిక శాతం సందర్భాలలో కలం కాగితాలపైనే మిగిలిపోతున్నాయి. మహిళాసాధికారత ప్రాప్తిక విద్య, సామాజిక న్యాయం, మెరుగైన ఆరోగ్యం, ఆర్థ్ క స్థిరత్వం, రాజకీయ భాగస్వామ్యం ప్రధాన సాధనాలు మహిళసాధికారత కల్పించడమంటే నిర్ణయాలు చేయడంలో వారికి అధికారం కల్పించాలి. ఇతరుల నిర్ణయాలు ప్రభావితం చేయగల శక్తి కల్పించాలి. ఆర్థిక,సామాజిక, పౌరస్వేచ్ఛ కల్పించాలి. స్త్రీ పురుష అసమానత తొలిగిపోవాలి. వారి ఆదాయాలు పెరగాలి. వారిలో నైపుణ్యాలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేయాలి. ముందుగా వారికి తమ ఇళ్ళలో నిర్ణయాధికారం వుండాలి. ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలి. విద్యారోగ్య వైద్యసదుపాయం కల్పించాలి. రాష్ట్రకేంద్రప్రభుత్వాలలో వారికి తగిన రాజకీయ ప్రతిపత్తి, ప్రాతినిధ్యం సమకూర్చాలి. స్త్రీని గౌరవించడం పురుషధర్మంగా, సమాజబాధ్యతగా భావించి యువతరం ముందడుగు వేస్తే మహిళాభ్యుయం త్వరలో సాధించగలం స్త్రీవిద్యావంతు రాలైతే ప్రపంచజ్ఞానం సంపాదిస్తుంది. తన్ను తన కుటుంబాన్ని పరిసరాల్ని తీర్చిదిద్దుతుంది. పిల్లలకు సరుత్వం నెరపుతుంది. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణ కోర్సులు అందించాలి. ఆపద సమయంలో తమను తాము రక్షించుకునే ఆత్మస్థైర్యం, శరీరక బలం నైపుణ్యాలకు శిక్షణ ఇప్పించవలసిన అవసరం వుంది. అన్ని రకాల పెత్తనాల నుండి అణచివేత దోపిడీ, పీడనల నుండి మహిళలకు విముక్తి కలగజేయవలసిన అవసరం వుంది. కేంద్రప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మహిళల ప్రగతి కోసం నిర్మించే పథకాలను, చట్టాలను ఉపయోగించుకుంటూ తమ జీవన స్థితిగతులను, తమ కుటుంబ స్థితిని మెరుగుపర్చుకొని ప్రగతి పథంలో పయనించాలి. స్త్రీలు తమంతట తామే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాలు కూడా మహిళలను అన్ని రంగాల్లోను ప్రోత్సహించాలి. పురుషుల్లో కూడా స్త్రీలపట్ల మానసికంగా మార్పురావాలి.

కుటుంబంలో సముచిత గౌరవాన్ని ఇవ్వాలి. మహిళలను వేధించేవారిగా కఠినంగా చర్యలు తీసుకోవాలి. భూమి, ఆర్థికసేవలు, విద్య, మార్కెటింగ్ తదితర రంగాల్లో పురుషులతో సమానంగా స్త్రీలకు ప్రాతినిధ్యం ఉండాలి. స్త్రీలను అంగడిబొమ్మలుగా చూపుతున్న మార్కెటింగ్ మీడియా కథనాలును, ప్రసార సాధనాలను, ప్రభుత్వం మరింత కట్టడి చేస్తూ చట్టాలు అమలుపరచాలి. పాశ్యాత్యసంస్కృతిని అరికట్టాలి. ప్రతిమహిళామేలుకొని ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడటం కాదు. తనలోని శక్తిమేల్కొలపాలి. తన హక్కులను కాపాడుకోవాలి. మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణించేం దుకు, తమ హక్కులను కాపాడుకుంటూ వివిధ నిర్ణయాల్లో పాలుపంచుకుంటూ వారికి ఉద్దేశించిన చట్టాలను పకడ్బందీగా అమలు జరపాలి. **- సత్య**





మరిన్ని వార్తలకు
vaartha.com
క్లిక్ చేయండి

పిల్లల దాహార్తికి...

◆ కాచి చల్లార్చిన నీటిని చిన్నసీసాలో పోసి చంటిపిల్లలకు తాగించాలి.

◆ ఎండసమయంలో పంచదార, ఉప్పు కలిపిన నీరు తాగించండి.

◆ పిల్లలకు ఖర్జూరం పళ్లను కొన్నిటిని నీళ్లలో



నానవేసి ఆ నీరు ఎండాకాలంలో తాగించాలి.

◆ పిల్లలకు అప్పుడప్పుడు కొబ్బరినీళ్ళు, పళ్లరసాలు నిమ్మరసం తాగించాలి.

◆ రెండు, లేదా మూడు నెలల పిల్లలు కూడా పళ్లరసం తాగేస్తారు. అందువల్ల ఐస్ లేకుండా వారికి తాగించండి. ❒

కేశ సౌందర్యం

ఈ వేసవికాలంలో తలలో చమట ఎక్కువగా పట్టి జుట్టు త్వరగా మాసిపోయే అవకాశాలెక్కువ. దీన్ని నిర్లక్ష్యం చేసి వారానికోసారి స్నానం చేద్దాం అనుకుంటే మీ జుట్టుకు మీ చేతులారా హాని చేస్తున్నట్టే లెక్క. వారానికి రెండుసార్లయినా స్నానం చేస్తే మంచిది. అలాగే చుండ్రుకు కూడా అవకాశాలు ఎక్కువే. ఈ కారణంగా జుట్టు ఎక్కువశాతం రాలిపోతుంటుంది. జుట్టు ఈ వాతావరణానికి పేలవంగా, రఫ్‌గానూ తయారవుతుంది. అలాంటి జుట్టును అందంగా మలచుకోవడానికి కొన్ని చిట్కాలు మీకోసం...

◆ తేలికపాటి షాంపూలు కొద్దిగా మాత్రమే ఉపయోగించాలి. కఠినమైన షాంపూలు శిరోజాల్లోని సహజమైన నూనెల్ని హరించి వేస్తాయి.

◆ అలాగే బాగా వేడి నీటిని తలపై పోసుకోకూడదు. షాంపూ చేసుకున్న తర్వాత కండీషనర్ అప్లయి చేయాలి. లేదా కండీషనర్ కలిసి ఉన్న షాంపూను ఎంచుకోవాలి.


◆ హెయిర్ డ్రయర్‌ను జుట్టుకు కనీసం పది అంగుళాల దూరంలో ఉంచాలి. అసలు వాడకుండా ఉంటే ఇంకా మంచిది. వారానికి రెండుసార్లు తలకు నూనె పెట్టుకుని, ఆ నూనెను రాత్రంతా అలా ఉంచి పొద్దునే షాంపూ చేసుకుంటే జుట్టు నల్లగా, మృదువుగా ఉంటుంది.

◆ వారానికి రెండు సార్లు పెరుగు లేదా గుడ్డులోని పచ్చసొన పొడి జుట్టుకు అప్లయి చేస్తే కేశాలు మృదువుగా ఉంటాయి. కొబ్బరినూనె, నువ్వులు లేదా ఆలివ్ ఆయిల్ కలిపి వేడిచేసి మాడుకు, శిరోజాలకు పట్టించి వేడినీటిలో ముంచిన టవల్ తలకు చుట్టుకోవాలి. ఐదు నిమిషాలుంచి, మరోమారు టవల్‌ను వేడినీటిలో ముంచి చుట్టుకుని కొద్దినిమిషాలు ఉంచుకోవాలి. ఇలా చేయడం ద్వారా మాడు నూనెను బాగా గ్రహిస్తుంది.

◆ పొడిగా, పేలవంగా జుట్టు ఉన్నట్లయితే ఒక కప్పు తేనె, అరకప్పు ఆలివ్ ఆయిల్ లేదా నువ్వుల నూనె, రెండు టేబుల్ స్పూన్లు నిమ్మరసం కలిపి తీసుకుని తలకు మసాజ్ చేయాలి.

◆ వేడిటవల్ చుట్టుకుని కొద్దిసేపు షాంపూ చేసుకోవాలి. జుట్టు పొడిగా దెబ్బతిని ఉన్నట్లయితే ఒక టీ స్పూన్ ఆముదం, రెండు స్పూన్లు స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనెను కలిపి మసాజ్ చేసుకుని వేడినీటి టవల్ చుట్టి ఆ పై స్నానం చేయాలి.

◆ ఆరోగ్యవంతమైన జుట్టు కోసం ప్రతిరోజు ఆహారంలో తాజా



కూరగాయలు, పండ్లు ఉండేలా చూసుకోండి. వీటిలో విటమిన్ సి, ఐరన్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మీ జుట్టు కుదుళ్లను బలంగా చేసి, జుట్టు చివర్లు చిట్లకుండా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

◆ మానసిక ప్రశాంతతను చేకూర్చే ఎక్సర్‌సైజులు, యోగా లాంటివి చేయడం వల్ల ఒత్తిడి నుండి దూరంగా ఉండి జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.

◆ చేపలలాంటి సముద్రము ఆహారం, పాల ఉత్పత్తులు, గుమ్మడి విత్తనాలులాంటివి ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసినంత జింక్ దొరికి తలలో చుండ్రును నివారిస్తుంది. తద్వారా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు.

◆ హఠాత్తుగా మీ శరీర బరువు తగ్గిపోయేలా మీ ఆహారంలో ఎలాంటి మార్పులు రాకుండా చూసుకోండి. దీనివల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందక జుట్టు రాలిపోయే అవకాశం ఎక్కువగా ఉంది. తలకు కొబ్బరిపాలను బాగా పట్టించి గంట ఆగి స్నానం చేయాలి.

◆ ఉల్లిపాయ తొక్కల్ని నీళ్లలో మరిగించి చల్లారబెట్టి ఆ నీళ్లతో తల తడుపుతుంటే జుట్టుకు మంచిది.

◆ కోడిగుడ్డు తెల్లసొనలో మెంతిపొడి కలిపి బాగా గిలక్కొట్టి తలకి రాసుకొని అరగంట తర్వాత తలంటుకుంటే చుండ్రు, దురద ఉండవు. తలకి క్యాబేజీ ఆకుల రసం బాగా పట్టించి గంటసేపాగి తలస్నానం చేస్తే చలవ. జుట్టు పెరుగుదల కూడా బాగుంటుంది.

◆ మందార ఆకుల్ని బాగా రుబ్బి తలకు పట్టించుకొని కొంచెంసేపు ఆగి తలంటుకుంటే జుట్టు నల్లగా, మృదువుగా తయారవుతుంది. ఈ సూచనలు పాటించి మీ కేశాలనూ అందంగా, మృదువుగా మార్చుకోండి మరి. ❒

మీమీద మీరు జాలి పడకండి

ఇది ఒకరకమైన భ్రాంతిలాంటిదే. 'అబ్బా! నేనెంత పనిచేస్తున్నాను. ఎంత కష్టపడు తున్నాను, దీనికోసం నేను మధ్యాహ్నం పడుకోవడం కూడా మానేసాను'



లాంటి ఆలోచనలు ఆలోచనా భ్రాంతులను కలిగిస్తాయి. మీరు ఇప్పటికే మీ కుటుంబం కోసం చాలా చేశారు.

కాబట్టి ఇపుడు మీ కోసం కాస్త సమయం వెచ్చించుకోండి. మీ జీవితం ఉన్నతంగా ఉండడానికి ఆలోచన చేయండి.

అంతేకాని 'నిద్రమానుకున్నాను ఎవరికోసం' అంటూ పిచ్చి పిచ్చిగా ఆలోచించకండి. ❒

అనువైన మార్గంలో నడుచుకోండి

కొందరు ఉద్యోగులు మాటిమాటికీ కోపం, అసహనానికి గురవుతుంటారు. ఫలితంగా వారు మానసికంగా కుంగిపోవడం పనిలో నాణ్యత లోపిస్తుంటుంది. దీనికి గల కారణాలను ఇటీవల అమెరికా మానసిక శాస్త్రవేత్తలు విశ్లేషించారు. అందుకు దోహదం చేసే వాటిని వెల్లడించారు. ఆఫీసుల్లో ఉద్యోగులకు అసౌకర్యం కల్పించే అంశాలమీద దృష్టి పెట్టి అధ్యయనం ఆరంభించిన శాస్త్రవేత్తలు ఆ దిశలో ఎందరో ఉద్యోగులతో మాట్లాడారు. వివిధ సందర్భాల్లో వారి స్పందనలను అడిగి తెలుసుకున్నారు. ఆసక్తి గొలిపే ఆ వివరాలఇలా ఉన్నాయి.

కార్యాలయాల్లో భిన్న మనస్తత్వాలున్న వ్యక్తులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. వారి ప్రవర్తన, మాటలు, వ్యవహారశైలి ఏదో ఒక సందర్భంలో ఇబ్బంది పెడుతుంటుంది. కొందరు సహోద్యోగులు ఎప్పుడూ పక్కవాళ్లమీద చిరుబురులాడుతూ ఉంటారు. అలాంటి వ్యక్తుల మాటలు మిగతా వారి మీద ప్రభావం చూపుతాయి.

దాంతో చురుకుదనం తగ్గిపోయి అసహనం ఆవహిస్తుంది అని ముప్లయి ఏడు శాతం ఉద్యోగులు తెలిపారు. డెడ్‌లైన్ దగ్గరపడుతోంది.

పనింకా పూర్తికాలేదు. సరిగ్గా ఆ సమయంలోనే కంప్యూటర్‌లో సాంకేతిక లోపాలు. దాంతో ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి. వాటన్నింటినీ అధిగమించడం కత్తిమీద సాము అవుతోంది. నిరాశ చోటుచేసు కుంటోంది అని ముప్పై ఆరు శాతం మంది వెల్లడించారు.

సహోద్యోగులు చేసే విమర్శల ప్రభావమూ తక్కువ కాదండోయ్. ఆటవిడుపుగా, అసూయతో సహోద్యోగులు చేసే వ్యాఖ్యలు ఆత్మన్యూనతకు కారణం అవుతున్నాయని చెప్పారు పందొమ్మిది శాతం ఉద్యోగులు.

ఇవేకాదు కొన్నిసార్లు ఆఫీసు పరిసరాలు, ఆహార నియమాలు, గట్టిగా ఫోన్ మాట్లాడే వ్యక్తులు, మరుగుదొడ్ల అపరిశుభ్రత వంటివన్నీ ఉద్యోగులకు అసౌకర్యం కలిగించేవే. అయితే ఇవన్నీ ఒక్కసారే ప్రభావం చూపించకపోవచ్చు కానీ ఎంతో కొంత అసంతృప్తికి గురి చేస్తాయని మానసిక నిపుణులు వెల్లడించారు. అయితే ఉద్యోగమన్నాక కచ్చితంగా కొన్ని నచ్చని పరిస్థితులుంటాయి.

వాటిని గమనించి వాటి ప్రభావం పడకుండా సాగిపోవడానికి అనువైన మార్గాలను అన్వేషించాలని సూచించారు. ❒



ఆనందమాయి అమ్మ-మాతా అమృతానందమయి

ఆధ్యాత్మికం

ఒక వ్యక్తి ఉన్నతుడు కావాలంటే డబ్బు, హోదా, పాండిత్యం, కులం, మతం, ప్రాంతం ఇవి కావు అవసరమైనవి. భక్తి, ప్రేమ ఇవే మనిషికి ఔన్నత్యాన్ని కల్గించేవి. ఆనందమాయి అమ్మ, మాతా అమృతానందమయి వీరిద్దరి జీవిత చరిత్రలను చదివితే మనకు అర్థమయ్యేది అదే. ఆనందమాయి అమ్మ ఉత్తర భారతదేశానికి చెందినది. కాగా మాతా అమృతానందమయి దక్షిణభారతదేశానికి చెందినది. ఆనందమాయి బ్రామ్మణ కులానికి చెందినది. మాతా అమృతానందమయి బేస్త కులానికి చెందనది. ఒకరు శాఖాహారి, మరొకరు మాంసాహారి. ఆనందమాయి అమ్మ అసలు పేరు నిర్మలాదేవి. ఆమె ఏప్రిల్ 30, 1896 వెనుకటి తూర్పు బెంగాల్‌లోని త్రిపురాజిల్లాలో విద్యాకూట్ అనే గ్రామంలో జన్మించింది. మోక్షదాదేవి, బిపిన్ బిహారి భట్టాచార్య ఆమె తల్లిదండ్రులు. ఆమెకు 13వ ఏట రమానీమోహన్‌తో వివాహమైంది. మాతా అమృతానందమయి అసలు పేరు సుధామణి. ఆమె 1953 సెప్టెంబరు 27వ తేదీన కేరళలోని అలప్పాడ్ పంచాయతిలో పరయకడవు పల్లెలో జన్మించింది. దమయంతి, సుగుణానందన్‌లు ఆమె తల్లిదండ్రులు. దమయంతి ఎంత పవిత్రంగా ఉండేదంటే ఊర్లోనివారు ఆమెను 'పట్టత్తి అమ్మ' అనేవారు. 'పట్టత్తి అమ్మ' అంటే బ్రామ్మణ స్త్రీ అని అర్థం. సుధామణికి వివాహం చేయాలని ఆమె తల్లిదండ్రులు ఎంతో ప్రయత్నించారు కానీ ఆమె అన్ని ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగా విఫలం చేసింది. ఆనందమాయి అమ్మ, మాత్మాతానందమయి ఇద్దరూ ఉన్నత చదువులు చదవలేదు. ఇద్దరూ బాల్యం నుంచే ఆధ్యాత్మిక భావంలో మునిగినవారే. దయ్యం పట్టింది, పిచ్చిపట్టింది అని ఇతరులతో నిందపబడినవారే వారిద్దరూ. వారిద్దరిలోనూ భక్తి, ప్రేమలు పొంగి పొరలేవి. పేదరికంలో మగ్గుతున్నవారిని, కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నవారిని చూసి కన్నీరు కార్చినవారే వారిద్దరు. వారు కులమతాలకు అతీతంగా ఆలోచించి జీవించారు. ఆనందమాయి అమ్మ, మాతా అమృతానందమయి ఇద్దరూ హిందువులే. అయినా, ఇద్దరూ అధికంగా మౌనంలో, ధ్యానంలో గడిపేవారే అయినా ఇతర మతాలను కూడా గౌరవించేవారు. ఆనందమాయి అమ్మకు అరేబియాకు చెందిన ఫకీర్లు దర్శనమిచ్చేవారు. ఆమెనోటి వెంట ఖురాన్‌లోని వాక్యాలు వెలువడేవి. ఇక మాతా అమృతానందమాయి అయితే ఒక క్రైస్తవ మందిరం కార్యా_నాలో నడిచే తరగతులకు హాజరయ్యేది. (పుట 52-అమృతానందమయి జీవిత చరిత్ర) ఆమెకు శ్రీకృష్ణుడు నిరంతరం దర్శనమిచ్చేవాడు. ఆనందమాయి అమ్మ, మాతా అమృతానందమాయి ఇద్దరూ తమ దైవికశక్తితో ఎందరి రోగాలనో నయం చేశారు. ఎందరి కష్టాలనో తొలగించారు. ఇద్దరూ పేరు, ప్రఖ్యాతలను పొంది ప్రపంచప్రముఖుల, ప్రజల ఆదరాభిమానాల్ని చూరగొన్నారు. ఇద్దరూ ప్రేమ స్వరూపులై ప్రేమను పెంచారు, పంచారు. ఆనందమాయి అమ్మ తన దివ్యాత్మరూపంతో మనకు ఇప్పుడు దర్శనమిస్తుంటే మాతా అమృతానందమయి ఇప్పటికీ తన దివ్యభౌతిక దేహంతో మనల్ని ఆలింగనం చేసికొని మాటలకందని ఆనందాన్ని, ప్రేమను అందిస్తూ ఉంది. దేశవిదేశాల ప్రజలచే ఆరాధింపబడుతున్నది. ఇప్పుడు చెప్పండి ఒక మనిషికి ఔన్నత్యాన్ని కల్గించేది ఏది? కులమా? కాదు, మతమా? కాదు, ప్రాంతమా? కాదు, పాండిత్యమా? కాదు, హోదానా? కాదు, బ్రహ్మచర్యమా? కాదు, ఆహారమా? కాదు..కాదు భగవంతుని పట్ల భక్తి, జీవుల పట్ల ప్రేమ, ఇవి మానవులను మహనీయమూర్తులుగా, మహాత్ములుగా తీర్చిదిద్దేవి.

- రాచమడుగు శ్రీనివాసులు





అనుష్కకు ఓపిక ఎక్కువ

భాగమతి ప్రీరిలీజ్ వేడుకలో అల్లు అరవింద్

అనుష్క టైటిల్ పాత్రలో యువి క్రియేషన్స్ బ్యానర్‌లో నటించిన చిత్రం 'భాగమతి'.. అశోక్ దర్శకుడు.. వంశీ, ప్రమోద్ నిర్మాతలు..ఈసినిమా జనవరి 26న విడుదల కానుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. అనుష్క మాట్లాడుతూ, యువి క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, విక్కీలకు ధన్యవాదాలు అన్నారు. ఎందుకంటే 2012లో కథ వినగానే నచ్చిందని చెప్పానని అన్నారు. అయితే డేట్స్ ప్రాబ్లమ్‌తో చేయలేనని చెప్పినా కూడ తన కోసం ఇప్పటి వరకు వెయిట్ చేశారన్నారు.. నా హృదయానికి దగ్గరైన సినిమా అన్నారు.. చిత్ర దర్శకుడు అశోక్ మాట్లాడుతూ, గెలవాలనుకున్నపడు కష్టం మొదలవుతుంది.. ఎలాగైనా గెలవాలనుకున్నపుడు మోసం మొదలవుతుంది.. ఈ రెండు సమాంతరంగా నడుస్తుంటాయి.. తను గెలుస్తూ.. తన చుట్టూ ఉన్నవారిని గెలిపిద్దాం అని ఎవరైనా ఆలోచిస్తే.. అతనితో దైవత్వం మొదలైనట్టు ..అలాంటి వ్యక్తి ముందు ఈ కథ విన్నారు.. ఆ దేవుడు ప్రభాస్ గారు అన్నారు.. ఆయన ఈ కథ విని , ఇక్కడి దాకా నడిపించారన్నారు.. వంశీ ప్రమోద్, విక్కీ గారు త్రిమూర్తులు,, వీళ్లలో ఒకరు నిర్ణయం, ఒకరు నడిపించటం , మరో వ్యక్తి సరిగా నడిపించటం చేశారన్నారు.. అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమా ట్రైలర్‌ను చూస్తే భయమేసిందని, ఏడాదిపైగా సినిమాను తీస్తున్నారు.. అనుష్కకి ఉన్న ఏకైక లక్షణం ఏంటంటే .చాలా ఓపికగా ఉన్న మనిషి అన ఆన్నారు.. ఈ విషయానిన అరుంధతితో ప్రూవ్ చేసిందన్నారు.. అరుందతి సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ఈసినిమా కూడ అంతే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. నాని, మారుతి, మేర్లపాక గాంధీ, దర్శకుడు రాధాకృష్ణ, ప్రభాస్ శ్రీను, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'ఇంటిలిజెంట్' ఫస్ట్‌లుక్



మరిన్ని సినిమా వార్తలకు
vaartha.com
క్లిక్ చేయండి

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై వివి వినాయక్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ నిర్మిస్తున్న భారీ చిత్రం 'ఇంటిలిజెంట్'.. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు.. ఫిబ్రవరి 9న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, ఈచిత్రానికి సంబంధించిన షూటింగ్ పూర్తయిం చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. సాయిధరమ్‌తేజ్ నటన, వినాయక్ టేకింట్ హైలెట్‌గా ఈచిత్రం రూపొందిందని అన్నారు. సాయిధరమ్ , వినాయక్ కెరీర్‌లో ఇంటిలిజెంట్ మరో బిగ్గెస్ట్ హిట్ మూవీ అవుతుందన్నారు.. అలాగే మా సంస్థ బేయనర్‌లో మరో కమర్షియల్ హిట్ సినిమాగా నిలుస్తుం దన్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.. సాయి ధరమ్‌తేజ్, లావణ్య త్రిపాఠి, నాజర్, బ్రహ్మానందం, పోసాని, ఆకుల శివ, కాశీవిశ్వనాథ్,. తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



● న్యూ ఫొటోలుక్: తమన్నా

దైవసన్నిధానం నూతన పాలకవర్గం



ఫిల్మ్‌నగర్ దైవ సన్నిధానం చైర్మన్‌గా ప్రముఖ నటుడు, నిర్మాత డాక్టర్ మోహన బాబు ప్రమాణ స్వీకారం చేశారు. విశాఖ శ్రీ శారదా పీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి మహాస్వామి ఆధ్వ ర్యంలో12 మంది పాలకమండలి కొత్తస భ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.. చైర్మన్‌గా డాక్టర్ ఎం. మోహన్‌బాబు, కమిటీ సభ్యులుగా ప్రముఖ నటులు గిరిబాబు, రచయిత పరుచూరి గోపాలకృష్ణ. రెబల్‌స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామల, మెగాస్టార్ చిరంజీవి సతీమణి కొణిదెల సురేఖ, చాముం డేశ్వరినాథ్, వి.రామ్‌ప్రసాద్ ఉన్నారు.. కార్యదర్శిగా కాజా సూర్యనారాయణ, ఫిల్మ్‌నగర్ దైవసన్ని ధానం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎంపి కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి, రాజమండ్రి ఎంపి మురళీమోహన్ ప్రభృతులు హాజరయ్యారు.

'కిరాక్' తొలి పాట

వరుస విజయాలతో వైవిధ్యమైన పాత్రలతో దూసుకుపోతున్న యువ హీరో నిఖిల్ నటిస్తున్న 15వ చిత్రం కిరాక్ పార్టీ.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. సిమ్రన్ పర్దీనా,సంయుక్త హెగ్డే హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఏ టివి సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర, నిర్మాత... శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వ వహించారు.. ఈచిత్రంలో తొలిపాటన 'ధమ్ దారే'ను సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో విడుదల చేశారు. వనమాలి రచించిన ఈగీతాన్ని హరిచరణ్‌లు ఆలపించారు. ఆజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు.. నిర్మాణా నంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 9న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు సుధీర్ వర్మ ఈచిత్రానికి స్క్రిన్‌ప్లే, మరో దర్శకుడు చందూ మొండేటి సంభాషణలు అందించారు.. ఇటీవల విడుదల చేసిన ప్రీటీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ధమ్ దారే పాట యువతతోపాటు అందరినీ ఆకట్టుకుంటోంది. మిగిలిన పాటలను ఒక్కొక్కటిగా విడుదల చేస్తామన్నారు.



మళ్లీ తెరపైకి బాపుగారి బొమ్మ



దివ్యవాణి. బాపుగారి బొమ్మ.. తెలుగు ప్రేక్షకుల్లో తనదైన ముద్రవేసుకుంది.. పెళ్లిపుస్తకంతో తన సినీ పుస్తకం తెరిచి ఎదిరించి మొగుడు పకి ్రంటి పెళ్లాం , ఇద్దరు పిల్లల ముద్దుల పోలీసు, సుమారు యాభై చిత్రాలతో తన సినీపుస్తకం ను నింపేసుకుంది.. తన సహజ నటనతో అలరించిన అలనాటి నటి దివ్యవాణి ప్రస్తుతం నాపేరు మీనాక్షి, పవిత్ర బంధం సీరియల్స్‌లో మహానటి సావిత్రి జీవిత కథ ఆధారంగా నిర్మిస్తున్న మహానటి చిత్రంతో సావిత్రి తల్లిపాత్రలో నటిస్తున్నారు..ఆమె మాట్లాడుతూ, మహా దర్శకుడు స్వర్గీయ బాపుగారి ఆశీస్సులతో తెలుగు ప్రేక్షకులకు బాపు బొమ్మగా పరిచయమైనా నేను నిజంగా అదృష్టవంతురాలిని అని అన్నారు. ఇప్పటివరకు 50 సినిమాల్లో నటించానని, తెలుగు, తమిళ్, హిందీ చిత్రాల్లో నటించినట్టు తెలిపారు. ఇటీవల తన కూతురు చదువుకోసమని చెన్నై నుంచి హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యానని తెలిపారు. ఇదే సమయంలో అనుకోకుండా టివి సీరియల్స్‌లో నటించే అవకాశం వచ్చిందన్నారు. ప్రస్తుతం వైజయంతి మూవీస్ మహానటి ..దీనికి నాగ్ అశ్విన్ దర్శకుడు నిర్మాత అశ్వనీదత్‌గారు..ఇందులో సావిత్రిగా నటిస్తున్న కీర్తిసురేష్ తల్లిగా నటిస్తున్నానని తెలిపారు.

'టిక్ టిక్ టిక్'



జయం రవి, నివేదా పేతురాజ్ జంటగా చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వరఫిలింస్ బ్యానర్‌పై పద్మావతి చదలవాడ నిర్మాతగా వస్తున్న సినిమా 'టిక్ టిక్ టిక్'.. శక్తి సౌందర్ రాజన్ దర్శకుడు. ఇండియన్ సినిమా చరిత్రలో ఫస్ట్ స్పేస్ సినిమాగా రూపొందింది.. త్వరలోనే విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తు న్నారు.. మీడియాతో మాట్లాడారు.. చదల వాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాహు బలితో మన ఇండియన్ సినిమాకు మంచి గుర్తింపు వచ్చిందని, ఇప్పటికీ మనవాళ్లు అమెరికన్ ఫిలిమ్స్ చూస్తారు. .అటువంటి స్థాయిలో తీసిన సినిమా 'టిక్ టిక్ టిక్' అన్నారు. ఇంతకు ముందు మేము విడుదల చేసిన బిచ్చగాడు ట్రైలర్‌ను ఎవరో పంపారు.. అందులో హీరోయిన్ బిచ్చం వేసే సన్నివేశంలో ఎమోషన్‌నిచ్చి తెలుగులో విడుదల చేశామన్నారు.. అలాగే ఈ టిక్‌టిక్‌టిక్ ట్రైలర్‌లో చిన్నపిల్లాడు డాడీ డాడీ.. అనే సన్నివేశంలో మంచి ఎమోషన్ కన్పించిం దన్నారు. తర్వాత తెలుగు హక్కులు తీసుకున్నామని, అపుడు ఇందులో హీరో రవి,. నిర్మాతలకు ఎంతో గౌరవం తెచ్చిన ఎడిటర్ మోహన్ గారి అబ్బాయి అని తెలిసిం దన్నారు..బిచ్చగాడు తరహాలో ఈచిత్రాన్ని ఆదరిస్తారన్నారు.. కార్యక్రమంలో హీరో 'జయం' రవి, చదలవాడ లక్ష్మణ్, దర్శకుడు అజయ్, అల్లాడి శ్రీధర్ పాల్గొన్నారు.



భావనకు ప్రియాంకా వీడియో సందేశం

సౌత్ హీరోయిన్ పెళ్లికి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అదే పనిగా ప్రత్యేకంగా వీడియో మెసేజ్‌లో విష్ చేయటం అంటే చిన్న విషయం కాదు.. కేరళలో సోమవారం నటి భావన వివాహంఘనంగా జరిగింది.. అర్బాటం లేకుండా అతితక్కువ జనసందోభం, మధ్య గుడిలో చేసుకున్నప్పటికీ వాటి తాలూకూ ఫొటోలు వీడియోలు మాత్రం సోషల్ మీడియాలో హాల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ప్రియాం కా చోప్రా ఒక వీడియో మెసేజ్ పోస్ట్ చేస్తూ అందులో భావనకు సందేశం ఇచ్చింది. అందులో తనకు హార్థిక వివాహ శుభాకాంక్షలు అని చెబుతూ, నీ జీవితంలో వేయబోతున్న అతి పెద్ద అడుగుకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నట్టు పేర్కొంది.. నీటి ధైర్యవంతురాలు ధీశాలి అచ్చెరువొందేలా చేసే నిన్ను నేను ఎల్లపుడు స్ఫూర్తిగా తీసుకుంటాను అని చెప్పి ముగించింది.



మోదీ ప్రసంగం గొప్పగా ఉండబోతుంది

ప్రధానిపై స్పైస్‌జెట్ సిఇఒ ప్రశంసలు

దావోస్, జనవరి 22: స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరుగబోయే ప్రపంచ ఆర్థిక సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగం గొప్పగా ఉండబోతోందని ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ సిఇఒ అజయ్ సింగ్‌అన్నారు. ప్రధాని మోదీ కంటే మెరుగ్గా ఇంకెవరూ ప్రసంగం చేస్తారు అని సింగ్ చెప్పకొచ్చారు. ఈ నెల 23 నుంచి 26 వరకు జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు పాల్గొనేందుకు ఇప్పటికే ప్రధాని మోదీ దేశంలో ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ముఖ్యమైన సంస్కరణలు, కొత్తది భారతీయుల కలల గురించి ఆయన గొప్పగా మాట్లాడతారని ప్రశంసించారు. దావోస్ సదస్సుకు తాను కూడా హాజరవుతున్న సందర్భంగా సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని ఈ సదస్సుకు హాజరవుతున్నారు. దేశ ప్రజలకు ఇది చాలా ముఖ్యమైన సందర్భం. గతేడాది చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరై ప్రసంగం చేశారు. ఆ తర్వాత చైనా అభివృద్ధిపై ప్రపంచం దృష్టిపెట్టింది. ఇప్పుడు భారత్ పై కూడా అలాంటి సానుకూల ప్రభావం పడే అవకాశం ఉంది. దేశంలో ఇటీవల జిఎస్‌టిలాంటి కీలక సంస్క రణలు చోటు చేసుకున్నాయి. డిజిటలైజేషన్, ఆర్థిక వ్యవస్థ పురోగతి తదితర మార్పులు వచ్చాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో భారత ర్యాంకు మెరుగు పడింది. వీటన్నింటి గురించి ప్రధాన చాలా బాగా వివరించ దావోస్ బయల్దేరారు. ఈసదస్సుకు మునుపెన్న డూ లేని విధంగా భారత్ నుంచి 130మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు. దేశ విదేశాల నుంచి 3 వేల మంది రాజకీయ, విద్యా రంగాలతో పాటు పౌర సమాజ నేతలు పాల్గొననున్నారు.



సమ్మిళిత అభివృద్ధిలో చైనాతర్వాతే భారత్!

వర్ధమాన దేశాల్లో లిథుయేనియా ఫస్ట్

దావోస్,జనవరి 22: సమ్మిళిత అభివృద్ధిసూచీలో భారత్ చైనాకంటే వెనుకబాటులో ఉంది. వర్ధమాన దేశాల్లో భారత్‌కు 62వ స్థానం లభించింది.ప్రపంచ ఆర్థికవేదిక విడుదలచేసిన సమ్మిళిత అభివృద్ధి సూచీలో చైనాకు 26వ స్థానం లభిస్తే పాకిస్తాన్‌కు 47వ స్థానం లభించింది. ఇక నార్వే ప్రపంచంలోనే ఉన్నతమైన ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలిచింది. ఇక లిథుయేనియా మరోసారి ఈ జాబితాలో టాప్ స్థాయిలో నిలిచింది. వార్షిక సూచీని విడుదలచేసిన ప్రపంచ ఆర్థికవేదిక దేశాలవారీగా ర్యాంకులను ప్రకటించింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వేదిక వార్షిక సదస్సు మూడురోజులపాటు జరుగుతోంది. భారత ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు సైతం సదస్సుకు హాజరవుతున్నారు. ఇక జీవనప్రమాణాలు, పర్యావరణ సుస్థిరత, రుణ భారం నుంచి భావితరాలను రక్షణ అన్న అంశాలను ప్రామాణికంగా తీసుకుని ప్రపంచ ఆర్థికవేదిక మదింపు చేసింది. అభివృద్ధిలో సమ్మిళిత అంటే అన్ని రంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని కోరింది. ఆర్థికవృద్ధి లక్ష్యాల్లో స్థూల దేశీయోత్పత్తిని మరింతగా వృద్ధిచేసే లక్ష్యంతో ముందుకువెళ్లాలని, స్వల్పకాలిక అసమానతలను తొలగించి సమిష్టిగత అభివృద్ధిని సాధించాలని కోరింది. గత ఏడాది మొత్తం 79 అభివృద్ధిచెందుతున్న దేశాల్లో భారత్ 60వ స్థానంలో నిలిచింది. 2018 సూచి ప్రకారం చూస్తే మొత్తం 103 దేశాల్లో ఆర్థికవృద్ధి, తరాల సమానత్వం వంటి వాటిని రెండు విభాగాలుగా విభజించింది. మొదటి భాగంలో 27 అగ్రరాజ్యాలను కేటాయిస్తే రెండో భాగంలో 74 అభివృద్ధిచెందుతున్న వర్ధమాన దేశాలను కేటాయించింది. ఈదేశాలను మరో ఐదు ఉపకేటగిరీలుగా విభజించింది. ఐదేళ్ల ధోరణులను ప్రామాణికంగా తీసుకుని అభివృద్ధి స్కోరును నిర్ణయించింది. తగ్గుముఖం, క్షీణత, మందగమనం, స్థిరత్వం, క్రమేపీ వృద్ధిని సాధించడం వంటి కేటగిరీలుగా విభజించింది. పది దేశాలు అభివృద్ధిలో ముందుకుసాగుతున్న దేశంగా నిలిచింది. కేవలం రెండు అగ్రరాజ్యాలు మాత్రమే అభివృద్ధిచెందిన స్థాయిలో ధోరణులతో ఉన్నాయి. నార్వే, ఐర్లాండ్, లగ్జెంబర్గ్, స్విట్జర్లాండ్, డెన్మార్క్ టాప్ ఐదు అభివృద్ధిచెందిన దేశాలుగా నిలిచాయి. చిన్న యూరోపియన్ దేశాలు సూచీలో టాప్‌స్థాయిలో ఉన్నాయి. ఆస్ట్రేలియా పదోర్యాంకు, న్యూజిలాండ్ ఆర్థిక వ్యవస్థలు ఈసారి టాప్ పదిజాబితాలో నిలిచాయి. ఇక జి7 దేశాల్లో జర్మనీ 12వ ర్యాంకులో నిలిచింది. తర్వాత కెనడా 17వ ర్యాంకు, ఫ్రాన్స్ 18వ ర్యాంకు, యుకె 21వ ర్యాంకు, అమెరికా 23వ ర్యాంకు, జపాన్ 24వ ర్యాంకు, ఇటలీ 27వ ర్యాంకులో ఉన్నాయి. ఇక వర్ధమాన దేశాల్లో టాప్ స్థాయిలో ఉన్నవాటిలో లిథుయేనియా, హంగరీ, అజర్‌బైజాన్, లాత్వియా, పోలండ్‌లు నిలిచాయి. బ్రిక్స్ దేశాల్లో చూస్తే రష్యన్ ఫెడరేషన్ 9వ స్థానంలో ఉంది. తర్వాత చైనా 26వ స్థానం, బ్రెజిల్ 37, భారత్ 62, దక్షిణాఫ్రికా 69వ స్థానం లో నిలిచింది. సూచీలో ప్రధానంగా మూడు అంశాలే ప్రామాణికంగా కనిపించిన వాటిలోభారత్ 72వ స్థానంలో సమ్మిళితస్థాయిలో నిలిచింది. అభివృద్ధిలో 66వ స్థానం, లింగవివక్ష, సమానత్వసూచీలో 44వస్థానంలో ఉంది. ఇక పొరుగుదేశాలు శ్రీనంక 40, బంగ్లాదేశ్ 34వర్యాంకు, నేపాల్ 22వ ర్యాంకులోనిలిచాయి. భారత్‌కంటేమెరుగైన ర్యాంకులు సాధించిన వాటిలోమాలి, ఉగాండా, రువాండా, బురుండి, ఘనా, ఉక్రెయిన్,సెర్బియా, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా, ఇరాన్, మెసిడోనియా,మెక్సికో, థాయిలాండ్,మలేసియా దేశాలునిలిచాయి. తలసరి జిడిపిపరంగా వర్ధమాన దేశాల్లోచైనా మొదటి ర్యాంకును సాధించింది. 6.8శాతంతో ఉంది. కార్మిక ఉత్పత్తి వృద్ధి 6.7శాతంగా నిలిచింది. నిర్ణేతలపైనా జిడిపి పరంగా ఎక్కువ ఆధారపడటం కూడా మంచిదికాదని అభిప్రాయపడింది. వస్తు సేవలపరంగా జిడిపి వృద్ధికి మరింత దోహదం చేస్తుందనివెల్లడించింది. సంపన్న,పేదదేశాలు కూడా భావితరం పరిరక్షణకు సతమతం అవుతు న్నాయి. రాజకీయ, వ్యాపారరంగాలనేతలు ఆసియా వ్యాప్తంగా మరింత వృద్ధిని సాధించాలని, సామాజిక అసమానతలను నిర్మూలించాలని, యువభావితరానికి



సమ్మిళితరంగంలో మాత్రం వృద్ధి మందగమనంతో ఉంది. సామాజిక సమానత్వంతో ఆర్థికవృద్ధిని ప్రాధాన్యతాక్రమంలో వృద్ధిచేసేలక్ష్యంగా చైనా అభివృద్ధిచేసింది. ఆర్థికవేత్తలపైనా, విధాన రాజకీయాలకు అతీతంగా వారినిప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఇటీవలికాలం లోనే యువతరం అనేక దేశాల్లో రాజకీయాలను వణికించిన అంశాన్ని ప్రపంచవేదిక ఉటంకించింది.

లాభాలు / నష్టాలు


కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బయోకాన్	603.10	5.83
భెల్	104.35	7.03
టిసిఎస్	3113.15	5.36
బజాజ్‌ఆటో	3272.10	2.00
ఎల్‌అండ్‌టి	1398.95	1.97
టైటాన్	908.95	1.84
యాక్సిస్‌బ్యాంకు	611.05	3.52
ఒఎన్‌జిసి	199.95	3.28
బాటాఇండియా	728.85	1.77
టెక్‌మహీంద్ర	569.55	3.07
ఎన్‌ఎల్‌సిఇండియా	106.75	1.96

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

హిండాల్కో	255.10	-1.20
ఐడియా	99.60	-2.64
గెయిల్‌ఇండియా	457.10	-2.52
విప్రో	320.80	-2.33
ఇండిగో	1196.00	-1.04
ఇన్‌ఫ్రాటెల్	343.20	-0.92
ఐటిసి	382.40	-0.86
రిల్‌ఇన్‌ఫ్రా	509.35	-1.58
జెట్‌ఎయిర్‌వేస్	782.55	-1.37
ఏసియన్‌పెయింట్స్	1176.70	-1.40
కార్పొరేషన్‌బ్యాంకు	39.00	-0.76

25శాతం పెరిగిన యాక్సిస్ బ్యాంకు లాభం

ముంబై, జనవరి 22: యాక్సిస్‌బ్యాంకు మూడవ త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను నమోదు చేసింది. అయితే మార్కెట్‌నిపుణుల అంచనాలను అందుకోవడంలో మాత్రం విఫలమైంది. సోమవారం ప్రకటించిన డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసిక ఫలితాల్లో వృద్ధిని నమోదు



చేసింది. నికర లాభంలో 25శాతం పెరుగుదలను నమోదు చేసింది. అధిక వడ్డీ, ఫీజు ఆదాయాలు, బ్యాడ్‌లోన్ల తగ్గుదల నేపథ్యంలో లాభాల్లో మెరుగుపడింది. యాక్సిస్‌బ్యాంకు త్రైమాసిక నికరలాభం 25శాతం పెరిగి రూ.726 కోట్లకుచేరింది. గతఏడాది ఇదేకాలంలో రూ.580 కోట్ల నుంచి 780కోట్ల వరకు లాభాలు ఆర్జించింది. మొత్తం రుణాల్లో బ్యాడ్‌లోన్ల బెడద 5.28 శాతానికి దిగివచ్చింది. ఇది గత క్వార్టర్‌లో 5.90 శాతంఉండగా, గతఏడాది 5.22శాతంగా ఉంది.

రూ.769లకే విమాన టికెట్



న్యూఢిల్లీ, జనవరి 22: రిపబ్లిక్ డే సందర్భంగా విమానయాన సంస్థలు తగ్గింపు ధరల్లో టికెట్లను ఆఫర్ చేయడంలో పోటీ పడుతున్నాయి. తాజాగా ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ రిపబ్లిక్ డే ఆఫర్ ప్రకటించింది. గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ పేరుతో ప్రత్యేక రూట్లలో పరిమిత కాలానికి డిస్కౌంట్ రేట్లలో టికెట్లను ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. దేశీయంగానూ, అంతర్జాతీయంగానూ ఈ టికెట్లను ఆఫర్ చేస్తోంది. ఈ ఆఫర్‌లో టికెట్ బుకింగ్స్ జనవరి 22 నుంచి జనవరి 25వ తేదీ వరకు చేసుకోవచ్చు. ఈ ఏడాది డిసెంబరు 12 వరకు ప్రయాణాలకు ఈ ఆఫర్ వర్తిస్తుందని ఒక ప్రకటనలో ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. దేశీయంగా 769రూపాయలు అంతర్జాతీయ ప్రయాణాల్లో టికెట్ ప్రారంభ ధర రూ.2.469ఉంది. జమ్ము-శ్రీనగర్, సిల్చార్-గువహటి, డెహ్రాడూన్-ఢిల్లీ, ఢిల్లీ-జైపూర్, అగర్తల-గువహటి, కోయంబత్తూర్-బెంగళూరు, కొచ్చి-బెంగళూరు, ఢిల్లీ-డెహ్రాడూన్ తదితర మార్గాల్లో టికెట్ ప్రారంభ ధర రూ.769ఉందని స్పైస్‌జెట్ వెల్లడించింది. అలాగే అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో చెన్నై-కొలంబో రూట్‌కు టికెట్ ప్రారంభ ధర రూ.2,249ఉందని తెలిపింది. స్పైస్‌జెట్ డాట్‌కామ్, సంస్థ మొబైల్‌యాప్ ద్వారా టికెట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఎస్‌బిఐ క్రెడిట్ ద్వారా 10 శాతందాకాడిస్కౌంట్. దాదాపు500రూపాయల దాకా తగ్గింపుతోపాటు ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు వినియోగదారులకు ఫ్రీ ప్రయారిటీ చెక్ సౌకర్యం కూడా ఉంది.

తెలంగాణలో హెచ్‌ఎస్‌ఐఎల్ రూ.160 కోట్ల పెట్టుబడి

మెదక్‌జిల్లా ఇస్నాపూర్‌లో పైపుల తయారీ కంపెనీ

హైదరాబాద్, జనవరి 22: హిందూస్థాన్ శానిటరీవేర్ ఇండస్ట్రీస్ తెలంగాణలో రూ.160 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది. సంస్థకొత్తగా ట్రుఫ్లో హిండ్‌వేర్ ఉత్పత్తులను ప్రారంభించింది. హిండ్‌వేర్‌పైపులు వచ్చే ఐదేళ్లలో టాప్ నాలుగు బ్రాండ్లలో ఒకటిగా నిలుస్తుందని కంపెనీ ప్రకటించింది. తెలంగాణలోని మెదక్ జిల్లాలో ఇస్నాపూర్ లో ఉత్పత్తికేంద్రం ప్రారంభించింది. మెదక్‌ప్లాంట్ 30వేల మెట్రిక్‌టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఉంది. 2020 నాటికి 60వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి చేరుతుందని కంపెనీ విసిఎండి సందీప్ సోమాని వెల్లడించారు. సిపివిసి, యుపివిసి పైపుల ఉత్పత్తిలో కీలకంగా వృదిధని సాధిస్తుందని అన్నారు. సురక్షిత మంచినీటికోసం వినియోగించే అన్నిరకాల సిపివిసి,యుపివిసి పైపుల ఫిట్టింగ్‌లను ఉత్పత్తిచేస్తుందని అన్నారు. కంపెనీ అధ్యక్షుడు రాజేష్ పాజ్నూ మాట్లాడుతూ తెలంగాణలోని ఇస్నాపూర్‌లో ప్లాంట్‌ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జపాన్‌కు చెందిన సెకిసుయి కెమికల్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నామని, ఆయన అన్నారు. దేశంలో పివిసి పైపులు ఫిట్టింగ్‌ల మార్కెట్ 2020 నాటికి 327 బిలియన్ డాలర్లకు చేరుతుందని అన్నారు. 160 కోట్ల సంఘటిత పెట్టుబడులతో హెచ్‌ఎస్‌ఐఎల్ పైపుల డివిజన్‌ప్రస్తుతం 200మంది సిబ్బందితో నడుస్తు



న్నదని అన్నారు. తెలంగాణలో మొదటి సారిగా యూనిట్ ప్రారంభించి దక్షిణాదిమార్కెట్‌కు కీలకంగా మారగలమని కంపెనీ అధ్యక్షుడు వెల్లడించారు. గ్రీన్‌బిల్డింగ్ నిబంధనలను సైతం తమప్లాంట్ అమలు చేస్తోందని హెచ్‌ఎస్‌ఐఎల్ అధ్యక్షుడు తెలిపారు.

మలాలాకు గూగుల్ మద్దతు

ముంబై,జనవరి 22: టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థ బాలికా విద్యకు ప్రోత్సాహం ఇచ్చే దిశగా కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందుకోసం నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మలాలా యూసఫ్ జాయ్ నాయకత్వంలోని ది మాలాలా ఫండ్‌కు భారీ మద్దతు ఇవ్వనున్నట్లు సోమవారం ప్రకటించింది. బాలికా విద్యకు, సమానత్వానికి విశేషంగా కృషి చేస్తున్న మలాలా ఫండ్ సేవలకు విస్తరణకు ఈ పార్టనర్‌షిప్‌తోడ్పడనుంది. అంతేకాదు మలాలాతో భాగస్వామ్యం కుదుర్చుకున్న తొలి టెక్ సంస్థ కూడా ఆపిల్‌నే. అలాగే మలాలా ఫండ్ లీడర్‌షిఫ్ కౌన్సిల్‌లో ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ కూడా చేరనున్నారు. ప్రతి బాలిక పాఠశాలకు వెళ్లే అవకాశాన్ని కల్పించాలనే మలాలా యూసఫ్ జాయ్ నిబద్ధతలో తాము కూడా భాగస్వాములు కావాలని నిర్ణయించామని ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ ఒక ప్రకటనలో తెలిపారు. మలాలా బాలికా విద్య, సమానత్వం కోసం పనిచేస్తున్న ధైర్యం గల న్యాయవాది. మన కాలంలో చాలా ఉత్తేజకరమైన వ్యక్తులలో ఆమె కూడా ఒకరు. ప్రపంచవ్యాప్తంగా అమ్మాయిల సాధికారితకోసం ఆమెచేస్తున్న ముఖ్యమైన పనిలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. మనల్ని ఏకం చేయడంలో విద్య గొప్ప సమానమైన శక్తి అని నమ్ముతామని కుక్ పేర్కొన్నారు. 2013 నుంచి, 12 సంవత్సరాల వరకు ఉచిత, సురక్షితమైన, నాణ్యమైన విద్య ప్రతి అమ్మాయి హక్కు కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న, ప్రైవేట్, ప్రభుత్వా లు, ఇతర సంస్థలు భాగస్వామ్యంతో మలాలా ఫండ్ పనిచేస్తోంది. 130 మిలియన్ల మందికిపైగా బాలికలు పాఠశాలలో దూరంగా ఉండడం వారి కృషి ప్రాముఖ్యతను మరింత పెంచిందని కుక్ వ్యాఖ్యానించారు. అటు ఆపిల్ భాగస్వామ్యంపై మలాలా సంతోషాన్ని వ్యక్తంచేశారు. ప్రతి అమ్మాయి తన సొంత భవిష్యత్తును ఎన్నుకోవడమే తన కల అని ఆమె పేర్కొన్నారు.



బులియన్ మార్కెట్ కళకళ

న్యూఢిల్లీ,జనవరి 22: అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు బంగారం మార్కెట్‌కు భారీ మద్దతు నిచ్చాయి. పదిగ్రాముల బంగారంధరలు రూ.225 లు పెరిగి 31,075కు చేరాయి. వెండిధరలు మాత్రం స్థిరంగా కిలో ఒక్కొంటికి 39,900 రూపాయలవద్దనే కొనసాగాయి. పారిశ్రామికయూనిట్లు నాణాల తయారీదారులనుంచి అంతంతమాత్రంగానే మార్కెట్ కొనసాగింది. విశ్వవిపణి కారణంగా విదేశీ ధోరణులు దేశీయ మార్కెట్‌కు కలిసొచ్చాయి. డాలర్‌కరెన్సీతో పోలిస్తే పసిడిమార్కెట్‌మరింత పటిష్టం కావడం వల్ల ఇన్వెస్టర్లు పసిడిమార్కెట్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా ఎంచుకున్నారు. బంగారంధరలు అంతర్జాతీయమార్కెట్లలో 0.06 శాతం పెరిగి ఔన్స్ ఒక్కొంటికి 1331.40 డాలర్లుగా నిలిచింది. స్థానిక జ్యూయెలర్ల కొనుగోళ్లకు వీలుగా పెళ్లిళ్ల సీజన్‌డిమాండ్ దేశీయస్పాట్ మార్కెట్లలో కూడా బంగారంధరలు పెరిగాయి. దేశరాజధాని పరిసర మార్కెట్లలో 99.9 కేరట్లు, 99.5 కేరట్ల స్వచ్ఛమైన బంగారం రూ.225 చొప్పున పెరిగి రూ.31,075లు, రూ.30,925 లుగా నడిచింది. శనివారం కూడా 20 రూపాయలు పెరిగింది. సవర్లలో చూస్తే 100రూపాయలుపెరిగి ఎనిమిదిగ్రాముల బంగారంధరలు రూ.24,900గా చేరింది.ఇతరత్రావెండిధరలు కిలోఒక్కొంటికి 39,900 లుగా నడిచింది. వారంవారం పంపిణీ కింద రూ.145 పెరిగి రూ.39,015గా నడిచాయి. వెండి నాణేల కొనుగోళ్లపరంగా చూస్తే ప్రతి వందనాణేల కొనుగోళ్లలో రూ.74వేలు, విక్రయాలు 75వేలు ధరలు పలికాయి.



వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్సుడ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (23- 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60)	(Retail Price Rs.4.60)	
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	403	Chittoor
చెన్నై	410	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	22 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30700	30600
22 క్యారెట్లు (10గ్రా)99.5	28820	28720
వెండి .999 (కేజీ)	41952	42446
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30680	30580
22 క్యారెట్లు (10గ్రా)99.5	28800	28700
వెండి .999 (కేజీ)	41943	42464
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30720	30610
22 క్యారెట్లు	28840	28730
వెండి బార్ (కేజీ)	41964	42456
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30770	30650
22 క్యారెట్లు (10గ్రా)	28890	28770
వెండి (కేజీ)	41983	42482
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30720	30610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28840	28730
వెండి .999 (కేజీ)	41952	42446
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30720	30610
22 క్యారెట్లు	28840	28730
వెండి బార్ (కేజీ)	41952	42446

లాభాల్లో స్టాక్ మార్కెట్లు

ముబయి,జనవరి 22: స్టాక్‌మార్కెట్లలో సెన్సెక్స్ నిఫ్టీ రెండూ కూడా రికార్డుస్థాయికి పెరిగాయి. విదేశీ నిధుల రాకపెరగడం, దేశీయ ఇన్వెస్టర్ల నుంచి సైతం కొనుగోళ్లు పెరిగాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లు రికార్డుస్థాయికి పెరిగాయి. కార్పొరేట్ ఫలితాలతోపాటు ఇటీవలిప్రభుత్వ కార్యాచరణ జిఎస్‌టి ఉత్పత్తులు,సేవల కేటగిరీల్లో మార్పులు,ధరలతగ్గింపు కొంత ఊతం ఇచ్చాయి. 30 షేర్ బిఎస్‌ఇ సూచి 286.43 పాయింట్లు ఎగువన 35,798.01 పాయింట్లవద్ద ముగిసిం ది. 50షేర్‌నిఫ్టీ కూడా 71.5 పాయిం ట్లో ఎగువన 10,966.20 వద్ద స్థిర పడింది.సెన్సెక్స్ ఇంట్రాడేలో ఆల్‌టైమ్ రికార్డు 35,827.70 పాయింట్లను అధిగమించింది. నిఫ్టీ 50సూచికూడా ఇంట్రాడేలో 10,975.10 పాయిం ట్లను అధిగమించింది. ఇక బిఎస్‌ఇ విభాగసూచీల్లో ఐటి సూచీ ఎక్కువగా 2.01శాతం లతాభపడింది. రియాల్టీ 1.95 శాతం, కేపిటల్‌గూడ్స్ 1.79శాతం, టెక్ 1.38 శాతం లాభపడ్డాయి. ఇతరత్రామెటల్‌సూచి 0.82శాతం, ప్రభుత్వరంగసూచీలు 0.21శాతం పెరిగాయి. టాప్ సెన్సెక్స్ ఐదు లాభాల సంస్థల్లో టిసిఎస్ 5.36శాతం, రిలయన్స్ 4.5శాతం, యాక్సిస్‌బ్యాంకు 3.52శాతం, ఒఎన్‌జిసి 3.28శాతం, ఎస్‌బ్యాంకు రెండుశాతం పెరిగాయి. నష్టపోయిన వాటిలో విప్రో 2.33శాతం, భారతి ఎయిర్‌టెల్ 1.56శాతం, ఏసియన్ పెయింట్స్ 1.4శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.38శాతం భారతీయస్టేట్ బ్యాంకు 0.921శాతం నష్టపోయాయి. ఐటిరంగ స్టాక్స్ పైపైకి పెరుగుతూ పోయాయి. టిసిఎస్ 3130చొప్పున ఇంట్రాడేలో ధరలు పలికాయి. కంపెనీ మార్కెట్ విలువలు 5.76 లక్షలకోట్లకు పెరిగాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ ఐటిసూచీ 1.94శాతం పెరిగి 12,486 పాయింట్లకు చేరింది. టిసిఎస్‌తోపాటే ఐటిస్టాక్స్ మైండ్‌ట్రీ 8.3 శాతం, నీట్ టెక్నాలజీస్ 5.7శాతం, టాటాఎలిక్సి 4.4 శాతం, టెక్ మహీంద్ర 3.6శాతం, నీట్ లిమిటెడ్ 4.8 శాతం చొప్పున పెరిగాయి. మోర్గాన్ స్టేన్లీ ఐటిరంగ సూచీల్లో రికవరీ ఉంటుందన్న భావనతో భారీగాపెరిగాయి. ఒఎన్‌జిసి షేర్లు 6.3శాతం పెరిగాయి. హెచ్‌పిసిఎల్‌లో ప్రభుత్వరంగ వాటా 5.8బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 3.1శాతం పెరిగింది. రిలయన్స్‌జియో లాభాల్లోకి అడుగుపెట్టడమే ఇందుకు కీలకం. విప్రో షేర్లు స్వల్పంగా దిగజారాయి. 3.2శాతం క్షీణించాయి. నికరలాభాల్లో 8.4శాతం క్షీణించడమే ఇందుకుకీలకం. ఇక సంస్థాగత ఇన్వెస్టర్లపరంగా చూస్తే 988.25 కోట్లు కొనుగోళ్లు జరిగాయి. ముందు రోజు ట్రేడింగ్‌లో దేశీయ ఇన్వెస్టర్లు కూడా 209.86 కోట్ల విలువైన షేర్లను కొనుగోలుచేశారు. యాక్సిస్ బ్యాంకు, మారుతిసుజుకి, కాంట్రాక్టు డెలివరీల ముగింపు వంటివి మార్కెట్లకు ఎక్కువ కారణం అయ్యాయి.

భెల్ సిఎండికి అమిటీ లీడర్‌షిప్ అవార్డు

హైదరాబాద్, జనవరి 22: నవరత్న రక్షణరంగ ప్రభుత్వరంగసంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ సిఎండి ఎంవి గౌతమకు అమిటీ లీడర్‌షిప్ అవార్డు లభించింది. ఉత్తరప్రదేశ్‌లోని అమిటీ స్కూల్‌ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థ బిజినెస్ పరంగా ఎక్సెలెన్స్ అవార్డును బహూకరించింది.



ఈ అవార్డును ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఎంజోషి సిఎండి తరపున అందుకున్నారు. నోయిడాలోని అమిటీ వర్సిటీ ఇటీవల నిర్వహించిన ఐఇఇఇ సదస్సులో ఈ అవార్డు అందచేసింది. ఐటి రంగంలో సిఎండి గౌతమ నాయకత్వంలో భెల్ అత్యున్నతస్థాయి సాంకేతికపరిజ్ఞానం అమలు చేస్తోందని, నిఘా, రక్షణరంగాలకు బెల్ కృషి అనిర్వచనీయమనిఅమిటీవర్సిటీ కొనియాడింది.

ఎస్‌బిఐలో ఉద్యోగాల జోష్!

ముంబై, జనవరి 22: ప్రభుత్వరంగ దిగ్గజ బ్యాంకు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) భారీగా ఉద్యోగ నియామకాలకు తెరతీయబోతుంది. సుమారు 9500మంది జూనియర్ అసిస్టెంట్‌లను నియమించుకోనున్నట్లు బ్యాంకు తెలిపింది. వీరిని కస్టమర్ సపోర్ట్, సేల్స్ ఫంక్షన్ల కోసం వీరిని ఉపయోగించుకోనున్నట్లు పేర్కొంది. 2013 నుంచి బ్యాంకు చేపట్టిన నియామకాల్లో ఇదే అతిపెద్ద రిక్రూట్‌మెంట్ అని బ్యాంకింగ్ వర్గాలు చెప్పాయి. కాగా, ఎస్‌బిఐ తన అనుబంధ బా ్యంకులను తనలో విలీనం చేసుకున్న అనంతరం వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ ప్రవేశపెట్టడంతో, ఈ క్వార్టర్‌లో బ్యాంకు ఉద్యోగుల సంఖ్య 10వేలకు పైగా తగ్గిపోయింది. అంతేకాకుండా డిజిటల్ బ్యాంకింగ్, నేరుగా ప్రాసెసింగ్ వంటి వాటిని ప్రవేశపెట్టడంతో బ్యాంకులో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కూడా తగ్గిపోయింది. కానీ కస్టమర్ ఫేసింగ్ ఎంప్లాయీస్ అవసరం ఎక్కువగా ఏర్పడింది. దీంతో దేశవ్యాప్తంగా క్లెరికల్ గ్రేడ్ పొజిషన్లకు బ్యాంకు ఈ ప్రకటన విడుదల చేసింది. 2017 సెప్టెంబర్ ముగింపు నాటికి బ్యాంకు ఉద్యోగుల సంఖ్య 2,69,219మందికి తగ్గిపోయింది. ఈ ఏడాది ప్రారంభంలో బ్యాంకు ఉద్యోగులు 2,79,803గా ఉన్నారు. అంటే 10,584మంది ఉద్యోగులు తగ్గి



పోయారు. ఈ క్రమంలో ఎంట్రీ లెవల్ ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవాల్సినవరం వచ్చిందని బ్యాంకింగ్ అధికారులు పేర్కొన్నారు. ఎక్కువగా నియామకాలు ఉత్తరప్రదేశ్‌లో ఉండనున్నాయని, అనంతరం మహారాష్ట్రలో ఉండబోతున్నట్లు చెప్పారు.

యాపిల్ ఐఫోన్ ఎక్స్ నిలిపివేత?

ముంబై, జనవరి 22: ఐఫోన్ పదో వార్షికోత్సవంలో ఆపిల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా, అత్యంత ఖరీదైన ఐఫోన్ ఎక్స్ మార్కెట్లోకి ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. కొత్త డిజైన్‌లో దీన్ని మార్కెట్‌లోకి తీసుకొచ్చినప్పటికీ, ఆపిల్ బెస్ట్-సెల్లింగ్ ఐఫోన్లలో ఒకటిగా ఇది నిలువలేకపోతుంది. ప్రారంభ నుంచి విక్రయాల్లో తన సత్తా చాటుకోలేకపోతున్న ఈ ఫోన్ ఆఖరికి నిలిపివేత దగ్గరికి వచ్చినట్లు తెలుస్తోంది. నిరాశజనకమైన ఐఫోన్‌ఎక్స్ విక్రయాలు, ఈ ఫోన్‌ను పూర్తిగా నిలిపివేసేందుకు దారితీయవచ్చని కెజిఐ సెక్యూరిటీస్ విశ్లేషకుడు మింగ్-చి క్యూ చెప్పారు. అంతకుముందు 2018 తొలి క్వార్టర్‌లో ఆపిల్ ఈ ఐఫోన్‌ను 20-30మిలియన్ యూనిట్లలో విక్రయిస్తుందని అంచనా వేసిన కేజిఐ సెక్యూరిటీస్ విశ్లేషకుడు మింగ్-చి, ప్రస్తుతం ఈ అంచనాలను మరింత తక్కువ చేశారు. కేవలం ఈ క్వార్టర్‌లో 18 మిలియన్ యూనిట్లనే విక్రయించవచ్చని పేర్కొన్నారు. ఈ ఫోన్‌ను చైనీస్ కస్టమర్ల నుంచి అంత మంచి ఫలితాలేమీ రావడం లేదని, దీంతో ఐఫోన్ ఎక్స్‌ను ఈ ఏడాది మధ్యలో నిలిపివేసి, అతిపెద్ద రీప్లేస్‌మెంట్ సైకిల్‌ను చేపట్టవచ్చని పేర్కొన్నారు. దీంతో ఐఫోన్ ఎక్స్ భవిష్యత్తు అనిశ్చితంగా మారబోతున్నట్లు వెల్లడవుతోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు కేవలం 62 మిలియన్ యూనిట్ల ఐఫోన్ ఎక్స్ విక్రయాలు మాత్రమే జరిగాయి. కానీ ఆపిల్ 80మిలియన్ యూనిట్లు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్, చూనా లాంటి దేశాల్లో ఈ ఫోన్‌కు సరియైన స్పందన



రావడం లేదు. ధర ఎక్కువగా ఉండటంతో దీని కొనడానికి ఐఫోన అభిమానులు ఆసక్తి చూపకపోవడం మరో కారణంగా నిలుస్తోంవది. ఈ ఫోన్ ప్రారంభ ధరనే 89వేల రూపాయల వరకు ఉంది. హై వేరియంట్ ధర లక్ష రూపాయలకు పైమాటే. దీంతో ఐఫోన్ ఎక్స్‌నే తక్కువ ధరలో, పెద్ద స్క్రీన్‌ప్లేతో ప్రవేశపెట్టాలని ఆపిల్ యోచిస్తోంది. ఈ కొత్త మోడల్స్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టాక, ఐఫోన్ ఎక్స్ అమ్మకాలను నిలిపివేయొచ్చని తెలుస్తోంది.

మాంటెకార్లో నుంచి స్టేట్మెంట్ సాక్స్

హైదరాబాద్, జనవరి 22: ఇండియాలోని ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మాంటె కార్లో నుంచి ఈ సీజన్‌లో స్టేట్మెం ట్ సాక్స్ కొత్త వేరియంట్లు విడుదలయ్యాయి. చలివాతావరణంలో పాదాలను వేడిగా ఉంచేలా వీటిని తయారుచేశామని సంస్థ విల్లడించింది. ఫైబర్స్‌యొక్క అధిక నాణ్యత మిశ్రమం నుంచి తయారుచేయబడిన, మోంటెకార్లో సాక్స్ అత్యంత సౌకర్యవంతమైన రెండర్ సేకరణ చల్లని రోజుల్లో గరిష్టవెచ్చదనాన్ని అందించడానికి 100శాతం ఉన్ని కగిలిఉంది. ఉపయోగించిన బట్టలు కాని దురద ఇప్పటికే బ్యాక్టీరియల్, చిమ్మట ప్రూఫ్ చికిత్సతో ఉతకబెట్టేవి అని మాంటె కార్లో డైరెక్టర్ మోనికా ఓస్వాల్ చెప్పారు.

విమర్శలపై ఎదురీదిన ప్రధాన ఎన్నికల కమిషనర్


ఎకె జోతి

న్యూఢిల్లీ, జనవరి 22: ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా అచల్‌కుమార్ జోతి నిర్వహించిన ఆరేళ్ల పదవీ కాలం మొత్తం వివాదాస్పదంగానే మారిందని చెప్పవచ్చు. లోక్‌సభ, రాష్ట్రఅసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల సంఘానికి కమిషనర్‌గా వచ్చిన వెంటనే జోతిపై ప్రతిపక్షాలు విమర్శలు సంధించాయి. గుజరాత్ ఎన్నికల తేదీలను కావాలనే జాప్యంచేసి హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలతో నిర్వహించకుండా వేరుగా నిర్వహించారని ఆరోపించాయి. ఇటీవల 20 మంది ఆప్ ఎమ్మెల్యేలను అనర్హులుగా భారత రాష్ట్రపతికి సిఫారసులు చేయడం కూడా అత్యంత వివాదాస్పదం అయింది. లాభదాయక పోస్టుల్లో కొనసాగుతున్నారన్న పిటిషన్‌పై ఆయన అనర్హత వేటు వేసారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రిన్సిపల్ కార్యదర్శిగా పనిచేసారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల సంఘాన్ని వివక్షతో కూడిన విధుల నిర్వహణకు ఉపయోగించాలరని విమర్శించింది. అందువల్లనే హిమాచల్‌ప్రదేశ్‌తో కాకుండా గుజరాత్ ఎన్నికలు విడిగా నిర్వహించేందుకు ప్రయత్నించారన్నారు. అంతేకాకుండారాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిపై స్పందించి కావాలనే గడువు పొడిగించారని అన్నారు. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ప్రస్తుత ప్రతిపక్షం కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని ప్రశంసించిన సందర్భాలున్నాయి. ఇద్దరు కాంగ్రెస రెబెల్ ప్రజాప్రతినిధులపై అనర్హతవేటు వేసి గుజరాత్‌రాజ్యసభ ఎన్నికల్లో మంచి నిర్ణయం తీసుకుందని ప్రశంసించింది. రిటర్నింగ్ అధికారి ఈ ఓట్లను అనుమతిస్తే ఎన్నికలసంఘం నిర్ణయం కాంగ్రెస్ ఎంపి అహ్మద్ పటేల్ విజయానికి నాందిపలికింది. ఈ ఇద్దరు రెబెల్ ఎమ్మెల్యేలు తమ బ్యాలట్‌పేపర్లను బిజెపికి చూపించి మరీ వేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. ఎన్నికల సందర్భంగా గుజరాత్‌ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలు, వరాలు ప్రకటించింది. మూడు లక్షల రుణాల వరకూ రైతులకు జీరోశాతం వడ్డీ, శానిటరీ కార్మికులకు పర్మనెంట్ ఉద్యోగాలు వంటివి ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీపరంగా బిజెపి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై వత్తిడితెచ్చి వాయిదావేయించి వరాలు ప్రకటించిందని ఆరోపించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అక్టోబరు 16వ తేదీ గుజరాత్ పర్యటన సందర్భంగా ఈ వరాలు ప్రకటించిందని అన్నారు. ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఆప్ ఎమ్మెల్యేల అనర్హత సిఫారసులపై కూడా అచల్‌కుమార్‌జోతి తీరు వివాదాస్పదం అయింది. విచారణపరిశీలనలో చట్టపరమైన విధానం అనుసరించలేదని ఆప్‌తో పాటు ప్రతిపక్షాలు కూడా ఆరోపించాయి. 1975 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన జోతి ఈ ఆరోపణలన్నింటిపైనా మౌనమే సమాధానంగా వినిపించారు. సహజన్యాయసూత్రాలనుసైతం ఎన్నికల కమిషనర్ ఉల్లంఘించారని ఆప్ ఆరోపించింది. ఎమ్మెల్యేల వాదనను వినకుండా ఏకపక్షంగా రాష్ట్రపతికి సిఫారసుచేసిందని ఆప్ ప్రభుత్వ ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు. 2015లో ఎన్నికల సంఘంలో చేరినప్పటినుంచి కూడా ఇఫైలింగ్ విధానం అనుసరించింది. అధికారిక రికార్డులు నిర్వహణకు వీలు కల్పించిందని, చెల్లింపుల్లో పారదర్శకతను తెచ్చిందని సిబ్బందిచెప్పారు. ఎన్నికలకు నియమితులైన పారామిలిటరీ సిబ్బందిపట్ల శ్రద్ధ తీసుకోవాలని రాసిన మొట్టమొదటి సిఇసి జోతి అని సిబ్బంది చెపుతున్నారు. మంచిఆహారం, వసతి, ప్రత్యేకరవాణా ఏర్పాట్లుచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేసారు. ఆయన పదవీకాలం పూర్తయ్యేంతవరకూ ఎలక్ట్రానిక్ ఫైలింగ్ విధానం అమలు చేసారని ఎన్నికల సిబ్బంది చెపుతారు. గుజరాత్‌లో ప్రభుత్వ బంగ్లాను ఖాళీచేయలేదన్న విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఎన్నికల సంఘంలో విధి నిర్వహణలో ఉన్నపుడు కూడా బంగ్లాను ఖాళీ చేయలేదని విమర్శలు వచ్చాయి. అయితే ఎన్నికల సంఘంలో విధుల్లోచేరిన తర్వాత ఆ బంగ్లాకు తాను అద్దె చెల్లించానని, తనకు ఢిల్లీలో నివాసాన్ని కానీ క్వార్టరునుకానీ కేటాయించలేదని సిఇసి స్పష్టం చేయడం ఆయన పారదర్శకతకు నిదర్శనమని ఎన్నికలసంఘం సిబ్బంది చెపుతారు. మొత్తం మీద ఆరునెలల పదవీకాలంలో ఎన్నికలపరంగా సిఇసి విమర్శలపైనే ఎక్కువ ఎదురీదినట్లు తెలుస్తోంది.

కన్నౌజ్ నుంచి పార్లమెంటుకు పోటీచేస్తా!

యుపి మాజీ సిఎం అఖిలేష్ యాదవ్


సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

లక్నో, జనవరి 22: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వచ్చే ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కన్నౌజ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీచేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఈ స్థానంనుంచి ఆయన భార్య డింపుల్‌యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కన్నౌజ్ నుంచే పోటీచేయాలని ఆసక్తిగా ఉందని ఆయన అన్నారు. దివంగత సీనియర్‌నేత జ్ఞానేశ్వర్ మిశ్రాకు నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నేతాజీ ములాయంసింగ్ యాదవ్ మైన్‌పురి నుంచి పోటీచేస్తారని అన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో 78 ఏళ్ల సమాజ్ వాదీ పార్టీ కమాండర్ ఆజాంఘర్, మైన్‌పురి నియోజకవర్గాల నుంచి పోటీచేయగా రెండు చోట్లాకూడా గెలుపొందారు. అయితే ఆజంఘర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఉత్తరప్రదేశ్‌లో పార్టీని మరింతగా పటిష్టం చేయాలని నిర్ణయించారు. మైన్‌పురి నియోజకవర్గాన్ని ఖాళీ చేసారు. ఆయన మనుమడు తేజ్‌ప్రతాప్ యాదవ్ మైన్‌పురి ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందారు. అనువంశిక పాలన కొనసాగుతుందన్న ప్రచారాన్ని దూరం చేసేందుకే ఆయన కన్నౌజ్ నియోజకవర్గం నుంచి పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు చెపుతున్నాయి. ప్రస్తుత తరుణంలో కన్నౌజ్ ఒక కీలకమైన నియోజకవర్గంగా మారింది. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ లోక్‌సభ నియోజకవర్గంలో మూడు సీట్లలో రెండు చేజార్చుకుంది. కన్నౌజ్ స్థానంలో మాత్రం రెండు వేల ఓట్ల స్వల్ప మెజార్టీతో బైటపడింది. మొత్తం అన్ని మూడు నగరపాలిక ఛైర్మన్ స్థానాలను, ఐదు నగర పంచాయత్ ఛైర్మన్ స్థానాలనుసైతం కోల్పోయింది. ఇవన్నీ కన్నౌజ్ నియోజకవర్గంలోనే ఉన్నాయి. 2014 ఎన్నికల్లో డింపుల్ యాదవ్ బిజెపి అభ్యర్థిపై 20వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. అఖిలేష్ యాదవ్ 2012లో ముఖ్యమంత్రిగా పని చేసే ముందు కన్నౌజ్ స్థానం నుంచి మూడుసార్లు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఘోరంగా విఫలమైందని, ప్రత్యేకించి శాంతిభద్రతలు మరింతగా క్షీణించాయని అన్నారు. కకోరిలో జరిగిన దోపిడీ ఇందుకు సాక్ష్యంగా నిలిచిందని, రాష్ట్ర రాజధాని సరిహద్దుల్లోనే భారీదోపిడీ జరిగితే ఇక శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో తెలుస్తుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యంకోసం అసువులుబాసిన అమరవీరులలను గుర్తుకు తెస్తుంది. అయితే ఇపుడు ఈ ప్రాంతం అంతా దోపిడీలతో నిండిపోయిందన్నారు. అమరవీరులు రామ్‌ప్రసాద్ మిస్మిల్, అషఫ్ ఖుల్లాఖాన్, రాజేంద్ర లాహిరి, ఠాకూర్ రోషన్‌సింగ్‌లను బ్రిటిష్ పాలకులు 1927 డిసెంబరు 19వ తేదీ ఉరితీసారు. కకోరి కుట్రను ఆపాదిస్తూ వీరిని ఉరితీసినట్లు తెలిపారు. ఇటీవల కన్నౌజ్, మధురలో ఇటీవల జరిగిన నేరాలను చూస్తుంటే పోలీసులే ప్రజలపై దాడులకు పాల్పడుతున్నట్లుగా ఉందని అన్నారు. ఇలాంటి స్థితిలోనే సమాజ్ వాదీ పార్టీ ప్రజలకోసం పోరాడుతుందని అన్నారు. బిజెపి సమాజాన్ని విభజిస్తుంటే సమాజ్‌వాదీ అందరినీ కలుపుకుని పోయేందుకు కృషిచేస్తున్నదని అన్నారు.

లోయా మృతిపై అన్ని పిటీషన్లను సుప్రీంకు బదలీ చేయండి

బాంబే హైకోర్టు, నాగ్‌పూర్ బెంచ్‌లకు చీఫ్ జస్టిస్ ఆదేశం


దీపక్‌మిశ్రా

న్యూఢిల్లీ, జనవరి 22: బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు తనకుతానుగా బదిలీచేయాలని ఉత్తర్వులుజారీ చేసింది. బాంబే హైకోర్టు, నాగ్‌పూర్ బెంచ్‌లలో పెండింగ్‌లో ఉన్న రెండు పిటిషన్లను సుప్రీంకోర్టుకు బదలాయించాలని ప్రధానన్యాయమూర్తి దీపక్ మిశ్రా ఆదేశించారు. దీపక్‌మిశ్రా ఆధ్వర్యంలోని సుప్రీంబెంచ్ జస్టిస్ లోయా మృతికిసంబంధిం చిన అన్ని దస్త్రాలను ఇప్పటివరకూ దాఖలుచేయని వాటినిసైతం తక్షణమే సుప్రీం బెంచ్‌కు నివేదించాలని, ఫిబ్రవరి 2వ తేదీ తదుపరి విచారణ ఉన్నందున ఈలోపే దాఖలుచేయాలని ఆదేశించింది. ఈ రెండు పిటిషన్ల సారాంశం సున్నితమైనది, సునిశితమైనది, తీవ్రమైనది కావడంతో అన్ని డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలించాల్సి ఉందనిసుప్రీం కోర్టు వెల్లడించింది. జడ్జిలోయా 2014 డిసెంబరులో చనిపోయిన స్థితులు అనుమానాస్పందగా ఉన్నాయని, సోహ్రాబుద్దీన్ బోగస్ ఎన్‌కౌంటర్‌కేసును విచారిస్తున్న జడ్జిలోయా మృతిపైఆనాడే పలుఅనుమానాలు వ్యక్తంచేశారు. ప్రస్తుతం రికార్డుల్లో ఉన్న అంశాలను పరీక్షిస్తున్నామని, ఆత్మప్రబోధం ప్రకారం ఎట్టిపరిస్థితుల్లోను వంచనకు గురికాకూడదని బెంచ్‌వ్యాఖ్యానించింది. లోయామృతి అందుకు దారితీసిన పరిస్థితులను కూడా క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. జస్టిస్‌ఎఎం ఖాన్విల్కర్, డివైచంద్రచూడ్‌లతోకూడిన ఈ బెంచ్ లోయా మృతికి సంబంధించిన ఎలాంటి పిటిషన్లను సైతం అనుమతించవద్దని అన్ని హైకోర్టులకు సూచించింది. బాంబేలాయర్ల సంఘం తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే హాజరవుతున్నారు. హైకోర్టులో ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసారు. బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాపేరును సైతంఆయన ఉటంకిస్తూ విచారణలోప్రతి అంశం ఆయన్ను రక్షించేందుకే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాదించారు. ఇప్పటికిప్పుడు లోయాది సహజమరణమేనని, ఎలాంటి అపోహలకు తావులేదని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరుపున హరీష్‌సాల్వే వాదిస్తున్నారు. ఒకదశలో సీనియర్‌న్యాయవాది ఇందిరా జైసింగ్‌చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ఛీఫ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆదేశించారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నమహిళా న్యాయవాది వెంటనే క్షమాపణలు చెప్పారు .అంతకు ముందు ఈకేసును విచారిస్తున్న జస్టిస్‌అరుణ్‌మిశ్రా ఈ విచారణనుంచి ఉపశమనం లభించింది. కాంగ్రెస్ నేత తహసీన్ పూనావాల్లా, మహారాష్ట్ర జర్నలిస్టు బిఎస్‌లోనేలు దాఖలుచేసిన రెండు పిటిషన్లపై విచారణ నిర్వహించారు. ఈ రెండు పిటిషన్లపై సోమవారం జాబితాచేసిన బెంచ్ సిజెఐ అధ్యక్షతన విచారిస్తుందని తెలిపింది. లోయాకేసు విచారణ వివాదాస్పదం కావడానికి ముందు నలుగురు సీనియర్ న్యాయమూర్తులు జాస్తి చలమేశ్వర్, రంజన్‌గగోయ్, ఎంబిలోకూర్, కురియన్ జోసెఫ్‌లు మీడియా సమావేశం నిర్వహించి జూనియర్ జడ్జిలకు అత్యంత సున్నిమైన కేసులను కేటాయిస్తున్నారని రోస్టర్ విధానం లోపభూయిష్టంగా ఉందని ఆరోపించారు.

14 వేల కిలోమీటర్ల మానవహారం



మానవహారం

పాట్నా, జనవరి 22: వరకట్నం నిషేధించాలని, బాల్యవివాహాలను రద్దుచేయాలనికోరుతూ 14వేల కిలోమీటర్ల నిడివకలిగిన మానవహారం నిర్మించి దేశంలోనే కాకుండాప్రపంచ వ్యాప్తంగా బీహార్‌లో నిర్వాహకులు సంచలనం సృష్టించారు. సామాజిక రుగ్మతలుగా భావిస్తున్న బాల్యవివాహం, వరకట్నాలను నిషేధించాలని, రాష్ట్రంలో ఇవి మరింతపెచ్చరిల్లాయని కోరుతూ 14వేల కిలోమీటర్ల మానవహారం నిర్మించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఆయన ఉపముఖ్యమంత్రి బిజెపి నేత సుశీల్ మోడీలు ఈ కార్యాచరణకు జెండా ఊపి ప్రారంబించారు. చారిత్రాత్మకమైన గాంధీమైదాన్‌నుంచి ఈ మానవహారం ప్రారంభం అయింది. మానవాళిని పట్టిపీడిస్తున్న ఈ రుగ్మతలను నిర్మూలించేందుకు పట్టుదల,సంకల్పాలను ఈ మానవహారం స్పష్టంచేస్తున్నదని నితీష్‌కుమార్ వెల్లడించారు. సమాజంలోమార్పుతెచ్చేందుకు ఇటువంటివి దోహదంచేస్తాయని ప్రశంసించారు. ఈమానవహారం సామాజిక రుగ్మతలపై ప్రజల ప్రచారాన్ని స్పష్టంచేస్తుందని, ఇలాంటి అత్యున్నతస్థాయి మద్దతుకు తానెంతో గర్వపడుతున్నట్లు నితీష్ వెల్లడించారు. ప్రభుత్వప్రధాన కార్యదర్శి అంజనికుమార్‌సింగ్ మాట్లాడుతూ ఈఏడాది లక్ష్యనిర్దేశిత మానవహారం నిడిడి 13,660 కిలోమీటర్లని అయితే 14వేల కిలోమీటర్ల మార్కును అధిగమించిందన్నారు. గత ఏడాది కంటే పదిశాతం ఎక్కువమంది పాల్గొన్నారని, 15 జిల్లాలనుంచిఅత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని ప్రధాన కార్యదర్శి వివరించారు. నాలుగుకోట్ల మందికిపైగా ఈ వరకట్న నిషేధం, బాల్యవివాహాల నిర్మూలన కోరుతూ నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారని అన్నారు.

ఆప్ అనర్హత సరే, మరికొన్ని రాష్ట్రాల్లో ఉన్న ఎమ్మెల్యేల సంగతేమిటి?

శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే సూటి ప్రశ్న


శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే

ముంబయి, జనవరి 22: ఎన్నికల సంఘం సిఫారసుల మేరకు 20 మంది ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హతవేటు సిఫారసులకు ఆమోద ముద్రవేసిన రాష్ట్రపతి భవన్ నిర్ణయంతో ఆప్ సంక్షోభంలో పడిందని అయినప్పటికీ కేజ్రీవాల్ ధైర్యంతో ముందుకు సాగుతారన్ననమ్మకం ఉందని శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే అన్నారు. ఆప్ తరహాలోనే లాభదాయకపోస్టుల్లో కొనసాగుతున్న రాష్ట్రాల చాలా ఉన్నాయని వాటిపై ఎన్నికలసంఘం ఏమి చర్యలు తీసుకుంటున్నదని శివసేన అధికార పత్రిక సామ్నా,దోపహర్‌సామ్నాలో థాకరే సూటిగా ప్రశ్నలు వేసారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ ప్రభుత్వంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయని, ఇపుడు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోకూడా లాభదాయక పోస్టుల్లో కొనసాగుతున్నవారున్నారని వాటిపై ఎలాంటి విచారణలు లేవని అన్నారు. 20మంది ఆప్ ఎమ్మెల్యేల కేసుల్లో ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరించిందని, మాజీ ఎన్నికల సంఘం అధికారులుసైతం గతంలో ఈ తరహాలో వ్యవహరించిన దాఖలాలు లేవన్నారు. వారివాదనలు వినే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా చర్యలు తీసుకుంటున్నదన్నారు. 20 మంది ఎమ్మెల్యేలు తమ వివరణను వినిపించుకునే అవకాశం లేకుండా ఏకపక్షంగా విచారించిందని, ఇది ఎంతో లోపభూయిష్టమని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి లెఫ్టినెంట్ గవర్నర్‌అనిల్‌బైజాల్, ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌లమధ్యజరుగుతున్న అంతర్యుద్ధం కూడా సామ్నా ప్రస్తావించింది. ఏమాత్రం అవకాశం లభించినా కేజ్రీవాల్‌కు అడ్డంకులు సృష్టించేందుకు వెనుకాడటంలేదని ఆయన పరోక్షంగా కేంద్రప్రభుత్వాన్ని విమరి ్శంచారు. కేజ్రీవాల్ స్థానంలో భారతీయ జనతాపార్టీకి చెందిన ముఖ్యమంత్రి ఉన్న పక్షంలో లెఫ్టినెంట్ గవర్నర్ ఈవిధంగా వ్యవహరిస్తారా లేక ఎన్నికల సంఘానికి ఈరకమైన సిఫారసులు పంపిస్తారా అని ప్రశ్నించారు. అదే బిజెపి ప్రభుత్వం అయితే 20 మంది ఎమ్మెల్యేలను రక్షించుకునేందుకు వారికి అవకాశం కూడా ఇస్తుందని అన్నారు. కేంద్రానికి మించి లెఫ్టినెంట్ గవర్నర్ బిజెపి ఏజెంట్‌గా పనిచేస్తున్నారని శివసేన వ్యాఖ్యానించింది. అసలు లాభదాయక పోస్టులు అంటే అర్థం ఏమిటని శివసేన ప్రశ్నించింది. దేశచరిత్రలో మొదటిసారిగా ఇంత పెద్దఎత్తున ఉద్వాసన పలకడం ఇదే మొదటిసారి అని విశ్లేషించింది. రాజ్యాంగంలోని 102(1) సెక్షన్ ప్రకారంచూస్తే ఎన్నికలైన ప్రతినిధులు ప్రభుత్వం జీతం చెల్లించేమరోపోస్టును అంగీకరించకూడదు. ఎంపిగా కానీ, ఎమ్మెల్యేగా కాని కొనసాగుతున్న తరుణంలో అప్పటికే వారికి పరిహారం అందుతున్నందున మరో ప్రభుత్వ పరిహారం తీసుకోరాదని సూచిస్తోంది. 20 మంది ఎమ్మెల్యేలు మరొక లాభదాయక పోస్టును ఆశించారని, పార్లమెంటరీ కార్యదర్శి పోస్టుల్లో వారికిప్రభుత్వపరంగా భత్యాలు అందుతుండటంతో అందువల్లనే వారు పదవులు కోల్పోయారని సేన విశ్లేషించింది. అయితే ఆప్‌ప్రభుత్వంలో 66మంది ఎమ్మెల్యేలు ఆపార్టీకి ఉన్నారు. కేజ్రీవాల్‌కు మంత్రి పదవులపై ఎంతో వత్తిడి రావడంతో కొందరికి పార్లమెంటరీ కార్యదర్శులుగా పదవులు సృష్టించి ఇచ్చారు. ఇక లాభదాయక పోస్టులు అంశానికి వస్తే రాజకీయ పార్టీలు, ఆప్ సైతం ఎన్నికల సంఘం రాజకీయ కక్షలకు వేదిక అవుతున్నదని, ఏకపక్షంగా అనర్హత సిఫారసులుచేయడం అధికార పక్షానికి సహకరించడమేనని సేనా విశ్లేషించింది. ఆప్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేందుకు ఎన్నికల సంఘం ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగపడిందని ఎన్నికలసంఘం ప్రతిష్ట ఇదేనా అంటూ ఆప్ ఇతర పార్టీలు మండిపడ్డాయి. అదే తీరులో శివసేన కూడా చురకలు వేసింది.


ఫాల్క్‌లాండ్‌కు చేరిన మహిళల నౌకా సాహస యాత్ర



ఇండియన్ నేవీ మహిళల సాహసయాత్ర

న్యూఢిల్లీ, జనవరి 22: పూర్తిగా మహిళలే క్రూ సిబ్బందిగా పనిచేస్తున్న ఐఎన్‌ఎస్‌వి తరిణి నౌక సాహసయాత్ర ఫాల్క్‌ల్యాండ్ దీవుల్లోని పోర్టు స్టేన్లీకి చేరింది. ఈనెల 18వ తేదీ కేప్‌హార్న్‌నుంచి బయలుదేరి హాల్క్‌లాండ్‌కు చేరింది. ఈనౌకనుంచే ప్రపంచయాత్రకు అందరు మహిళలు శ్రీకారంచుట్టారు. పోర్ట్‌స్టేన్లీనుంచి వచ్చేనెల నాల్గవ తేదీ తిరిగి ప్రారంభం అవుతుంది. ప్రతికూల వాతావరణం, మేఘావృత వర్షాల్లో కూడా ముందుకు వెళ్లేవిధంగా ఈ మహిళా క్రూసిబ్బంది శిక్షణ పొందారు. పసిఫిక్‌మహాసముద్రంలో 41రోజులపాటు ఈ యాత్రను నిర్వహించాలనినిర్ణయించినట్లు నౌకదళవిభాగం అధికారికంగాప్రకటించింది. అత్యంత శీతలవాతావరణంలో కూడా భారత నౌకా క్రూసిబ్బంది ప్రయా ణించారని, 60నావికామైళ్ల వేగంలో కూడా గాలులు వస్తున్నా, ఏడు మీటర్లఎత్తుకు జలతరంగాలు ముంచుకువస్తున్నా ముందుకు వెళుతున్నట్లు నౌకాదళ అధికారులు చెఉతున్నారు. 56 అడుగుల నౌక అయిన ఐఎన్‌ఎస్‌వి తరిణి ఈఏడాది తొలినాళ్లలోనే ప్రవేశించింది. మేకిన్‌ఇండియాకార్యాచరణకు అనుగుణంగా ఈనౌక నిర్మించినట్లు నౌకావిభాగం అధిపతి వెల్లడించారు. నావికా సాగర్‌పరిక్రమ పేరిట ఈ సాహసయాత్రను కొనసాగించారు. నారీశక్తికి నిదర్శనంగా పూర్తిగా మహిళలనే క్రూసిబ్బందిగా నియమించి ఈయాత్రను ప్రోత్సహించినట్లు నౌకదళం ఒకప్రకటన విడుదలచేసింది. సవాళ్లతోకూడిన వాతావరణంలో కూడా మహిళలు పనిచేయగలరన్న వాస్తవాన్ని ఈ సాహసయాత్ర రుజువుచేసింది. ఈఏడాది ఏప్రిల్‌నాటికి ఈ నౌక తిరిగి గోవాకు చేరుతుంది. అప్పటికి ఈ నౌకాయానం మొత్తంపూర్తవుతుంది. ఐదుఅంచెల్లో ఈయాత్ర పూర్తవుతుంది. నాలుగు రేవుల్లో నిలిచి ఆ తర్వాత బయలుదేరుతుంది. ఆస్ట్రేలియాలోని ఫ్రీమ్యాంటిల్, న్యూజిలాండ్‌లోని లైటిల్టన్, ఫాల్క్‌ల్యాండ్స్‌లోని పోర్టు స్టేన్లీ, దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ రేవుల్లో ఈ నౌక ఆగి ఆ తర్వాత బయలుదేరి గోవాకు నేరుగాచేరుకుంటుంది.

కస్టమర్లపై వన్‌ప్లస్ అటాక్!



న్యూఢిల్లీ, జనవరి 22: వన్‌ప్లస్ స్మార్ట్‌ఫోన్ యూజర్లు ప్రమాదంలోపడ్డారు. వన్‌ప్లస్ క్రెడిట్ కార్డు సమాచారం అటాక్‌కు గురైందని, దీంతో దాదాపు 40వేల మంది వరకు స్మార్ట్‌ఫోన్ యూజర్లు ప్రమాదంలో పడ్డారని కంపెనీ ప్రకటించింది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా జరిపే తన క్రెడిట్ కార్డుల కొనుగోళ్లపై మోసపూరిత ఛార్జీలను విధిస్తున్నారంటూ చాలామంది వినియోగదారులు ఫిర్యాదుచేసిన తర్వాత ఈ అటాక్ విషయం వెలుగులోకివచ్చింది. సైటులోకి పేమెంట్‌పేజీలోకి హానికరమైన కోడ్‌ను చొప్పించారని, దీంతో ఈ ఘటనలు జరుగుతున్నట్లు చైనీస్ టెక్ దిగ్గజం వన్‌ప్లస్ అధికారుల విచారణ రిపోర్టు వెల్లడించింది. ఈ విషయాన్ని కంపెనీ కూడా అధికారికంగా ప్రకటన చేసింది. మా సిస్టమ్స్‌లో ఒకటి అటాక్ గురైంది. మా క్రెడిట్ కార్డు సమాచారాన్ని దొంగిలించడానికి పేమెంట్ పేజ్ కోడ్‌లోకి హానికరమైన స్క్రిప్ట్‌ను చొప్పించారు. ఈ హానికరమైన స్క్రిప్ట్ యూజర్ల బ్రౌజర్ నుంచి నేరుగా డేటాను వారికి పంపుకుంటోంది. దీన్ని ప్రస్తుతం తొలగించాం అని కంపెనీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ హానికరమైన స్క్రిప్ట్‌ను బారినపడిన వినియోగదారులందరికీ హెచ్చరికలు పంపుతున్నామని, అంతేకాకుండా ప్రభావితమూన సర్వర్‌ను నిర్బంధించామని కంపెనీ పేర్కొంది. 2017 నవంబర్ మధ్య నుంచి 2018 జనవరి 11 వరకు ఎవరైతే, వన్‌ప్లస్‌డాట్ నెట్‌లో తన క్రెడిట్ కార్డు సమాచారాన్ని ఎంటర్ చేశారో ఆ వినియోగదారులు దీని బారిన పడినట్లు కూడా తెలిపింది. వినియోగదారుల క్రెడిట్ కార్డులకు సంబంధించిన కీలక సమాచారం నంబర్లు, తుది గడువు తేదీలు, సెక్యూరిటీ తేదీలను స్కామర్లు పొందినట్లు తాము నమ్ముతున్నట్లు చెప్పింది. అయితే ఈ విషయం వెలుగులోకి వచ్చాక, ఈ కంపెనీ తన వినియోగదారులకు సంబంధించిన డేటాను యాక్సస్ చేసుకోవడానికి చైనీస్ అథారిటీలకు అనుమతి ఇస్తున్నట్లు కూడా వెల్లడైంది. వినియోగదారుల క్రెడిట్ కార్డులపై ఏమైనా అనుమానిత లావాదేవీలు జరిగినట్లు తెలిస్తే, వెంటనే కంపెనీని సంప్రదించమని కూడా వన్‌ప్లస్ ఆదేశిస్తోంది. ప్రస్తుతం తమ క్రెడిట్ కార్డు పేమెంట్ సిస్టమ్‌ను మరింత సురక్షితంగా మార్చేందుకు తమ పేమెంట్ ప్రొవైడర్లు పనిచేస్తున్నారని పేర్కొంది.

పుదుచ్చేరిలో కుంటుపడిన పాలన

గవర్నర్, సిఎం మధ్య అభిప్రాయ భేదాలు

ఎఐఎడిఎంకె నేత అంబలగన్


ఎఐఎడిఎంకె నేత అంబలగన్

పుదుచ్చేరి, జనవరి 22: రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఎఐఎడిఎంకె అక్కడి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేసింది. ప్రభుత్వ అసమర్థ పనితీరును సమీక్షించేందుకు ఒక అత్యున్నతస్థాయి కమిటీన ఇపుదుచ్చేరికి పంపించాలని కాంగ్రెస్ అధికారంలోని పుదుచ్చేరి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని ఎఐఎడిఎంకె నేత అంబలగన్ ఆరోపించారు. ఎఐఎడిఎంకె శాసనసభా పక్ష నేత అయిన అంబలగన్ మాట్లాడుతూ 2016లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీతో అభిప్రాయ బేధాలు కొనితెచ్చుకుందని మొత్తంపాలనను అనిశ్చితస్థితికి తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వం, గవర్నర్ కిరణ్‌బేటీ ఇద్దరూ కూడా పరస్పరం విమర్శలతోనే కాలం గడుపుతున్నారని, ఒకరిపై ఒకరు విమర్శలనాటకం ఆడుతున్నట్లు విమర్శించారు. వివిధ శాఖల అధికారులు ఈ ఇద్దరిమధ్య అనేకఅ ంశాల్లో సతమతం అవుతున్నారని ఆరోపించారు. వృద్ధుపింఛన్లతోసహా అనేక రకాల అభివృద్ధిపథకాలు కుంటుపడిపోయాయని, వితంతు పింఛన్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని, 10వేలకుపైగా కొత్త దరఖాస్తుల పరిశీలనలేదని, అభివృద్ధిపనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని అంబలగన్ విమర్శించారు. ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేల వేతనాలు సైతం ఇవ్వంలేదని, బిజెపికి చెందిన ఈ ముగ్గరికి ఇప్పటికీ చెల్లించకపోవడం ఏమిటని ఎఐఎడిఎంకెనేత ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి ఈ ముగ్గురు సభ్యులకు వేతనాలు చెల్లించే కార్యాచరణపై లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఇప్పటికీ విభేదిస్తున్నారని అన్నారు. ఇదేతీరు వేధింపులు అధికారులుసైతం ఎదుర్కొంటున్నారని అన్నారు. అందువల్లనే ఒక అత్యున్నతస్థాయి అధికార కమిటీనికేంద్రంనుంచి పంపించి మదింపుచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లెఫ్టినెంట్‌గవర్నర్ కిరణ్‌బేడీలమధ్య అనేక అంశాలు పెండింగ్‌లోఉన్నాయయని, విద్యైవిద్యాకోర్సుల్లో ప్రవేశం, అనేక పౌరసమస్యలు ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకాలు వంటివి గవర్నర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించిన 2016 నుంచి పెండింగ్‌లోనే ఉండటం గమనార్హం.

తల్లీకూతుళ్ల ఆత్మహత్యలతో చందానగర్‌లో అలుముకున్న విషాదఛాయలు


బలవన్మరణానికి పాల్పడిన స్వాతి,శాన్వీ ఫైల్ ఫోటోలు

చందానగర్, జనవరి 22 ప్రభాతవార్త ముక్కు పచ్చలారని ఓ చిన్నారి పసిహృదయంపై మమ కారం చూపకుండ ఆమె ఆరోగ్యపరిస్థితి భాగాలేదని తీవ్ర మనోవేదనకు గురైన ఓ గృహిణి తను నివా సముండే బహుళ అంతస్తుల భవనం 5వ ఫ్లోర్ నుంచి,చిన్నారితో కలిసి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పిజేఆర్ ఎన్‌క్లేవ్‌లో చోటుచేసుకుంది. దీంతో భవనం పరిసరాల్లో ఒక్కసారిగా పెను విషాదం చోటు చేసుకుంది. స్థానికంగా తీవ్ర సంచలనం రేపిన సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. కరీంనగర్‌కు చెందిన స్వాతికి ఆరేళ్ల క్రితం మాదాపూర్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న సందీప్‌తో ఘనంగా వివాహం జరిగింది. కాగా స్వాతి, సందీప్‌లకు 5సంవత్సరాల బాలుడు ఆరుష్‌రాంతోపాటు ఏడాది చిన్నారి శాన్వీ(1) జన్మించారు. కాగా పుట్టుకతోనే శాన్వీ కొద్దిపాటి అంగవైకల్యం, అనారోగ్యంగా జని ్మంచింది. శాన్వీ ఆరోగ్య విషయంలో భార్య భర్తల మధ్య తరుచూ మనస్పర్థలు వచ్చేవి, అయితే సంక్రాంతి పండగ నిమిత్తం స్వంతూరుకు వెళ్లిన స్వాతి తన పిల్లలతో కలిసి గతరెండు రోజుల క్రితం చందానగర్‌లోని పిజే ఆర్ కాలనీలో వారు నివాసముండే సాయిపెరల్ రెసిడెన్సీకి వచ్చారు. ఇక్కడ గత రెండు సంవత్సరాల నుంచి నివాసముంటున్నట్లు తెలిపారు. అయితే ఆదివారం సాయంత్రం రోజుమాదిరిగానే బోజనానంతరం సందీప్, స్వాతి తమ పిల్లలతో కలిసి నిద్రకు ఉపక్రమించారు. అయితే ఉన్నట్టుండి సోమవారం ఉదయ ం 10.30 గంటల ప్రాంతంలో అపార్ట్‌మెంట్‌పై నుంచి స్వాతి, శాన్వీలు అపార్ట్‌మెంట్‌పై నుంచి క్రిందకు దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో వారు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా అపార్ట్‌మెంట్ వాసులు విషయాన్ని స్వాతి భర్త సందీప్‌తోపాటు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు మృత దేహాలను స్వాదీనం చేసుకుని పోస్టుమార్టం గాంధీ ఆసుపత్రికి తరలించి స్వాతి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అసలు విషయాలు విచారణలు నిగ్గుతేలుతాయి...

కాగా కేసుకు సంబందించిన అసలు విషయాలు విచారణలోనే తేలేటట్టుగా కనిపిస్తుందని స్థానికులు, పోలీసులు తెలిపారు. స్వాతీ మనోవేదనకు గురైన విషయాలు సైతం ఆమె తల్లిదండ్రులు చెప్పాల్సి ఉన్నట్లు తెలుస్తుంది.

పిజేఆర్ కాలనీలో విషాదచాయలు...

తూల్లి కూతుళ్ల ఆత్మహత్యలతో చందానగర్ పిజేఆర్ ఎన్‌క్లేవ్‌లో విషదచాయలు అలుముకున్నాయి. అపార్ట్‌మెంట్ నివాసముండే వారితో స్నేహంగా ఉంటూ, వారితో కలియే తిరిగే స్వాతి అకస్మిక మరణం స్థానికులను కలిచివేసింది.


మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామారావు

టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: మాజీ ఎమ్మెల్యే రామారావు

సైదాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని కొప్పుల మాజీ ఎమ్మెల్యే రామారావు అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాదిగలు తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్‌కు అండగా నిలిచారని అయితే ఇప్పుడు మాదిగలను కరి వేపాకు లాగా తీసి వేస్తున్నారని అన్నారు. అరె స్టులతో మాదిగల ఉద్యమం ఆగదన్నారు. మాది గలకు అన్యాయం చేసే వారు నామరూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. ఈ నెల 29వ తేదీన మందకృష్ణ కూతురు వివాహం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆయన బెయిలును అడ్డుకోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.

మందకృష్ణ అరెస్టు అక్రమం: పురుషోత్తమరావు

మందకృష్ణను అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని మాజీ మంత్రి పురుషోత్తమ రావు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా ఆయన శాంతి యుతంగా ఉద్యమం చేస్తున్నారని అన్నారు. మందకృష్ణ నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి అని ఆయనను ప్రభుత్వం వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.

టిఎస్‌పిఎస్సీ టిజిటి ఫలితాలు విడుదల చేయాలని

వేలాదిమంది అభ్యర్థుల ఆందోళన

హైదరాబాద్,జనవరి 22 ప్రభాతవార్త : టిఎస్‌పీఎస్సీ వెంటనే గురుకుల టీజీటి తుది ఫలితాలు వెల్లడించాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. సోమవారం టిఎస్‌పిఎసీ ్స కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో టీజీటీ అభ్యర్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.ఇక్కడే నినాదాలు చేస్తూ బైఠాయించడంతో పోలీసులు అక్కడి చేరుకోగా కాస్తంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గురుకులాల్లోని స్థాయిలోని పలుపోస్టులకు టిఎసీపిఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈపరీక్షల్లో తొలుత అభ్యర్థులు 1:2 ఎంపిక చేశారు.ఇందులో కొద్దిరోజుల కిందటే పిజిటి ఫలితాలను వెల్లడించారు.కానీ ఫలితాలు మాత్రం పెండింగ్‌లో పెట్టారు.అయితే ప్రస్తుతం పోస్టులకు 1:2 ప్రకారం ఎంపికైన అభ్యర్థులంతా కూడా తమకు ఉద్యోగం వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.మరోపక్క ,వివిధ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్,ఎస్జీటీ ఉద్యోగాలకు టిఎస్‌పిఎసీ టిఆర్‌టి నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు ఫిబ్రవరి 24 నుంచి పరీక్షలు నిర్వహించనుంది. దీంతో ఎంపికైన అభ్యర్థులు ఇటు గురుకులాలపై ఆశపెట్టుకోవాలా,టిఆర్‌టికి చదవాలా అనే అయోమయంలో పడ్డారు. ఇప్పటికే సర్టిఫికెట్ పరిశీలన కూడా పూర్తినప్పటికి ఫలితాలు వెల్లడి విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ గత కొన్ని రోజులుగా నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు.వివిధ మార్గాల ద్వారా టిఎస్‌పిఎసీ ్స ఫలితాల కోసం ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికి అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన రావడంతో సోమవారం అభ ్యర్థులంతా భారీ సంఖ్యలో చేరుకుని ఆందోళన నిర్వహించారు.తీవ్రంగా ఒత్తిడి గురవుతున్న తమకు టిఎస్ పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి ఉపశమనం కలిగించాలని, ఆందోళన నుంచి బయట పడే యాలని విజ్ఞప్తి చేశారు.తమ ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని వెంటనే ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.దీనిపై అదికారుల నుంచి ఎలాంటి హామీరాలేదు.




మీడియాతో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

దీక్షలు చేసే వారిని అరెస్టు చేయడం సరికాదు: జస్టిస్ చంద్రకుమార్

సైదాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: దీక్షలు చేసే వారిని అరెస్టు చేయడం సరైనది కాదని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణ మాదిగను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమ సమయంలో కెసిఆరే కాకుండా ఎంతోమంది ఎన్నో దీక్షలు చేశారని అయితే అప్పట్లో ఎవరిని అరెస్టు చేయలేదన్నారు. శాంతియుతంగా దీక్ష చేసు_న్న మందకృష్ణను అరెస్టు చేయడం తెలంగాణాలో దళిత ఉద్యమాన్ని దెబ్బ తీయండంలో భాగంగానే జరిగిందని ఇది సరైన పద్దతి కాదన్నారు. ప్రతాప్‌రెడ్డిని నిర్భందంగా కేసుల్లో ఇరికించడం జరిగిందన్నారు.

ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడం కోసం తెలంగాణా ప్రజ లందరిని సమైఖ్య పరిచి ఐక్యంగా హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసర ముంద న్నారు. జలియాన్‌వాలా బాగ్‌లో జరిగిన సంఘటన అనంతరమే బ్రిటిష్ వారికి చావు దెబ్బ తగిలిందని, ఎమర్జన్సీ సమయంలో అనేక మందిని జైలులో పెట్టడం వల్లే భారత ప్రజలు గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వారిని అణచివేసి జైలులో పెట్టడం ద్వారా ఉద్యమాన్ని అణచి వేస్తామనే ధోరణి సరైనది కాదన్నారు.

దేశంలోనే ఉత్తమ సిఎం కెసిఆర్

రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు

ప్రధాని సైతం ప్రశంసించారు:ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ

తలకొండపల్లి, జనవరి22, ప్రభాతవార్త భారత దేశంలోని అందరి ముఖ్యమంత్రుల కంటే తెలంగాణ సిఎం కెసిఆర్ పాలన ఉత్తమంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డి అధ్యక్షతన సమా వేశం జరిగింది. ఈ సందర్బంగా డిప్యూటీ సిఎం మహమూద్‌అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతుల మేలు కోసం పెట్టుబడులపరంగా ఒక ఎకరాకు రూ.4వేలు ప్రభుత్వం ఇచ్చేందుకు ప్రయత్ని స్తుండగా, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సైతం ప్రశంసి స్తున్నారని ఆయన పేర్కొన్నారు. మాజీ ప్రధాని దేవగౌడ ఫోన్ చేసి కొనియాడారని గుర్తు చేశారు. సమైక్యాంధ్రలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకబడిపో యిందని, రాష్ట్రానికి వచ్చే బడ్జెట్‌లో 40వేల కోట్లు మాత్రమే తెలంగాణకు ఖర్చు చేసి మిగతా బడ్జెట్ అంత ఆంధ్రాభివృద్ధికి ఖర్చు చేశారని అన్నారు.

గతంలో రాష్ట్ర బడ్జెట్ 1.30లక్షల కోట్లు ఉండగా, ప్రస్తుతం తెలంగాణ బడ్జెట్ 1.80లక్షల కోట్లకు పెరిగిందని, అందులో 40వేల కోట్లతో సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్రా భివృద్ధి రేటు 21.7శాతం సాధించిందని, ఇదంతా తెలంగాణ సిఎం కెసిఆర్ ఘనత అని పేర్కొన్నారు. తెలంగాణలో నూ తనంగా భూ ప్రక్షాళన నిర్వహించి మూడు నెలల్లో పూర్తి చేసి రాష్ట్రంలో భూ సమస్యలను 90శాతం వరకు పూర్తి చేశామన్నారు. అధికారులు అహ ర్నిషలు కృషిచేసి భూ సమస్యలను పరిష్క రించడంలో అనేక మంది ప్రశంసిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ము స్లీంల సమస్యలు పరి ష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తలకొండపల్లిలో ముస్లీంల షాదీఖానను నిర్మించేందుకు నిధుల మంజూరీకి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు ఇతర అవసరాల నిమిత్తం రైతుల నుంచి భూములు స్వీకరిస్తే ఒకే విధమైన నష్టపరిహారం కోసం కృషి చేస్తామన్నారు. పోలీసు వ్యవస్థ పనిని ఇతర దేశాలు సైతం హర్షిస్తున్నాయని అన్నారు. దుబాయ్‌లో సైతం తెలంగాణ పోలీసు వ్యవస్థను మెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతుల బాగు కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి రైతులను ఆదు కుంటామని, ఒకటి తర్వాత మరొక చొప్పున అన్ని పనులు పూర్తి చేస్తున్నామన్నారు. మిగిలిన అన్ని పనులు పూర్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిల వాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు డిప్యూటీ సిఎం మహమూద్‌అలీ, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పట్నం మహేంద ర్‌రెడ్డిలను ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, కల్వకుర్తి టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ జైపాల్‌యాదవ్, కలెక్టర్ రఘునందన్‌రావు, జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్, ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మిదేవి, జడ్పీటిసి యాట నర్సింహ్మా, తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ శ్రీనివాసచారి, సర్పంచు నిర్మల, కో ఆప్షన్ సభ్యులు ఖాజపాష, ఎసిపి శ్రీనివాస్, సిఐ రవీంద్రప్రసాద్, ఎస్ఐ సురేష్‌యాదవ్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం మహమూద్‌అలీ

క్రైస్తవులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలి

ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆల్ ఇండియా క్రిస్టియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తా విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి బెన్వర్ జవాజీ, తదితరులు

పంజాగుట్ట, జనవరి 22 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమ వారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తా విద్యాసాగర్ మాట్లాడారు. జనాబా ప్రాతిపాదికన క్రైస్తవులకు రిజర్వేషన్‌లు క ల్పించాలని కోరారు.

క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతే ్యకంగా క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి చైర్మన్‌ను నియ మించా లని విజ్ఞప్తిచేశారు. సంస్థ 19వ వార్షి కోత్సవ వేడు కలను నగరంలో ఘనంగా నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. ఒరిస్సాలో దారా సింగ్ చేతిలో హతమైన క్రైస్తవ మిషనరీ మతబోధకుడు గ్రామ్ స్టేన్ కుటుంబానికి ఈ సంధర్బంగా ఘనంగా నివా ళులర్పించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి బెన్వర్ జవాజీ, ఉపాధ్యక్షులు ఇజ్రా, విక్రాంత్‌కుమార్, జాన్. శ్రీజయ పాల్గొన్నారు.

రియల్ మాఫియాకు రెవెన్యూ అధికారుల అండ

రాత్రికి రాత్రే నకిలీ పత్రాలు సృష్టిస్తున్న దొంగలు

వారి పత్రాలే నిజమైనవని స్థానిక అధికారుల వత్తాసు

మోసానికి గురౌతున్న యజమానులు

హైదరాబాద్,జనవరి 22 ప్రభాతవార్త : గ్రేటర్ నగరంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక సారిగా రియల్ వ్యాపారం కుప్ప కూలి పోయింది. దీంతో రియల్‌మాఫియాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. గత పాలనలో ఇష్టానుసారంగా కబ్జాలకు పాల్పడి అసలైన యాజమానులను బెదిరింపులకు గురిచేసి రాత్రిరాత్రే నకిలీ దస్తావేజలు సృష్టించి తమదే స్థలమని పాగావేసేవారు.అప్పట్లో నగరంలో ఈమాఫియా అగడాలకు అంతు లేకుండాపోయింది.విలువగల ప్లాటు కనిపిస్తే పెద్ద సంఖ్యలో అనుచరులను పోగుచేసుకుని నానా హంగామా చేసి సమీపంలో నివాస్తున్న వారి భయ బ్రాంతులకు గురిచేసేవారు.స్వరాష్ట్రం సిద్దించిన మాఫియాకు ముక్కుతాడువేస్తామని టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఘాటుగా హెచ్చరించడంతో వారంతా సైలెంటయా ్యరు.గతంలో కబ్జాకు గురైన భూముల్లో చాలామంది సొంత తమ స్థలాల్లోకి అడుగుపెట్టారు.రెండుసంవత్సరాలకు ప్రశాంతంగా జీవించిన రియల్‌మాఫియా మళ్లీ కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత తమకు భవిష్యత్తు ఉందని ఆశల్లో మునిగి స్థానిక రెవెన్యూ అధికారుల సహాయంతో నగర శివారు ప్రాంతాలైన బిఎన్‌రెడ్డి, హాయత్‌నగర్, మేడిపల్లి, చందానగర్, నిజాంపేట, బాలానగర్, శివరాంపల్లి, శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి,కోకాపేట వంటి ప్రాంతాల్లో ఇప్పటివరకు ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి అవి ఎవరి ఆధీనంలోఉన్నాయో వాటికి సంబంధించిన లింక్ డ్యాక్‌మెంట్లు తీసుకుంటూ ప్రస్తుతం యాజమానికి గతంలో ఎవరి అమ్మకం చేశారో అతని వద్దని తాము కూడా కొనుగోలు చేసినట్లు తప్పడు పత్రాలు తయారు చేసుకుని తమదే స్థలమంటూ బోర్డులు పెడుతున్నారు. ఈమధ్య కాలంలో సరూర్‌నగర్ మండలంలోని చైతన్యపురి పరిధిలో సర్వేనెం.9 హెచ్,కె.ఎల్ భూములకు సంబందించి నలుగురి నుంచి ఆరుగురివరకు నకిలీ పత్రాలు సృష్టించి తమదే భూమి హెచ్‌ఎండిఏ అనుమతి లభించిందని కొత్త కాలనీ ఏర్పాటు చేస్తూ చుట్టుపక్కల వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈస్థలంలో వారానికోసారి తగాదాలు జరుగుతుంటాయి.నిజాం నవాబులకు చెందిన స్థలమని వారి వారుసుల నుంచి కొనుగోలు చేశామని ఎవరికి వారే చెబుతుంటారు.గత రెండు ఏళ్లనుంచి పలువురి దీనిపై న్యాయం స్థానం ఆశ్రయించిన సందర్భాలున్నాయి.అయిన కొంతమంది జిల్లా రిజిస్ట్రేషన్ అధికారులను మచ్చిక చేసుకుని దొంగ చాటుగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.స్థానిక అదికారులను కూడ వంతపాడటంతో కబ్జాకోరులు అక్కడ తిష్టవేసి ప్రహరీ నిర్మాణాలు చేపడుతున్నారు.ఎవరి ముడుపులు అందిస్తే వారిదే ఈభూమి యాజమానులను పేర్కొంటున్నారు.అదే విధంగా హాయత్‌నగర్ కుంటూర్లులో కూడా ఇదే తరహాలో కబ్జారాయుళ్లు సర్వేనెం.99లో కబ్జాలకు తెగబడ్డారు.స్థానిక రాజకీయ నాయకులు వారి అనుచరులు వెంటవేసుకుని హద్దులు చెరిపివేసి ఇక్కడి వస్తే అంతుచూస్తామని బెదిరిస్తున్నారు. గడించిన మహా రియల్‌ఎస్టేట్ సంస్థ రెండుస్థలం కబ్జా చేసుకుని,దాని లేవుట్ చేసి అమాయకులను మోసం వారికి అమ్మకాలు చేసింది.దీంతో వారికి అసలు విషయం తెలియడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు.వెంటనే పోలీసులు దానిపై రెవెన్యూ అధికారులతో సమాచారం తెప్పించుకుంటే బాగోతం బయటపడింది.ఈవిధంగా నగరంలో రోజుకో చోట కబ్జాకోరులు భూదందాకు పాల్పడుతున్నారు.

స్థానిక వీర్వోలకు పండుగే : ఉమ్మడి రాష్ట్రంలో భూములకు సంబంధించిన పత్రాలు ఇస్తూ వేలకు వేలు సంపాదించిన రెవెన్యూ అధికారులు ,ప్రత్యేక రాష్ట్రంలో వారి జేబులు ఖాళీగా ఉన్నాయి. వారి మండలాల పరిధిలో ఉన్న వివాదస్పద భూములు, ఎన్నో ఏళ్ల నుంచి ఖాళీగా ఉన్న భూముల వివరాలను అధికార, ప్రతిపక్ష నాయకులకు వివరాలు అందిస్తూ రెండు చేతులా సంపాదన పోగేసుకుంటున్నారు.

వైశ్యజాతి అభివృద్ధికి అవోపాస్ కృషి

అవోపాస్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు బెల్లి శ్రీధర్



అవోపాస్ డైరీని ఆవిష్కరిస్తున్న అవోపాస్ జాతీయ అధ్యక్షుడు బెల్లి శ్రీధర్, తదితరులు

పంజాగుట్ట, జనవరి 22 ప్రభాతవార్త: దేశంలోని ఆర్యవైశ్యులు ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు బెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. అర్యవైశ్యుల్లోని అధికారులు, వృత్తిదారులు వైశ్యుల్లో మరింత చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని ఆనంద్‌నగర్ కాలనీ ఆల్ ఇండియాన్ అవోపాస్ కార్యాలయంలో నూతన సంవత్సర డైరీతో పాటూ వైశ్య ప్రముఖుల చిరునా మాలతో కూడుకున్న పుస్తకాన్ని ఆవిష్క రించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న వైశ్యులను ఏకతాటిపైకి తెచ్చి వైశ్య జాతి అభివృద్ధి కోసం ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ కృషి చేస్తుందన్నారు. ఈ క్రమలో దేశంలోని వైశ్య ప్రముఖుల వివరాలతో పొందుపర్చిన డైరీని అవోపాస్ సభ్యులకు అందజేయనున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన ఇన్‌కమ్‌ట్యాక్స్ జాయింట్ డైరక్టర్ సారిష్ కుమార్ అవోపాస్ చేపడుతున్న పలు సేవా కార్య క్రమాలను కొనియాడారు. అవోపాస్ కార్యవర్గ సభ్యులు కే.కోటేశ్వరరావు, గొల్ల నర్సయ్య, సీహెచ్ శ్రీనివాస్, పివి రమణయ్య, వేముల రామకృష్ణలతో పాటూ దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.

సర్కార్ పథకాల అమలులో ఉద్యోగులదే కీలకపాత్ర

టిజిఓ డైరీ ఆవిష్కరణలో సిఎస్ ఎస్పి సింగ్

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన అధికారులు రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. విద్యుత్, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు దేశంలోనే అన్ని రాష్ట్రాల దృష్టిని ఆకర్షించాయని పేర్కొన్నారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం డైరీని సీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీవోలు రాష్ట్రం సాధించిన స్ఫూర్తితో ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకు పోతున్నారనీ, అందువల్లనే ఈ రోజు రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతున్నదని చెప్పారు. ఎమ్మెల్యే వి.శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధన లక్ష్యంగా ఏర్పడిన టీజీవో రాష్ట్రం సాధించిన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నదని చెప్పారు. టీజీవో అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగుల్లో ఆందోళన ఉందనీ, ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

ఆంధ్రాలో పని చేస్తున్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యో గులను వెంటనే సొంత రాష్ట్రానికి తీసుకు రావాలనీ, 11వ పీఆర్సీని ఏర్పాటు చేసి 2018 జూలై నుంచి కొత్త పీఆర్సీని అమలు చేయాలనీ, కొత్త జిల్లాలలో ఆర్డర్ టు సర్వ్ ప్రాతిపదికన అలాట్ అయిన ఉద్యోగుల ఫైనల్ అలర్ట్‌మెంట్ చేయాలనీ, కొత్త జిల్లా కేం ద్రాలలో హెచ్‌ఆర్‌ఏ 20 శాతం చేయాలని కోరారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని సమస్యలను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీవో నేతలు విష్ణువర్ధన్‌రావు, కృష్ణమూర్తి, రవీందర్‌రావు, మధుసూధన్, వెంకటయ్య, జూపల్లి రాజేందర్, ఎంబి కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

29న మందకృష్ణ కుమార్తె వివాహం!

అప్పటిలోగా బెయిలు వస్తుందో లేదోనని

ఎంఆర్‌పిఎస్ కార్యకర్తల్లో ఆందోళన

సైదాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: మందకృష్ణ కూతురు వివాహం ఈ నెల 29వ తేదీన ఉండడంతో అప్పటిలోగా ఆయనకు బెయిలు వస్తుందో లేదోనని ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మందకృష్ణను పోలీసులు రెండవ సారి అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. జైలుకు వచ్చిన తర్వాత మందకృష్ణ బెయిలు కోసం ప్రయత్నించినప్పటికీ న్యాయస్థానం తిరస్కరణకు గరయింది. దీంతో ఈ నెల 29 లోగా బెయిలు వస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

బాహుబలి మహా మస్తకాభిషేకానికి ఏర్పాట్లు సిద్ధం : కర్ణాటక మంత్రి మంజు

బెంగళూరు,జనవరి 22, (ప్రభాతవార్త) : సమాజంలో శాంతి సౌహార్థలు వెల్లివిరిచి ప్రజలంతా శాంతి కాముకులుగా విలసిల్లితే ఆరోగ్యవంత సమాజం అభివృద్ధి వుతుందన్న శాంతిసందేశాన్ని చాటిచెప్పిన బాహుబలి గోమటేశ్వరుడి మహామస్తకాభిషేకం ఉత్సవాలు వచ్చే ఫిబ్రవరి 17ఉంచి 25వరకు భారీ ఎత్తున హాసన్‌జిల్లా శ్రావణబెళగొళ పర్వతంపై భారీ ఎత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంఛార్జీ మంత్రి పశుసంవర్ధకశాఖ మంత్రి ఎ.మంజు చెప్పారు.ఆయన సోమవారం శ్రావణబెళగొళలో విలేకరుల సమావేశంలో మాటాడారు. క్రీ,శ.981లో హాసన్ ప్రాంతంలో గంగ రాజవంశానికి చెందిన 4వ రాచమల్ల రాజు హయాంలో మంత్రి చావుండరాయ,బాహుబలి విగ్రహాన్ని ప్రతిష్టాపించారు.అప్పటి నుంచి ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి బాహుబలి విగ్రహానికి మహామస్తకాభిషేకం నిర్వహిస్తునట్లు మంత్రి చెప్పారు.గత 2006లో జరిగిన మహా మస్తకాభిషేకాన్ని రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ప్రారంభించారు.ఈసారి ఈఉత్సవాన్ని భారీ ఎత్తున కర్ణాటక ప్రభుత్వం నిర్వహిస్తోంది.ఇందుకోసం 175కోట్ల రూపాయలను విడుదల చేసిందని మంత్రి చెప్పారు. దేశవిదేశాల నుంచి జైనభక్తులు ఈ మహా మస్త కాభిషేకానికి తరలివస్తున్నారని తెలిపారు. రాజస్తాన్,ఉత్తరప్రదేశ్,ఝార్ఖండ్,బీహార్,అస్సోం,ఒరిస్సా మధ్యప్రదేశ్,హరియాణ,ఢిల్లీ దక్షిణాదిలో అన్ని రాష్ట్రాల నుంచి 30లక్షల మందికి పైగా భక్తులు ఈ ఉత్సవాలను తిలకించేందుకు వస్తారని చెప్పారు.వీరికి భోజనవసతులు,రాకపోకలు భద్రత కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.జైనమునులు,జైన మహిళా తపస్వీలు పెద్ద ఎత్తున శ్రావణబెళగొళకు దేశం నలుమూలల నుంచి కాలినడకన నడిచి వస్తున్నారు.ఫిబ్రవరి 7వ తేదీన ఉత్సవాలకు నాంది పలుకుతారు. ఇందుకోసం వింధ్యగిరి పర్వతం కిందిభాగాన పదిరోజుల పాటు ఉత్సవాలు ఎగ్జిబిషన్లు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఉత్సవాల జరిగే అన్ని రోజుల్లో హాసన్‌జిల్లా కేంద్రం నుంచి శ్రావణ బెళ గొళకు 50మినిబస్సులు ప్రయాణీకులను ఉచితంగా ఉత్సవ స్థలానికి తీసుకు నిరానున్నాయి. ఫిబ్రవరి 17 బాహుబలి విగ్రహమూర్తికి కలశాలతో అభిషేకం ప్రారంభిస్తారు.తొలుత 108కలశాలతో మహా మస్తకాభిషేకం ప్రారంభం అవుతుంది.ఈ వేడుకను తిలకించేందుకు విగ్రహం ఉన్న స్థలంలో కొండపైన 5500మంది భక్తులు ప్రముఖులు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూర్చునేందుకు భారీ వేదికను నిర్మించారు.ఇందుకోసం జర్మన్ టెక్నాలజీతో ఇనుప కమానులు నిర్మించారు.ఉత్సవాన్ని భారత రాష్ట్రపతి ప్రారంభించే వీలుంది.రాష్ట్రపతికి అధికృతంగా ఆహ్వానాన్ని పంపినట్లు మంత్రి చెప్పారు.ఈసారి ఉత్సవాలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేందుకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆసక్తి వహించి నిధులు విడుదల చేశారు.భక్తుల కోసం జైనమునుల కోసం 525 ఎకరాల భూమిలో 9టౌన్‌షిప్‌లను నిర్మించారు.భద్రత కోసం 5వేల మంది పోలీసులను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది.బాహుబలి మహామస్తకాభిషేక ఉత్సవాన్ని నేషనల్‌జాగ్రఫి ఛానల్ డాక్యుమెంటరీగా తీయనుంది.ఈ ఉత్సవాన్ని నేరుగా ప్రజలందరూ వీక్షించేందుకు పెద్ద పెద్ద ఎల్ఇడి పరదాలను కొండపైన కొండ దిగువన అమర్చుతామని మంత్రి చెప్పారు.ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు హాసన్‌జిల్లాలో ప్రేక్షణీయ స్థలాలను చూపించేందుకు హెలి టూరిజం ప్రారంభిస్తామని చెప్పారు. బేలూరు, హాళేబీడు, సకలేశపుర ప్రాంతాల్లో గగనమార్గంలో వీక్షించే అవ కాశాన్ని ప్రవాసులకు కల్పిస్తునట్లు చెప్పారు. సమావేశంలో జైనమఠాధిపతి చారుకీర్తి భట్టారక స్వామీజి మాట్లాడుతూ గతం కంటే ప్రపంచానికి ఇపుడు బాహుబలి శాంతి సందేశం చాలా అవసరమని చెప్పారు.ఐక్యరాజ్యసమితి కూడా అణ్వస్త్రాల నిరాయుధీకరణను ప్రతిపాదించి యుద్ధం తగదని ప్రపంచానికి శాంతి కావాలని కోరటం కూడా బాహుబలి సందేశాల ఫలితమని చెప్పారు.ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే బాహుబలి మహా మస్తకాభిషేకాలను నభూతోనభవిష్యత్తుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.తరువాత శ్రావణబెళగొళలో జరిగే అభివృద్ధి పనులను మంత్రి విలేకరులకు వివరించారు.



విలేకరుల సమావేశంలో వివరిస్తున్న జిల్లా ఇంఛార్జీ మంత్రి ఎ.మంజు,శ్రావణబెళగొళ జైనమఠాధిపతి చారుకీర్తి భట్టారక స్వామీజి.



ఢిల్లీలోని ఆదర్శనగర్ మెట్రో రైల్వే స్టేషన్(ఫైల్ ఫోటో)

ఢిల్లీ మెట్రో స్టేషన్‌లో బుల్లెట్ల కలకలం

-మహిళా ప్రయాణికురాలి బ్యాగ్‌లో 20 బుల్లెట్లు

-లైసెన్స్ రివాల్వర్‌వి అని బుకాయింపు

-కుటుంబ సమేతంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

న్యూఢిల్లీ,జనవరి22,ప్రభాతవార్త దేశరాజధాని ఢిల్లీలోని ఆదర్శనగర్ మెట్రో రైల్వే స్టేషన్‌లో ఆదివారం రాత్రి ఒక మహిళా ప్రయాణీకురాలి బ్యాగ్‌లో బులెట్లు కలకలం సృష్టించాయి. సిఐఎస్‌ఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన బ్యాగ్‌ను తనిఖీ నిమిత్తం స్కాన్ చేస్తున్నప్పుడు మొత్తం 20 బుల్లెట్లు బయట పడినాయని చెప్పారు. తన తండ్రి చెందిన రివాల్వర్‌కు లైసెన్స్ ఉందని. 20 బుల్లెటు ఆయనకు చెందినవి అని తెలిపిందనిని పోలీసులు చెప్పారు. అయితే బుల్లెట్లు పట్టుబడిన సమయంలో ఆమె కుటుంబ సమేతంగా ప్రయాణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వెంటనే అందరినీ అదుపులోకి తీసుకున్నట్లు మరింత సమాచారం కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. జనవరి 26న రిపబ్లిక్‌డే వేడుకలు దగ్గర పడుతున్న నేపథ్యంలో దేశరాజధాని ఢిల్లీ అంతటా తనిఖీలు నిర్వహిసున్నారు. ఈ నేపథ్యంలో నేరుగా మెట్రో స్టేషన్‌లో సులువుగా బుల్లెట్లు దొరకటం ఢిల్లీలో సంచలనం సృష్టిస్తోంది.

నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్-ఎఎన్నార్-శోభన్‌బాబు-స్వర్ణపతక బహూకరణ

చిక్కడపల్లి, జనవరి 22 ప్రభాతవార్త: వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సేవాసార్వభౌమ, టిఎస్ఆర్ కాకతీయ లలితకళాపరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరిగపూడి విజయ్‌కుమార్ సారథ్యంలో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు 'ఎన్టీఆర్–ఎఎన్నార్–శోభన్‌బాబు–స్వర్ణపతక బహు కరణ' కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు పూర్వ గవర్నర్ డాక్టర్.కొణిజేటి రోశయ్య హాజరై ఈ పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించగా కార్యక్రమంలో రాజయోగ మెడిటేషన్ సెంటర్ నుంచి బ్రహ్మకుమారి జయశ్రీ, కార్యక్రమంలో ఎస్వీ.ఎలివేటర్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అధినేత గోమాత నవీన్, కేంద్ర హోంమంత్రిత్వశాఖ సభ్యులు(హిందీ అడ్వైజరీ) కె.కోటేశ్వరరావు, ప్రముఖ దర్శకులు రేలంగి నర్సింహారావు, గానసభ అధ్యక్షులు కళావిఎస్.జనార్దనమూర్తి, పారి శ్రామికవేత్త డాక్టర్ అరిగపూడి విజయ్‌కుమార్, శంకరం వేదిక అధినేత యలవర్తి రాజేంద్రప్రసాద్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, సంఘసేవకురాలు, వంశీ అన్నదాన నిధి చైర్మన్ డాక్టర్ కొత్త కృష్ణవేణ, టిఆర్ఎస్ నాయకురాలు విజితారెడ్డి, వంశీ ప్రోగ్రామ్స్ చైర్మన్ ఎం.వి.రాఘవాచార్య, వంశీ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 'పాటకు పట్టాభిషేకం' కార్యక్రమాన్ని గాయనీ గాయకులు డి.ఎ.మిత్ర, గీతాంజలి పద్మశ్రీ, విజయ నగర మాధవ్ తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు ఎస్.బి.సుధాకర్ విజయనగర మాధవ్‌కు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా కొనిజేటి రోశయ్య మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్‌కు బిరుదులు ఎక్కర్లేదని, రాజేంప్రసాద్‌గానే ఎంతో మందికి సుపరిచితులని అన్నారు. నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబుల పేరుతో ఈ అవార్డును తనకు అందించడం సంతోషంగా ఉందన్నారు.



నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు 'ఎన్టీఆర్-ఎఎన్నార్-శోభన్‌బాబు-స్వర్ణపతకాన్ని బహుకరిస్తున్న తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కె.రోశయ్య, చిత్రంలో వంశీ రామరాజు, రేలంగి నర్సింహారావు, అరిగపూడి విజయ్ కుమార్, గోమాత నవీన్ తదితరులున్నారు.

కమీషన్ల కోసమే భోగాపురం టెండరు రద్దు

కృష్ణపట్నం కోసం దుగ్గరాజుపట్నం తాకట్టు

పిపిపి పద్ధతిలో తాగునీటి ప్రాజెక్టులు కమిషన్ల కోసమే

భావన పాడు ప్రాజెక్టుపై రక్షణ శాఖ హెచ్చరికలు బేఖాతర్

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త కమిషన్ల కోసంమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రంగం సంస్థ అయిన ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా దక్కించుకున్న భోగాపురం ఎయిర్‌పోర్టు టెండరును రద్దుచేశారని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్రానికి ముప్పు అని ప్రభుత్వానికి హెచ్చరించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావన్నారు. కమిషన్లు వచ్చే నిర్ణయాలు తీసుకున్నట్లు కనిపిస్తుందన్నారు. విజయ నగరంలో ఏర్పాటు చేయబోయే భోగాపురం ఎయిర్‌పోర్టు టెండర్లు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, జిఎంఆర్‌లు పాల్గొన్నాయన్నారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా 30.2శాతం ప్రభుత్వానికి వాటా ఇస్తామని చెప్పిందని, జిఎంఆర్ 21.6శాతం ఇస్తానని ప్రకటిందన్నారు. 30.2 శాతం ఇస్తామన్న సంస్థకు టెండర్ ఇవ్వాలని, అది ప్రభుత్వ అందుకే ఫండింగ్, సూట్‌కేసులు ఇవ్వరు అందుకే టెండర్ నిర్ణయాన్ని రద్దుచేసిందని మండపడ్డారు. టిడిపి ఎంపి, కేంద్ర మంత్రి అశోకగజపతి రాజు ఆధ్వర్యంలోనే ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థ నడుస్తుందన్నారు. భావనపాడు పోర్టు అదానీ సంస్థకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆదాని పోర్టు, పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ సంబంధించి ఈడి కేసులు ఉన్నాయన్నారు. రక్షణ శాఖ కూడా ఈడి కేసులు ఉన్నాయని చెప్పినా కమిషన్ల కోసమే ఈనిర్ణయం తీసు కున్నారన్నారు.

ఈనెల 12వ తేదిన ప్రధాని నరేంద్రమోడి చంద్రబాబు కలిసి దుగ్గరాజపట్నం ఇవ్వకపోయినా ఫర్వాలేదు, ఎంప్లాయిమెంట్ జోన్ ఇవ్వడం కోరడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దుగ్గరాజపట్నం పోర్టు వస్తే కృష్ణపట్నం పోర్టుకు వ్యాపారం తగ్గుతుందని చంద్రబాబే మాట్లా డుతు న్నారన్నారు. కృష్ణపట్నం పోర్టు దగ్గర నుంచి కమిషన్లు, డబ్బు కాజేయాలని చంద్రబాబు ప్రయతిస్తున్నారన్నారు. పోలవరంలోనూ మళ్లీ కృష్ణపట్నం పోర్టుకు చెందిన కంపెనీ నామినేషన్ పేరుతో పనులు కట్టబెట్టారన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ బిజెపిల నడుమ సోషల్ వార్

- -సోషల్ మీడియాలో వీడియోలతో విమర్శలు
- -బీఫ్ జనతా పార్టీ పేరిట కాంగ్రెస్ పోస్టింగ్
- -ప్రతిగా బిజెపి గుండూరావ్ మిలటరీ హోటల్
- -వైరల్ అవుతున్న రెండు వీడియోలు



బెంగళూరు,జనవరి22,ప్రభాతవార్తకర్ణాటకలో అప్పుడే ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఈ ఏడాది మేలో ప్రస్తుత 14వ అసెంబ్లీ గడువు పూర్తి అవనుండటంతో రాష్ట్రంలో వివిధ రజకీయ పార్టీలు ఎన్నికల హడావిడిలో మునిగిపోయాయి. గత ఏడాది గుజరాత్,హిమాచల్ ఎన్నికల ప్రచారంలోనే బిజెపి కర్ణాటకలో కూడా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి యాత్రలు చేస్తూ దూకుడుని ప్రదర్శించింది. ఇప్పుడు తాజాగా సోషల్‌మీడియా వేదికగా కాంగ్రెస్ బిజెపీల మధ్య ఎన్నికల విమర్శల పర్వం మొదలైంది. దేశంలో ప్రజలు ఏంతినాలో ఏంకట్టుకోవాలో ఏప ప్రదేశాలను సందర్శించాలో బిజెపి నాయకులే నిర్ణయిసారని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని నియంత్రించే దిశగా బిజెపి సాగుతోందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బీఫ్(ఎద్దు మాంసం) విషయంలో బిజెపి నాయకులలో స్పష్టత లేదు. గోవానుండి పారికర్ బీఫ్‌ను దిగుమతి చేసుకుంటాం అంటారు.. ఉత్తరప్రదేశ్‌లో ఆదిత్యనాథ్ ఎగుమతి చేస్తానంటారు...కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిరెన్ రిజిజూ మాత్రం బీఫ్‌ను తింటామని అంటారు..మరికొందరు బిజెపి నాయకులు వ్యాపారం చేస్తామంటారు.. బిజెపిది అంతా హిపోక్రసీ అని కర్ణాటక కాంగ్రెస్ పేరిట సోమవారం సోషల్ మీడియాలో ఫోటోలతో వీడియోలతో బీఫ్ జనతా పార్టీ పేరిట పోస్టింగ్ కనపడింది. దీనికి ప్రతిగా బిజెపి కూడా గుండూరావ్ మిలటరీ హోటల్ పేరిట వీడియోను పోస్టింగ్ చేసింది. ఇందులో పేదలకు అందాల్సిన బియ్యం, హిందువుల రక్తం, దొంగతనం చేసి చంపిన గోమాంసంతో సిద్ధూబీఫ్ బిర్యానీని ఎలా తయారు చేయాలో సిద్ధరామయ్య,పార్టీ అధ్యక్షుడు గుండూరావు, కాంగ్రెస్ ఐటి ఇంఛార్జీ రమ్య చెబుతూ ఉంటారు.వీడియోలో కర్ణాటక సియం సిద్ధరామయ్యను హిందూ ద్వేషిగా చిత్రీకరించారు. ఈ రెండు వీడియోలూ కర్ణాటక అంతటా వైరల్ అయ్యాయి.

తెలంగాణలో పులుల గణన ప్రారంభం

స్వయంగా పాల్గొన్న మంత్రి జోగురామన్న

హైదరాబాద్ : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఏజెన్సీ ప్రాంతంలోని కొలాంగూడ, రాంపూర్ అటవీ బీచ్‌లోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్) ఫారెస్టులో అటవీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న కాలి నడకన ఆరు కి.మీ.లు పర్యటించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పులులు, వన్య జంతువుల గణన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఐదేళ్లకోసారి జరిగే పులులు, వన్య జంతు గణన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చిరుతపులి, ఎలుగుబంటు, నీలుగాయి, కొండ గొర్రెల కాలు ముద్రలను సేకరించారు. అందులో భాగంగా అందుకు చెట్టును పరిశీలించారు. అందుగ చెట్టు బెరడును రకరకాల జంతువులు గోళ్లతో గీకడం, కొరుక్కుని తినడం చేస్తుంటాయి. ఉదయం 6 గంటలకే దట్టమైన అటవీ ప్రాంతానికి చేరుకున్న మంత్రికి జింకల గుంపు ఎదురైంది. మంత్రి కాలి నడకన అటవీ ప్రాంతంలో తిరగడం అటవీ సిబ్బందికి స్ఫూర్తి నింపింది. కాగా, సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో మూడువేల ఫారెస్ట్ బీట్స్‌లో వన్యజంతు గణన ప్రారంభమైంది.

విపక్ష పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చే యోచనలో టీ జాక్

అధికార పార్టీ వ్యతిరేక ఓట్లు చీలకుండా ముందస్తు వ్యూహం

మహా కూటమిగా ఏర్పడే అవకాశం

వామపక్ష పార్టీల చేరికపై సందేహాలు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త : మరో నెల రోజుల్లో తెలంగాణ పొలిటికల్ జేఏసీ పూర్తి స్థాయి రాజకీయ పార్టీగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తో పాటు కలసి వచ్చే ఇతర రాజకీయ పార్టీలతో కలసి మహా కూటమిగా ఏర్పడి వచ్చే ఎన్నికలలో బరిలోకి దిగేందుకు జేఏసీ చైర్మన్ ప్రొ.కోదండరాం వ్యూహ రచన చేస్తున్నారు. ఒక పౌర వేదికకు కొన్ని పరిమితులుంటాయనీ, అంతకు మించి చేయాలంటే రాజకీయ పార్టీగా అవతరించక తప్పదన్న నిర్ణయానికి వచ్చిన కోదండరాం ఆ మేరకే కార్యాచరణను రూపొందిస్తున్నారు. నాయకుడంటే ఎన్నికలలో డబ్బులు వెదజల్లి గెలుస్తాడని ప్రజలలో ఉన్న అభిప్రాయాన్ని మార్చేందుకు ప్రజల మద్దతు సాధించే దిశగా జేఏసీ నేతలు అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కొంత కాలం వేచి చూసి అధికార టీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదనే భావనతో రాజకీయ పార్టీని స్థాపించి ఆ వేదికపై మార్పు కోసం పోరాటం చేయాలన్నది కోదండరాం అభిమతంగా ఉంది. టీఆర్ఎస్ రాజకీయాల పట్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ఉందనీ, దీనికి ప్రత్యా మ్నాయమైన రాజకీయాలు కావాలని ప్రజలు భావిస్తున్నారంటున్న కోదండరాం కాంట్రాక్టర్లు కేంద్రంగా కాకుండా ప్రజలు కేంద్రంగా ఉండాలనే బలమైన అభిప్రాయంతో ప్రజలలోకి వెళ్లనున్నట్లు సమాచారం.

ముందుగా ఏదైనా పార్టీలో జేఏసీని విలీనం చేయాలని భావించినప్పటికీ ఆ పార్టీల వ్యవహార శైలి ఆమోదయోగ్యంగా ఉండదనే ఉద్దేశ్యంతో ఇతర పార్టీలలో చేరలేమనే అభిప్రాయానికి వచ్చి నట్లు తెలిసింది. ఈ కారణంగా ఒక రాజకీయ పార్టీ పెట్టి భావసారూప్యత కలిగిన మిగతా రాజకీయ పక్షాలను ఒక తాటి మీదికి తీసుకొచ్చి ఒక వేదికగా రాజకీయాల్లో మార్పు కోసం ప్రయత్నం చేయడమనేది మార్గంగా ఆయన భావిస్తున్నారు. కాంట్రాక్టర్లు, ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించడం ప్రధాన లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, కేవలం ఆ పార్టీ నేతల కోసమే ప్రాజెక్టులు డిజైన్ చేయడం, బడ్జెట్లో కేటాయింపులు చేయడం, వారి ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ కేం ద్రంగా పథకాలను తయారు చేయడం ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధి నమూనా లక్షణంగా కోదండరాం పేర్కొంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా మారిందనీ, ప్రజలు కేంద్రంగా ఉండే అభివృద్ధి నమూనాను రూపొందించుకోవాలనీ, ఇందుకు బతుకుదెరువు కల్పన అనేది ప్రధాన అంశంగా ఉండాలని భావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ హేతుబద్ధంగా జరగాలని ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ప్రత్యేకంగా యూపీపీఎస్సీ తరహాలో ఒక కేలండర్‌ను ప్రకటించి ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేయాలని కోదండరాం డిమాండ్ చేస్తున్నారు. అధికార టీఆర్ఎస్‌పై ప్రజలలో ఉన్న వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు రాజకీయ పార్టీని స్థాపించినప్పటికీ దానిని కాంగ్రెస్ ఇతర కలసి వచ్చే పార్టీలతో కలసి మహా కూటమిగా ఏర్పాటు చేసే ఆలోచన కోదండరాం చేస్తున్నట్టు సమాచారం.

అయితే, ఈ కూట మిలో వామపక్ష పార్టీలు చేరతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వామపక్ష పార్టీలు ఇటీవలి కాలంలో సొంతంగానే ఉద్యమాలను నిర్వహిస్తున్నాయి. కోదండరాం నిర్వహించిన ధర్నా చౌక్ పరిరక్షణ ఉద్యమం, కొలువుల కొట్లాట అంశంపై వామపక్ష పార్టీలు జేఏసీతో కలసి పనిచేసినప్పటికీ దానిని ప్రత్యేకంగా రాజకీయ పార్టీని స్థాపిస్తే ఎంత వరకు కలసి వస్తుందనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

నగరంలో మరో గంజాయి ముఠా అరెస్టు

21.5కేజిల గంజాయి,సెల్‌ఫోన్ స్వాధీనం

హైదరాబాద్,జనవరి 22, ప్రభాతవార్త:నగరంలో గంజాయి సరఫరా దారులు ఎందరు పట్టుబడ్డ, జైలుకు వెళ్లొచ్చిన వారిలో మార్పు రావడం లేదు, తాజాగా నగరంలో మరో గంజాయి ముఠా పట్టుబడింది. వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 21కేజీల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నారు.

వెస్ట్‌జోన్ టాస్క్‌పోర్స్ చీఫ్ రాధాకిషన్‌రావు కథనం ప్రకారం, నగరంలో నివసించే మనిపాల్‌సింగ్, రాజ్‌కుమారి, షీల బాయి, రాజ్ కుమార్ మిత్రులు, కాగా వీరిలో షీలా బాయిని ఎక్సైయిజ్ పోలీసులు దూల్‌పేట ఎక్సై యిజ్ పోలీసులు అరెస్టు చేశారు. కాగా నాలుగు నెలల క్రింద మంగళ్‌హాట్ పోలీసులు గంజాయి కేసులో అరెస్టు చేశారు. 15రోజుల క్రితం ఆమె జైలునండి విడుదలైన తరువాత రాజ్‌కుమారిని అడిగి గంజాయి అమ్మడం ద్వారా భారీ మొత్తంలో సంపాదంచవచ్చని రాజకుమారికి చెప్పడంతో ఆమె మహిపాల్ సింగ్ అతని బందువు మరోకరితో కలిసి గంజాయిని తక్కువ ధరకు కొని అమ్మడం ద్వారా భారీగా సంపాదించుకోవచ్చని తెలుసుకోని, ప్లాన్ ప్రకారం మంగళహాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాల నగర్‌లో అమ్ముతుండగా టాస్కపోర్స్ పోలీసులు వారిని అదపులోకి తీసుకున్నారు. వీరు గంజాయిని విశాఖపట్నం, వరంగల్‌నుండి నగరానికి గంజా యిని నగరానికి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. తదుపరి విచారణ కొసం మంగళ్‌హాట్ పోలీసులకు అప్పగించనున్నారు.

15 నియోజకవర్గాల్లో...38,06,819ఓటర్లు

15 నియోజకవర్గాలలో 2016తో పోలిస్తే 2018 తగ్గిన ఓటర్లసంఖ్య 232819

సంవత్సరం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	థర్డ్ జెండర్	మొత్తం
09.09.2016	3879	2135558	1903493	587	4039638
20.01.2018	3761	1992120	1814063	630	3806819

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ఓటర్ల సంఖ్యను అధికారికంగా ప్రకటించారు. 2016 ఓటర్లతో సంఖ్యతో పోలిస్తే 2.32లక్షల మంది ఓటర్లు తగ్గారు.

ఇప్పటికే ఓట ర్లను తగ్గారని పార్టీలు గగ్గోలు పెడుతున్న సంగతి తెలిసింది. ఈ నేపథ్యంలో 15 నియో జకవర్గాల పరిధిలో ఏకంగా 2.32లక్షల ఓటర్లు తగ్గడం చర్చనీయాంశంగా మారింది. 09.09. 2016న ప్రకటించిన ఎలక్ట్రోల్ లిస్టులో 40396 38 మంది ఓటర్లు ఉండా ప్రస్తుతం ఆసంఖ్య 38,06,819కి చేరింది. అంటే సరాసరిగా 2,32,819 మంది ఓటర్లు తగ్గారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 15 నియోజకవర్గ ప్రాంతాలలో ఓటర్ల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. 15 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 38,06,819 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 19,92,120 మంది, మహిళలు 18,14,063 ఉన్నారు. ఇక ఇతరులు 630 మంది ఉన్నారు. కాగా ఫాం 6,7,8,8ఎ కింద 4,62,191 క్లెయిము, అబ్జెక్టీవ్‌లు అందగా, అందులో 4,36,940 దరఖాస్తులను పరిశీలించగా, 25251 దరఖాస్తులను తిరస్కరించారు. అదేవిధంగా 1437 పోలింగ్ కేంద్రాలలో గత యేడాది 17,24 తేదిలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. 10,16,963 ఆస్తులకు సంబంధించి యజమానులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఈఆర్ఓలు 100శాతం ఇంటింటికి తిరిగి పరిశీలించారన్నారు. 7,73,425 ఓటర్లు తొలగించారంటూ పార్టీల నాయకులు ఇచ్చిన వాటిని పరిశీలించగా వీటిలో 2,07,109 ఓటర్లను పునరుద్ధరణ చేయగా, 5,82,420 తొలగించారు.

డెయిరీ కార్పొరేషన్‌లో 110 పోస్టుల భర్తీ

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్తతెలంగాణ డెయిర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో 110 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పోస్టులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సెక్రెటరీ ఎన్. శివశంకర్ తెలిపారు.

ప్రభుత్వాలకు ప్రజల ప్రాణాలంటే లెక్కేలేదు : సుప్రీం



- -ప్రజల ప్రాణాలకు ప్రభుత్వాలు విలువ ఇవ్వటంలేదు
- -ఢిల్లీలో కమర్షియల్ కాప్లెక్సుల అనుమతి తీరుపై ఆగ్రహం
- -ఢిల్లీ,ముంబాయిలలో ప్రభుత్వాలకు ప్రజలంటే చిన్నచూపు

న్యూఢిల్లీ,జనవరి22,ప్రభాతవార్త ప్రభుత్వాలకు ప్రజల ప్రాణాలంటే లెక్కలేదని,అసలు విలువ ఇవ్వరనీ నిబంధనలను అతిక్రమించి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే వ్యాపారులను పరి శ్రమలను చూసీ చూడనట్లు ఉంటారని సోమవారం సుప్రీంకోర్టు కేంద్ర,ఢిల్లీ ప్రభుత్వ అధికారులపై మండి పడింది.

ఢిల్లీలో అక్రమంగా వెలసిన కమర్షియల్ కాప్లెక్సులను మూసివేసేందుకు మోనిటరింగ్ కమిటీని నియమించాలని గతంలో సుప్రీం ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు దీపక్ గుప్తా,మదన్ బి లోకుర్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పునర్విచారణ చేస్తూ ఢిల్లీలో ముంబాయిలో ప్రజల ప్రాణాలకు ప్రభుత్వాలు విలువ ఇవ్వటంలేదని మండి పడింది. రెసిడెన్షియల్ ఏరియాలో ఫ్యాక్టరీలకు ఏలా అనుమతిస్తారని ప్రభుత్వ తరపున న్యాయవాదులను నిలదీసింది.

ఇటీవల ఢిల్లీలో జరిగిన బాణాసంచా ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదంను ప్రస్తావిస్తూ .. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలపై దృష్టి పెట్టటంలేదని వ్యాఖ్యానించింది. వ్యాపర సంస్థలకు పరిశ్రమలకు భూములను కేటాయించే ముందు నిబంధనలను కఠినంగా పరిశీలించాలని.. అలా జరగటంలేదని ధర్మాసనం ఆగ్రహాన్ని వెలుబుచ్చింది.

ప్రభుత్వ న్యాయవాదులు స్పందిస్తూ...ఇప్పటికే ఢిల్లీలో జనావాసాలలో అక్రమంగా వెలసి ప్రమాదరకరంగా ఉన్న ఫ్యాక్టరీలను మూసివేసినట్లు కొంత సమాచారాన్ని ధర్మాసనం ముందు ఉంచారు. అయితే లేబర్ చట్టాల పరిధిలో కఠినంగా వ్యవ హరించారా లేదా అన్నది విచారిస్తేనే తెలస్తుందని సమాచారంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. జనవరి 30లోగా కొత్త నివేదకను కోర్టుకు సమ ర్పించమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఆదేశించింది.

మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలుపర్చాలి

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కె.శ్రీవాణి



సోమవారం విశాఖలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కె.శ్రీవాణి

అల్లిపురం (విశాఖపట్నం), జనవరి 22, ప్రభాతవార్త: పనిచేసే స్థలాల్లో మహిళలకు భద్రత రక్షణ కల్పించేందుకు మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013ను పటిష్టంగా అమలు పర్చాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కమిషనర్ సభ్యురాలు కె.శ్రీవాణి తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ చట్టం అమలు అవశ్యతను వివరించారు. ప్రతి మనిషికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం సమానత్వ హక్కులను ప్రాథమిక హక్కులుగా భారత రాజ్యాంగం ప్రసాదించిందన్నారు. ఈ హక్కులను ప్రాథమిక హక్కులుగా భారత రాజ్యాంగం ప్రసాదించిందన్నారు. ఈ హక్కులను పూర్తిస్థాయిలో మహిళా ఉద్యోగుల వినియోగించుకోవడంలో పలు సామాజిక సమస్యలు, రుగ్మతలు తెలెత్తుతున్నాయన్నారు. ఫలితంగా సమాజంలో మహిళలపై లైంగిక వేధింపు రోజు రోజుకి పెరిగిపోతున్నాయన్నారు. ప్రత్యేకించి ఐటి రంగంలో ఇటువంటి వేధింపులు మరీ ఎక్కువగా ఉన్నాయన్నారు. లైంగిక వేధింపుల చట్టం పటిష్టంగా అమలు పర్చకపోవడమే ఇందుకు కారణమన్నారు. ఈ చట్టం ప్రకారం కనీసం పదిమంది మహిళా ఉద్యోగులు పనిచేసే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల సంఘాలను లిఖిత పూర్వకంగా ఏర్పాటుచేసి ఈ సంఘం ప్రాధాన్యతను మహిళా ఉద్యోగులు అందరికీ వివరించాల్సి ఉందన్నారు. ఎంతో మంచి అనుభవంగల మహిళా ప్రయాజనాలకు పాటు పడే ఇద్దరు మహిళా ఉద్యోగులను, ఒక మహిళా సోషల్ వర్కర్‌ను ఈ కమిటీ సభ్యులుగా నియమించాల్సి ఉంటుందన్నారు. పది మంది కంటే తక్కువ మహిళా ఉద్యోగులు పనిచేసే స్థలాల్లోని మహిళా ఉద్యోగులు వారి ఫిర్యాదులను స్థానిక ఫిర్యాదుల సంఘానికి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ లేదా ఆయనచే నియమించిన వారి అధ్యక్షతన ఈ స్థానిక ఫిర్యాదుల సంఘం పనిచేస్తుందన్నారు. మహిళా ఉద్యోగుల నుంచి ఇటువంటి ఫిర్యాదులు అందిన వెంటనే ఈ కమిటీలు విచారణ జరిపి భాధ్యులైన వారిపై తగుచర్యలు తీసుకొంటాయన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు ఈ సంఘాలను ఏర్పాటుచేసి మహిళలా ఉద్యోగులు స్వేచ్ఛా, స్వాంతంత్ర్యాలతో తమ విధులను సక్రమంగా నిర్వర్తించే అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యురాలు సి.ఉమాదేవి, డొమెస్టిక్ వైలెన్సు కౌన్సెల్లర్ జ్యోతిలత, ఒన్ స్టాప్ సెంటర్ ఎడ్మినిస్ట్రేటర్ పద్మావతి, జిల్లా చైల్డు ప్రొటెక్షన్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యమం ఉధృతం



సోమవారం కడపలో ఉక్కు దీక్షలకు మద్దతునిస్తున్న వై.ఎస్.వివేకానందరెడ్డి

కడప, జనవరి 22, ప్రభాతవార్త: రాయలసీమ ప్రాంతం అంటేనే కరవుకు నిలయం. సీమవాసులు త్యాగానికి, సహనానికి కట్టుబడి ఉంటారు. మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం విభజన సమయంలో రాజధానిగా కర్నూలు ఏర్పడిన విషయం తెలిసిందే. తెలుగు ప్రజల సౌకర్యాల కోసం రాజధానినే త్యాగం చేసిన ప్రాంతం రాయలసీమ. నేడు ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాయలసీమ ప్రజలు రాయలసీమకు ప్రత్యేక హోదా ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. కేంద్ర ప్రభుత్వం రాయలసీమలో భారీ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో హామీని పొందపరచారు. రాయలసీమ ప్రాంతం నేడు కరవుకు నిలయంగా మారి, ఇక్కడి ప్రజలు పొట్టచేతబట్టుకుని వలస పోతున్నారు. గల్ఫ్ దేశాలలో రాయలసీమ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అక్కడి జైల్లో మగ్గుతున్నారు. ఇక్కడ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక చదువుకున్న వారికి ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాల్లో కూలీలుగా మిగిలిపోతున్నారు. రాయలసీమలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది ఉపాధి దొరుకుందని నిరుద్యోగులు ఆశపడ్డారు. కాని నేతలు హామీలు ఇవ్వడమే తప్ప ఆచరణలో విఫలమవుతున్నారు. రాష్ట్ర విభజన సమయంలో కడపజిల్లాలో భారీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్రం విడిపోయి నాలుగేళ్ల గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పరిశ్రమపై ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేశారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు మాత్రం త్వరలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు అడుగులు పడుతున్నాయని ప్రకటనలు గుప్పించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో పర్యటనలో భాగంగా త్వరలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటవుతుందని బహిరంగ సభలో ప్రకటనలు చేశారు. తన కుమారుడు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి లోకేష్ బద్వేలులో పర్యటించిన సమయంలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు సన్నాహాలు ప్రారంభమయ్యాయని త్వరలోనే ఉక్కు పరిశ్రమ స్థాపనపై శుభవార్త ఉంటుందని తెలిపారు. సాక్షాత్తు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాయలసీమ ప్రజల ఉక్కు పరిశ్రమ సంకల్పం నెరవేరబోతుందని తెలిపారు. నాలుగేళ్లు కావస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలతోనే కాలం వెల్లబుచ్చుతున్నారు. కడప ఉక్కు - రాయలసీమ హక్కు అన్న నినాదంతో కడప జిల్లా వ్యాప్తంగా ఉక్కు పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, వైకాపా, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దీక్షలు, ధర్నాలు చేపడుతూనే ఉన్నారు. అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఉక్కు ఉద్యమాలను ఉధృతం చేయడానికి కార్యచరణ చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు 200 రోజులకు చేరుకున్నాయ. 200 రోజులుగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, విద్యార్థి సంఘాలు, కులసంఘాలు, మహిళా సంఘాలు దీక్షలు కొనసాగిస్తున్నా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుకాని, అధికారులుకాని స్పందించలేదు. ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర సిపిఎం నాయకుడు సీతారాం ఏచూరి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ సంఘాల నేతలు భారీ సంఖ్యలో తరలిరావడం జరిగింది. సిపిఐ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

మేడారం జాతరకు సిద్ధమవుతున్న గిరిజనం

అమ్మవార్ల సత్వర దర్శనానికి భారీ ఘాట్ నిర్మాణం

భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగుండా ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

4500 బస్సులు నడపనున్న ఆర్టీసీ, 10 వేల మంది పోలీసులతో బందోబస్తు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: వన దేవతలైన సమ్మక్క-సారక్క జాతరకు గిరిజనం సిద్ధమవుతున్నారు. శతాబ్దాలుగా కోట్లాది మంది ఆదివాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో సమ్మక్క-సారక్క జాతరను పూజించడం తెలిసిందే. రోజురోజుకు అణగారి పోతున్న ఆదివాసి సంస్కృతిని పరిరక్షించడానికి రూపొందించిన విధానంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నాలుగు రోజుల పాటు సమారోహాన్ని నిర్వహిస్తోంది. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 4 వరకు వరంగల్ జిల్లా ఏటూరు నాగారంలో ఈ ఉత్సవం జరుగనుంది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున సహకారం లభిస్తున్నందున రాష్ట్ర జాతరగా ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాకుండా ఈ జాతరను జాతీయ జాతరగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో భాగంగా ఏటా చెట్లను, అడవులను పూజించే సంప్రదాయాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఐదు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఆదివాసీలు మహా జాతరకు ఎడ్లబండ్లపై తమ కుటుంబం, పిల్లాపాపలతో సహా తరలివస్తారు. ఐదు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న వన సంపదను కాపాడుకోవాలన్న దీక్షతో వారు ఏటా ఈ జాతర సందర్భంగా పెద్ద క్రతువును నిర్వహిస్తారు. ములుగు-ఏటూరునాగారం జాతీయ రహదారి పొడుగునా మహా ఉత్సవ వాతావరణం సమకూరనున్నది. ఈ జాతరలో మహిళలు, పిల్లలు రంగురంగుల సంప్రదాయ దుస్తులతో, వేషధారణతో వచ్చి ఎంతో సంబరంతో ఈ జాతరలో పాల్గొంటారు. ఆదివాసులు తమకు నచ్చినన్ని రోజులు ఇక్కడే గడుపుతూ ఎన్నడూ కలవని బంధుమిత్రులను కూడా కలుసుకుంటారు. అమ్మవారికి నైవేద్యంగా బలిచ్చిన కోళ్లు, మేకలు, అక్కడక్కడ మహిషాల మాంసాన్ని ఆరగిస్తూ సాకపోసిన ఇప్పపూరు సారాయిని సేవిస్తూ మహా ఆనందంగా ఆదివాసులు గడుపుతారు. ఈ జాతరను అమ్మవారి దర్శనం కోసం, మొక్కులు చెల్లించుకోవడానికి కాకుండా ఇతర సామాజిక సంబంధాలను కూడా బలోపేతం చేసుకుంటారు. ఈడొచ్చిన పిల్లలకు సంబంధాలను కూడా ఖాయం చేసుకుంటారు. కరువు, కాటకాల గురించి నిత్యం తాము ఎదుర్కొనే తాము ఎదుర్కునే క్రూరమృగాల దాడులు, భూతగాదాలు, తమ ఆవాసాలు, గూడేలకు సంబంధించిన పంచాయతీలను కూడా తెంపుకుంటారు. ఇందుకోసం కుల పెద్దలతో సంప్రది స్తారు. సంబంధిత అధికారులను కలుసుకుంటారు. ఈ జాతర మరో ముఖ్యమైన లక్షణమేమిటంటే ఆదివాసులను మైదాన ప్రాంత ప్రజలతో మమేకం చేస్తుంది. ఈ జాతర వల్ల మైదాన ప్రాంతాల నుంచి కార్లలో, సెల్‌ఫోన్లతో వచ్చే భక్తులను కలుసుకునే సందర్భమిది. కాగా, ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసుల సంక్షేమం కోసం విస్తృత చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మేడారంలో మ్యూజియం ఏర్పాటు కానుంది. రోజువారీగా ఆదివాసి నృత్యం, సంగీతం వంటి కళలను ప్రదర్శించడానికి భారీ వేదికను నిర్మించనున్నారు. ఇందులో థింసా, గుస్సాడి తదితర నృత్యాలను ప్రదర్శిస్తారు. ఆదివాసుల సంప్రదాయ ఆయుధాలైన విల్లంబులు, గొడ్డండ్లతో పాటు హస్తకళలకు సంబంధించిన 12 పరికరాలను ప్రదర్శనలో పెడతారు. జాతరపై సామాజిక ప్రసార మాధ్యమాలైన ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఆదివాసీల జీవనశైలికి సంబంధించిన సంప్రదాయాలు, ఆచారాలకు సంబంధించి విస్తృత ప్రచారం కల్పిస్తారు. టూరిజం శాఖ తరఫున ఆదివాసి ఆహార విక్రయశాలలను ఏర్పాటు చేస్తారు. వీటిలో పర్యావరణానికి అనుకూలమైన శాఖాహార, మాంసాహారానికి సంబంధించిన వాటితో పాటు కూరగాయలు, వనమూలికలు, పండ్లు, ఇతర అటవీ ఉత్పత్తులు ఉంటాయి. ఈ జాతరను మొత్తం రికార్డు చేసి భద్రపరచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జాతరలో భాగంగా ఆదివాసీలకు సంబంధించిన నృత్యాలు, గేయాలు, సంగీతం వంటి అన్ని కళారూపాలను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించింది.

హోదాకోసం ఉద్యమం: అఖిలపక్ష నేతల హెచ్చరిక

ఎంపిలు రాజీనామా చేయాలని డిమాండ్

మా ఎంపిలు రాజీనామాకు సిద్ధం: మల్లాది విష్ణు



సోమవారం విజయవాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పి.మధు

విజయవాడ సిటి, జనవరి 22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనకోసం మరోమారు ఉద్యమం ప్రారంభమైంది. సోమవారం ఈ మేరకు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక హోదా, విభజనహామీల సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్, సిపిఐ రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు, ఆప్ నాయకులు, వైసిపి నుండి మల్లాది విష్ణు తదితరులు పాల్గొని ప్రత్యేకహోదా, రాష్ట్ర విభజన హామీలపై విమర్శల బాణాలను ఎక్కుపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేశామని బిజెపి నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని, బిజెపి మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ విషయమై వారిని వెంటనే నిలదీయడం లేదని ఆరోపించారు. ఏపిని ఆదుకుంటామని పలుమార్లు హామీ ఇచ్చిన బిజెపి చిత్తశుద్ది పోలవరం ప్రాజెక్టు విషయంలో బట్టబయలైందని, దీనిపై అన్ని పార్టీలు ఏకమైనప్పటికి తెలుగుదేశం మాత్రం నోరువిప్పడంలేదని దుయ్యబట్టారు. ఏపి, తెలంగాణాల్లో రైల్వే అభివృద్ధికి కేంద్రం రు.5వేలకోట్లు ఇచ్చింది. మధ్య ప్రదేశ్‌కు రు.38వేల కోట్లిచ్చారు. దీన్ని బట్టి తెలుగు ప్రజలకు బిజెపి చేస్తున్న మోసం అర్ధమైపోయిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణం స్పందించి అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రంపై వత్తిడి తెస్తే కానీ విభజన హామీలు నెరవేరవని స్పష్టం చేశారు. ఇదేరీతిలో కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తుంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. ఏపి ఎంపిలందరు ఏకమై కేంద్రంపై ఒత్తిడి తెస్తేనే హామీలు అమలవుతాయని వివరించారు. లేకుంటే మోడీ ఇంటి ముందు ధర్నా చేసి తెలుగువారి సత్తా ఏమిటో చూపిస్తారన్నారు. ప్రత్యేకహోదా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళబోతున్నామని ఆయన వివరించారు. మార్చి నెల నుండి ఏపిలో ప్రత్యేక హోదాపై ఉద్యమ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

కేంద్రం దిగిరావాలంటే రాజీనామాలే శరణ్యం: మాపార్టీ ఎంపిలు రాజీనామాకు సిద్ధం: వైసిపి నేత మల్లాది విష్ణు మాట్లాడుతూ వైసిపి పార్టీ ఎంపిలంతా ప్రత్యేక హోదా ఇవ్వకుంటే రాజీనామాకు సిద్ధంగా వున్నారని, కానీ తెలుగుదేశం ఎంపిలు కలిసివస్తే అందరం కలిసి రాజీనామాలు చేద్దామని, దీంతో కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి వస్తుందని స్పష్టం చేశారు. ఒకపక్క బిజెపి నాయకులు రాష్ట్రానికి వచ్చి ఏపికి అన్ని రకాలుగా సహాయం చేశామని, వేలకోట్లు ఇచ్చామని ప్రకటనలు చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి వారు వెళ్ళిపోయేదాకా మౌనంగా వుంటున్నారని, తరువాత స్పందించి రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో వుందని వ్యాఖ్యానిస్తారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలుగు ప్రజలందరిని ప్రత్యేక హోదాపై దగా చేసిందని కానీ ఈ విషయంలో చంద్రబాబు మౌనముద్ర ఎందుకు పాటిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ప్రత్యేకహోదాపై తమతో కలిసివస్తే హోదా సాధించుకోవచ్చునా న్నరు. హోదా వస్తేకాని ఏపి ప్రజల కష్టాలు తీరవన్నారు. ప్రత్యేకహోదాపై మార్చినెలలో ఉద్యమించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని హెచ్చరించారు.

ధాన్యం సేకరణపై దృష్టి పెట్టాలి

ప్రతి రైతుకు మద్దతు ధర లభించేలా చూడాలి

టెలికాన్ఫరెన్స్‌లో సిఎస్ దినేష్‌కుమార్

అమరావతి, జనవరి22 ప్రభాతవార్త: ప్రతి రైతుకు మద్ధతు ధర లభించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. దావోస్ పర్యటనఖు వెళ్తూ కూడా ధాన్యం సేకరణపై ముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాలు అనుగుణంగా ధాన్యం సేకరణ కేంద్రాలపై జిల్లాల కలెక్టర్ల నిశితంగా దృష్టిపెట్లాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ధాన్యం సేకరణపై మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చిన విషయం ప్రస్తావించారు. కృష్ణాజిల్లాలో జరుగుతున్న ధాన్యం సేకరణ వివరాలు అడిగి తెలుసుకన్నారు. సోమవారం సీఎస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు ప్రయోజనం కలిగించేందుకు ధాన్యం సేకరణ కేంద్రాలు పెట్టామంటూ, వాటిని రైజ్ మిల్లర్లు, దళారులు దుర్వినియోగం చేయకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాల యంత్రాంగంపైనే ఉందని అన్నారు. రీ సైక్లింగ్ బియ్యం ధాన్యం సేకరణ కేంద్రాలకు తెచ్చేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేషన్ బియ్యం రైస్ మిల్లులలో రీ సైక్లింగ్ చేసేవారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆయా రైస్ మిల్లులలో గత రెండు నెలల విద్యుత్ వినియోగం లెక్కలు తీయడం ద్వారా ధాన్యం రీ సైక్లింగ్‌కు అడ్డుకట్ట వేయాలన్నారు.

ఆకట్టుకున్న అమ్మకు వందన రూపం

నక్కపల్లి, (విశాఖ జిల్లా) జనవరి 22, (ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చినదొడ్డిగల్లు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థినులు అమ్మకు వందనం కార్యక్రమంలో అమ్మ ఆకారంలో వారు ప్రదరి శ్శంచిన రూపం పెద్దఎత్తున కార్యక్రమానికి వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులను అభినందించారు. ఆ రూపం ఎదుట నిల్చొని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.



అమ్మ పదం ఆకారంలో విద్యార్థులు



సోమవారం స్యూర్యాపేటజిల్లాపోలీస్ కార్యాలయ నమూనాను పరిశీలిస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డి

పోలీసులు ప్రజలకు దగ్గరైతేనే మంచి ఫలితాలు

- నేరాలకు పాల్పడే వారి ఆలోచనలో మార్పు తెచ్చేలా పోలీస్ విధానాలు

- ఫ్రెండ్లీ, సిటీజన్ పోలిసింగ్ ద్వారా ప్రజలతో మమేకం కావాలి

- డిపిఒ భవన నిర్మాణ పనులు పరిశీలించిన డిజిపి మహేందర్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త: సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు కార్యాలయం నూతన భవన నిర్మాణ ప్రదేశాన్ని, నమూనాను డిజిపి మహేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్, ఎస్పీ ప్రకాష్ జాదవ్‌లు పుష్పగుచ్చాలు ఇచ్చి సాదర స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయం నమూనా చిత్రం, మాస్టర్ ప్లాన్లను జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరాలకు పాల ్పడే వారి ఆలోచనలో మార్పు తెచ్చేలా పీపుల్స్ ఫ్రెండ్లీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసు విధానాలను మన రాష్ట్రంలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజల మనోభావాలకు అనుగుణంగా, నమ్మకంగా, పారదర్శకంగా, బాధ్యతతో నాణ్యమైన పోలీసు సేవాలను అందించాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు రావాలంటే భయపడొద్దని, పోలీసులను స్నేహితుల్లాగా భావించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల సే ్నహపూర్వకంగా మెలగాలన్నారు, పోలీసు పట్ల ప్రజలకు గౌరవభావం పెరిగేలా పనిచేయాలన్నారు. పోలీస్ వ్యవస్థ ప్రజలకు దగ్గరైన ప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పోలిసింగ్‌ను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానంగా పని చేస్తుందని, 2018లో టెక్నికల్ పోలిసింగ్ వైపు దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.ఆధునాతన టెక్నాలజీని ఉపయోగించుకునేలా సిబ్బందికి శిక్షణతో పాటు నైపుణ్యాలాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని సదుపాయాలతో కూడిన నూతన పోలీస్ కార్యాలయం జిల్లా ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ ఐజీపీ స్టీఫెన్ రవీంద్ర, ఏఎస్ ్ప ఇస్మాయిల్, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, పోలీస్ హౌజింగ్ బోర్డు డీఈ విఠల్, ఏఈ బాలరాజు, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి క్షమాభిక్ష లేనట్లేనా ?

- 61 మంది ఖైదీలలో విడుదలకు 25 మంది అర్హులు

- మహిళా, బాలికల, రేప్ సెక్షన్లతో ఇతరుల విడుదలకు అడ్డంకి

ప్రభాతవార్త / అనంతపురం

గణతంత్ర దినోత్సవం రోజున క్షమాభిక్ష లభిస్తుందని గంపెడాశలతో ఉన్న ఖైదీల ఆశలు నీరుకారి పోయాయి. విడుదలకు సంబంధించి ప్రభుత్వం నుండి జాబితా తయారుచేయమని ఎటువంటి ఆదేశాలు రాలేదని సంబంధిత జైలు అధికారులు స్పష్టం చేస్తున్నారు. కాగా జైళ్ల శాఖ ఐజి మాత్రం 2016లో జారీ అయిన జిఓకు సంబంధించి ప్రస్తుతం విడుదల అయ్యే ఖైదీల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైలు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా అనంతపురం ఆరుబయలు కారాగారంలో 25 మంది విడుదలకు సిద్దంగా ఉన్నట్లు ఐజి కార్యాలయానికి నివేదికలు పంపారు. దీంతో వారు తమకు ఏదో ఒక రోజు విముక్తి కలుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. వివరాల్లోకి వెళితే..జైలులో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు 61 మంది వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తూ, వారి ప్రవర్తన బాగుందని గుర్తించిన వారిని మాత్రమే ఈ ఓపెన్ ఎయిర్ జైళ్లలోకి తీసుకొంటారు. విడుదలకు సంబంధించి ఇప్పటివరకూ ప్రభుత్వం ఆ దశలో ఆలోచించకపోవడంతో వారి ఆశలపై నీళ్ల చల్లినట్లైంది. కాగా ఐజి ఆదేశాలతో విడుదలకు అర్హులైన వారి జాబితాను తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు ఇన్‌చార్జ్ సూపరెండెంట్ నాగేంద్రరెడ్డి తెలిపారు. జాబితా తయారు చేయమనడంతో త్వరలో తమకు జైలు నుండి మోక్షం లభించవచ్చనే ఆశ కొంతమంది ఖైదీల్లో కన్పిస్తోంది. తమ సంసారాలు ఈ శిక్షలతో నాశనం అయ్యాయని, విడుదల అయితే భార్య,పిల్లల అభ్యున్నతికి తమ వంతు తోర్పాటు అందించాలనే ఆశతో జీవనం సాగిస్తున్నామన్నారు . ఎప్పుడో తప్పు చేసిన వారికి వివిధ సెక్షన్ల పేరుతో విడుదలకు ఏమాత్రం అర్హత లేకుండా చేయడంపై ఖైదీలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారు కూడా మిగిలిన తమ తోటివారికి సెక్షన్ల పేరుతో విడుదల అయ్యే అవకాశాలు లేకుండా చేయడం మంచిదికాదని వార్తకు తెలిపారు. నంద్యాలకు చెందిన శివనాగిరెడ్డి 18 సంవత్సరాలుగా శిక్ష అనుభవిస్తున్నారని, న్యాయం దృష్టిలో కిరాతకుడిగా ముద్ర పడిన ఆయన తమ పట్ల చూపిస్తున్న ఆదరణ మరువలేనిదన్నారు. అతనికి కూడా సెక్షన్లు ఇబ్బందులు కలగడంతో ఏళ్ల తరబడి శిక్ష అనుభవిస్తున్నారని వారు వాపోయారు. మహిళలు, చిన్నారులను కిరాతకంగా హత్య చేసిన వారికి, మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన వారు క్షమాభిక్ష ద్వారా విడుదలకు అర్హులు కారు. కాగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేయడానికి సెక్షన్లు అడ్డురావడం విచారకరమని తోటి ఖైదీలు వాపోతున్నారు. రెడ్డిపల్లి ఆరుబయలు కారాగారంలో వార్త వెళ్లి విచారించగా, బాలిరెడ్డి అనే ఖైదీ మాట్లాడుతూ రాజకీయ ప్రోద్భలంతో ఏడు సంవత్సరాల క్రితం కేసుల్లో ఇరికించారని, ఖూనీ కేసు కావడంతో యవజ్జీవకారాగార శిక్ష పడిందన్నారు. జైలు అధికారులు ఎంతో ప్రేమగా చూసుకొంటున్నారన్నారు. అయితే రెమిషన్ విషయంలో తన విడుదలకు అడ్డంకి అవుతుందని ఆయన తెలిపారు. తన తోటివారిని విడుదల చేసినా తనకు సంతోషమేనని ఆయన అన్నారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు రెమిషన్ (ఏడాదికి ఆరు నెలలు శిక్ష అనుభవించినట్లుగా) ఇచ్చి ఖైదీల విడుదలకు అధికారులు మార్గం సుగమం చేస్తారు. శిక్షకాలం పూర్తి అయినా రెమిషన్ తక్కువ కావడంతో మరో పది మంది విడుదలకు అర్హులు కాకుండా పోయారు. సెక్షన్ల విషయంలో కాస్తా ఉదారతతో ప్రభుత్వం వ్యవహరించినట్లైతే జైలులో ఉన్న ఖైదీలు అందరూ విడుదల అవుతారని ఇన్‌చార్జ్ సూపరెండెంట్ నాగేంద్రరెడ్డి పేర్కొన్నారు కనీసం ఖైదీల తరుపున ప్రతిపక్షాలు, వామపక్షభావజాలం కలిగిన పార్టీలు అయినా మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం దృష్టికి ఎవరైనా తీసుకువచ్చి, తమను జనజీవనస్రవంతిలో కలుపుతారనే ఆశతో ఖైదీలో ఎదురుచూపులు చూస్తున్నారు.

'పంచాయతీరాజ్ చట్ట సవరణ.. సర్పంచ్ ఎన్నికల విధానం మార్చవద్దు'

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యక్ష పద్దతిని మార్చకుండా ఎన్నికలు జరుపాలని కోరుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, టిడిపి ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో సంఘం నాయకులు సోమవారం చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్‌న సచివాలయంలో కలిసి చర్చలు జరిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టా ్టన్ని సవరించడానికి మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసిందని..ఇందులో సర్పంచ్ ఎన్నిక విధానాన్ని మార్చి వార్డుమెంబర్ల ద్వారా పరోక్ష ఎన్నికల విధానం ద్వారా ఎన్నుకునే విధంగా మార్చాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తుందని ఇది సరికాదని వారు సిఎస్‌కు తెలిపారు. ప్రస్తుత ప్రత్యక్ష ఎన్నికల విధానం కోసం బిసి సంక్షేమ సంఘం జరిపిన అనేక పోరాటాల తర్వాత ఈ ప్రత్యక్ష ఎన్నికలను 1994 నుంచి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. గతంలో పరోక్ష విధానంలో ఎన్నికలు ఉన్నప్పుడు అనేక అక్రమాలు, అవినీతి దౌర్జన్యాలు జరిగి వార్డుమెంబర్లు కిడ్నాప్‌లకు గురయ్యారని..క్యాంపులు నిర్వహించారని.కొనుగోలు జరిగాయని ఓ పద్దతిగా జరిగేది కాదని గ్రామాలు అల్లకల్లోలం అయ్యాయని వారు సిఎస్‌కు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిటీలు ప్రత్యక్ష పద్దతిలోనే ఎన్నికలు నిర్వహించాలని గతంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన బలవంతరాయ్ కమిటీ, అశోక్ మెహత కమిటీ కూడా సర్పంచ్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేశారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల చట్టసవరణకు చేయడానికి నియమించిన ఉపసంఘం గ్రామాల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం ముందుగా అఖిలపక్షం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలని, ఆ తర్వాతే చట్ట సవరణకు పోవాలని సూచిస్తున్నామన్నారు. పంచాయతీ వ్యవస్థను నీరుగార్చడం సరికాదని, అన్ని పార్టీలు పరోక్ష ఎన్నికలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. పరోక్ష ఎన్నికలను నిర్వహించాలని భావిస్తే మాత్రం అది ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చుపెట్టడమే అవుతుందన్నారు. గ్రామ సర్పంచ్ విలువను దెబ్బతీసే విధంగా, వార్డుమెంబర్లు ఎన్నికపెట్టి దిగజార్చవద్దని కోరారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పరోక్ష ఎన్నికల వల్ల జరిగే నష్టాలను అధ్యయనం చేయాలనీ, సర్పంచ్ పదవికి ప్రత్యక్ష ఎన్నికలు ప్రజలు నేరుగా ఎన్నుకునేలా ప్రస్తుత విధానాన్నే అమలు చేయాలని ప్రభుత్వం పునరాలోచించాలని సిఎస్‌కు..కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. కాగా సిఎస్‌ను కలిసినప్రతినిధి బృందంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ, నాయకులు భూపేష్‌సాగర్, జి. రమేష్, సిరిసివాడ రామలింగం, జి.అంజి, పి. సతీష్ తదితరులు ఉన్నారు.

మధుమేహాన్ని నియంత్రించే పొడపత్రి ఔషధ మొక్క

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఏటా మధుమేహం(డయాబెటిక్)తో బాధపడే వారి సంఖ్య పెరుగుతూ ప్రస్తుతం ఉన్న జనాభాలో40 శాతానికి చేరుకొందని సాంకేతిక నిపుణుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, ఫాస్ట్‌ఫుడ్ అలవాట్లు జీవనశైలి విధానం మానసిక ఒత్తిళ్ల కారణంగా మధుమేహవ్యాధికి ప్రధానంగా సులభంగా వ్యాప్తి చెందుతున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. వ్యాధి నివారణకు ఎన్నో అల్లోపతి మందులు,ఉపయోగిస్తున్నా వాటివల్ల సంక్రమించే ఇతర పరిణామాలు ఇంతా అంతా కాదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

ఆయుర్వేద వైద్య విధానంలో మన గ్రామీణ ఆటవీప్రాంతంలో ముళ్ల పొదలపై పెరిగే పొడపత్రి మొక్క అల్లుకొని ఉంటుంది. దీనినే, మధునాశిని, గుడ్‌మార్ అనే పేర్లతో పిలుస్తున్నారు. గొర్రెల కాపర్లు ఈ మొక్క గు రించి పశు జాతికి సర్వరోగ నివారిణిగా చెప్పుకొని ఉపయో గిస్తారు. ఆయుర్వేద వైద్యవిధానంలో వస్తుగుణ దీపిక అనే పుస్తకంలో వివరించారు. ప్రస్తుతం జపాన్‌దేశంలో టోకియో నగరంలోని థాయ్

> ఆయుర్వేద వైద్యవిధానంలో వస్తు గుణ దీపిక అనే పుస్తకంలో వివరించారు. ప్రస్తుతం జపాన్‌దేశం లో టోకియో నగ రంలోని థాయ్‌నిస్సాన్ అనే కంపెనీకి పొడ పత్రి ఆకులతో డయాబెటిస్ నియంత్రించే మొక్కగా ఉపయోగించాలని, పేటెంట్ హక్కును యూరోపియన్ పేటెంట్ సంస్థ గతంలో అనేక సంవత్సరాల క్రితమే ఇచ్చింది.



నిస్సాన్ అనే కంపెనీకి పొడపత్రి ఆకులతో డయాబెటిస్ నియంత్రించే మొక్కగా ఉపయోగించాలని, పేటెంట్ హక్కును యూరోపియన్ పేటెంట్ సంస్థ గతంలో అనేక సంవత్సరాల క్రితమే ఇచ్చిందని అప్పటి నుండే ముఖ్యంగా తెలంగాణ జిల్లాల నుండి ఎక్కువ మొత్తంలో ఎగుమతి అవుతోందనటంలో సందేహం లేదు. జపాన్‌తో పా టు మరో 4 దేశాలు విరివిరిగా దిగు మతి చేసు కుంటున్నాయి. మధుమేహ వ్యాధికి మాత్ర లరూ పంలో డయానిల్, గ్లిమిప్రైడ్, టెన్లీ గ్లిప్టిక్, లాంటి వివిధ బ్రాండుల పేరుతో మార్కెట్లో లభించే మాత్రల్లోకేవలం 54 శాతం మాత్రమే రక్తంలో చక్కెరను నియంత్రించే శక్తి ఉందని, అందుకే టైప్.2,3, రోగులకు ఇన్సులిన్ ఇంజక్షన్ ద్వారా నియంత్రణ కొనసాగిస్తున్న విషయం మనకు తెల్సిందే.పొడపత్రి ఆకురసం అతిమూత్రాన్ని కంటిజబ్బులను, నియంత్రించడానికి గాను గిరిజనులు, గొర్రెల కాపర్లు ,పశువుల కాపర్లు, ఆదివాసీలకు అనాదిగా ఉపయోగంలో ఉన్న ఆ మందు మొక్క సుగుణాలు, మూలికా వైద్యంలోను వాడుకలో ఉందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

పొడపత్రి మొక్క తీగ ఆకారంలో ఉండి ఆగస్టు మాసంలో పసుపు వర్ణం పుష్పాలు గుత్తులు, గుత్తులుగా విరిసిస్తాయి.జంతువులపై జరిపిన ప్రయోగాలలో రసాయన ఔషధాలకన్నా మూలికలు సురక్షితమైనదిగా ఆయుర్వేద వైద్య విధానం సూచిస్తోంది.

డయాబెటిస్ టీ:-పొడపత్రి ఆకులను బాగా చల్లటి నీళ్లలో కడిగి నీడలో ఆరబెట్టి పొడిచేసి టీ పొడిలో సమపాళ్లలో వేసి టీ చేసుకుని సేవిస్తే మధుమేహం అదుపులో ఉంటోందని పలువురు మధుమేహగ్రస్తుల నుండి సేకరించిన అనుభవాల ద్వారా తెలుస్తోంది.

నియమనిబంధనలు:- మధుమేహరోగులు నిత్యం ఉదయం, టిఫిన్‌గా ఇడ్లి, ఓట్, రాగిమాల్ట్, జొన్న అంబలి, తీసు కోవాలి, మధ్యాహ్నం వరి , అన్నం, రాత్రి జొన్న, లేక, గోధుమరొట్టె, తినాలి, ఆహారంలో గ్రామాల్లో ప్రకృతిసంగా లభించే ఆకుకూరలు, బచ్చలి, తోటకూర, గోంగూర, పొన్నగంటి, నీరుగొబిమిడి, మునగాకు, సేనుకులక, ఆ దొండ, బోడకాకర, నీరుగోబిమిడి, మెంతి, కొత్తిమీర, కరివేపాకు ఆకులను వీలైనంత ఎక్కువ మోతాదుల్లో తీసుకుంటే మధుమేహం, 50 శాతం అదుపులోకి వస్తుంది.

పండ్లుతినవచ్చు:-మధుమేహగ్రస్తులు, ఆకుకూరలతో పాటు, అల్లనేరేడు, జామ, దానిమ్మ, ఆపిల్, బత్తాయి, మితంగా తినవచ్చు.

-వార్త రీసెర్చ్ డెస్క్

వచ్చే ఎన్నికలు నీతికి, నిరంకుశత్వానికి పోటీ

సమాజంలో మార్పు సహజం

పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ హితవు

వికారాబాద్‌టౌన్, జనవరి 22 ,ప్రభాతవార్త: సమాజంలో మార్పు సహజమని, ఇందుకోసం పవన్ కల్యాణ్ చేసేది ఏమీ ఉండదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవాలు గుర్తించాలని పవన్‌కల్యాణ్‌కు సూచించారు. ఒక వ్యక్తి వ్యవస్థను మారుసానని ప్రగల్భాలు పలికి ఏమీ చేయలేక మరుగున పడిపోయిన వారి చరిత్రలు అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. వరంగల్ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన విమర్శలను మరిచావా అని ప్రశ్నించారు. తాను చిటికేస్తే పవన్ ఉండడని వ్యాఖ్యానించిన కెసిఆర్‌ను ఆయన క్యాంపు కార్యాలయానికే వెళ్లి కలిసి ఎందుకు మోసపోయావని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిగ్గుమాలిన రాజకీయాలు కొనసాగుతున్నాయని చెప్పడానికి కెసిఆర్, పవన్‌ల భేటి ఒక నిదర్శనమన్నారు. సీమాంధ్రులను తరిమేస్తా దోచేస్తా, దాచేస్తా నన్న కేసీఆర్ వారి కార్పోరేట్ పెట్టుబడి సంస్థల ద్వారా బిచ్చమెత్తుకొని బ్రతికే పరిస్థితులను తీసుకువస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది ఈ ప్రతానికి చెందిన రాజకీయ, ఉద్యోగ, నీళ్ల, నిధులు, ఉపాధి అవకా శాలను స్థానిక నాయకులకు ప్రోత్సహిస్తు అభివృద్ధి పరిచేందుకు సోనియాగాంధీ ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి తెలంగా ణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఒకే రాష్ట్రానికి ఇద్దరు ముఖ్యమంత్రులను నియమించిన చందంగా నేటి పరిస్థితులు దాపురించాయని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబును తిట్లపురాణంతో మాట్లాడి నేడు అదే చంద్రబాబుతో చీకటి ఒప్పందాలు నడుపుకుంటు సీమాంధ్ర పెట్టుబడి దారులకే తెలంగాణ ప్రాతంలో అభివృద్ధి పనులు కాంట్రాక్టులు కేటాయిస్తున్నారని ఆరోపిం చారు. సీమాంధ్రల నాయకులు వస్తే కాన్వాయిలు పెట్టి పైలెట్ వాహనాలతో ఎర్రతివాచి పర్చి ఎదురు చూస్తు స్వగతం పలుకుతున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని ఆకాంక్షించిన వారిని శత్రువులుగా చూస్తు జైళ్లపాలు చేస్తున్నారని నిందిం చారు. తెలంగాణ రాష్ట్రాన్ని



సోమవారం వికారాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు అద్దంకి దయాకర్

రాజకీయ ప్రయోగ శాలగా మారుస్తున్నారని వారి అస్తిత్వాన్ని నిలుపు కోవడానికి ప్రజా ధరాన్ని ప్రజాభిష్టాన్ని తాకట్టు ఎడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలం గాణ నుంచి టీఆర్ఎస్ పార్టీని దానిలో పనిచేస్తున్న కోవర్టులను తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయ న్నారు. తలసాని శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వ ర్‌రావు, కడియం శ్రీహరి, మహేందర్‌రెడ్డిలు తెలం గాణ రాష్ట్రం కోసం ఏ ఒక్కరోజు కొట్లాడ లేదని గుర్తు చేశారు. సిద్దాంత పరమైన నిర్ణయాలు లేని పార్టీలు ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని ఎలా సాధి స్తారని ఆయన ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్, ముఖ్య మంత్రి కేసీఆర్ కలిసి ప్రగతి భవన్‌లో చేసుకున్న చీకటి ఒప్పందమేమిటని ఈ కుట్రను బయట ఎట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సీమాంధ్ర నాయకులు పవన్ కళ్యాణ్, చంద్రబాబులతో కలిసి కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓడిస్తే తెలంగాణ ప్రజ లను మరో ఐదు సంవత్సరాలు దోచుకోవచ్చనే కుట్రలు జరుగుతున్నాయని ఇది ప్రజలు గమనిసు_న్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భావ జాలాన్ని పదిలపర్చాల్సా ందిపోయి రాజకీయ, నైతిక విలువల్ని దిగజారే విధంగా కుట్రలు చేస్తున్న దగుల్బాజీల చేతిలోకి తెలంగాణ రాష్ట్రం వెల్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల నిర్మాణంలో వికారాబాద్, హైద్రాబాద్ ప్రాతాలు అధికార పార్టీకి ఏం అన్యాయం చేశాయని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 83 వేల కోట్లు వెచ్చించడం ఈ పనులను ప్రోటోకాల్‌కు విరుద్దంగా రాష్ట్ర గవర్నర్ వెల్లి పరిశీలించి కేసీఆర్‌ను కాళేశ్వరం చంద్రశేఖర్‌రావుగా అభివర్ణించడం విచార కరమన్నారు. స్వీయలాభం కోసం గవర్నర్ నర్సిం హన్ కాకపట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు, తెలం గాణ సీఎం కేసీఆర్‌లను తక్కెట్లో పెట్టి జోకుతు పదవికోసం మోడీ వద్ద మోకరిల్లుతున్నాడని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలు, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల ద్వారా ఏడారిగా ఉన్న అనంతగిరి అడవుల సిరస్సు భాగాన టనెల్ ఏర్పాటు చేసి మాహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్, నల్గొండ, మెదక్ జిల్లాలోని కొన్ని మండలాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనులు ప్రగతి పథంలో కొనసాగుతుంటే కుట్రపూరితంగా డిజైన్ మార్చి ఈ ప్రతానికి నీరు రాకుండా చేశాడని మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా ప్రాతం కేసీఆర్ కుటుంబానికి ఏం ద్రోహం చేసిందని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలను డబ్బు, కుల, మత, ప్రాంతల వారిగా విడదీస్తు రెచ్చగొడుతు లాభపడేందుకు కేసీఈఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు అక్రమంగా పార్లమెంట్ సెక్రెటరీల బెనిఫిట్స్ పొందుతున్నారని అక్కడ ఫిర్యాదు చేస్తే కేంద్రప్రభుత్వానికి కనబడిందని అదే తెలంగాణ రాష్ట్రంలో 31 మంది ఎమ్మెల్యేలు పార్టీ పిరాయింపు చేయగా ఆరుగురు క్యాబినెట్ వసతులను పొందగా ఆంధ్రప్రదేశ్‌లో 81 మంది ఎమ్మెల్యేలు పార్టీ పిరాయింపులకు పాల్పడితే మోడీ సర్కారుకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. మోడీ అంటే ఒట్టి సోది అనే ప్రచారం ప్రజల్లో జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో నీతి, నైజం మధ్యన పోటీ జరుగుతుందని ఏది గెలుస్తుందో ప్రజలే తేలుస్తారని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలు నాన్‌క్యాటగిరి కోటరిగా పార్టీలు అవతారమెత్తాయని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారులకు రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన యువతకు ఉద్యోగ అవకా శాలు ఇస్తామని తెలిపారు. రైతు సంక్షేమం కోసం రెండువేల కోట్లు తక్షణ సహాయ నిధికింద ఎందుకు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నాలుగు వందల కోట్లు ఉంచి హాట్‌కిట్లు, అనవసర పనులకు వెచ్చిస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాతలను బిక్షాటన చేయించే స్థాయికి తీసుకు వచ్చిన గణత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పవన్‌కళ్యాణ్ సిద్దాత పరమైన సైదాంతిక సుపరిపాలన అందించే కాంగ్రెస్ పార్టీతో కలిసిరా కనీసం నిన్ను నమ్ముకున్న అభిమానులనైన గౌరవించినట్లు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సంగమేష్‌పటేల్, యువజన కాం గ్రెస్ నాయకులు ఏసు, సోషల్‌మీడియ పట్టణధ్యక్షుడు శ్రీనివాస్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సోమవారం బేగంపేట లోని స్వామిరామానందతీర్థ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న పాట్నాహైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి.

వివేకానందుని ప్రేరణ,రమణమహర్షి దర్శనభాగ్యం నుంచి తన కర్తవ్యాన్ని నిర్ధేశించుకున్న వ్యక్తి స్వామిరామానందతీర్థ

పాట్నా హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి

బేగంపేట, జనవరి 22 ప్రభాతవార్త : వివేకానందుని ప్రేరణ నుంచి, రమణ మహర్షి దర్శన భాగ్యం నుంచి తన కర్తవ్యాన్ని నిర్ధేశించుకున్న వ్యక్తి స్వామి రామా నందతీర్థ అని పాట్నా హైకోర్టు రిటైర్డ్ ఛీఫ్ జస్టిస్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి అన్నారు. సోమవారం బేగంపేట బ్రాహ్మణవాడీలోని స్వామి రామా నందతీర్థ మెమోరియల్‌లోని స్వామి రామానందతీర్థ సమాధిని సందర్శించిన నర్సింహారెడ్డి, ఎస్ఆర్‌టీఎంసీ ఇంచార్జి చైర్మన్ సురభి వాణీదేవి, సెర్ని అధ్యక్షులు పి.వి.ప్రభాకర రావు, శేఖర్ మారంరాజు నివాళులు అర్పించారు.స్వామిజీ శిష్యుడిగా దివంగత ప్రధాని పి.వి.నర్సింహారావు, ఎస్‌బి చవాన్, వీరేంద్రపాటిల్‌లు ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులయ్యారని అన్నారు. రామానందతీర్థ మెమోరియల్ కమిటీ ద్వారా చిన్నారులకు మహిళలకు పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇంచార్జి చైర్మన్ సురభి వాణీదేవి అన్నారు.సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన రంగవల్లికల పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి వాణీదేవి, ప్రభాకరరావులు బహుమతి ప్రధానం చేసారు.

నిరుద్యోగ పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

గట్స్ ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంకటస్వామి డిమాండ్

సైఫాబాద్, జనవరి 22 ప్రభాతవార్త:తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ పట భద్రులను గుర్తించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర పట్టభద్రుల సంఘం (గట్స్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నిరుద్యోగ పట్టభద్రులకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా తమ గట్స పోరాటం చేస్తుందని గట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంకటస్వామి హెచ్చరించారు. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ పట్టభద్రులకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 5 వేల రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఉపాధి కల్పనలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఎస్‌జిటిలకు, ప్రైవేటు అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పట్టభద్రులైన ఉద్యోగులకు పదోన్నతుల్లో ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు య్యర్ వ్వాలిఫికేషన్ ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయ, లేక్చరర్లకు 12 నెలలకు కనీస వేతనం చెల్లించాలని, హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ 50 శాతంకు బదులుగా పెన్షన్ స్థిరీకరించా లని, గ్రాడ్యూటి 25 లక్షలకు పెంచాలని, అర్హు లైన న్యాయ వాదులకు ఇళ్ళ స్థలాలు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, యుపిఎస్, ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న పిఇటిలను, భాషా పండితులను అప్ గ్రేడ్ చేసి పిడిలుగా, స్కూల్ అసిస్టెంట్‌లుగా ఉన్నతీ కరించాలని కత్తి వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గట్స్ నూతన అధ్యక్షుడు లయన్ పి.ప్రభాకరరావు, ఉపాధ్యక్షుడు అక్రంఅలీ, సంయుక్త కార్యదర్శి వేణు, కోశాధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తక్షణమే ఫీజులు చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమం తప్పదు

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

సైఫాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, పిజి, డిగ్రీ, ఇంటర్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, గత ఏడాది ఫీజుల బకాయిల బిల్లు ట్రెజరీలో పెండింగ్‌లోఉన్న 1600 కోట్లు తక్షణమే విడుదల చేయాలని జాతీయ బిసి సంక్షేమం సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకంతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. సోమవారం నాడిక్కడ జరిగిన తెలంగాణ రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం సమావేశంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. బిసి కాలేజీ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి జిల్లాలో బిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని500 బిసి రెసిడెన్షియల పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలలో ఉన్న ఐదు గ్రూపులలో ముస్లిం, క్రిస్టియన్, దూదేకుల, లద్దాపి, నూర్‌భాష్, జైన్ లకు, జోరాస్ట్రీయన్‌లకు ప్రభుత్వం పూర్తి ఫీజులు చెల్లిస్తూ ఒక్క హిందూ మతానికి చెందిన బిసి విద్యార్థులకు చెల్లించడం లేదని, హిందూవులుగా బిసిలు జన్మిం చడం నేరమా ? ఇది హిందూ బిసిల పట్ల ప్రభుత్వ వివక్షా కాదా ? అని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవ డంతో విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువులు మానుకుంటున్నారని, 2008లో ఫీజుల రీయంబ ర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టినప్పుడు పూర్తి ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పరీక్ష ఫీజులతో సహా ప్రభుత్వం మంజూరు చేసిందని, 2013లో ఇంజనీరింగ్ కోర్సుకు పదివేల లోపు ర్యాంకు వచ్చిన వారికే మొత్తం ఫీజులు, ఆ తరువాత ర్యాంకుల విద్యార్థులకు 35 వేల గిరిష్ఠ పరిమితిని విధించిందని ఆయన ఆరోపించారు. దీంతో 35 వేల కంటే ఎక్కువ ఫీజులు ఉన్న కళాశాలలో బ్యాలెన్స్ ఫీజు కట్టె ఆర్థిక స్తోమత లేక విద్యార్థులు కళాశాలలకు వెళ్ళడం మానుకుం టున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదివే విద్యార్థుల ఫీజుల 8 వేల నుంచి 12 వేల వరకు ఉందని, ప్రభుత్వం కేవలం రెండు వేల రూపాయలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నదని ఆరోపించారు. మొత్తం ఫీజులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడాది ఫీజుల బకాయిలు 1600 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమై 9 నెలలు గడిచిందని ఇంకా ఫీజుల బకాయిలు పెండింగ్‌లో ఉంచి విడుదల చేయకపోవడం దారుణమన్నారు. బిసి విద్యార్థులకు 500 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఈ విద్యా సంవత్సరంలో 12 శాతం జనాభా కలిగియున్న మైనారిటిలకు 206 మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసి ప్రభుత్వం ప్రభుత్వం 52 శాతం ఉన్న బిసిలకు కేవలం 119 రెసిడెన్షియల్ పాఠశాలలు మాత్రమే మంజూరు చేసి వివక్ష చూపిందని ఆయన ఆరోపించారు.

బిసి కళాశాలల హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, హాస్టల్స్‌లో చదువు పూర్తైయిన విద్యార్థులకు స్టడీ సర్కిల్స్‌లో రెండు సంవత్సరాలు ఉంచి ఉచితంగా ఆయా పరీక్షలకు కోచింగ్స్ ఇప్పించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పై డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో విద్యార్థి లోకం ఉద్యమం చేపడుతుందని ఆయన హెచ్చరించారు.

మన దేశ టూరిజానికి విదేశీయులు ఫిదా

25 ప్రాంతాలను చూసేందుకు ఆసక్తి

హైదరాబాద్, జనవరి22 ప్రభాతవార్త:మన దేశ టూరిజానికి విదేశీ పర్యాటకులు ఫిదా అవుతున్నారు. విదేశీయులను ఆకర్షించడంతో భారతదేశ టూరిజం రికార్డ్ సృష్టిస్తోంది. పరదేశీయులను ఆకర్షించటంలో ఇతర దేశాల కంటే మనదేశం ముందుంది. గతేడాది 2017లో అత్యధికంగా కోటి మంది విదేశీయులు భారత్‌ను సందర్శించారని కేంద్రం ఇటీవలే ప్రకటించింది. దీని ద్వారా ఆదాయం కూడా భారత్ టూరిజం బాగానే ఆర్జిస్తుంది. 27 బిలియన్ డాలర్ల ఆదాయం గతేడాది వచ్చించి పర్యాటకంలో భారత్ గణనీయమైన వృద్ధి సాధిస్తుంది. కొత్త విధానాలతో విదేశీ టూరిస్టుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో టూరిజం ఆదాయం 6.88 శాతం, ఉద్యోగ కల్పనలో 12 శాతం వాటా ఉంది. విదేశీ పర్యాటకులు ఎక్కువగా ఉత్తర భారతంలోని ప్రాంతాలను చూడటానికి ఆకర్షితులు అవుతున్నారు. ఈశాన్య రాష్ట్రాలు, ఛార్ ధామ్ యాత్ర, తాజ్ మహల్, వారణాసి, జైపూర్, పుష్కర్, ఫతేపూర్ సిక్రీ, ఢిల్లీ, కాశ్మీర్, అమృత్ సర్, హైదరాబాద్, అహ్మదాబాద్, కేరళ, తమిళనాడు, ముంబై ఇతర ప్రాంతాల్లో పర్యటించేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా 25 ప్రాంతాలను చూసేందుకు ఇతర దేశాల పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను 40 ప్రాంతాలకు పెంచే విధంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్యాకేజీలను తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అదే 2016లో భారతలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన విదేశీయులు దాదాపుగా 50లక్షల మంది ఉండగా 2015లో 22.81 లక్షల మంది విదేశీయులు భారత్‌లో పర్యటించారు. హైదరాబాద్‌కు వచ్చే విదేశీయుల సంఖ్య కూడా పెరుగుతుంది. విశ్వ నగరంగా ప్రపంచ దృష్టినే ఆకర్షిస్తున్న హమా రా...హైదరాబాద్ అందాల్ని, చారిత్రాత్మక కట్టడాల్ని చూడటానికి దేశ, విదేశి పర్యాటకులను భాగ్యనగరం ఆకర్షిస్తోంది. కొత్త సంవత్సరం ప్రారంభం, సంక్రాంతి వరుసగా సెలవులు రావడంతో హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి. నగరంలోని అందాల్ని ఒక్కరోజులో వీక్షించడానికి వీలుగా తెలంగాణ పర్యాటక శాఖ మినీ బస్సులను ఇప్పటికే అందుబాటులో తెచ్చింది. కమనీయ, రమనీయ దృష్యాలను ఒక్క రోజులో చూసే విధంగా సేవలను కొనసాగిస్తుంది. వ్యయ ప్రయాసలకూర్చి ఎంతో దూరం నుంచి వచ్చే పర్యాటకుల కోసం తక్కువ ఖర్చుతో బస్సు ప్రయాణాన్ని నగరం నుంచి పర్యాటక శాఖ అందిస్తుంది. విశేషం ఏమిటంటే ఒక టికెట్‌తో రోజంతా ఏ బస్సులోనైనా తిరగవచ్చు. విదేశీయులు నగరంలోని హుస్సేన్ సాగర్‌లోని బుద్ధ విగ్రహం, చార్మినార్, గోల్కొండ కోట, సాలార్ జంగ్ మ్యూజియం, తారామతి భవన్, ఫలక్‌నుమా ప్యాలెస్, జూపార్క్, లుంబిని పార్క్ , ఎన్టీఆర్ పార్క్ ఇతర పర్యాటక ప్రాంతాలను చూడటానికి టూరిస్టులు ఆసక్తి కనబరుస్తున్నారు. దేశవిదేశాల నుంచి అనేక మంది నగరానికి ప్రతి ఏటా లక్షలాది మంది వస్తుంటారు. నగరంలో టూరిజం కొత్త పుంతలు తొక్కుతోంది. మన రాష్ట్ర ప్రజలు మాత్రం అత్యధికంగా ట్యాంక్‌బండ్, గోల్కొండ కోట, చార్మినార్‌ను చూడటానికే ఇష్టపడుతున్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ లుంబిని పార్క్, ఎన్టీఆర్ గార్డెన్, బిర్లా మందిర్ ఉన్నాయి. అయితే హుస్సేన్ సాగర్‌లో బోటులో షికారు చేస్తూ పర్యాటక ప్రదేశాల అందాల్ని ఆస్వాదిస్తున్నారు. ఒకే చోట ఇన్ని హాట్ స్పాట్‌లు ఉండటంతో టూరిస్టులు ఎక్కువగా ట్యాంక్‌బండ్‌నే ఇష్టపడుతున్నారు.

జ్ఞానసరస్వతి సేవాసమితి సేవలు భేష్

శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి

యాచారం,జనవరి22,ప్రభాతవార్త: ధృడసం కల్పంతో సాధనచేస్తే లక్ష్యం ఇంటి గుమ్మం తడుతుందని శాసనసభ స్పీకర్ మధుసుధనాచారి అన్నారు. మూడు రోజుల జ్ఞానసరస్వతి మహాయజ్ఞానంలో భాగంగా సోమవారం వసంత పంచమిని పురస్కరించుకొని 108 హోమగుండాలతో 2వేల మందితో సరస్వతి మహాయజ్ఞాన్ని జగద్గురు శంకరాచార్య హంపీవిరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజి పరివేక్షణలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్పీకర్ మధుసూధనచారి, ఎంఎల్ఎ మంచిరెడికిషన్‌రెడ్డి, పోలీసు ఉన్నత అధికారులు ఐజి బత్తుల శివాధర్‌రెడ్డి, ఎంఎల్ఎ గంగపురం కిషన్‌రెడ్డి, స్వామిజీలు హాజయ్యారు. మూడు రోజుల కార్యక్రమంలో రోజుకు 10వేల మందికి అన్నపూర్ణా మండపం,108 హోమగుండాలు,సభా ప్రాంగాణం అద్భుతంగా ఏర్పాట చేశారని కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులు ప్రశంసల వర్షం కురిపించారు .జ్ఞానసరస్వతి మహాయజ్ఞాం సుమారు మూడు రోజులకు గాను 36వేల మంది భక్త జనం హాజరైనట్లు అంచనవేశారు.500 మంది వివిధ గ్రామల వాలింటర్లు,100 మంది ఎన్‌సిసి క్యాడేట్స్,200 మంది మహిళ మాతృమూర్తులు,100 మంది గ్రామంలోని యూత్ సభ్యులు, వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంతో స్వచ్ఛందంగా సమన్వయంతో చిత్తశుద్ధితో నిరంతర సేవలను అందించారు.పురోహితులు రాజుశర్మ పలికిన మంత్రోచ్చారణకు భక్తులు మంత్రముగ్దులైనారు.ప్రజా ప్రతినిధులు కొందరు ఉన్నత స్థానంలో పదవులు ఉండి కార్యక్రమంలో హోదాను మరిచి సేవాదృక్పథంతో సేవలను అందించారు.అందులో రాచర్ల లక్ష్మీకళవేంకటేశ్వర్లు అని చెప్పవచ్చుంటు న్నారు. ఎంఎల్ఎ మంచిరెడ్డికిషన్‌రెడ్డి ఆయన తనయుడు ప్రశాంత్ కుమార్‌లు మూడురోజులు నందివనపర్తిలోనే ఉండి పరివేక్షణ చేపట్టారు.అన్న పూర్ణమండపానికి కావాల్సిన వస్తుసామాగ్రికి వారే అధికంగా సహకారం అందచేశారు.పోలీసుల ట్రాఫిక్ కంట్రోల్ విషయం శాంతి భద్రతల పరిరక్షణను పకడ్బందీగా ఏర్పాటు చేశారు.యాచారం మండల ఎంపిడివో ఉష, ఎమ్మార్వో పద్మనాభరావు,సిఐ చంద్రకుమార్ వారి వారి సేవలను అందచేశారు మంచీనిటి సౌకర్యం కల్పించడంలో గ్రామీణ నీటిపారుదల అధికారులు డిఇ విజయలక్ష్మి,ఎఇ శ్రావంతి అంతరాయం లేకుండ నీరందించారు. విధ్యుత్ శాఖవారు ఎఇ శ్రీనివాస్ విధ్యుత్ కాంతులను నింపారు .మహాయాజ్ఞా సమన్వయ కమీటి సభ్యులు ఇడుకుంళ్ళ యాదయ్య అధ్యక్షులుగా వ్యవహరించారు. మాతృ మండలి సభ్యులుగా కంబాలపల్లి అనురాధ,రాచర్ల లక్ష్మికళ,విగ్రహదాతల కమీటిలో 108 సరస్వతి మాత విగ్రహాల కోసం దాతల నుండి 1800వేల చోప్పున చందాలు సమ కూర్చడం లో సభ్యులు ఐలపురం జలందర్‌రెడ్డి, కోందూరి అంజయ్య శ్రమించారు. విధ్యా సంస్థల అహోవానం పోలోజు బ్రహ్మాచారి,గ్రామాల ప్రజా ప్రతినిధుల సమన్వయం కోంగళ్ళ జోగిరెడ్డి,గ్రామ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్, గ్రామాలలో ప్రచార రథం ఇంచార్జిగా నరెడ్ల వెంకట్‌రెడ్డి,ముడేడ్ల వెంకట్‌రెడ్డి సేవలు అందించారు.



సోమవారం వసంత పంచమిని పుర స్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ మధుసుదనాచారి

హోదా ఇస్తే.. బిజెపితో దోస్తీ



వైఎస్సార్సీ అధినేత జగన్ సంచలన ప్రకటన
రాష్ట్రంలో మా టార్గెట్ తెలుగుదేశం పార్టీయే
కాంగ్రెస్, బిజెపిలకు రాష్ట్రంలో స్థానంలో లేదు

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటిస్తే వచ్చే సాధా రణ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు సిద్ధమని వైఎస్సార్సీ ఎఅధ్యక్షుడు జగన్ స్పష్టం చేశారు. ఏపిలో తమ పార్టీ టార్గెట్ తెలుగుదేశం పార్టీయే నన్నారు. గత ఎన్నికల్లో అన్ని అవాస్తవాలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, ఇది ప్రజలు గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఒక జాతీయ టివి ఛానల్ సోమవారం ఇంటర్వ్యూ ఇచ్చారు. ఏపిలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌లు, బిజెపిలకు తావులేదని వివరించారు. గత ఎన్ని కల్లో 1.5శాతం ఓట్ల తేడాతో తాను ప్రతిపక్షంలో ఉండిపోవాల్సి వచ్చిందని, రైతులకు రుణమాఫీ, స్వయంసహాయక బృందాలకు మహిళలకు, ఇతర వర్గాలకు తప్పుడు వాగ్దానా లతో ప్రలోభపెట్టి బాబు అధికారం లోకి వచ్చారని దూయబట్టారు నాలుగు సంవత్సరాలుగా అమ రావతిలో ప్రతిపాదించిన శాశ్వత రాజధానికి ఒక్క ఇటుక ఇవ్వలేదన్నారు. శాశ్వత అసెంబ్లీ లేదు, శాశ్వత సచివాలయం లేదు, అంతా వృధా వ్యయం పెరిగిపోతుందని జగన్ ఆరోపించారు. పార్లమెంటులో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బిజెపి ఇచ్చిన ప్రత్యేక హోదాను నిలుపుకోవాలని మాత్రమే తాను డిమాండ్ చేస్తున్నానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌళిక సదుపాయాలను పెంపొందించు కోవాల్సి న ఆవష్కకత ఉందని, అప్పుడే పెట్టుబడులు పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అయితే చంద్రబాబు ఏపి ప్రజలను, ప్రధాని మోడికి కూడా తప్పుదోవ పట్టిస్తున్నార న్నారు. బెంగుళూరు, చెన్నై, కలకత్తా మహానగరాల్లో అనేక సదుపాయాలు ఉండటం వల్ల పారిశ్రామిక వేత్తలు అక్కడ పరిశ్రమలు స్థాపిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. తనపై కాంగ్రెస్ హయాంలో పెట్టిన కేసులపై వివరణ ఇస్తూ నా తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, తాను కాంగ్రెస్‌లో ఉన్నన్ని రోజుల్లో గౌరవంగా భావించారన్నారు. తాను ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన తరువాతనే కేసులు పెట్టించారన్నారు. తెలుగుదేశం, కాం గ్రెస్ నేతలు తనపై కేసులు పెట్టించారన్నారు. చంద్రబాబు నాయుడు రెడ్ హ్యాండెడ్‌గా అక్రమ ధనాన్ని ఓటు నోటు కేసులో వీడియో ఆడియో ద్వారా దొరికి పోతే ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు. ఇదే సామాన్యుడి విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోదా అంటూ ప్రశ్నించారు. ఇప్పటి వరకు చంద్రబాబు రాజీనామా చేయడంగానీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం గానీ లేదన్నారు.

కోడి పందాలపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కోడి పందాలకు అడ్డుకట్ట వేయకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి 29న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్), డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) వ్యక్తిగతంగా కోర్టు కు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది. కోడి పందాల నిర్వహణపై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సం క్రాంతి నేపథ్యంలో జరిపే కోడి పందేల నిర్వహణపై స్పష్టమైనఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కోడి పందాలు జరిగిన విషయం కోర్టు దృష్టికి వచ్చింది. రాష్ట్రంలో కోడి పందాల నిర్వహణపై విచారణ నివేదిక సమర్పించనందుకు సీఎస్, డీజీపీపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందులో అలసత్వం పనికిరాదని వ్యాఖ్యానించింది. కోడి పందాలు నిరోధించేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని, తమ ఆదేశాలను పట్టించుకోరా అంటూ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటి వరకూ నివేదికను సమర్పించనందుకుగాను వివరణ ఇచ్చుకోవడానికి ఈనెల 29వ తేదీన ఇరువురు కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

దావోస్‌లో భారత్‌ప్రాతినిధ్యమే ఎక్కువ!

చాయ్‌పకోడా,వడాపావ్‌దోసెలకు భలేగిరాకీ

దావోస్,జనవరి 22: స్విస్‌నగరం దావోస్‌లో ఐదురోజులపాటు జరగనున్న ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పరంగా ఎక్కడచూసినా భారత్ నుంచి ప్రాతినిధ్యమే ఎక్కువ కనిపించింది. దావోస్‌లో ఎక్కువభాగం చాయ్ పకోడాలకే భారీ డిమాండ్‌కనిపించింది. వడాపావ్‌దోసెలకు సైతం మంచి గిరాకీ లభించింది. భారతప్రభుత్వ అధికారిక భారత్ లాంజ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమతమ సొంత లాంజ్‌లను ఏర్పాటుచేసాయి. కొన్ని భారతీయ కంపెనీలు కూడా తమతమసొంత ఏర్పాట్లుచేసి ప్రపంచ దేశాల లాంజ్‌లకు పక్కనే తమతమ ఏర్పాట్లుచేసాయి. విపరీతంగా మంచుకురుస్తున్నప్పటికీ ప్రపంచ ఆర్థికవేదిక ఐదురోజుల సదస్సుకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూస్తున్నారు. మొదటిరోజునుంచే రోడ్లను మూసివేసారు. ఉదయంనుంచే ట్రాఫిక్‌ను మళ్లించారు. రోజువారి జనాభారాకపోకలకంటే రెట్టింపుసంఖ్యలో రాకపోకలు కనిపించాయి. దావోస్‌లోని స్విస్ రిసార్ట్‌లో బిజినెస్ సూట్‌లతో ఆర్థికవేదికకు వచ్చేవారికోసం సిద్ధంచేసింది. మరికొందరుప్రతినిధులు మెడికల్ టూరిజంపరంగా దావోస్‌కు వచ్చారు. మైనస్ 30 డిగ్రీలవరకూ వాతావరణం కుచించుకుపోతున్నా వార్షిక సదస్సులో పాల్గొనేప్రతినిధుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు.వేలాదిమంది సైన్యం, పోలీస్, ఇతర సెక్యూరిటీ సిబ్బందిని స్విట్జర్లాండ్ నియమించింది. ఆదేశంతోపాటు పొరుగుదేశాలనుంచి కూడా రక్షణసిబ్బందిని రప్పించారు. 70దేశాలప్రతినిదులు ఈ సదస్సుకు హాజరవుతుండటంతో భారీ ఏర్పాట్లనే స్విస్‌ప్రభుత్వంచేసింది. ఒకప్పుడు వేసవి హెల్త్‌రిసార్టుగా నిలిచిన దావోస్ ఇపుడు శీతాకాలం క్రీడాహబ్‌గా మారింది. గడచిననాలుగుదశాబ్దాలుగా ప్రపంచ ఆర్థికవేదిక సదస్సుకు వేదికగా నిలిచింది. 1971 జనవరినుంచి దావోస్‌లోనే జరుగుతోంది. జెనీవా కేంద్రంగా ఉన్న ప్రపంచ ఆర్థికవేదిక 48వ వార్షిక సమావేశంలో సుమారు 3వేలమందికిపైగా ప్రపంచ నేతలు పాల్గొంటున్నారు. రెండువేలమందికిపైగా జర్నలిస్టులు, సహాయకసిబ్బందికూడా వచ్చారు. హోటళ్లు, అద్దెకు తీసుకున్న అపార్టుమెంట్లు అన్నీ నిండిపోయాయి. శీతాకాలం క్రీడా అభిమానులు కూడా ఈప్రాంతానికి తరలివస్తుండటంతో దావోస్ మొత్తం పర్యాటకులతో నిండిపోయింది. వచ్చిన చిక్కల్లా పర్యాటకులకు దావోస్ నగరం పరిధిలో ఉండేందుకు వీలులేకపోయింది.పది మధ్యశ్రేణి హోటళ్లు, మరో 40 చిన్నహోటళ్లు, క్లోస్టర్లు, డార్ఫ్ వంటివి కూడా అందుబాటులోలేవు. భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌తోసహా మొత్తం వేదిక సమావేశం నిండిందని చెపుతున్నారు. 150 ఏళ్ల క్రితంనుంచీ దావోస్‌కు ప్రముఖ విశ్రాంతికేంద్రంగా పేరుంది. 1865నుంచి పర్యాటకులు వస్తూనే ఉన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకూ వివిధ అంతర్జాతీయ సదస్సులకు వేదికగా మారింది. నాలుగుదశాబ్దాలనుంచి ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు దావోస్‌లోనే నిర్వహిస్తోంది. ఏళ్లతరబడి దావోస్‌లో జరిగే ఆర్థికవేదిక సదస్సు అనేక ఒప్పందాలకు, అధినేతల సమావేశాలకు వేదిక అయింది. గాజా, జెరికో ఒప్పందాలు కూడా ఇక్కడే జరిగాయి. ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి షిమన్‌పెరిస్, పాలస్తీనలిబరేషన్‌ఆర్గనైజేషన్ ఛైర్మన్‌యాసర్ అరాఫత్‌ల సమక్షంలో 1994లోనే ఈ ఒప్పందంజరిగింది. 1988లో గ్రీస్ టర్కీదేశాలు దావోస్ డిక్లరేషన్‌పై సంతకాలుచేసాయి. యుద్ధాన్ని దరిచేరనీయకూడదని ఈ ఒప్పందంజరిగింది. దక్షిణ ఉత్తర కొరియాలు కూడా తమ మొట్టమొదటిమంత్రిత్వస్థాయిసమావేశాలు 1989లో దావోస్‌లోనే నిర్వహించాయి. జర్మన్ ఛాన్సలర్ హెల్మట్‌కొల్ జర్మనీ పునరేకీకరణకు సంబంధించి ఇక్కడే చర్చలుజరిపారు. బెర్లిన్‌గోడను కూలగొట్టేప్రతిపాదన ఇక్కడే జరిగింది. గడచిన 46 ఏళ్లలో ప్రపంచ ఆర్థికవేదిక దావోస్‌బయట ఒక్కసారి మాత్రమే సదస్సును నిర్వహించింది. 2002లో ఆర్థికవేదిక సదస్సుప్రాంగణాన్ని అమెరికాలోని న్యూయార్క్‌కు మార్చింది. 9/11 దాడుల తర్వాత అమెరికా ప్రజలకు మద్దతు తెలుపుతూ సదస్సును అక్కడనిర్వహించింది. భారత ప్రాతినిధ్యంకూడా దావోస్‌లో పెరుగుతూ వస్తోంది. వందలాదిమంది భారతీయులు ఇరుకురోడ్లపై పరుగులుతీస్తూ కనిపించారు. ఒకరకంగా భారతీయుల అడ్డా అని కూడా ఈ ఇరుకురోడ్లను పిలుస్తారు. గడచిన రెండుసంవత్సరాలుగా మేకిన్ ఇండియా లాంజ్‌ను ఏర్పాటుచేస్తోంది.ప్రధానిమోడీ మానసపుత్రికగా చెపుతున్న మేకిన్ ఇండియాకు ఎక్కువ ప్రాచుర్యం కల్పిస్తున్నారు. అయితే అక్కడిప్రజలు మాత్రం ఈ వేదికను ఇండియా అడ్డా అని పిలుస్తుంటారు. అయితే అధికారికంగా భారతీయ లాంజ్‌గా మాత్రం పిలుసుచుకుంటారు.

పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన రేచల్ ఛటర్జీ

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త : మాజీ ఐఎఎస్ అధికారి రేచల్‌ఛటర్జీ ముంబై మార థాన్-2018 పరుగు పందెలో బంగారు పతకం సాధించారు. 65నుంచి 69ఏళ్లవయసు విభాగంలో నిర్వహించిన పోటీలో ఆమె 42.105 కి.మీ.ల దూరాన్ని 4:44:20 గంటల వ్యవధిలో పూర్తి చేసి విజేతగా నిలిచారు. ది టాటా ముంబై మారథాన్ ఇంటర్నేషనల్ మారథాన్ పరుగు పందేన్ని ప్రతీ ఏటా ముంబైలో నిర్వహిస్తుంది. ప్రతీ ఏటా జనవరి మూడో ఆదివారం ఈ పరుగుపందాన్ని నిర్వహి స్తారు. మారథాన్ పందాన్ని ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ (సీఎస్‌టీ) నుంచి నగరం లోని చారిత్రక ప్రాంతాలైన చౌపట్టీ, హాజీ అలీ దర్గా, ఫ్లోరా ఫౌంటేన్, భాంద్రా-వోర్లి సీ లింక్ మీదుగా సాగింది.

2041 జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
లీ అసోసియేట్ ఏజెన్సీతో హెచ్‌ఎండిఎ కమిషనర్ భేటీ

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వచ్చే 25 సంవత్సరాలలో అంటే 2041 నాటికి పెరగనున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రవాణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు హెచ్‌ఎండిఎ ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ప్రధానంగా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రభావిత ప్రాంతాల్లో రీజినల్, స్థానిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన పథకాలను రూపొందిస్తున్నారు. ప్రధానంగా మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ఇంటర్ సిటీ బస్ టర్మినల్, ట్రక్ టర్మినల్, ఎంఎంటిఎస్ స్టేషన్, ఇంట్రాసిటీ బస్‌స్టేషన్ మొదలైన రవాణ వ్యవస్తను ఏర్పాటు కోసం తయారుచేయాల్సి ప్రాజెక్టు రిపోర్టు బాధ్యతలను లీ అసోసియేట్స్‌కు అప్పగించింది. కాగా తార్నాకాలోని హెచ్‌ఎండిఎ కార్యాలయంలో సోమవారం లీ అసోసియేట్స్ ప్రతినిధులు బిఎం శెట్టి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పూర్తివివరాలను కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు మార్పులుచేయాలని సూచించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానశ్రయం ప్రతినిధులు, రాష్ట్ర రోడ్లు, భవనాల విభాగాధికారులు, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పోరేషన్, హైదరాబాద్ మెట్రోరైల్‌తో చర్చించి భవిష్యత్తు ప్రణాళికలకు అనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు.

మిషన్ భగీరథకు పెట్టుబడులు అడ్డుకుంది కాంగ్రెస్సే: మంత్రి జగదీష్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: ఏడు దశాబ్దాల మీ పాలననే తెలంగాణ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటే పోవడానికి కారణమని విపక్ష కాంగ్రెస్‌పై రా ష్ట్ర విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి విరుచుకుపడ్డారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు ఎంపిపి దాసరి నరసింహతోపాటు పెద్దవూర మండలం కొత్తులూరు సర్పంచ్ ఒద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, సిరసనగండ్ల సర్పంచ్ పవన్‌కుమార్‌లతోపాటు నెల్లికల్ మాజీ సర్పంచ్ జఠావత్ పంతులునాయక్, త్రిపురాం మండల టిడిపి అధ్యక్షుడు కలకండ వెంకటేశ్వర్లు సోమవారం తెలంగాణభవన్‌లో మంత్రి సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలోచేరారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ వారు చేయని అభివృద్ధి ఇంకేవరు చేయొద్దని అన్నట్లుగా ఈ రా ష్ట్రంలో విపక్షాలు ప్రవర్తిస్తున్నాయని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కాళేశ్వరం ప్రాజెక్టుకలు అనుమతి అనుమతులు తెస్తే అభినందించాల్సిందిపోయి దొంగకేసులతో అడ్డుకునే ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని. .ఇంటింటికి మంచినీరందించే మిషన్ భగీరథ కార్యక్రమానికి నిధులు రాకుండా మోకాలడ్డంది కాంగ్రెస్ పార్టీ నాయకులే కదా? అని మంత్రి ప్రశ్నించారు. చివరికి కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తే కూడా కాంగ్రెస్ నేతలు కేసుల వేసి అడ్డుకోవడంతో సుమారు 20 వేల మంది ఉద్యోగులు అభద్రతకు నెట్టబడ్డారని జగదీష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని చేస్తున్న ప్రజలు విజ్ఞత కోల్పోలేదని తెలంగాణ ప్రజలు చైతన్యం కలిగిన వారు కావడంతో టిఆర్‌ఎస్‌లో చేరేందుకు బారులు కడుతున్నారని ఆయన చెప్పారు. సిగ్గు లేకుండా సిఎం కేసిఆర్‌పై అవాకులు, చెవాకులు పేలుతున్న సదరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రోళ్లు అక్రమంగా నీళ్ల తీసుకపోవడంతో పాటు ఎడమ కాల్వ చివరి భూములకు ఎండబెట్టినప్పుడు ఎందుకునోరు మెదపలేదని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు.



సోమవారం రంగారెడ్డి జిల్లా కార్యకర్తలు పిసిసి చీఫ్ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దృశ్యం

11లక్షల మందితో కాంగ్రెస్ సైన్యం

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్‌దే విజయం
రంగారెడ్డిలో 12స్థానాలు..దక్షిణ తెలంగాణ స్వీప్

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: తెలంగాణలో డిసెంబరు నెలలో ఎన్నికలు వచ్చే అవకాశాలున్నట్లు వాతావరణం కనిపిస్తోందని, తాము భావిస్తున్నామని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేష్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 70స్థానాల్లో విజయం ఖాయమని జోష్యం చెప్పారు.అలాగే దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం ఎజెండాగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నిలు జరిగినా కనీసం 70స్థానాలకు తక్కువకాకుండా గెలిచి తీరుతుందన్నారు.రంగారెడ్డి జిల్లాలో 12స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సమర్థవంతంగా పని చేస్తుందని ఇప్పటికే 31 రిజర్వేడ్ స్థానాల్లో లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మోటివేషన్ ప్రోగ్రామ్ కార్యక్రమాలను నిర్వహించి పార్టీ పటిష్టంగా అమలు చేస్తుందన్నారు. అదే విధంగా జనరల్ స్థానాల్లోనూ ఎల్‌డిఎంఆర్‌సి మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రణాళిక చేస్తునా న్నమని తెలిపారు. రాష్ట్రంలోని 119స్థానాల్లో లీడర్‌షిప్ కార్యక్రమాలు చేపడతామని వివరించారు. బూత్ స్థాయి నుంచి కమిటీలు వేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని 30600బూత్‌లలో ఇప్పటికే 14,15మందితో కమిటీలు వేయబోతున్నామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అనుబంధ సంఘాలను కూడా బూత్ స్థాయిలో పూర్తి చేస్తే 11లక్షల మంది కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ సైన్యం సిద్దంగా ఉంటుందని వివరించారు. శక్తియాప్‌ను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని వీళ్లంతా రాబోయే రోజుల్లో 11లక్షల మంది నేరుగా రాష్ట్ర స్థాయి నాయకత్వంతో అనుసంధానంగా ఉంటారని తెలిపారు.

ఎన్నో పోరాటాల ఫలితంగా ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన పాలకులు కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రజల దాహాన్ని తీరుస్తామని చెబుతున్న మిషన్ భగీరథ పథకం వాస్తవానికి పేదల కోసం కాదని, పథకంలో కమీషన్లతో అధికార పార్టీ పెద్దల జేబులను నింపేందుకు ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని కెసిఆర్ కుటుంబం తప్ప తెలంగాణలో ప్రజలకు ఈ పాలన పట్ల ఒరిగిందేమి లేదని విమర్శించారు.తెలంగాణను బాగు చేసుకునేందుకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, త్వరలో మరింత మంది ప్రముఖులు పార్టీలో చేరబోతున్నారని చెప్పారు. సామాజిక న్యాయం మూల సిద్ధాంతంగా ఉన్న కాంగ్రెస్‌లోనే దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో ఈ వర్గాలకు అన్యాయాలు, అవమానాలకు గురైయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు భట్టి విక్రమార్కతో పాటు టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ సమక్షంలో క్యామ మల్లేష్ సమక్షంలో ఇబ్రహీంపట్నం మల్లేపల్లి సర్పంచ్ అశోక్‌గౌడ్, వార్డు సభ్యులతో పాటు వందలాది మంది టిడిపి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, కిద్దంకి కృష్ణారెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, దాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.1290 కోట్ల రోడ్లను త్వరితగతిన చేపట్టండి

ఆర్‌అండ్‌బి శాఖ సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: 'తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి' పథకంలో భాగంగా గతంలో మంజూరై రూ.1290 కోట్ల రోడ్లను (ఎల్‌డబ్ల్యుఈ) పనులను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఆయా పనులను త్వరితగతిన చేపట్టేలా అధికారులను అర్‌అండ్‌బి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సోమవారం ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఆర్‌అండ్) కార్యాలయంలో మంత్రి నిర్వహించి సమీక్షా సమావేశంలో ఇఎన్‌సిలు రవీందర్‌రావు, గణపతిరెడ్డి, సిఇలు లింగయ్య, సతీష్‌లు, ఇతర రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. ఈసమావేశంలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, జాతీయ రహదారుల నిర్మాణం, నూతన కలెక్టరేట్‌ల నిర్మాణం, వంటి అంశాలపై తుమ్మల సమీక్ష నిర్వహించారు. మంత్రి చొరవతో రాష్ట్రానికి రానున్న వస్తున్న కేంద్ర అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అక్కడికక్కడే అనుమలు మంజురయ్యేలా కేంద్రాన్ని మంత్రి ఒప్పించారు. తుమ్మల అభ్యర్థన మేరకు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిబంధనల సడలించి రాష్ట్రానికి గోదావరి నదిపై మూడు వంతెనలు సాధించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలన సవరించి 2 లైన్ల రోడ్లపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. సాధారణంగా కేంద్ర నిబంధనల మేరకు అటవీ ప్రాంతాల్లో ఒక్క లైన్ రోడ్డును మాత్రమే ఏర్పాటు చేస్తారు. ఇక జాతీయ రహదారుల అభివృద్ధి (ఎన్‌హెచ్‌డిపి)కి కేంద్ర గ్రాంట్‌ను ఇచ్చారు. ఈపథకం కింద ఆర్థిక సంవత్సరానికి 2,398.31 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సంస్థకు బదలాయింపు ఎన్‌హెచ్‌ఎఐ ఎన్‌హెచ్‌ని 63-ఎన్‌హెచ్ నిధులతో ఆధునీకరణకు సదరు రహదారికి కేంద్రం అనుమతిచ్చింది. ఆరంగడ్ నుంచి శంషాబాద్ వరకు 6 లైన్ల అభివృద్ధికై రూ.290 కోట్ల ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. హైదరాబాద్ ఎన్‌హెచ్‌ని డి-765 మెదక్-నరసాపూర్ 4 లైన్ల అభివృద్ధికి రూ.4/2 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు.

ఎపిలో 'పయొనీరింగ్' పెట్టుబడులు

దావోస్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త: ఉద్యాన పంట సాగును ఉద్యమస్ఫూర్తితో కొనసాగిస్తున్నామని, రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను ఉద్యాన పంటల కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రైతుల ఆర్థిక స్థితిగతులను వ్యవసాయం మరింత పరిపుష్టం చేయాలన్నది తమ లక్ష్యమని, లాభసాటి వ్యవసాయమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ముఖ్యమంత్రి వివ రించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని ప్రాథ మిక రంగంగా గుర్తించి ప్రాంతానికి ఒక ప్రణా ళికతో పనిచేస్తున్నామన్నారు. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) ఆహ్వానం మేరకు నాలుగు రోజుల పర్యటనకు దావోస్ బయలుదేరి వెళ్లిన సిఎం చంద్రబాబు బృందం ముందుగా జూరిచ్ చేరుకున్నప్పుడు ఘన స్వాగతం లభించింది. తొలిరోజు పర్యటనలో ముందుగా పయొనీరింగ్ వెంచర్స్ ఛైర్మన్ రోన్ పాల్, చీఫ్ ఇన్వెస్టర్ ఆఫీసర్ సందీప్‌రాజ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అత్యధిక దిగుబడుల సాధనకు టెక్నాలజీని వినియోగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి వివరించారు. ప్రస్తుతం 40లక్షల ఎకరాలకు పరిమితమై ఉన్న ఉద్యాన పంటలరాష్ట్రంలో జిజి సాగును కోటి ఎకరాలకు విస్తరించాలన్న దార్శనికతతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కొన్ని జిల్లాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినా వ్యవసాయంలో వృద్ధిరేటు పెరిగిందని, వర్షపాతం తక్కువ ఉన్నప్పటికీ, రెయిన్ గన్స్, మొబైల్ ఇరిగేషన్ లాంటి రక్షక చర్యలతో వ్యవసాయ రంగం రెండంకెల వృద్ధిని సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

కార్మికులకు మరింత లబ్ధి చేకూరే పథకాలు అమలు చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సమావేశంలో మంత్రి నాయిని వెల్లడి

హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర రంగాలలో పనిచేసే కార్మికులకు మరింత లబ్ది చేకూర్చే పథకాలను అమలు చేయాలని హోం, కార్మిక శాఖ మంత్రి నాయిని నరసింహ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. నిర్మాణ రంగంలో అహర్నిషలు శ్రమించే కార్మికులు ఇప్పుడున్న సంక్షేమ ప థకాలకు తోడుగా కొత్తగా మరిన్ని పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన అన్నారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం జరి గిన భవన ఇతర నిర్మాణ రంగాల కార్మిక సంక్షేమ మండలి బోర్డు సమావేశానికి నాయిని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ బోర్డులో సభ్యత్వం కలిగిన కార్మికులకు సంక్షేమ పథకాలను ఏ విధంగా అమలు పరుస్తున్నారనే దానిపై ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో కార్మికుల ప్రయోజనాల కోసం మరిన్ని పథకాలను అమలు చేయాలని ఉన్నతాధికారులను నాయిని ఆదేశించారు. కార్మికుల ఎల్లవేళలా సుఖసంతోషాలతో వుండే విధం గా ప్రభుత్వం కృషి చేస్తున్నందున ఇందుకు అధికారులు తమవంతు సహాయం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శశాంక్ గో యల్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కమిషనర్ అహ్మద్ నదీం, కార్యదర్శి రవీందర్ రెడ్డితో పాటు బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కార్మిక శాఖ వెబ్ పోర్టల్‌కు సిఎస్ఐ అవార్డు

ఇదిలావుండగా తెలంగాణ కార్మిక శాక వెబ్ పోర్టల్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు లేబర్.తెలంగాణ.జిఓవి.ఇన్‌కు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) ప్రతిష్టాత్మకమైన ఈ గవర్నెన్స్ అవార్డును అందజేసింది. ఈ అవార్డును కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీం కోల్‌కత నగరంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ఈ అవార్డును కార్మిక శాఖ కమిషనర్ సోమవారం నాడు హోం, కార్మిక మంత్రి నాయిని నరసింహ రెడ్డికి చూపారు. తెలంగాణ సర్కారు రూపొందించిన వెబ్ పోర్టల్ కు అవార్డు రావడం పల్ల నాయిని హర్షం వ్యక్తం చేశారు.

స్విజ్జర్లాండ్‌లో తెలంగాణ రాష్ట్ర సమితీ రాష్ట్ర శాఖ ఆవిర్భావం

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: స్విజ్జర్లాండ్ పర్యటనలో ఉన్న మంత్రి కె.తారకరామారావు ఆధ్వర్యంలో స్విజ్జర్లాండ్‌లోని పలువురు ఎన్నారైలు టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జ్యూరిస్ నగరంలో జరిగిన పార్టీ ఆవిర్భావ సమావేశంలో మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పటికే దేశ విదేశాల్లో పార్టీ శాఖలను కలిగి ఉంది. తాజాగా స్విజ్జర్లాండ్ పార్టీ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రపంచం నలుమూల ఉన్న తెలంగాణ వారందరికి చేరేందుకు దోహదం చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎన్నారైలు బంగారు తెలంగాణాలో తమతో కలిసి ముందుకు రావాలన్నారు. టిఆర్‌ఎస్ పార్టీ ఎన్నారైల సమన్వయకర్త మహేష్ బిగల స్విజ్జర్‌లాండ్ పార్టీ శాఖను ఏర్పాటు చేశారు. పది మందితో అడహాక్ పార్టీ కమిటీని ఏర్పాటు చేశారు. త్వరలోనే పూర్తిస్థాయి టిఆర్‌ఎస్ పార్టీ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీధర్, కిషోర్, అనిల్, అల్లు కృష్ణారెడ్డి, పద్మజరెడ్డి, పవర్ దుద్దిల, పాండు రంగారెడ్డి, రాజేందర్ బసెట్టి, ప్రవీణ్‌గార్లపాటి, శైలేష్ అగర్వాల్‌లో కూడిన కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ శాఖ ఏర్పాటు కోసం డెన్మార్క్ నుంచి టిఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధి శ్యామ్ ఆకుల ప్రత్యేకంగా కృషి చేశారని మహేష్ తెలిపారు. పార్టీ శాఖల ప్రారంభోత్సవ సమావేశంలో లండన్ నుంచి అనిల్ కుర్మచలం, నవీన్‌రెడ్డి, అశోక్‌లు పాల్గొన్నారు.

10 మంది అధికారులకు ఐఎఎస్‌లుగా పదోన్నతి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి22: తెలంగాణ రాష్ట్రానికి చెందిన పది మంది అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఐఎఎస్ హోదా కల్పించింది. కేంద్ర సిబ్బంది,శిక్షణా వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం సోమ వారంనాడు ఉత్తర్వులు జారీ చేసింది. హోదా పొందిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. 1.కొర్ర లక్ష్మీ 2.చిట్టెం లక్ష్మీ3.కె.ధర్మారెడ్డి 4.టి.వినయ్ కృష్ణారెడ్డి 5.సిహెచ్.శివలింగయ్య 6.వి.వెంకటేశ్వర్లు 7.ఎం.హనుమంతరావు 8.డి.అమోయ్ కుమార్ 9.కె.హైమవతి 10.ఎం.హరిత ఉన్నారు.

పెట్టుబడులకు అనుకూలం

ప్రభుత్వ సలహాదారు వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమని ప్రభుత్వ సలహాదారు వివేక్ వెంటకస్వామి అన్నారు. పెట్టుబడులకు సంబంధించిన అంశాలను కొరియాలో వివరించినట్లు ఆయన తెలిపారు. భారత్ పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలు వివరించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొరియా లాంగ్వేజ్ సెంటర్‌కు మంత్రి కెటిఆర్ ఒకే చెప్పారన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలతను కెటిఆర్ వివరించారన్నారు. తెలంగాణ టెక్స్‌టైల్ రంగానికి మంచి మార్కెట ఉందని, స్కిల్డ్ లేబర్ ఉన్నారని వివరించారు. హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయిం తీసుకున్నామని, టెక్స్‌టైల్ పార్కులో తయారుచేసినవి ఫ్యాషన్ సిటీలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టోక్యోలో రెండు ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు తెలిపారు. క్లీన్ ఎనర్జీ, పౌల్ట్రీకి సంబంధించి ఒప్పందాలు, సుజుకి సంస్థలతో చర్చలు నడుస్తున్నాయన్నారు. తెలంగాణలో కొరియా లాంగ్వేజ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని, కొరియా విద్యార్థులు మన యూనివర్సిటీల్లో చదువుకునే అవకాశం ఉందన్నారు. కొరియన్ యూనివర్సిటీలు, మన యూనివర్సిటీల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు, హుందాయ్ కంపెనీలో కెటిఆర్ భేటి అయ్యారన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ సం.47/AEE2/DB/EBD/2017-18/E-Proc/1405, తేది:17.01.2018
పనిపేరు: BRKR భవన్ కార్యాలయ భవన కాంప్లెక్స్, ట్యాంక్‌బండ్, హైదరాబాద్ యొక్క టెర్రస్ స్లాబ్‌పై పాడైన GI పైప్‌లైన్ పునః స్థాపన & BRKR భవన్ వద్ద R&B ఎలక్ట్రికల్ సబ్-డివిజన్‌లో టాయిలెట్ నవీకరణ & స్యూక్యూటీస్ ఏర్పాటు. (6వ పిలుపు) మొత్తం ECV : రూ. 3,19,467/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 23.01.2018 మ. 2.30 గం. తరువాత. డౌన్‌లోడ్ ముగింపు తేది: 29.01.2018, మ. 2.30 గం.వరకు. బిడ్స్ స్వీకరణ చివరి తేది & సమయం: 29.01.2018 మ. 2.45 గం.వరకు. బిడ్ తెరచు తేది: 29.01.2018 మ. 3.00 గం. నుండి. తదుపరి వివరములకై www.tender.telangana.gov.in ను చూడండి.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B ఈస్ట్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR No.2757/CL/Advt/1/1/2017-18 Dt:22/01/18

ముగిసిన భారత్ పోరు



బోపన్న

బోపన్న-శరణ్‌ల జోడీ ఓటమి..
ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచలనం...
నాలుగో రౌండ్‌లో ఓడిన జకోవిచ్...
రఫెల్ నాదల్ అరుదైన ఘనత...

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచలనం నమోదైంది. ఢిపెండింగ్ ఛాంపియన్ నొవాక్ జకోవిచ్ నాలుగో రౌండ్‌లో ఓటమి పాలయ్యాడు. సోమవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణ కొరియాకు చెందిన హెయాన్ చుంగ్ చేతిలో 7-6, 7-5, 7-6 తేడాతో ఓటమి పాలయ్యాడు.దీంతో గ్రాండ్ స్లామ్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన తొలి కొరియా ఆటగాడిగా చుంగ్ చరిత్ర సృష్టించాడు. చుంగ్ క్వార్టర్ ఫైనల్స్‌లో టెన్నయిస్ శాండ్ గ్రెన్‌తో తలపడనున్నాడు. కాగా, ఆరుసార్లు సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకున్న సంగతి తెలిసిందే.

రఫెల్ నాదల్ అరుదైన ఘనత...

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మాజీ వరల్డ్ నెంబర్ వన్, స్విస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ అరుదైన ఘనత సాధించాడు. ప్రిక్వార్టర్‌లో భాగంగా ఫెదరర్ హంగెరీ ఆటగాడు మార్టన్ ఫసోవిక్స్‌పై 6-4, 7-6, 6-2తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రిక్వార్టర్‌లో జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించిన ఫెదరర్ 1977 తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వార్టర్ చేరుకున్న పెద్ద వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం ఫెదరర్ వయసు 36 ఏళ్లు. 1977లో ఆస్ట్రేలియాకు చెందిన కెన్ రోస్‌వాల్ తర్వాత క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న పెద్ద వయస్కుడు ఫెదరరే. అంతేకాదు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పెద్ద వయస్కుల జాబితాలో తుది ఎనిమిది మందిలో చోటు దక్కించుకున్నాడు. ఇక క్వార్టర్స్‌లో రెండో సీడ్ ఫెదరర్ 19వ ర్యాంకు ఆటగాడు టోమస్ బోర్డిచ్ (చెక్ రిపబ్లిక్)తో తలపడనున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ ఫేవరెట్‌లో ఫెదరర్ ఒకడిగా ఉన్నాడు.

ముగిసిన భారత ఆటగాళ్ల పోరాటం....

ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత ఆటగాళ్ల పోరాటం ముగిసింది. సోమవారం జరిగిన పురుషుల డబుల్స్ మూడో రౌండ్‌లో రోహన్ బోపన్న, దివిజ్ శరణ్‌ల జోడి ఓడిపోయింది. మెల్‌బోర్న్ పార్క్ వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో



జకోవిచ్

ఫ్రాన్స్‌కు చెందిన ఎడ్వర్డ్ రోజర్-వెస్లిన్‌ల జోడీ చేతిలో 4-6, 7-6, 3-6 తేడీతో ఓటమి పాలయ్యారు. సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ పోరులో ఇరు జట్లకు చెందిన ఆటగాళ్లు అత్యుత్తమ ఆటతీరుని కనబర్చారు. భారత్‌కు చెందిన రోహన్ బోపన్న-దివిజ్ శరణ్‌ల రెండు బ్రేక్ పాయింట్లలో ఒక దానిని పాయింట్‌గా మార్చగా, ఫ్రాన్స్‌కు చెందిన ఎడ్వర్డ్ రోజర్-వెస్లిన్‌ల జోడీ 12 బ్రేక్ పాయింట్లలో మూడింటిని పాయింట్లుగా మలుచుకుంది. కాగా, ఆదివారం పురుషుల డబుల్స్‌లో లియాండ్ పేస్ పోరాటం ముగిసిన సంగతి తెలిసిందే. ఫ్రీక్వార్టర్‌లో లియాండర్ పేస్-పూరవ్ రాజా 1-6, 2-6తో జువాన్ సెబాస్టియన్-రాబర్ట్ ఫరా (కొలంబియా) చేతలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

ప్రాక్టీస్ పిచ్‌పై కోహ్లీసేన అసంతృప్తి



జోహెన్స్‌బర్గ్: సఫారీ పర్యటన టీమిండియాకు అస్సలు కలిసొచ్చినట్లుగా లేదు. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో టెస్టు మ్యాచ్ మిగిలుండగానే 0-2తో చేజార్చుకున్న సంగతి తెలిసిందే. జోహెన్స్‌బర్గ్ వేదికగా ఇరు జట్ల మధ్య మూడో టెస్టు జనవరి 24న ప్రారంభం కానుంది. జోహెన్స్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో బుధవారం మధ్యాహ్నం 1.30గం.ల నుంచి ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో కనీసం ఈ టెస్టులోనైనా గెలిచి పరువు నిలుపుకోవాలని కోహ్లీసేన భావిస్తోంది. ఈ నేపథ్యంలో జోహెన్స్‌బర్గ్‌లో ప్రాక్టీస్ కోసం కేటాయించిన పిచ్ నాణ్యతపై భారత బ్యాటింగ్ కోచ్, ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ప్రాక్టీస్ సెషన్‌లో భాగంగా భారత బౌలర్లు మహ్మద్ షమీ, ఉమేశ్ యాదవ్, భువనేశ్వర్ కుమార్‌లతో బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ భారత బ్యాట్స్‌మెన్‌కు బౌలింగ్ వేయించాడు. అయితే భారత జట్టు మేనేజ్‌మెంట్ ఏదైతే పిచ్ కావాలని కోరిందో అది కాకపోవడంతో ఆటగాళ్లతో పాటు బంగర్ అసంతృప్తికి గురయ్యాడు. దీంతో రవిశాస్త్రి జోహన్స్‌బర్గ్ క్యూరేటర్‌తో మాట్లాడి నాసిరకంగా ఉన్న ప్రాక్టీస్ పిచ్‌లపై రీ రోలింగ్ చేయించి అనంతరం టీమిండియాతో ప్రాక్టీస్ చేయించాడు. నిజానికి మూడో టెస్టు మ్యాచ్ జరిగే వాండరర్స్ స్టేడియంలో బౌన్సీ వికెట్ రూపొందిస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో...ప్రాక్టీస్ కోసం అలాంటి పిచ్‌లే కావాలనే టీమిండియా బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుని కోరాడు.

ఉతికారేసిన సురేశ్ రైనా

సయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీలో 49 బంతుల్లోనే సెంచరీ

కోల్‌కతా: గత కొంతకాలంగా ఫామ్ లేమితో సతమతమవుతున్న టీమిండియా సీనియర్ క్రికెటర్ సురేష్ రైనా చెలరేగిపోయాడు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ స్కోరు అందించిన రైనా...ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేశాడు.పొట్టి క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు సాధించిన భారత రెండో ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిలకడకు మారుపేరైన రైనా గత రెండేళ్లుగా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. వ్యక్తిగత ఫిట్‌నెస్ కారణాలతో కోహ్లీసేనకు దూరమయ్యాడు. చాన్నాళ్ల తర్వాత సోమవారం 50 బంతుల్లోనే సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో సిక్సర్ల మోత మోగించాడు. సయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీ 2018లో భాగంగా సోమవారం బెంగాల్, ఉత్తర్ ప్రదేవ్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన ఉత్తర్ ప్రదేశ్ కెప్టెన్ సురేశ్ రైనా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఖాతా ఏమి తెరవకుండానే యూపీ ఓపెనర్ సమర్త్ సింగ్ డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ శివమ్ చౌదరి (8) తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. అయితే బెంగాల్ శిబిరంలో ఈ ఆనందం ఆవిరవ్వడానికి ఎంతో సేపు పట్టలేదు. మూడో బ్యాట్స్‌మెన్‌గా రైనా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. బెంగాల్ బౌలర్లను ఊచకోత కోశాడు. 49బంతులల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. 59 బంతుల్లో 126 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీనిలో 13 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. రైనా స్ట్రైక్ రేట్ 213.56గా ఉంది. దీంతో టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రైనా నిలిచాడు.అంతకుముందు మురళీ విజయ్ (చెన్నై సూపర్ కింగ్స్) 2010లో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చేసిన 127 పరుగులే ఇప్పటివరకు టీ20ల్లో భారత్ తరుపున అత్యధిక స్కోరు. ఈమ్యాచ్‌లో రైనా సెంచరీ చేయడంతో పాటు మరోవైపు వికెట్ కీపర్ అక్షదీప్ నాథ్ (43బంతుల్లో 7ఫోర్లు, 4 సిక్స్‌లలతో 80 పరుగులు) రైనాకు మంచి సహకారాన్ని అందించాడు. వీరిద్దరి వీరవిహారంతో యూపీ నిర్ణీత ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి 235 పరుగులు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో ఆతిథ్య బెంగాల్ జట్టు తడబడింది. 16.1 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌటయ్యింది. చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ అద్భుతంగా ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నాలుగు ఓవర్లలో కేవలం 26 పరుగులే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. తాను వేసిన మూడో ఓవర్‌లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టి బెంగాల్‌ను తేరుకోనివ్వకుండా చేశాడు. మరో బౌలర్ మోహ్సిన్ ఖాన్ మూడు వికెట్లు తీసి జట్టు విజయానికి దోహదపడ్డాడు. బెంగాల్ జట్టులో ఓపెనర్ శ్రీశాత్స్ గోస్వామి (28 బంతుల్లో 57 పరుగులు) ఆకట్టుకున్నాడు. సుదీప్ ఛటర్జీ (25 బంతుల్లో 36 పరుగులు) పర్వాలేదనిపించాడు. జట్టులో ఏడుగురు బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోరు సాధించలేకపోయారు. కెప్టెన్ మనోజ్ తివారీ సైతం ఒక్క పరుగుకే పెవిలియన్‌కు చేరాడు. మొత్తం మీద ఆల్‌రౌండ్ ప్రదర్శనతో యూపీ ఆకట్టుకుంది.



సెంచరీ అనంతరం రైనా ఉద్వేగం....

సెంచరీ అనంతరం సురేశ్ రైనా ఉద్వేగానికి లోనయ్యాడు. మ్యాచ్ అనంతరం రైనా మాట్లాడుతూ చెన్నై సూపర్ కింగ్స్ తనలో మళ్లీ ఆత్మ విశ్వాసం నింపిందన్నాడు. ఐపిఎల్ 2018కిగాను ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాని ఇటీవల బిసిసిఐకి సమర్పించగా...రెండేళ్ల నిషేధం తర్వాత మళ్లీ ఐపిఎల్ ఆడుతున్న చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంఛైజీ మహేంద్ర సింగ్ ధోని, రవీంద్ర జడేజాతో పాటు సురేశ్ రైనాని అట్టిపెట్టుకున్న విషయం తెలిసిందే. సుదీర్ఘ ఐపిఎల్ చరిత్రలో 161 మ్యాచ్‌లాడిన రైనా...మొత్తం 4,540 పరుగులు చేశాడు. మళ్లీ చెన్నై తరుపున ఆడేందుకు చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు ఈ టీ20 స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్ వెల్లడించారు. చెన్నై సూపర్ కింగ్స్ తరుపున చాలా మ్యాచ్‌లు ఆడాను. రెండేళ్ల విరామం తర్వాత మళ్లీ ఆ జట్టుకి ఆడే అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉంది. చెన్నై జట్టుతోనే నేను రియల్ క్రికెటర్‌గా ఎదిగాను. జట్టు కోచ్‌లు హెడెన్, హస్సీ, మురళీధరన్ నుంచి చాలా నేర్చుకున్నా. చెన్నై ఒక జట్టు కాదు...ఫ్యామిలీ అని రైనా ఉద్వేగానికి లోనయ్యాడు. రైనా భారత్ తరుపున చివరిసారిగా ఫిబ్రవరి 2017లో బెంగుళూరు వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20లో దర్శనమిచ్చాడు. ఆ తర్వాత నుంచి భారత జట్టులో చోటు కోసం ఎదురు చూస్తున్నాడు. రైనా భారత్ తరుపున ఇప్పటివరకు 18 టెస్టులు, 223 వన్డేలు, 65టీ20 మ్యాచ్‌లాడాడు. టీ20ల్లో భారత అత్యుత్తమ ఆటగాళ్లలో సురేశ్ రైనా ఒకడు. టీ20ల్లో రైనా 7వేల పరుగులు నమోదు చేశాడు.

రైనా శతకానికి బిసిసిఐ ప్రశంస...

రైనా శతకాన్ని ప్రశంసిస్తూ బిసిసిఐ ట్విట్టర్‌లో ఒక ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ నుంచి మరొకరు. టీమిండియా మాజీ సారథి గంగూలీ సమక్షంలో రైనా 49 బంతుల్లోనే శతకం సాదించాడని సందేశం పెట్టింది. మ్యాచ్ జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్న గంగూలీ రైనా బ్యాటింగ్‌ను ప్రశంసించాడు.

హర్మన్ ప్రీత్‌కు అరుదైన అవకాశం

న్యూఢిల్లీ: భారత మహిళా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్‌కి అరుదైన అవకావం దక్కింది. ప్రముఖ టైర్ల ఉత్పత్తి సంస్థ 'సియట్' రెండేళ్ల పాటు తమ ప్రచారకర్తగా హర్మన్ ప్రీత్ కౌర్‌ని నియమించుకుంది. ఈ మేరకు ఒప్పందంపై మహిళా క్రికెటర్ సంతకం చేసినట్లు సోమవారం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే సియట్ కంపెనీ స్టిక్కర్ ఉన్న బ్యాట్‌తో రోహిత్ శర్మ, అజింక్యా రహానే, ఇషాన్ కిషన్ క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతుండగా...ఒక మహిళా క్రికెటర్‌తో సియట్ ఒప్పందం చేసుకోవడం ఇదే తొలిసారి. ఇకపై అన్ని ఫార్మట్లల్లోనూ సియట్ స్టిక్కర్లు ఉన్న బ్యాట్‌తోనే కౌర్ మ్యాచ్‌లు ఆడనుంది. ఇంగ్లాండ్ వేదికగా గత ఏడాది ముగిసన మహిళా ప్రపంచ కప్ సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 171 పరుగులు చేసిన భారత్ జట్టుని ఒంటిచేత్తో కౌర్ ఫైనల్‌కి చేర్చిన విషయం తెలిసిందే. ప్రపంచకప్‌లో ఓ భారత మహిళా క్రికెటర్ చేసిన అత్యధిక పరుగులు ఇవే కావడంతో కౌర్ పేరు మార్మోగిపోయింది.

ప్రస్తుతం జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్న కౌర్...ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ...'సియట్ కంపెనీతో భాగస్వామ్యమైనందుకు చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికే సియట్ బ్యాట్‌తో భారత జట్టు అత్యుత్తమ క్రికెటర్లు ఆడుతున్నారు. గత ఏడాది ప్రదర్శనని కొనసాగిస్తూ...ఈ ఏడాది మరింత మెరుగ్గా ఆడేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించింది. 2016-17లో ఆస్ట్రేలియాలో జరిగిన బిగ్‌బాష్ లీగ్‌కి సంతకం చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా కూడా హర్మన్‌ప్రీత్ రికార్డుల్లో నిలిచింది.

కొనసాగుతున్న పాక్ ఓటముల పరంపర

తొలి టీ20లో న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్ ఓటమి

వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌లో పాకిస్తాన్ వరుస ఓటముల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఐదు వన్డేల సిరీస్‌ను 0-5తో చేజార్చుకున్న పాకిస్తాన్ సోమవారం జరిగిన తొలి టీ20లో కూడా ఓటమి పాలైంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా సోమవారం న్యూజిలాండ్-పాకిస్తాన్ జట్ల మధ్య తొలి టీ20 జరిగింది. వెల్లింగ్టన్‌లోని జీజె గార్డెనర్ హోమ్స్‌లో జరిగిన తొలి టీ20లో పర్యాటక జట్టు పాకిస్తాన్‌పై ఆతిథ్య జట్టు న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 19.4 ఓవర్లలో 105 పరుగులకే కుప్పకూలింది. 38 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పడిన సమయంలో పాక్ బ్యాట్స్‌మెన్లు బాబర్ అజామ్ (41), హసన్ అలీ (23) పరుగులతో ఫరవాలేదనిపించారు. మిగతా వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, సేథ్ రాన్స్ చెరో 3 వికెట్లు తీసుకోగా....శాంట్నర్ 2, మున్రో, కిచెన్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం 106 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 15.5 ఓవర్లలో నిర్దేశిత లక్ష్యాన్ని చేధించింది. లక్ష్య చేధనలో మార్టిన్ గుప్టిల్ (2), గ్లెన్ ఫిలిప్స్ (3)పరుగులకే వెనుదిరిగినప్పటికీ ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కోలిన్ మున్రో (49) పరుగులతో హాఫ్ సెంచరీ తృటిలో మిస్సయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన టామ్ బ్రూస్ (26), రాస్ టేలర్ (22 నాటౌట్) జట్టుకు విజయాన్ని అందించారు. పాకిస్తాన్ బౌలర్లలో రుమ్మాన్ రాయిస్ 2 వికెట్లు తీసుకోగా, షాదబ్ ఖాన్ ఒక వికెట్ తీశారు. తాజా విజయంతో మూడు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంలో నిలిచింది.

ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్..



సిడ్నీ: ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య త్వరలోనే ముక్కోణపు టీ20 సిరీస్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఆ సిరీస్‌కు ఎవరెవరు ఆడబోతున్నారో జాబితాను విడుదల చేసింది. ఇందులో ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్‌ను ఎంపిక చేశారు. ఆసీస్ రెగ్యూలర్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ విశ్రాంతి కోరిన నేపథ్యంలో వార్నర్‌ను సారథిగా ఎంపిక చేస్తూ క్రికెట్ ఆస్ట్రేలియా (సిఏ) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముక్కోణపు సిరీస్‌తో పాటు దక్షిణాఫ్రికా సిరీస్‌లకు ఆసీస్ జట్టును తాజాగా ప్రకటించింది. ఇదిలా ఉంచితే. వార్నర్ మినహా దాదపాఉ ఆస్ట్రేలియా టెస్టు జట్టంతా ట్రై సిరీస్‌కు దూరం కానుండటం గమనార్హం. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఈ పర్యటన నుంచి తనకు చిన్నపాటి విరామం కావాలంటూ స్మిత్ విజ్ఞప్తి చేశాడు. ఈ నేపథ్యంలో అతనికి విశ్రాంతి ఇచ్చినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.కాగా, దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా నాలుగు టెస్టుల సిరీస్‌కు స్మిత్ తిరిగి సారథిగా వ్యవహరించనున్నాడు. ఆస్ట్రేలియా జట్టు రెండో స్పిన్నర్‌గా నాథన్ లేన్, ఇప్పటికే రెండు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడిన రిచర్డ్ సన్‌లను ఈ సిరీస్‌ను పరిగణనలోకి తీసుకుంది. కాకపోతే రిచర్డ్ సన్‌కు ఇంగ్లాండ్‌తో ఇది తొలి మ్యాచ్.

ట్వంటీ 20 జట్టు: డేవిడ్ వార్నర్ (కెప్టెన్), ఆరోన్ ఫించ్, ఆస్టన్ ఆగర్, అలెక్స్ కారే, బెన్ ద్వార్‌షూయిస్, ట్రావిస్ హెడ్, క్రిస్ లిన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, కేన్ రిచర్డ్‌సన్, డీ ఆర్సీ షార్ట్, బిల్లీ స్టాన్‌లేక్, స్టోనిస్, ఆండ్రూ టై, ఆడమ్ జంపా.

దక్షిణాఫ్రికా పర్యటనకు ఆసీస్ జట్టు: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, కామెరూన్, బాన్ క్రాఫ్ట్, జాక్సన్ బర్డ్, ప్యాట్ కమిన్స, పీటర్ హ్యాండ్‌స్కాంబ్, హాజల్‌వుడ్, ఉస్మాన్ ఖాజా, నాథన్ లయన్, మిచెల్ మార్ష్, టిమ్ పైనీ, జై రిచర్డ్‌సన్, మిచెల్ స్టార్క్.

అమ్మకోసం భారత్‌లో స్కేటర్ అనిస్ దాస్ అన్వేషణ

న్యూఢిల్లీ: అనూహ్య పరిస్థితుల్లో తల్లిదండ్రులకు దూరం కావడం, ఆపై ఎదిగిన తర్వాత తనకు జన్మనిచ్చిన వారికోసం వెతకడం అనేక సినిమాల్లో మనకు సుపరిచితమే. దాదాపు ఇదే తరహా కథను తలపిస్తోంది డచ్ స్పీడ్ స్కేటర్ అనిస్ దాస్ లైఫ్ స్టోరీ. ఎనిమిది నెలలు వయసున్నప్పుడు నెదర్లాండ్ జంట దత్తత తీసుకోవడంతో అనిస్ అక్కడే స్థిరపడిపోవాల్సి వచ్చింది. అయితే తనకు జన్మనిచ్చిన తల్లి ఎవరో తెలుసుకునే పనిలో పడింది భారత్ మూలాలున్న అనిస్. దీనిలో భాగంగా త్వరలోనే భారత్‌కు రానుంది. వచ్చే నెలలో దక్షిణ కొరియాలో జరిగే వింటర్ ఒలింపిక్స్ తర్వాత తల్లిని



అన్వేషించడం కోసం ముంబైకు రానున్నట్లు అనిస్ వెల్లడించింది. వివరాల్లోకి వెళితే....అనిస్, ఆమె సోదరి కవల పిల్లలు. వీరికి 8 నెలల వయసున్నప్పుడు డెన్మార్క్‌కు చెందిన జంట దత్తత తీసుకుని తమతోపాటు తీసుకెళ్లింది. కాగా, 5-6 ఏళ్ల వయసు వచ్చిన తర్వాత వారు తన అసలు అమ్మా నాన్న కాదనే విషయం అనిస్‌కు తెలిసింది. దీంతో అప్పటి నుంచి సోదరితో కలసి తమ మూలాల కోసం వెతకడం ఆరంభించింది. అయితే వారి ప్రయత్నాలు ఎక్కడ మొదలెట్టారో తిరిగి అక్కడికే వచ్చి ఆగాయి. ఈసారి మాత్రం జన్మదాతను కలుసుకోవాలనే పట్టుదలతో ఉన్నారీ కవల సోదరీమణులు. ఇప్పటివరకు మీడియా ద్వారా చాలా ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయిందని అనిస్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఒలింపిక్స్ ముగిసిన తర్వాత భారత్‌కు వెళ్లి అమ్మ గురించి సోదరితో కలిసి అన్వేష ణ కొనసాగిస్తామని తెలిపింది. ముంబైలో తమ మూలాలను కనుగొంటామనే ఆశాభావం వ్యక్తం చేసింది.

రాజీవ్ క్రికెట్‌లో తమిళనాడు గెలుపు



ఫతేమైదాన్,జనవరి 22 ప్రభాతవార్త: క్రికెట్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో వివిధక్రీడా మైదానాల్లో జరుగుతున్న ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ క్రికెట్ మ్యాచ్‌లలో తమిళనాడు జట్టు గెలుపొందింది. ఇక్కడ జరిగిన మ్యాచ్‌లలో తమిళనాడు జట్టు 18 ఓవర్లలో 8 వికెట్లుకోల్పోయి 215 పరుగులు సాధించింది. ఈ జట్టులో కార్తీక్ 67 పరులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రప్రదేశ్ జట్టు 18 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయిన 66 పరుగులు మాత్రమే సాధించింది. ఈ జట్టులో ఇస్మాయిల్ 21 పరుగు సాధించాడు. బౌలింగ్‌లో ప్రజన్ 6 పరుగులు ఇచ్చి 2 వికెట్లు సాధించాడు. మిగితా మ్యాచ్‌ల వివరాలు చెన్నై, రాజస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నైయ్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 128 పరుగులు సాధించింది. ఈ జట్టులో యోగేశ్ 31 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ జట్టు 15.4 ఓవర్లల్లో 1 వికెట్ కోల్పోయి 129 పరుగులు సాధించింది. బెంజమెన్ 49, గుప్తా 44 పరుగులు సాధించాడు. మహారాష్ట్ర, బిహార్ మ్యాచ్‌లో . మహారాష్ట్ర గెలుపు, మహారాష్ట్ర జట్టు 20 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 139 పరుగులు సాధించింది. ఈ జట్టులో పంకాజ్ గుర్‌వల్ 102 పరుగులతో సెంచరీ సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన బిహార్ జట్టు 10 వికెట్లు కోల్పోయి కేవలం 54 పరుగులు సాధించింది. అరుణాచల్ జట్టుపై హర్యానా గెలుపు, మొదట బ్యాటింగ్ చేసిన అరుణాచల్ జట్టు 7 వికెట్లు కోల్పోయిన 111 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హర్యానా జట్టు 9.1 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 112 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. తమిళనాడు బెంగుళూర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తమిళనాడు గెలుపొందింది. తమిళనాడు జట్టు 2 వికెట్లు కోల్పోయి 140 పరుగులు సాధించింది. కార్తీక్ 62 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగన బెంగుళూర్ జట్టు 7 వికెట్లు కోల్పోయి 99 పరుగులు మాత్రమే సాధించింది. బిహార్, జార్ఖండ్, హర్యానా మధ్య జరిగిన మ్యాచ్‌లో హర్యానా జట్టు గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన హర్యానా జట్టు నిర్ణిత ఓవర్లలో 121 పరుగులు సాధించి అలౌట్ అయింది. ఈ జట్టులో రాజా 85 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన హర్యానా జట్టు కేవలం 1 వికెట్ కోల్పోయిన 166 పరుగులు సాధించింది. ఈ జట్టులో రిత్విక్ 36, హమాన్ 62 పరుగులు సాధించారు. మహారాష్ట్ర, శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర జట్టు గెలుపొందింది. నిర్ణిత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 173 పరుగులు సాధించింది. ఈ జట్టులో రవిందర్ 69, పవన్ 68 పరుగులు సాధించగా, బౌలింగ్‌లో దయాని 14 పరుగులు ఇచ్చి 2 వికెట్లు కూల్చాడు.

జాతీయ చెస్ చాంపియన్‌లుగా హైదరాబాద్ క్రీడాకారులు



చెస్ చాంపియన్ షిప్‌లో గెలుపొందిన హైదరాబాద్ క్రీడాకారులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర చెస్ చాంపియన్ షిప్‌లో హైదరాబాద్ క్రీడాకారులు ఎస్.సృజన్ కీర్తర్, అద్వైత శర్మ పురుషుల, మహిళల విభాగాల్లో చాంపియన్‌లుగా నిలిచారు. తద్వారా జాతీయ చెస్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్నారు. వీరితో పాటు పురుషుల విభాగంలో రెండో స్థానంలో నిలిచిన ఎం.విశ్వనాథ్ (కరీంనగర్), డి.నీగ శశాంక్ (మూడో స్థానం, రంగారెడ్డి), వెటరన్ ప్లేయర్ వి.దివాకర్ (నాలుగో స్థానం, హైదరాబాద్), పి.షణ్ముక తేజ (ఐదోస్థానం, హైదరాబాద్) కూడా రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. మహిళల విభాగంలో తొలి ఐదు స్థానాల్లో నిలిచిన కె.అద్వైత శర్మ, పి.యజ్ఞప్రియ (హైదరాబాద్),వి.చైతన్య (రంగారెడ్డి), టి.విజ్ఞశ్రీ (రంగారెడ్డి), టి.జయశ్రీ తరణి ప్రియ (రంగారెడ్డి) తెంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఫిబ్రవరి 7 నుంచి భువనేశ్వర్‌లో జాతీయ స్థాయి చెస్ టోర్నీ జరుగుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.